ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళ వారం, జూన్ 24, 2014

ఇరవయ్యవ సమావేశము, సంపుటము I, నంబరు. 2

జయనామ సం. జ్యేష్ట బ 12.

**TUESDAY, THE 24TH JUNE, 2014**

**TWENTIETH SESSION, VOLUME I, NO.2**

**3rd ASHADH, 1936 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## మంగళవారం, జూన్ 24, 2014

## అధికార నివేదిక

### విషయ సూచిక


1. సభా కార్యక్రమం
2. సంతాప ప్రతిపాదనలు:
   1) హిమాచల్‌ప్రదేశ్‌లోని బియాస్‌నదిలో హైదరాబాద్‌లోని వి.ఎన్.ఆర్. విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థుల మృతిపట్ల
   2) ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు మాజీసభ్యులు డా.ఎస్.జనార్ధనరెడ్డి మృతిపట్ల
3. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగింపు
4. ప్రభుత్వ బిల్లు:
   2014, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగాల (ఉద్యోగ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు (2014 సం.పు ఎల్.ఎ.బిల్లు నెం.3) (ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)
5. ప్రభుత్వ తీర్మానాలు:
   1) పోలవరం ప్రాజెక్ట్‌ను జాతీయ ప్రాజెక్ట్‌గా నిర్మించి పూర్తిచేయటంగురించి
   2) మాలావత్‌పూర్ణ మరియు సాధనపల్లి ఆనందకుమార్‌లు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించినందుకు శుభాభినందనలు తెలుపుటగురించి
   3) నల్లధనాన్ని వెలికితీయుటగురించి
6. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ముఖ్యమంత్రిగారి సమాధానం
7. స్టాటిస్టిక్స్ – పార్టీల సంఖ్యాబలం.


* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## 2014, జూన్ 24వ తేది, మంగళవారం
## ఇరవయ్యవ సమావేశము రెండవ రోజు

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * *

MR. CHAIRMAN: I am to announce to the House that I have received following message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy of the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2014 (L.A.Bill No.3 of 2014) as passed by the Legislative Assembly on 23rd June, 2014 and signed by me."

The above Bill will be taken-up today. Amendments to the above Bill will be received after 11.30 a.m. today.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ) ః అధ్యక్షా, ముందుగా మనం హిమాచల్‌ప్రదేశ్ సంఘటనకు సంబంధించి మరియు ఎన్. జనార్ధన్ రెడ్డి గారి మృతి పట్ల సంతాపం తెలియచేద్దాం.

శ్రీ మహ్మద్ జాని ః అది అజెండాలో కూడా ఉంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, అక్కడ అసెంబ్లీలో ఉదయం ముందుగా తెలియజేశారు కాబట్టి మనం కూడా ఇక్కడ ముందుగా తెలియజేద్దామని అంటున్నాను. హిమాచల్‌ప్రదేశ్ సంఘటనపై అసెంబ్లీలో ఈరోజు ముందుగానే పెట్టారు.

శ్రీ మహ్మద్ జాని ః అజెండాలో ఉంది. చదువుకోండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, అజెండాలో ఉన్న విషయం నాకు తెలుసు. ఇప్పుడు ముందుగా పెట్టమని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ మహ్మద్ జాని ః అజెండా ప్రకారం పోవాలి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః జానిగారూ, మీరు ఎందుకు మాట్లాడుతున్నారు? నేను ఛైర్‌ను రిక్వెస్ట్ చేస్తున్నాను. మధ్యలో మీరు ఎందుకు మాట్లాడతారు?

మిస్టర్ ఛైర్మన్ ః అందరూ దయచేసి కూర్చోండి.

మిస్టర్ ఛైర్మన్ ః రాజకుమారి గారూ.. మీరు తీర్మానం ముందుగా పెట్టాలని అన్నారు. బాగానే ఉంది. ఇప్పుడు సభలో మంత్రులు లేరు. ప్రభుత్వం తరఫున ఎవరు మూవ్ చేస్తారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, మేము ఉన్నాం కదా. సభ్యులు కూడా మూవ్ చేయవచ్చు. సభ్యులకు ఆ హక్కు ఉంది.

శ్రీ మహ్మద్ జాని ః అధ్యక్షా, మంత్రులే మూవ్ చేయాలి. సభ్యులు చేయడానికి వీలులేదు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, మంత్రి గారు ఆ సభలో ఉన్నారు. వస్తున్నారు. లేకపోతే అపోజిషన్ లీడర్ రామచంద్రయ్యగారు ఉన్నారు. వారు మూవ్ చేస్తే మేము మాట్లాడతాం. సంతాపం అనేది ఒక పార్టీకి సంబంధించినది కాదు. మానవతా దృక్పథంతో ముందుగా అక్కడ పెట్టారు కాబట్టి మనం కూడా ఇక్కడ సంతాపం తెలియజేద్దామని అంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః రాజకుమారి గారూ, మీకు తోచింది చెప్పుతున్నారు కాని అది గవర్నమెంట్ రిజల్యూషన్. ముఖ్యమంత్రి గారి తరఫున ఉంది. మూవ్ చేసే వాళ్లు ఎవరూ లేరు కదా ఇక్కడ. సభలో ఇప్పుడు మంత్రులు లేరు. తెలుసుకొని మాట్లాడితే మీకు ఇబ్బంది ఉండదు. ప్రభుత్వానికి ఇబ్బంది ఉండదు. సభకు కూడా ఇబ్బంది ఉండదు.

శ్రీ బి. చంగల్ రాయుడు (అసెంబ్లీ) ః అధ్యక్షా, రూల్స్‌ను తెలుసుకోవడానికి పునశ్చరణ తరగతులు పెట్టండి. రూల్ బుక్ గురించి సభ్యులందరూ తెలుసుకుంటారు.

మిస్టర్ ఛైర్మన్ ః చెంగల్ రాయడు గారు మీకు అవసరం లేదు. అందరూ సీనియర్సే.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః అధ్యక్షా, ఇప్పటికైనా ట్రెజరీ బెంచెస్ వైపు ఉన్న సభ్యులకు మంత్రులను పిలిపించమని చెప్పండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, మంత్రి మృణాళిని గారు వచ్చారు.

MR. CHAIRMAN: We will go for discussion on Governor's Address, then we will take up.

SRI R. PADMA RAJU: Sir, If the Hon'ble Minister who is present moves the resolution, it can be taken-up.

MR. CHAIRMAN: O.K., agreed.

శ్రీమతి కిమిడి మృణాళిని ః అధ్యక్షుల వారికి నమస్కారం. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి తరఫున ఈ తీర్మానాన్ని నేను ప్రతిపాదిస్తున్నాను.

"హిమాచల్ ప్రదేశ్‌లోని బియాస్ నదిలో ఇటీవల జరిగిన ప్రాణాంతకమైన సంఘటనలో హైదరాబాదులోని వి.ఎన్.ఆర్. విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థులు, ఒక పర్యాటక సమన్వయకర్తతో సహా మృతి చెందడం పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".

MR. CHAIRMAN: Condolence Motion No.2

"That this House places on record its deep sense of sorrow at the demise of Dr. N. Janardhan Reddy, former Member of the Andhra Pradesh Legislative Council and conveys its deep sense of sympathy to the members of bereaved family."

‘‘ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు మాజీ సభ్యులు డా. ఎన్. జనార్ధన్ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది "

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి గారు 1935 వ సంవత్సరం ఫిబ్రవరి, 8 వ తేదీన నెల్లూరు జిల్లా వాకాడు గ్రామం నందు జన్మించారు. వీరు 1978, 1984 సంవత్సరాలలో శాసన పరిషత్తు సభ్యునిగా ఎన్నుకోబడ్డారు. వీరు 1989 వ సంవత్సరంలో తొలిసారిగా నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గం నుండి తొలిసారిగా ఎం.ఎల్.ఏగా ఎన్నికయ్యారు. వీరు మూడు సార్లు ఎం.పి గా ప్రాతినిధ్యం వహించారు. 1990 నుండి 1992 సంవత్సరం వరకు అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారు. వీరు 2014 వ సంవత్సరం మే, 9వ తేదీన మరణించారు. వీరి వయస్సు 79 సంవత్సరాలు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది).

Now, we will go for the discussion on Motion of Thanks on Governor's Address. Sri Adireddy Apparao will start the discussion.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన సంఘటన గురించి, శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి గారి గురించి సభ కొద్దిసేపు మాట్లాడితే బాగుంటుంది. ఎవరూ మాట్లాడకుండా ఎట్లా?

మిస్టర్ ఛైర్మన్ : సిట్టింగ్ మెంబర్‌గా ఉన్నప్పుడు వాళ్ల గురించి సభ మాట్లాడుతుంది. తరువాత సభను కూడా వాయిదా వేస్తాం. సంతాప తీర్మానం జరిగిన ఇన్సిడెంట్‌కు ఇచ్చాం.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, ఆయన మన మాజీ ముఖ్యమంత్రి.

MR. CHAIRMAN: Let the Legislative Affairs Minister come, I will talk to him. Please sit down.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, మంత్రి గారిని రమ్మన్నారు. మంత్రి గారు వచ్చి మూవ్ చేశారు.

MR. CHAIRMAN: Then I will adjourn the House and go for tea.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : హిమాచల్‌ప్రదేశ్ సంఘటన గురించి మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ ః సంతాపం ప్రకటించాం కదా. మామూలుగా జరిగిన ఇన్సిడెంట్ అది.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు ః అధ్యక్షా, క్రొత్త రాష్ట్రంలో శాసన మండలికి ఛైర్మన్‌గా ఉన్న మీకు మా హృదయపూర్వక నమస్కారాలు తెలియపరుస్తున్నాను.

అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంలో 1995-96వ సంవత్సరంలో రెండవ తరం సంస్కరణలు ప్రారంభించబడిన సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో అర్థికాభివృద్ధిని పెంచి, దారిద్ర్యాన్ని నిర్మూలించడం కోసం దాదాపు ఒక దశాబ్దం పాటు కఠినంగా ఆర్థిక సంస్కరణలు అమలయ్యాయి. 1990 దశాబ్దం మధ్యలో సమాచార, సాంకేతిక రంగాలలో మార్పు వచ్చింది. ఈ కాలంలో భూమి, నీరు, అటవీ వనరులు భాగస్వామ్య నిర్వహణ విషయంలో గణనీయమైన మార్పులు చేయడం జరిగింది. మునుపటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక బృందాలు మరియు డ్వాక్రా గ్రూపులు ప్రపంచ విజయగాథగా నిలిచాయి. వీటి ద్వారా సామాజిక సమీకరణ, సామాజిక సాధికారత, సమాజ నిర్మాణం, పేదరిక నిర్మూలన కీలకంగా మారాయి. ఈ చర్యలు ఆర్థిక సంస్కరణలలో అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరును తెచ్చిపెట్టాయి. అయితే, ప్రభుత్వం నుండి తగినంత మద్దతు లేకపోవడం వల్ల ఈ బృహత్తర ఉద్యమం 2004 వ సంవత్సరం నుండి వేగంగా క్షీణించడం ప్రారంభమైందని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, దురదృష్టవశాత్తు గత దశాబ్దంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయంలో ముఖ్యంగా సహజవనరుల కేటాయింపు అంశంలో అనేక అవకాశాలను కోల్పోవడం జరిగింది. ప్రభుత్వ ఆర్థిక వనరులను పెంచుకోవడంలో అలాగే ప్రభుత్వ రాబడి వృథాను అరికట్టడంలో విఫలం కావడం జరిగింది. ఆ విధంగా రాష్ట్ర అభివృద్ధిని ఆటంకపరచడం జరిగిందని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, దీనిని బట్టి అర్థమయ్యేది ఏమిటంటే... 1994వ సంవత్సరం నుండి 2004 వ సంవత్సరాల కాలంలోనే రాష్ట్రం బాగా అభివృద్ధి చెందింది. అంతకుముందు గాని, ఆ తరువాత గాని రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిని సాధించలేకపోయిందని చెప్పడం జరిగింది. దీని విషయంలో కొన్ని వివరణలు ఇవ్వదలచాను.

అదే యథార్థమైతే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) మరియు సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ (సిఎస్ఓ) ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం 2003-04 నాటికి రూ.23,450లు ఉంటే అదే 2014 సంవత్సరం నాటికి రాష్ట్ర తలసరి ఆదాయం రూ.89,000లకు పెరిగింది. అంటే 1994-2004ల మధ్య కాలంలో అంటే 10 సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరిగి ఉంటే రూ.23,450ల తలసరి ఆదాయం నుండి 2014 నాటికి అది రూ.89,000లు అయిందనే విషయాన్ని మనం గ్రహించాలి. అలాగే 1956వ సంవత్సరం నుండి 1994 వ సంవత్సరం వరకు దాదాపు 38 సంవత్సరాలు రాష్ట్రంలో రెవెన్యూ లోటు లేదు. అలాగే రెవెన్యూ మిగులు వచ్చేటప్పటికి రూ.128.44కోట్లుగా ఉందన్న విషయాన్ని మనం గ్రహించాలి. ఫలితంగా తీసుకున్న అప్పులు, రెవెన్యూ మిగులు రెండు కలిపి ఆ పీరియడ్‌లో మనం ఆస్తులను పెంచుకోవడం జరిగింది. దాని ఫలితంగానే 1994 సంవత్సరం నాటికి రాష్ట్రంలో ఆస్తులు, అప్పుల నిష్పత్తి చూస్తే 101ః 100 గా ఉన్నాయనే విషయాన్ని మనం గ్రహించాలి. అయితే 1994 నుండి 2004 వ సంవత్సరం వరకు చూస్తే.. రూ.21944కోట్ల రెవెన్యూ లోటు కనపడిందనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి.

రెవెన్యూ లోటు కారణంగా పది సంవత్సరాల పీరియడ్‌లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అప్పులను అసెట్స్ క్రియేషన్ కంటే రెవెన్యూ లోటును పూడ్చుకోవడానికి ఉపయోగించుకోవడం జరిగింది తప్ప గత 10 సంవత్సరాలలో జరిగిన మాదిరిగా అసెట్స్‌ను క్రియేట్ చేసుకునే విషయంలో మాత్రం కాదన్నది తమ ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను. ఫలితంగా 2000 సంవత్సరం నాటికి ఆస్తులు, అప్పుల నిష్పత్తి 45 ః 100 గా ఉంది. 31.03.1994 నాడు ఉన్న 101 ః 100 నిష్పత్తి కాస్తా 45ః100 గా ఎందుకు మారిందని చూస్తే.. ఆ పీరియడ్‌లో అప్పులు బాగా పెరిగాయనే విషయం బాగా స్పష్టంగా తెలుస్తోంది.

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, ఈరోజు రాష్ట్రానికి దాదాపు రూ.1.70 లక్షల కోట్ల అప్పులున్నాయి. 2003–04 వరకు చూసుకుంటే అప్పులు రూ.53వేల కోట్లుగా ఉంది. ప్రస్తుతం రూ.1.70 లక్షల కోట్ల అప్పులున్నాయంటే, ఈ పది సంవత్సరాల్లో అప్పులు ఎంత పెరిగాయనే దానిని ఒకసారి ఎస్టిమేట్ చేస్తే, దాదాపు ఆరోజు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సంవత్సరానికి యావరేజ్‌గా రూ.7వేల కోట్లు తీసుకువస్తే, ఇంచుమించు ఈ పది సంవత్సరాల్లో యావరేజ్ మీద రూ.12వేల కోట్లు అప్పు చేశారు. కాబట్టి ఈ పది సంవత్సరాల్లో అప్పులు చాలా పెరగడం వల్ల fiscal parameters లో కూడా అతి ప్రధానమైనటువంటి percentage to GSDP ఏదైతే ఉందో అది విపరీతంగా పెరిగింది. అదే కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కలసి ఉన్నప్పుడు debt percentage to GSDP 20 – 24 శాతం మధ్య ఉండేది. అదే ఈరోజు రాష్ట్రం విడిపోయిన తరువాత చూసుకున్నట్లయితే debt percentage to GSDP దాదాపు 30 శాతం కంటే ఎక్కువగా ఉన్నది. ఇది మన అసలు సమస్య.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే అప్పులు ఎక్కువగా జరిగాయనేది వాస్తవం కాదు. బడ్జెట్ ఫిగర్స్ చాలా స్పష్టంగా ఉన్నాయి. గత పది సంవత్సరాల్లో యావరేజ్ మీద 12వేల నుండి 15 వేల కోట్ల రూపాయల వరకు అప్పు తీసుకురావడం జరిగింది.

10.20am

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది కూడా మనం అర్థం చేసుకోవాలి. Borrowed loans ఎక్కువయ్యాయనేది it may be correct. But, he is comparing with the assets that were created in the State. The ratio of borrowing the loans vis-a-vis the creation of assets. గతంలో వంద వరకూ ఉన్న ఆస్తులు ఇప్పుడు 40శాతానికి ఏ విధంగా తగ్గాయి? అది రిలవెంట్ ప్రశ్నే గానీ, బారోయింగ్స్ ఎక్కువున్నాయి కరక్టే. But, pertinent question is the relationship between the borrowals and the assets.

శ్రీ యనమల రామకృష్ణుడు ః ఎస్సెట్స్, బారోయింగ్స్ కంపేర్ చేస్తున్నారు. బాగానే ఉన్నది. దానితోపాటు అవినీతిని కూడా కంపేర్ చేయవలసి ఉన్నది. తెచ్చినటువంటి డబ్బు ఎక్కడకు పోయిందనేదానిపై నేను బడ్జెట్‌లో మాట్లాడతాను. తీసుకువచ్చిన కోట్లాది రూపాయలు ఎక్కడకు పోయాయో కనపడడం లేదు. ఇవన్నీ కూడా క్యాలిక్యులేట్ చేస్తున్నాము. ఈరోజే ప్రభుత్వంలోకి వచ్చాము కాబట్టి జరిగినటువంటి విషయాలు తెలియాల్సి ఉంది. ఒకవేళ ఎస్సెట్స్ క్రియేట్ చేసి ఉంటే దానినికూడా అప్రిషియేట్ చేస్తాము. అవినీతి జరిగితే అది కూడా చెబుతాము.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, ఇప్పుడు నేను చెప్పిన అంకెలు ఏవో అల్లాటప్పాగా చెప్పినవి కావు. కాగ్, సియస్‌వో వాళ్ల ప్రచురించిన విషయాలు తప్ప వేరే కాదు. 45:100గా ఉన్న ఈ నిష్పత్తి 2004-14కి వచ్చేసరికి 103:100 కు రావడం జరిగిందని గ్రహించాలి. అంటే ఆస్తులు ఏ విధంగా పెరిగాయి, అవి తరిగిపోయి అప్పులు ఏ విధంగా పెరిగాయి, మళ్లీ ఆస్తులు ఏవిధంగా కూడబెట్టుకున్నామనే విషయాన్ని నేను ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ కాలంలో రెవెన్యూ మిగులు కూడా రూ.10,329కోట్లు అనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. ఇవే కాకుండా, వీటన్నింటినీ మించి రాష్ట్రప్రగతికి చాలా ముఖ్యమైన సూచిక రాష్ట్ర జిఎస్‌డిపి. 1994నుండి 2004 వరకూ మధ్య గల పది సంవత్సరాల సగటు వార్షిక అభివృద్ధి రేటు 5.72గా నమోదు అయితే, భారతదేశానికి అదే సమయంలో 6.2గా ఉన్నది. తరువాత 2004-14 సంవత్సరాల మధ్యలో సగటు వార్షిక అభివృద్ధి రేటు 8.23గా పెరిగింది. ఇవన్నీ చెబుతున్నానంటే మాకు ఏ పార్టీ మీద వ్యతిరేకత లేదు. యదార్థం ఈ విధంగా కూడా ఉంటుందని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. అలాగే, గవర్నరు గారి ప్రసంగంలో - "వనరులను వ్యర్థ పరచడం, సక్రమంగా లేని పాలనతోపాటు విభజన ప్రక్రియవల్ల రాష్ట్రంపైన మరియు అవ్యవస్థంగా ఉన్న రాష్ట్ర వనరులపైన ప్రతికూల ప్రభావం పడింది. ప్రణాళికేతర రాబడికి సంబంధించినంతవరకూ సమైక్యాంధ్రప్రదేశ్ రాష్ట్రం రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఉన్నది. రాష్ట్ర విభజనలో అనుసరించిన విధానం ఆంధ్రప్రదేశ్‌కు ప్రతికూలంగా ఉన్నది. రాష్ట్రం అన్ని ప్రధాన ఆస్తులను, వనరులను కోల్పోయింది. ఋణాలను తీర్చే స్తోమత లేకపోగా, ఋణబాధ్యత ఏర్పడింది. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటూ తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో పడనుంది. 1956నుండి రాజధాని నగరమైన ఒక్క హైదరాబాదులోనే కేంద్రప్రభుత్వం రూ.1.40కోట్ల రూపాయల ప్రజా పెట్టుబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూ.5.80 లక్షల కోట్ల పెట్టుబడి, ప్రైవేటు రంగం రూ.6లక్షల కోట్ల పెట్టుబడి పెట్టినట్లుగా అంచనా వేయబడింది. తదనుగుణంగా సహాయ చర్యగా తగినంత పరిహారాన్ని సమకూర్చలేదు. ఫలితంగా విభజన ప్రతికూల ప్రభావం రాష్ట్రంపైన దాని వనరులపైన రాబోయే కాలంలో తీవ్రంగా ఉంటుంది" అని గవర్నరుగారు చెప్పారు. అధ్యక్షా, ఈ రాష్ట్రం విడిపోవడానికి కారణం ఎవరు? రాష్ట్రం విడిపోకుండా సమైక్యంగానే ఉండాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీగా మేము ఎప్పుడూ ఒకే మాట చెప్పాము. రాష్ట్రం విడిపోతే ఇబ్బంది పడుతుంది. రాష్ట్రం సమైక్యంగా ఉంటేనే బాగుంటుంది అని చెప్పాము. ఆ బిల్లుపై సభలో చర్చించినప్పుడు, ఆస్తులను జనాభా ప్రాతిపదికన పంచలేదు గానీ, అప్పులను మాత్రం జనాభా ప్రాతిపదికన పంచారు, విద్యుత్తు వాడకం తెలంగాణాలో ఎక్కువ ఆంధ్రాలో ఉత్పత్తి ఎక్కువ వంటి విషయాలను మేము ఈ సభలో చర్చించాము. వీటన్నింటికి మించి ఆ బిల్లు లోక్‌సభలో, రాజ్యసభలో పాసవడానికి ఎవరు సపోర్టు చేశారు? కేవలం కాంగ్రెస్ పార్టీయే ఆ బిల్లును పాస్ చేయడానికి అవకాశం ఉందా? ఖచ్చితంగా బి.జె.పి. సపోర్టు లేకపోతే నిజంగా ఆ బిల్లు ఆగిపోయి ఉండేది. బి.జె.పి. సపోర్టు చేసింది కాబట్టే బిల్లు పాసయింది. రాష్ట్రం విడిపోయింది. ఈనాడు ఈ రాష్ట్రంలో బి.జె.పి.తో కలిసి ఏ పార్టీ ప్రయాణం చేస్తోంది అధ్యక్షా? ఈనాడు రాష్ట్రం విడిపోయింది, ఆర్థికసంక్షోభంలో పడబోతున్నాం, రెవెన్యూ డెఫిసిట్ ఉందని బాధపడుతున్నాం. యదార్థమది. దానిని ఎవరూ కాదనలేరు. అయితే, రూ.15వేల కోట్ల రూపాయలు ఎలా వచ్చింది? తెలియక మీరు హామీలు ఇచ్చారా? లేక తెలిసి హామీ ఇచ్చారా అనేదానిని ఈ ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. ఈనాడు కేంద్రప్రభుత్వం ఈ రాష్ట్రానికి సపోర్టు ఇస్తున్నది ఎవరో కాదు ఒకనాడు ఈ రాష్ట్రం విడిపోవడానికి కారణమైన బి.జె.పి. రాష్ట్రం విడిపోయినప్పుడు అనేకరకాలు మీ రాష్ట్రానికి సహకరిస్తామని బి.జె.పి.వారు చెప్పడం జరిగింది. కాబట్టి, వారితో అలయెన్స్ పెట్టుకున్నారు. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలి. ఆర్థిక సంక్షోభం వస్తుందని తెలిసే

మనం ఒప్పుకున్నాము. ఆ విధంగా జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఊహించారు. సామాన్యవ్యక్తి కూడా రాష్ట్రం విడిపోతే అందరం ఇబ్బందిపడతామనే విషయం గ్రహించారు. అయితే, ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు కూడా రాష్ట్రం విడిపోతే మాకేమీ అభ్యంతరం లేదని కేంద్రానికి ఉత్తరం ఇచ్చిన సందర్భం ఉన్నది. ఆనాడు సెక్రటేరియట్‌లో సీమాంధ్ర ఉద్యోగులంతా కలిసి ఈ ఉత్తరాన్ని వెనక్కి తీసుకోండి అని చెబితే అది జరగదని అన్నారు. మనం బెంగుళూరులో ఉండడం లేదా అని అన్నారు. మూడు, నాలుగు లక్షల కోట్ల రూపాయలు ఉంటే కొత్త రాజధానిని నిర్మించుకోవచ్చు అని అన్నారు. తప్పు లేదు. మనం నిర్మించుకుందాము. కొత్త రాజధాని కట్టుకోవడానికి మనకు కేంద్రప్రభుత్వం హామీలు ఇస్తుంది.

10.30 AM

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ ఆదిరెడ్డి అప్పారావుగారు బ్యాక్‌డోర్‌లో చేసినటువంటి సంఘటనలన్నీ మర్చిపోతున్నారు. ఎందుకంటే, ఆర్టికల్ '3' ప్రకారం వారు చాలా స్పష్టంగా లెటర్ ఇచ్చిన విషయాన్ని మర్చిపోతున్నారు. విభజనకు సంబంధించినంతవరకే ఆర్టికల్ '3' అప్లై అవుతుందని చాలా స్పష్టంగా ఉంది. ఆర్టికల్ '3' ప్రకారం వారి పార్టీ లెటర్ ఇచ్చిందంటే విభజన చేయాలని ఇచ్చిందా లేక విభజన వద్దని ఇచ్చిందా? ఆర్టికల్ '3' ప్రకారం విభజన వద్దని ఏ క్లాజులో లేదు. దానిలో ఉన్న క్లాజులన్నీ రాష్ట్ర విభజనకు మరియు సరిహద్దులకు సంబంధించి ఉంటాయి. దానికి సంబంధించి లెటర్ ఇచ్చి తర్వాత నాలుక కరచుకున్నారా వారు? ఆ లెటర్ మాత్రమే కాక వారికి మరియు కాంగ్రెస్ పార్టీకి మధ్య చీకటి ఒప్పందాలు ఏమి జరిగాయనేది కూడా వారు మర్చిపోతున్నారు. వాటన్నింటినీ బయట పెట్టవలసిన అవసరముంది, సందర్భం వచ్చినపుడు తప్పకుండా వాటిని బయట పెడతాము. ఎన్నికలలో మేము, బి.జె.పి.తో కలసి పోటీ చేయడం జరిగింది. మాకు ప్రజలు ఓట్లు వేసి అక్కడా మరియు ఇక్కడా అధికారంలో కూర్చోబెట్టడం జరిగింది. విభజన విషయంలో ఆర్టికల్ '3' ప్రకారం లెటర్ ఇచ్చారు కాబట్టే వారిని ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: అధ్యక్షా, చీకటి ఒప్పందాలు ఏమున్నా చీకట్లోనే ఉన్నాయి కాబట్టి అవి వెలుగులోకి రాలేదు. గౌరవ ఆర్థికశాఖా మంత్రిగారు వాటిని వెలుగులోకి తీసుకువస్తే సంతోషమే. చీకటి ఒప్పందాలు ఉన్నాయని వారు అంటున్నారు, మేము వింటున్నాము తప్ప అలాంటివేవీ లేవు.

ఒకప్పుడు ఈ రాష్ట్రం విడిపోవడానికి సహకరించినటువంటి బి.జే.పి.ని వారు రిక్వెస్ట్ చేసి వారి అధికారాన్ని ఉపయోగించి నిధులు తీసుకువచ్చి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతుందనే భావంతోనే నేను చెపుతున్నాను. విడిపోయిన మన రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నాయనేది అందరూ గ్రహిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో వనరులు ఏమి ఉన్నాయో, ఏమి చేయాలో తెలియడం లేదు. రాష్ట్రం అంధకారంలో ఉందన్న మాటలు వింటుంటే ఒక విషయం నాకు గుర్తుకు వస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత బ్రిటీష్ ప్రధానిగా అధికారం చేపడుతూ, విన్‌స్టన్ చర్చిల్ చేసిన ప్రకటన ఏమిటంటే, "రెండవ ప్రపంచ యుద్ధం వచ్చిన తర్వాత దేశమంతా నాశనం అయిపోయింది కాబట్టి నాదేశ ప్రజలకు నేను ఏమి ఇవ్వగలను, నా వద్ద ఏముంది, నా రక్తం, కన్నీరు, నా చెమట తప్ప నా వద్ద ఏమీ లేదు" అని ఆయన చెప్పినపుడు ఆ

దేశంలో ప్రజలంతా కూడా బెంబేలెత్తిపోయి "మన బ్రతుకులు ఎలా ఉంటాయి, మనం ఏ విధంగా అభివృద్ధిని సాధించగలుగుతాము, మనకు ఏమి వనరులున్నాయని" ఆవేదనకు గురవడం కూడా జరిగింది. రాష్ట్రం ఎలాగూ విడిపోయింది. నేడు మనం ఏమి చేయాలంటే, రాష్ట్ర విభజన బిల్లులో ఏవైతే కేంద్రప్రభుత్వం హామీలు ఇచ్చిందో, వాటన్నింటినీ ఖచ్చితంగా శ్రీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ద్వారా వారు తీసుకువస్తారనే నమ్మకం మాకుంది కాబట్టి వారు మన రాష్ట్రం కోసం కేంద్రప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని నిధులను తప్పకుండా తీసుకురావాలి.

2000 నుంచి 2012వ సంవత్సరం వరకూ అంటే 12 సంవత్సరాల కాలానికి రాష్ట్ర జి.ఎస్.డి.పి.లో మన సీమాంధ్ర ప్రాంతానికి ఎంత వాటా ఉంది, హైదరాబాదుతో కూడిన తెలంగాణ రాష్ట్రానికి ఎంత వాటా ఉందనే విషయానికి వస్తే, హైదరాబాదుతో కూడిన తెలంగాణకు, సీమాంధ్రకి జనాభా నిష్పత్తి చూస్తే, 58:42 గా ఉంది. ఆ 12 సంవత్సరాల కాలానికి సగటున రాష్ట్ర జి.ఎస్.డి.పి.లో సీమాంధ్రకు 57 శాతం, హైదరాబాద్‌తో కూడిన తెలంగాణాకు 43 శాతం ఉంది. రాష్ట్రం విడిపోయినప్పటికీ, మన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం విడిపోయిన నాటికి జనాభా ప్రాతిపదికనా, అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌కు తక్కువగా ఏమీ లేదు. కాబట్టి దానిగురించి బాధపడాల్సిన అవసరం లేదు. సీమాంధ్ర ప్రాంతంలో నాలుగు సముద్ర రేవులు, నాలుగు విమానాశ్రయాలు, అవి కాక మరో మూడు పోర్టులు రాబోతున్నాయి. స్టీల్ ప్లాంట్, హెచ్.పి.సి.ఎల్., మూడు ఫెర్టిలైజర్ ప్లాంట్లు సీమాంధ్ర ప్రాంతంలో ఉన్నాయి. రాజమండ్రిలో ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లు, సిమెంట్ ఫ్యాక్టరీలు కూడా ఉన్నాయి. ఇలాంటి వనరులు మనకు బాగానే ఉన్నాయి. కానీ, ఆంధ్ర ప్రాంతంలో ఐ.టి. రంగం లేదు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు హైదరాబాద్‌లో ఐ.టి. రంగాన్ని చాలా అభివృద్ధి చేశారని చెబుతారు. కాబట్టి, ఆంధ్ర ప్రాంతంలో కూడా ఆయన ఐ.టి. రంగాన్ని అభివృద్ధి చేస్తారనే నమ్మకం మాకుంది.

రెవెన్యూ లోటు రూ.15వేల కోట్లు ఉందని చెబుతున్నారు. ఆ లోటును కేంద్రప్రభుత్వ బడ్జెట్ నుండి పూరిస్తామనే వాగ్దానం కూడా కేంద్రం ఇవ్వడం జరిగింది. ఆ హామీని కేంద్రం అమలు చేసే విధంగా శ్రీ చంద్రబాబునాయుడు గారు ప్రయత్నించాలని తమరి ద్వారా నేను కోరుతున్నాను. నూతన రాజధాని విషయంలో ముఖ్యమైన భవనాలను నిర్మించడానికి కూడా సహకరిస్తామని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి ఆర్థిక సాయం అందజేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. కొత్త రైల్వే జోన్‌ని అభివృద్ధి చేస్తామని, రాష్ట్రాన్ని విడదీసినప్పుడు చేసిన చట్టంలో అనేకమైన హామీలను కూడా కేంద్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర విభజన చట్టంలోని క్లాజు 94.1,94.2,94.3,94.4 మరియు ఇతర సెక్షన్ల ప్రకారం కేంద్రం మన రాష్ట్రానికి ఏ రకంగా సహకరిస్తుందనేది స్పష్టంగా ఆ చట్టం ద్వారా చెప్పిందనే విషయాన్ని మనం గుర్తించాలి.

'చిన్న ప్రభుత్వం, ఎక్కువ పరిపాలన' అనే సిద్ధాంతం త్వరలో వాస్తవరూపం దాలుస్తుందని చెబుతున్నారు కాబట్టి పటిష్టమైన ప్రతిపక్షపార్టీగా వారు చేసే ప్రతి కార్యక్రమానికి కూడా మా సహాయ సహకారాలుంటాయని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

ఉ.10.40

(శ్రీ అధ్యక్షా, కొత్త రాష్ట్రాన్ని మనం ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలి, ఏ విధంగా మనం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావాలి అనే విషయాలతోపాటు సంక్షేమ కార్యక్రమాల గురించి కూడా ప్రభుత్వం దృష్టి సారించవలసి అవసరం ఉంది. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ విధి విధానాలు చేయడానికి ఒక మానిఫెస్టో విడుదల చేసింది. అందులో రైతుల రుణ మాఫీ అని ఉంది, దానిపై ఎలాంటి షరతులు లేవు. ఈ విషయం గమనించాలి. రైతు రుణ మాఫీ అనేటప్పటికి ఏ పార్టీ హామీ ఇచ్చినా రైతులందరూ మా రుణాలను మాఫీ చేస్తారు, మా జీవితాలు బాగుపడతాయి అని వారు నమ్మినప్పుడు ఓట్లేస్తారు. నమ్మి ఓట్లు వేశారు కాబట్టి మీరు అధికారంలోకి రావడం జరిగింది. అయితే, ఈ రోజు జరుగుతున్న విధానమేమిటంటే, రైతులకు రుణ మాఫీ అన్నప్పుడు బయట వార్తలు చాలా విధాలుగా వినబడుతున్నాయి. ఎందుకంటే రుణ మాఫీ అనేది పూర్తిగా ఉంటుందా, లేకపోతే ఏ విధంగా ఉంటుంది అనే విషయమై చర్చలు జరుగుతున్నాయి. చంద్రబాబునాయుడు గారు నేను ముఖ్యమంత్రిని అయిన వెంటనే మొదటి సంతకం రైతుల రుణ మాఫీ అన్నారు తప్ప, రైతుల పంటల మీదనా, లేక దానిపై ఒక కమిటీ వేసి, కమిటీ విధివిధానాలు పరిశీలించి, దాని ప్రకారం నేను రుణ మాఫీ చేస్తాను అని అనలేదు.

మా దగ్గర మానిఫెస్టో ఉంది, రైతు రుణ మాఫీ అని ఖచ్చితంగా అన్నారు. అయితే ఇవాళ లక్ష రూపాయలు మాఫీ చేయాలా, యాభైవేలు మాఫీ చేయాలా అనే ఆలోచనలో పడుతున్నారు. అయితే కొన్ని సూచనలు ఇవ్వడానికి కోటయ్య కమిటీని వేశారు, కమిటీ 22వ తేదిన మొదటి నివేదిక ఇవ్వాలని, ఆ తరువాత 45 రోజులకు చివరి నివేదిక ఇవ్వాలని అనుకున్నారు. కానీ 22వ తేది అయిపోయింది, ఆయన ఇంతవరకు నివేదిక ఇవ్వలేదు. ఆయన ఏమంటున్నారంటే.. మీరు ఎంత మొత్తం వరకు భరించగలరో చెపితే అప్పుడు నేను విధి విధానాలు రూపొందించి ఇస్తాను అని. ఇది ఎంత విడ్డూరం! విధి విధానాలు ఆయనకు అప్పగిచ్చినప్పుడు న్యాయ సమ్మతమైన విధానాన్ని చెప్పవలసిన కమిటీ, మీరు ఏమి చెపితే దాన్ని బట్టి విధి విధానాలను తయారు చేస్తామని చెపుతున్నారు.

రెండవది, మేము ఆర్‌బిఐతో మాట్లాడుతున్నాం, అలాగే కేంద్రప్రభుత్వంతో కూడా మాట్లాడాలి అని అంటున్నారు. ఈ విషయంలో ఆర్‌బిఐ మీరు డబ్బు కట్టండి, డబ్బు కడితేనే కానీ కొత్త రుణాలు, రీ-షెడ్యూల్ చేయమని, ఒకవేల కరువు మండలాలేమైనా ఉంటే, ప్రభుత్వం ఆ కరువు మండలాలను 90 రోజుల్లో గిర్తిస్తే, ఆ కరువు మండలాల్లోని రైతులకు మాత్రమే బకాయిలు మాఫీ చేసి, రీషెడ్యూల్ చేస్తామని స్పష్టంగా చెప్పింది. అయితే మేము ఒకటే కోరుతున్నాం, ఇప్పటికే కాలాతీతం అయిపోతుంది, ఖరీఫ్ సీజను ప్రారంభమైయింది, పాత రుణాలు చెల్లించకపోతే కొత్త రుణాలు ఇవ్వరు. కొత్త రుణాలు ఇవ్వకపోతే పంటలకు బీమా ఉండదు. పంటలకు బీమా లేకపోతే ఆరుగాలం కష్టపడి ఎక్కడినుంచో రుణాలు తెచ్చి పంటలు వేస్తే, చివరికి ఏ తుఫాను లాంటి విపత్తులు సంభవించినప్పుడు రైతులు పంటను నష్టపోయి బాధపడే అవకాశం ఉంది. కాబట్టి రైతుల గురించి త్వరితగతిన నిర్ణయం తీసుకొని మాట ఇచ్చిన ప్రకారం దాన్ని పూర్తి చేయాలని నేను కోరుతున్నాను.

మిస్టర్ చైర్మన్ ః ముగించండి.

ముగిస్తాను, సార్ మధ్యలో అంతరాయం వచ్చి కొంత సమయం వృధా అయింది. చెరకు రైతు విషయం వచ్చేటప్పటికి, షుగర్ ఫాక్టరీ యాజమాన్యానికి, చెరుకు రైతులకి ఒక ఒప్పందం ఉంటుంది. వారి ఒప్పందం ప్రకారం రైతులకు బ్యాంకు రుణాలు మంజూరవుతాయి, రైతులు పండించిన చెరుకును ఫాక్టరీకి ఇస్తారు. ఇచ్చిన సరుకును బట్టి వారు రైతుల అకౌంట్లలో డబ్బులు వేస్తారు, డబ్బును బ్యాంకులో వేసినప్పుడు బ్యాంకు వారు తీసుకున్న అప్పును మినహాయించుకొని మిగిలిన మొత్తాన్ని రైతులకు ఇచ్చే సాంప్రదాయం ఇప్పటి వరకూ నడుస్తుంది. అయితే ఆ చెరకు రైతులు కూడా ఈ రుణ మాఫీ మాకూ వర్తిస్తుందా అని ఎదురు చూస్తూ ఉండగా, ఫ్యాక్టరీ వారు రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం, బ్యాంకు వారు రైతుల ప్రమేయమే లేకుండా వారి ఖాతాల్లోని డబ్బులను బకాయిల క్రింద జమ చేసుకోవడమూ జరిగింది. ఈ మొత్తం బకాయిలు రూ. 148.00 కోట్లుగా ఉంది, ఈ రూ.148.00 కోట్ల రుణాలు మాఫీ అయ్యి మా డబ్బు మాకు వస్తుందా, రాదా? మా పరిస్థితి ఏమిటి, మేము రోడ్డున పడ్డాము అని రైతులు ఆవేధనకు గురవుతున్నారన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. అదేవిధంగా బంగారంపై తెచ్చిన రుణాలు కూడా వాటిని మహిళలు తెచ్చారా, రైతులు తెచ్చారా, అనే విషయాలన్నిటిపైనా కాలయాపన చేసుకుంటూ పోతే, ఖరీఫ్ సీజను దాటిపోతే చాలా కష్టము. వ్యవసాయం అనేటువంటిది ఎప్పుడు నాట్లు వేయాలి, ఎప్పుడు ఎరువులు వేలాలి అనేది ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది, ఆ ప్రోసీజరు తప్పితే రైతులకు నష్టము కలుగుతుంది. రైతుల సంక్షేమ ప్రభుత్వంగా చెప్పుకునే ఈ తెలుగుదేశం ప్రభుత్వం ఖచ్చితంగా మానిఫెస్టోలో ఇచ్చిన హామీని తు.చ. తప్పకుండా యధావిధిగా అమలు చేయాలని కోరుకుంటున్నాను.

అలాగే రైతులకు తొమ్మి గంటల విద్యుత్తునిస్తాం అన్నారు, ఇవాళ మూడు గంటలు కూడా విద్యుత్తు ఇవ్వలేని పరిస్థితుల్లో తొమ్మిగంటలు ఇస్తామనడాన్ని నేను అభినందిస్తున్నాను. అలాగే ఇచ్చే విద్యుత్తు పగటి వేళ సింగిల్ స్పాన్‌లో ఇవ్వాలని కోరుకుంటున్నాం. ఎందుకంటే రాత్రుల్లో, అమావాస్య చీకట్లలో రైతులు పాము కాటుకు గురై మరణించే ప్రమాదం ఉంది, కనుక వ్యవసాయదారులకు అనుకూలంగా ఉండాలంటే పగటి వేళ సింగిల్ స్పాన్‌లో విద్యుత్తు ఇవ్వాలని కోరుతున్నాం.

(ఆ సందర్భంలో కొందరు ప్రతిపక్ష సభ్యులు తుంపర సేద్యానికి ఇస్తున్నారు కాదా అని వ్యాక్యానించగా, తుంపర సేద్యం అనేది వరి పంటకు ఉపయోగపడదు, అది పండ్ల తోటలకు, కొబ్బరి తోటకు ఉపయోగపడుతుంది. ఇది ఒక రైతుగా నాకు అనుభవం ఉంది కాబట్టి చెపుతున్నానని ఆయన సమాధానం ఇచ్చారు.

(మీరు రైతా అని మిస్టర్ చైర్మన్ గారు ప్రశ్నించగా, అవును నేను రైతును సార్ సభ్యులు శ్రీ ఆదిరెడ్డి అప్పారావు అని సమాధానం చెప్పారు, మరలా ఎన్ని ఎకరాలున్నాయని ప్రశ్నించగా, ఆయన నవ్వి తన ప్రసంగం కొనసాగించారు)

మరొక విషయం సార్, వికలాంగుల శాతం 80 ఉంటేనే రూ.1500 పెన్షన్ అని చెప్పారు, కానీ ఇప్పటి వరకు 40 శాతం నుంచి 70 శాతం ఉన్నవారు రూ.500 పెన్షన్ పొందుతున్నారు. ప్రస్తుతం రూ.1500 పెన్షన్ పొందడానికి వికలాంగ శాతం 80 ఉండాలి అంటే, 40 శాతం నుంచి 79 శాతం ఉన్నవారి పరిస్థితి ఏమిటి? వికలాంగ శాతం 40, 60, 70 శాతం ఉంటే వారు వికలాంగులు కారా? ఎవరైతే గతంలో వారి వారి వికలాంగ శాతాన్ని బట్టి రూ.500 పెన్షన్ పొందుతున్నారో

వారందరికీ రూ.1500 పెన్షన్ ఇవ్వాలని మేము మనవి చేస్తున్నాం. మీరు మానిఫెస్టోలో రూ.1500 పెన్షన్ అని అన్నారే తప్ప వికలాంగ శాతం 80 ఉంటే అని చెప్పలేదు. ఇప్పుడు కొత్తగా వారు మెడికల్ సర్టిఫికేట్లు తెచ్చుకోవాలన్నప్పుడు, వారు పడే బాధలు స్థానికంగా మాకు తెలుసు. డాక్టరు గారేమో ఇవ్వనంటాడు, వీరేమో ధృవీకరణ ప్రతం ఇవ్వనిదే కదలనంటారు, సర్టిఫికేట్లు ఎలాగైనా కావాలన్నప్పుడు వారు చాలా ఇబ్బందులు పడ్డారు. కనుక దయచేసి షరతులు పెట్టకుండా మానిఫెస్టోలో చెప్పినట్లుగా రూ.1500 పెన్షన్ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

ఉ.10.50

అధ్యక్షా, ఇప్పుడు ఇంటికొక ఉద్యోగమన్నారు. అయితే ఉద్యోగం ఇవ్వలేనప్పుడు రు.1000 నుండి రు.2000 వరకు నిరుద్యోగభృతి ఇస్తామని చెప్పడం జరిగింది. కానీ యువతను ఎంకరేజ్ చెయ్యడం కోసం ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నాము. అయితే ఉన్న ఉద్యోగాలు ఊడిపోతున్నాయనీ, నిరుద్యోగం పెరిగిపోతోందని చెప్తున్నారు. అది ఎంత వరకు నిజమో తెలియదు. నేను ఇంకా లోతులోకి వెళ్ళదలచుకోలేదు. అయితే జాబు రావాలంటే బాబు రావాలని ఆనాడు ఎన్నికలప్పుడు కూడా చెప్పారు. నేను దేనినీ కామెంట్ చేయడంలేదు సార్. ఉన్న యథార్థాన్ని చెప్తున్నాను. చీకట్లో కాకుండా వెలుతురులోని విషయాలే మేం చెప్తున్నాము.

శ్రీమతి పమిడి శమంతకమణి : అక్కడే ఉంటారు మీరు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : నువ్వు ఇక్కడికొస్తావు. నేను అక్కడికొస్తాను. చాలా వాగ్దానాలున్నాయి. వారిచ్చినటువంటి మేనిఫెస్టోను చూడండి. అవన్నీ కూడా అమలుచేస్తారనీ, అమలవుతాయని గంపెడు ఆశతోటి రైతుల దగ్గరి నుంచి, మహిళా సంఘాల నుంచి అందరూ కూడా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశారు. పార్టీ అధికారంలోకి వచ్చింది సంతోషం. అయితే ఇచ్చిన హామీలన్నీ కూడా చంద్రబాబునాయుడుగారు తప్పకుండా నెరవేరుస్తారనే నమ్మకం మాకుంది. నెరవేర్చాలని కూడా కోరుకుంటున్నాము. అయితే ముఖ్యంగా దేశానికి వెన్నెముక అయిన రైతు అందరికీ పట్టెడన్నం పెడ్తున్నారు. అలాంటి రైతుకు కండీషన్‌లు పెట్టకుండా, ఏదైతే రుణమాఫీ అన్నారో వాటిని అమలుచేయండి. ఇవాళ మళ్ళీ 2013-14 వరకే రుణమాఫీ అంటున్నారు. వీటిని అమలుచేయకపోతే త్వరలోనే రైతుల ఆత్మహత్యలని మనం మళ్ళీ పేపర్లో చూస్తాము. ఆ విధంగా రాకూడదనే నేను కోరుకుంటున్నాను. జాబు పోయిందని ఇంజనీరింగ్ కాలేజీలో ఒక లెక్చరర్ ఇవాళ ఆత్మహత్యా ప్రయత్నం చేశారు.

మనమందరమూ కలిసి ఈ కొత్త రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడంలో పాలుపంచుకుని ఏ విధంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనేది ఆలోచించాలి. అలాగే ఈ క్యాపిటల్ విషయానికి వచ్చేటప్పటికి, ఆరోజు మద్రాసు నుండి కర్నూలు, కర్నూలు నుండి హైదరాబాద్ వచ్చాము. ఇవాళ మన క్యాపిటల్ ఎక్కడుందో కూడా అర్థంలేని పరిస్థితిలో ఉంది. కచ్చితంగా ఒక నిర్ణయం తీసుకోవాలి. బయట ప్రజలలో మాత్రం అభద్రతా భావం, భయాందోళనలు రాకుండా ఏమి ఉన్నా సరే దానిని కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం యొక్క సహాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారనీ, చంద్రబాబునాయుడుగారు చెయ్యాలనీ కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఇటీవలి ప్రజాతీర్పు ఫలితంగా, పది సంవత్సరాలు సుదీర్ఘ విరామం తరువాత అధికారంలోకి వచ్చిన మిమ్మల్ని అభినందిస్తున్నాము. మేము మీతో కలిసి పనిచేస్తాం. సందర్భం వచ్చినప్పుడు విమర్శిస్తాం. అదే సందర్భంలో మా పరిమితిని, మా ప్రత్యేకతను దృష్టిలో పెట్టుకుని మేము సలహాలిస్తాం. ఎందుకని సీట్లు మార్చారో మాకు తెలియదు కానీ మమ్మల్ని సభ మధ్యలోకి తెచ్చారు. బహుశా తటస్థులుగా మీరుండండి ఆ వైపుకి, ఈ వైపుకి ఒరిగిపోకుండా అని తీసుకువచ్చినట్లున్నారు. ఈ వైపు ఒరిగిపోతామో, ఆ వైపు ఒరిగిపోతామో అనుకోకండి. మధ్యలోనే ఉంటాము. సందర్భం వచ్చినప్పుడు మిమ్మల్నీ ప్రస్తావిస్తాం. వాళ్ళని ప్రస్తావిస్తాం.

మిస్టర్ ఛైర్మన్ : సీట్లు తగ్గాయి కాబట్టి అందర్నీ స్ప్లిట్ చేశారు. అప్పుడు ఒక్కొక్కరికి ఒక్కొక్క సీటు ఉండగా, ఇప్పుడు రెండు సీట్లకి ఒకరు కూర్చోవచ్చు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : ఏమో సార్, మీకు సరిగ్గా ఎదురుగా ఉన్నాము మేము.

ఎన్నికలు చాలా బాధాకరమైన నేపథ్యంలో జరిగి, ప్రజలు దానిని కొంత మరిచిపోయి ఒక గొప్ప ఆకాంక్షతో, ఒక గొప్ప ఆశతో ఓటు వేశారు. అభివృద్ధి, సుపరిపాలన, నిజాయితీ, స్థిరత్వం వీటికి స్పష్టమైనటువంటి నిర్వచనం లేకపోతే, ప్రణాళిక లేకపోతే ఇవి గాలి మాటలు అయిపోతాయి. మధ్యతరగతి వర్గం పేదల్ని కొంచెం వెనక్కి నెట్టేసింది. ఈ ఎన్నికల్లో పేదల అజెండా అసలు ముందుకు రాలేదు. రాజకీయ పార్టీలు ముందుకు తేలేదు. ప్రజలు కూడా ఆ అజెండాతో ముందుకు రాలేకపోయారు. దురదృష్టవశాత్తు ఆ వర్గంవారి వాయిస్ ఈ ఎన్నికలలో ప్రతిఫలించాల్సినట్లుగా ప్రతిఫలించలేదు. మధ్యతరగతి వర్గం, యువకులు, చదువుకున్నవాళ్ళు, పట్టణాల్లో ఉన్నవాళ్ళు, అన్ని వర్గాల్లోను అంతో ఇంతో పైకొచ్చినటువంటి వాళ్ళూ అటు కేంద్రంలో కానీ, ఇటు రాష్ట్రంలో కానీ ప్రభుత్వాలను ఎన్నుకోవడమనేది జరిగింది. ఈ సందర్భంలో తప్పనిసరిగా కింది వర్గాల గురించి కూడా ఈ మధ్యతరగతి వర్గమే ఆలోచించకపోతే పరిణామాలు అంత న్యాయంగా ఉండవు. అలాగే ఈ ఎన్నికలలో ప్రవహించిన ధనం తీరు చాలా బాధాకరమైనది. దానికంటే బాధ కల్తీ మద్యం. నాకు నిన్న బాగా చదువుకున్న కొత్తగా గెలిచిన ఒక దళిత ఎం.ఎల్.ఏ కనిపించారు. ఆయన మాట్లాడుతూ “సార్, కోర్టులో ఓడిపోయినవాడు బయట ఏడుస్తాడనీ, గెలిచినవాడు ఇంట్లో ఏడుస్తాడనీ ఎప్పుడో అన్నారు. ఇప్పుడు మా పరిస్థితి కూడా అలాగే ఉంది. అంత ఖర్చు పెట్టాల్సి వచ్చింది” అన్నారు. ఇంత మద్యం, అదీ కల్తీమద్యం బాధాకరమైన పరిస్థితి. ఈ రకమైన ఎన్నికలు జరిగితే ఇప్పుడు కూర్చున్న మనం కూడా తరువాత ఎన్నికలలో ఉండలేకపోవచ్చు. ఆ పరిస్థితి వస్తుంది. బహుశా భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనట్లుగా, తెలంగాణాలో కూడా లేనట్లుగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ డబ్బు, కల్తీమద్యం ఎన్నికలలో ఇంత పాత్ర పోషించాయి. ఇది పార్టీలకు అతీతమైన వ్యవహారం. అందరూ ఆ పని చేయాల్సి వచ్చింది. చేసిన తరువాత ఇప్పుడు అందరూ చేతులు కాలాయని బాధపడుతున్నారు.

మేము పోటీచేసినప్పుడు జేబులో నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా చేశాము. ఈరోజుకి కూడా మాకు వస్తున్న అలవెన్స్‌లో యాభై శాతం మమ్మల్ని గెలిపించిన సంఘాలకు మేము ఇస్తూ ఉన్నాము. వాస్తవం ఇది. గత మూడేళ్ళకి సంబంధించి ఎంత అలవెన్స్‌లు వచ్చాయి? ఎవరెవరికి ఎంత ఇచ్చామనే దానిని బహిరంగంగా ప్రకటించి వేలమందికి

ప్రింట్ చేసి పంచాము. నేను గొప్పగా ఏమీ చెప్పడంలేదు. అందరూ అలా ఉండాలని చెప్పి కూడా నేను కోరడంలేదు. మనకు కూడా ఇది మంచిదని మాత్రమే చెప్తున్నాము. అయితే అదే సందర్భంలో ప్రజల శక్తి ఏమిటో కూడా ఈ ఎన్నికలలో తేలింది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించలేదు. ప్రజలు శిక్షించారు. కఠినంగా శిక్షించారు. మీరు చీకట్లో శాసనాలు చేసి, మైకులు ఆపేసి, టీవీలు కూడా ఆపేసి ఆ బిల్లును మీరు పాస్ చేసినదానికి ప్రజలు ఏమి గుణపాఠం చెప్పాలో ఆ గుణపాఠం అంత కఠినంగా చెప్పారు. దాంట్లో మంచి ఏదైనా ఉంటే నేర్చుకోవడానికి ప్రయత్నం చేద్దాము కానీ ఎకసెక్కాలాడినట్లుగా అయితే ఉపయోగం ఉండదు. అసలు నాకైతే ఈ ఎన్నికలలో ప్రజలు ఎంత గొప్పవాళ్ళో, ఎంత శక్తివంతులో అర్థమవుతోంది. ఎంతపెద్ద రాజకీయ శక్తినైనా అయిదు నిముషాల్లో అంతర్థానం చెయ్యగలరనేది నిరూపితమైనది. కాబట్టి ప్రజలమీద ఆ నమ్మకంతోనే పనిచేద్దాం. అలాగే కొత్తగా ఏర్పడిన కౌన్సిల్ కూడా మంచి కంపోజిషన్ ఉంది. అన్ని పార్టీలకి మంచి ప్రాతినిధ్యం ఉంది. అన్ని వర్గాలకి ప్రాతినిధ్యం ఉంది. యాభైమందిమి మాత్రమే ఉన్నాము. ఎక్కువసేపు మాట్లాడడానికి అవకాశముంది. కొంచెం హాయిగా, రాజకీయాలకి అతీతంగా, అంతా అతీతంగా చేయలేరనుకోండి, అకడమిక్‌గా, ప్రొఫెషనల్‌గా మాట్లాడుకునేదానికి ఎక్కువ సమయాన్ని ఉపయోగించుకోవచ్చు. ఆ రకంగా ఉపయోగించుకునే ప్రయత్నం చేద్దాం.

ఇకపోతే అభివృద్ధిని గురించిన చర్చ ఇప్పుడు జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌గారి ప్రసంగం ద్వారా ఒక మాట చెప్పింది. మేము అన్ని రంగాలకు సంబంధించి శ్వేతపత్రాన్ని తేబోతున్నామని చెప్పారు. దయ ఉంచి తొందరగా తీసుకురండి. ఊరికే ఉన్న పరిస్థితి గురించి చెప్పడమే కాకుండా, ఈ పరిస్థితిని సరిదిద్దడానికి ఏమి చేయాలని అనుకుంటున్నారో ఆ దార్శనికత, ఆ దృక్పథము, ఆ ప్రణాళిక కూడా ఉండే విధంగా మంచి శ్వేతపత్రాలను మీరు తీసుకురండి పెద్ద ఎత్తున అన్ని వైపులనుంచి దానికి అవకాశమివ్వండి. తప్పకుండా చర్చిద్దాం. ఆ చర్చలలో మేము కూడా పాల్గొంటాము. ఇప్పటికే నాగార్జున యూనివర్సిటీ వాళ్ళు అవశేష ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వనరులు, పరిస్థితులను బట్టి ఏ రకమైన అభివృద్ధి ఉంటే బాగుంటుందో తెలియచేస్తూ ఒక పెద్ద పుస్తకాన్ని తీసుకొచ్చారు.

ఉ.11.00 & 11.10

ఈ విధంగా అనేక రకాలైనటువంటి అకడమిక్ సెక్షన్స్‌లో కూడా లోతుగా అధ్యయనం చేసి దానిపై చర్చ చేయండి. హడావిడిగా ఏదో అనుకున్నట్లుగా చేస్తే ఫలితం ఉండదు. అభివృద్ధిని గురించి మాట్లాడేటప్పుడు man is measure of everything. ఏ అభివృద్ధి అయినా మానవుడి ఆధారంగానే కొలత వేయాలి. Development is freedom. అభివృద్ధి అనేది మనిషిని విముక్తి చేయాలి. స్వేచ్ఛాజీవిగా మార్చాలి. మనిషిని కేంద్రంగా చేసుకున్నటువంటి అభివృద్ధి మాత్రమే నిజమైనటువంటి అభివృద్ధిగా ఉంటుంది. మనకు పలు రకాలైన అభివృద్ధి గురించి అర్థశాస్త్రవేత్తలు చెపుతారు. యూరప్‌లో దీర్ఘకాలికమైనటువంటి అభివృద్ధి జరిగింది. దాదాపుగా వంద, రెండువందలు, మూడు వందల సంవత్సరాలకు గానీ ఆ అభివృద్ధి ఒక కొలిక్కి రాలేదు. ఆ తరువాత మంచి అభివృద్ధికి నమూనాగా వ్యవసాయం, పరిశ్రమలు రెండూ సమానంగా అభివృద్ధి చెందడమనేటటువంటిది జరిగింది. ఇప్పుడు 'ఆంత్రోపో సెంట్రిక్' అభివృద్ధిని గురించి మాట్లాడుతున్నారు. భారీ పరిశ్రమలు, భారీ ప్రాజెక్టులు లేకుండా ఉదాహరణకు శ్రీలంకను ఒక మోడల్ క్రింద చూపిస్తున్నారు. కానీ, పర్యావరణాన్ని కాపాడుకుంటూ, మానవుడు పర్యావరణ

మిత్రుడుగా ఉండేటటువంటి విధంగా సస్టైనబుల్‌గా ఉండే అభివృద్ధిని ఆధునిక నమూనాగా ఈ రోజు తీసుకువస్తున్నారు. అర్థశాస్త్రం ఏం చెపుతుందో అందరికీ తెలుసు. అభివృద్ధికి సంబంధించిన మూలసూత్రం ఏమిటంటే – వచ్చినటువంటి ఆదాయంలో తాను వినియోగించుకోదలచినదానిని వినియోగించుకుని, మిగులు ఉంటే అది పొదుపుగా మారి, ఆ పొదుపు పెట్టుబడిగా రూపాంతరం ఎంత చెందగలిగితే అంతగా ఆ దేశం అభివృద్ధి చెందగలుగుతుంది. కాబట్టి, ఆదాయం మనిషి వినియోగాన్ని మించి ఉండాలి. అంటే, ఒక వ్యక్తి అవసరాలను తీర్చి ఇంకా మిగులు ఉండేటట్లుగా ఆదాయం ఉండాలి, ఆ మిగులు పొదుపులోకి రావాలి, ఆ పొదుపు పెట్టుబడిగా మారాలి. చైనా ఆర్థికాభివృద్ధికి సంబంధించినంతవరకూ ఈ రోజుకు కూడా మనం గమనించినట్లయితే, బయటనుంచి వచ్చిన ఎఫ్.డి.ఐ.లు అంతా ఒక వైపు ఉంటే, చైనా ప్రజలు మిగిల్చినటువంటి పొదుపు మొత్తాలు అసలైనటువంటి పెట్టుబడిగా ఉన్నమాట వాస్తవం. అందువల్ల, అభివృద్ధిని గురించి మాట్లాడుకునేటప్పుడు ఎక్కడెక్కడికో వెడితే చాలదు. ఉదాహరణకు కేరళ రాష్ట్రంలో తలసరి ఆదాయం చాలా తక్కువ. కానీ, పేదరికం కూడా చాలా తక్కువ. తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటే, పేదరికం తక్కువగా ఉంటుందనేది ఏమీ లేదు. ఉదాహరణకు 11శాతం మాత్రమే కేరళ రాష్ట్రంలో పేదరికం ఉంది. శ్రీలంకను కూడా దీనికి ఒక మోడల్‌గా చెపుతున్నారు. ఈ రోజు కేరళ రాష్ట్రమును మాత్రమే ఒక దేశం క్రింద విడదీసి చూసినట్లయితే, 75 సంవత్సరాల ఆయుః ప్రమాణం ఉండడంతోబాటు మానవ వనరుల అభివృద్ధి మరియు సమగ్రమైన అభివృద్ధికి సంబంధించినంతవరకూ యూరప్ దేశాలతో సమానంగా ఉంది. ఇది వాస్తవం. కాబట్టి, మనం అభివృద్ధిని గురించి మాట్లాడుకునేటప్పుడు అన్ని కోణాల గురించి కూడా మాట్లాడుకోవాలని, దీనిమీద పెద్ద ఎత్తున చర్చ జరగాలని నేను కోరుతున్నాను. అనేక వైపుల నుంచి అనేక మంది అనేక రకాలుగా మాట్లాడండి. ఒక కన్‌క్లూజన్‌కు వచ్చేటప్పుడు కొంత రాజకీయ కోణాలు జతచేరితే, చేరవచ్చు కానీ, ఈ అకడమిక్ చర్చకు సంబంధించి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విద్యారంగం నుంచి వచ్చినవారిగా మేము కోరుతున్నాము.

అధ్యక్షా, కేంద్రప్రభుత్వం రూ.1.40 లక్షల కోట్లు, రాష్ట్రప్రభుత్వం రూ.5.80 లక్షల కోట్లు రాష్ట్రం, ప్రైవేటు రంగం రూ.6 లక్షల కోట్లు మొత్తం రూ.13.20 లక్షల కోట్ల పెట్టుబడులతో హైదరాబాదు అభివృద్ధి చెందిందని అన్నారు. ఒక వేళ ఆ రకంగా అభివృద్ధి జరిగితే జరిగింది. మళ్ళీ ఇంకొకదానిని మాత్రం ఆ రకంగా అభివృద్ధి చేసే ప్రయత్నం చేయకండి. దీనివల్ల ప్రయోజనమేమీ ఉండదు. పెద్ద రాజాధాని, అందమైన రాజధాని ఉంటే ఆ దేశం అభివృద్ధి చెందిందని నేనైతే ఇప్పటిదాకా ఎక్కడా చదవలేదు. మంచి రాజధాని అవసరం. కానీ, రాజధానితోనే సర్వం పరిష్కారమయ్యేది కాదు. రాజధానిగా మనం హైదరాబాదును అభివృద్ధి చేసుకున్న తీరు ఒక గుణపాఠం. ఈ గుణపాఠాన్ని ఏ మాత్రం మరచిపోకుండా ఉండడమనేది ఎల్లప్పుడూ అవసరమే. ఎందుకోగాని మాటిమాటికి సింగపూర్, సింగపూర్ అని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కి, సింగపూర్‌కి పోలికేమి లేదు అధ్యక్షా! సింగపూర్ అది ఒక నమూనా, చిన్న ఊరు లాంటిది. అది వాణిజ్య కూడలి. అక్కడ ఉత్పత్తి గానీ, మరొకటి గానీ ఏమీ లేదు. మనకు మొత్తం 13 జిల్లాలు ఉన్నాయి, ఏ జిల్లాకు ఏ రకంగా అభివృద్ధి చేయదలచుకున్నారనేది జిల్లాల వారీగా ప్రతిపాదనలు పెట్టమని మేము అడుగుతున్నాము. దురదృష్టవశాత్తూ ఆంధ్రప్రదేశ్‌లో కోస్తా ప్రాంతంలో ఉన్న ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందాయని అంటున్నారు, కానీ ప్రకాశం జిల్లా కూడా కోస్తాలో ప్రాంతంలోనే ఉన్నది. కానీ, అక్కడ ఏం అభివృద్ధి ఉంది అధ్యక్షా? పట్టణీకరణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం తరువాత ప్రకాశం జిల్లా రెండవ స్థానంలో ఉంది. ఒంగోలు,

కొత్త పట్టణం ప్రాంతాలు తప్ప మిగతా ప్రాంతాలు రాయలసీమ కంటే ఏం గొప్పగా ఉంటాయి? నేను ప్రాతినిధ్యం వహించినందువల్లే ఒంగోలు గురించి మాట్లాడడం లేదు. కానీ, ఒక పోర్టు రామాయపట్నం కోసం వస్తే, ఎందుకని దానిని అక్కడ నుంచి బయటకు పంపించేంతవరకూ నిద్రపట్టలేదు? ఎందుకు ఆ రకంగా చేయవలసినవసరం వచ్చింది? మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ గొడవలు వస్తాయంటే, ఎందుకు రాకుండా ఉంటాయో చెప్పండి. కాబట్టి, మొత్తం ఈ నగరాల చుట్టూ, కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన సంస్థల చుట్టూ మాత్రమే రాష్ట్ర అభివృద్ధిని గురించిన చర్చ చేయకండి. మొత్తం మీద మనకు కొన్ని అనుభవాలు వచ్చాయి. ఉమ్మడిగా ఉన్నప్పుడు మనం నేర్చుకున్నాం, ఇప్పుడు వాటినుంచి బయటపడాలి. మనకు 13 జిల్లాలు ఉన్నాయి. ప్రతి జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకోండి. ప్రతి జిల్లాకు కేంద్రం నుంచి ఏ మేరకు నిధులు వస్తాయో, అక్కడ ఏం అవసరమో, అక్కడ ఏఏ వనరులు ఉన్నాయో, వాటిని తేల్చండి, ఒక దృశ్యాన్ని ఆవిష్కరించండి. ఆ రూపంలో ఈ చర్చలు జరిగినప్పుడు మాత్రమే అన్ని జిల్లాలు కలిసి రావడానికి అవకాశం ఉంటుంది. అలా కాకుండా, రాయలసీమ అంటే, తిరుపతి కింద లెక్క వేస్తేనో, మరొక రకంగా లెక్కవేస్తేనో కుదిరేది కాదు. చిత్తూరు జిల్లాలోనే తిరుపతి ఉన్నది, తంబళ్ళపల్లి కూడా ఉంది. దీనికీ, దానికీ పోలిక ఏమీ లేదు.

ఇక పరిశ్రమలకు సంబంధించి – రాజధానికి చుట్టుప్రక్కల పరిశ్రమలు వచ్చేవిధంగా ప్రయత్నం చేస్తామని అంటున్నారు. అవి వస్తే మంచిదే, రావాలి కూడా. అయితే, ప్రభుత్వరంగం నుంచి ఏ పరిశ్రమలు తెస్తారు? ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్టణం బాగా అభివృద్ధి చెందినటువంటి ప్రాంతం, అది రాజధాని కూడా కావచ్చని చెపుతున్నారు. కానీ, విశాఖపట్టణం ఎలా అభివృద్ధి చెందింది? విశాఖపట్టణానికి కేంద్రప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ఇచ్చిన తరువాత, పోర్టు వచ్చిన తరువాత మాత్రమే ఆ ప్రాంతం అభివృద్ధి చెందింది. గతంలో నెల్లూరు జిల్లాలో బిహెచ్‌ఇఎల్ ప్రాజెక్టును తెస్తామని శంకుస్థాపనలాంటిది చేశారు కానీ, నేటికీ దానిని ప్రారంభించిన దాఖలాలు ఏమీ కనబడడంలేదు. కడప జిల్లాలో కూడా స్టీల్ ప్లాంట్ పెడదామని అనుకుంటున్నారు. వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం రంగం బాధ్యత తీసుకుని అక్కడ పరిశ్రమలను, మిగతా సంస్థలను ఏర్పాటు చేయాలి. ఆ ప్రాంతం కొంత అభివృద్ధి చెందిన తరువాత ప్రైవేటు వాళ్ళు వస్తారు గానీ, మొట్టమొదటే ప్రైవేటు వాళ్లు వచ్చేసి అభివృద్ధి చేస్తారని అనుకున్నట్లయితే అది అయ్యే పని కాదు.

ఒక గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త అర్థశాస్త్రం, అభివృద్ధిని గురించి చెప్పమంటే – అభివృద్ధి గురించి చెప్పేదానికన్నా, పాలన గురించి మాట్లాడుకుంటే మంచిదని ఆయన చెప్పారు. కాబట్టి, దరిద్ర్యం ఒక ఎత్తు, దరిద్రపు పరిపాలన ఒక ఎత్తు. దయయుంచి పాలనను పకడ్బందీగా చేయండి. ఘోరంగా మనం వ్యవస్థలను చిన్నాభిన్నం చేశాము. మాకు చాలా బాధేస్తుంది. అధ్యక్షా, ద్రవిడ యూనివర్శిటీని ఒక మంచి ఉద్దేశ్యంతో పెట్టారు. ఆ విశ్వవిద్యాలయం భాషలకు సంబంధించినది. అక్కడ బయోటెక్నాలజీలో పి.హెచ్‌డి కూడా సాయంత్రానికి ఇచ్చేశారు. ఆఖరికి, ద్రవిడ విశ్వవిద్యాలయం అంటే భారతదేశం మొత్తం మీద ఇక చెప్పడానికి వీలు లేకుండా సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి వచ్చేట్లుగా తయారయింది. ఇక కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఒక వైస్‌ఛాన్సిలర్‌ని అపాయింట్ చేసిన పాపానికి ఆ విశ్వవిద్యాలయమే ధ్వంసమయిన మాట వాస్తవం కాదా! అలా చేయవలసినవసరం ఏం వచ్చింది? మేం విద్యారంగం నుంచి వచ్చిన వాళ్ళం కాబట్టి మాట్లాడుతున్నాము. గత 10 సంవత్సరాలలో డి.ఇ.ఓ.ని ఒక జిల్లాకు వెయ్యాలంటే, ఆ జిల్లాలో

ఎన్ని ప్రైవేటు స్కూళ్లు ఉన్నాయో లెక్కపెట్టి, ఆ ప్రైవేటు స్కూళ్ళ నుంచి ఎంత ఆదాయం వస్తుందో లెక్క వేసి, దానికి తగ్గట్లుగా తూకం వేసి వారి నియామకాలు చేశారు. ఇక ఆ జిల్లాల్లో విద్యారంగం ఏ విధంగా బ్రతికి బట్టకట్టగలుగుతుంది? ఒక్క నెల్లూరు జిల్లా డిఇఓ రెండున్నర సంవత్సరాలపాటు ఒక మంత్రి బాసట ఉందనీ, ఒక ఎంఎల్ఏ బాసట ఉందనీ, అక్కడ విద్యారంగం మొత్తాన్ని ధ్వంసంచేసి పారేశాడు. అందరం కళ్ళారా చూస్తూ ఉండవలసిన పరిస్థితిని తెచ్చాడు. మీరా, మేమా, మరొకటా, ఇంకొకటా కాదు. వ్యవస్థని ధ్వంసం చేసినట్లైతే మనం ఎవరం బ్రతకలేము. ఈ రోజున తమిళనాడు అభివృద్ధికి సంబంధించినంతవరకూ ఒక నమూనాగా ఉంది. దానికి కారణం – ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా, ఎవరికి ల్యాప్‌టాప్‌లు, గ్రైండర్లు ఇచ్చినా వేటితో నిమిత్తం లేకుండా బడి బడిగా జరుగుతోంది, మాస్టార్లు బడికి వస్తున్నారు. అలాగే, ఆసుపత్రులు, ఆసుపత్రులుగానే ఉంటున్నాయి, డాక్టర్లు వాళ్ళ పనులు వాళ్లు చేస్తున్నారు. అక్కడ ఏ సిస్టం ఆ సిస్టంగా పకడ్బందీగా క్రిందస్థాయి నుండి పనిచేస్తోంది. ఆ రకంగా పని చేసే వ్యవస్థలను ఎంఎల్ఏలు గానీ, మరొకరో గుప్పెట్లోకి తీసుకుని వాటిని చిన్నాభిన్నం చేసిన తరువాత ప్రభుత్వం ఎన్ని నిధులు తీసుకువచ్చినా ఎన్నెన్ని పథకాలు తెచ్చిపెట్టినా ఏం చేసినా ఏమీ కుదరదు.

రాష్ట్రంలోని సర్వశిక్షా అభియాన్ ఇందుకు మంచి ఉదాహరణ. గత పది సంవత్సరాలలో సుమారు రూ.20,000కోట్లను సర్వశిక్షా అభియాన్ కింద ఖర్చు పెట్టడం జరిగింది. గత 10 సంవత్సరాలలో సుమారు 24 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళిపోయారు. అంటే, రూ.20,000కోట్లు ఖర్చు పెట్టి, 24 లక్షల మంది పిల్లలని ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు పంపించామన్న మాట. నిజంగా వీటికి సంబంధించిన అంశాలను ఫాలో అవుతున్న వ్యక్తిని నేను. ఈ రూ.20వేల కోట్లను ప్రణాళికాబద్ధంగా, జాగ్రత్తగా ఖర్చుపెట్టినట్లయితే ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాథమిక పాఠశాలల భవిష్యత్తు ఇంకొక రకంగా ఉండేది. కానీ, దానికి బదులుగా ప్రస్తుతం ఏడాదికి సుమారు 3,000 పాఠశాలలు మూసివేసేటటువంటి పరిస్థితి వచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం బాగా పరిపాలన చేస్తుందనే నమ్మకం మాకు ఉంది. సుపరిపాలన, సువ్యవస్థమైన పాలన తెలుగుదేశం ప్రభుత్వంలో బాగుంటుంది. కాబట్టి, దానిని నిలబెట్టవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నమూనాలు, ఉదాహరణల కోసం ఎక్కడెక్కడికో పరిగెత్తనక్కరలేదు. మన ప్రక్కనే ఉన్న తమిళనాడు రాష్ట్రాన్ని చూసి నేర్చుకుందాం. తమిళనాడులో మద్యవిధానం ఎలా ఉందో ఒకసారి చూడండి. మన రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మద్యానికి సంబంధించి క్రొత్త విధానాన్ని తెస్తామని అన్నారు. త్వరలో తేగలరో, లేదో నాకు తెలియదు కానీ, ఈరోజు కాకపోయినా రేపైనా తీసుకురాదలచుకున్నప్పుడు అన్ని విషయాలను ఆలోచించాలి. తమిళనాడు రాష్ట్రం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రపంచంలోనే అద్భుతమైన నమూనాగా ఏ విధంగా నిర్వహించిందో మనం గమనించాలి. అక్కడ కూడా మనలాంటి ప్రభుత్వాలే ఉన్నాయి. మన మిత్రులే అక్కడ పరిపాలిస్తున్నారు. చిత్తూరు జిల్లా బోర్డర్‌లోనే ఆ రాష్ట్రం ఉంది. దేవాలయాల నిర్వహణ కూడా ఆ రాష్ట్రంలో అద్భుతంగా ఉంది. కాబట్టి, ఈ ప్రభుత్వం ఎంత డబ్బు తెచ్చి కుమ్మరిస్తారనేది కాదు, దానిని ఎలా నిర్వహిస్తారు, ఎలా పరిపాలిస్తారు అనేదాని మీద ఈ రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంది కాబట్టి ఆ విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మూడు రాష్ట్రాలు చాలా ఉన్నతమైన రాష్ట్రాలు, వాటి సరసన ఆంధ్రప్రదేశ్‌ను కూడా చేరుస్తామని చెప్పారు. నాకయితే ఆ మూడు రాష్ట్రాల పేర్లు ఇవ్వలేదు. మన భారతదేశంలో చాలా రాష్ట్రాల నమూనాలు ఉన్నాయి. మహారాష్ట్ర పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. ఆ రకమైన అభివృద్ధిని చూస్తే ఆ రాష్ట్రం ఒక పెద్ద నమూనా.

కేరళ రాష్ట్రం మానవ వనరులకు సంబంధించి బాగా అభివృద్ధి చెందింది అందుకు అది ఒక గొప్ప నమూనా. భాషా, సంస్కృతికి సంబంధించినంతవరకూ అస్సాం ఒక మంచి నమూనా. పరిపాలన వ్యవస్థలు, మధ్యతరగతి పరిశ్రమలు, ఉన్నత విద్య మొదలైన వాటికి సంబంధించి బహుశః భారతదేశంలోనే తమిళనాడు ఒక గొప్ప నమూనా. ఇన్ని నమూనాలు మన దేశంలోనే ఉన్నాయి. మీరు మూడు రాష్ట్రాల సరసన మన రాష్ట్రాన్ని చేరుస్తామని అన్నారు. దయయుంచి ఏ నమూనాని ప్రాతిపదికగా తీసుకుని, ఏ రాష్ట్రాల సరసన ఆంధ్రప్రదేశ్‌ను చేరుస్తారనేటటువంటిది కూడా చెప్పాలని చెప్పి మేము కోరుకుంటున్నాం. ఆ రకంగా మనదేశంలోనే ఆయా రంగాలకు సంబంధించి అన్ని రాష్ట్రాల నమూనాలను తీసుకుందాము. ఒక్కొక్క రంగంలో ఒక్కొక్క విషయంలో ఒక్కో నమూనాని తీసుకుందాము. అందులో మనకు వచ్చిన అభ్యంతరం ఏముంది? కాబట్టి సింగపూర్, కొరియా వంటి దేశాలు పోనక్కర్లేదు. ఈ దేశంలోనే అద్భుతమైన నమూనాలు ఉన్నాయి. అదృష్టవశాత్తు మన దేశానికి ఉన్న వైవిధ్యం అటువంటిది. ఈ డైవర్సిటీ అనేది జాతి పరంగాగానీ, భాష పరంగా గానీ, సంస్కృతిపరంగా మాత్రమే కాదు అభివృద్ధి పరంగా కూడా విభిన్న పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి, వాటిల్లో ఉన్న మంచిని తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను. 1995–2003మధ్య జరిగిన పరిపాలనకు ఒక బృహత్తర ఉద్యమం అని కూడా పేరు పెట్టారు. ఆ పరిపాలన గురించి చెప్పారు. మంచిది. ఆదొక ప్రయోగం. మనదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా జరిగిన ప్రయోగం. అందులో భాగంగానే మన రాష్ట్రంలో కూడా అటువంటిది జరిగింది. వరల్డ్‌బ్యాంకు నమూనాగా ఆంధ్రప్రదేశ్‌ని ముందుకు తీసుకువెడతామనే విధంగా జరిగింది. ఆ ప్రయోగం కొన్ని అనుభవాలను నేర్పించింది. ఆ అనుభవాలను నుండి కొన్ని పాఠాలు కూడా వచ్చాయి. దానిని అట్లాగే కొనసాగించాలని చెప్పి, అలా చేయకపోయినందువల్ల రాష్ట్రం వెనకబడిపోయిందని మనం అనుకున్నట్లైతే న్యాయం కాదు. గతంలో అవన్నీ చేశారు, మన రాష్ట్రంలోనే కాకుండా ఇంకా చాలామంది ఆ ప్రయోగాలు చేశారు. దక్షిణాసియా దేశాలు చాలా చేశాయి. కానీ, కుప్పకూలిపోయాయి, ఆ తరువాత మేలుకోవడం మహా కష్టంగా మారిపోయింది. రెండవసారి ఏర్పడిన యుపిఏ ప్రభుత్వం కూడా ఈ నమూనాలనే పాటించాలనే ప్రయత్నం చేసింది. మొదటి యుపిఏ ప్రభుత్వానికి రెండవ యుపిఏ ప్రభుత్వానికి అభివృద్ధికి సంబంధించిన ఈ నమూనాలలోనే చాలా తేడా ఉంది. దానివల్ల ఏం ప్రయోజనం వచ్చిందో కూడా మనం చాలా స్పష్టంగా చూస్తూ ముందుకు వెళ్ళాము. దీనికి అమర్త్యసేన్ కూడా ఆయన భాషలో "అనిశ్చిత కీర్తి" అంటారు. ఆ రోజు బాగానే ఉంటుంది. ఆకాశంలో తేలుతూ, అలల్లో ఊగిసలాడుతున్నట్లుగా, ఉయ్యాలలూగుతున్నట్లుగా ఉంటుంది. కానీ, ఆ తరువాత క్రిందకు పడిపోతే, ఎక్కడ నుంచి ఎక్కడకి పడిపోయామో అర్థం కాకుండా ఉండేటటువంటి పరిస్థితి ఉంటుంది. ఇది ఆర్థికంగా అమర్త్యసేన్ చెప్పినటువంటి మాటే కానీ, నేను చెప్పింది కాదు. బహుశః ఆ కొనసాగింపుతోనో, ఆ ఆలోచనలను వదిలిపెట్టలేకనో, గవర్నరుగారి ప్రసంగంలో మంచినీళ్ళకు సంబంధించి సుజలస్రవంతి పథకంలో చెప్పారు. నీళ్ళను కూడా ప్రైవేటు వారిచేత కూడా అందింపచేస్తామని అన్నారు, దానికి మేము చాలా స్పష్టంగా భయపడుతున్నాము. అంతర్జాతీయంగా నీళ్ళ వ్యాపారం అనేది అత్యంత ప్రమాదకరమైన వ్యాపారంగా కనిపిస్తోంది. చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం ఒక సందర్భంలో ఇలాంటి ప్రయోగం చేసి ఒక నదిని ప్రైవేటు వాళ్ళకి అప్పచెప్పేసింది. ఇక్కడ నీళ్లు ఇవ్వడమనేది పాయింట్ కాదు, నీటి వనరుల మీద ప్రైవేటు వ్యక్తులు, వ్యాపారస్తుల ఆధిపత్యాన్ని సాధించే ప్రయత్నం వద్దు. ఒకసారి ఆ వనరులు వాళ్ళ చేతుల్లోకి వెళ్ళినట్లయితే, ముందు బాగానే ఉంటుంది, మొదట్లో వాళ్లు రూ.2లకే ఇస్తారు, మీరు అనుకున్నవిధంగానే చేస్తారు. ఆ తరువాత చాలాపెద్ద పోరాటాలు జరుగుతాయి. ఉదాహరణకు – కేరళలోని ఒక పంచాయతీలోని నీళ్ళను కోకోకోలా కంపెనీ

స్వాధీనం చేసుకున్న తరువాత దానిమీద చాలా పెద్ద పోరాటం జరిగింది. కేరళ ప్రభుత్వం తన విధానాలతో సహా మార్చుకుని, దానిని రద్దు చేయవలసిన పరిస్థితి కూడా వచ్చింది. ఆ రకంగా చత్తీస్‌ఘడ్‌లో కూడా ప్రైవేటు వారు ఒక నదిని స్వాధీనం చేసుకున్న తరువాత పెద్ద uproar వచ్చిన కారణంగా దానిని కూడా ప్రభుత్వం రద్దు చేసుకోవలసి వచ్చింది. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం వీటన్నింటిని గమనంలో పెట్టుకోవాలి. అమెరికాలోని ప్రతి రాష్ట్రం, ప్రతి పట్టణం కూడా స్వచ్ఛమైన నీళ్ళని పంపుల ద్వారా ప్రతిఇంటికి, ప్రతిచోటా సరఫరా చేస్తుంది. ఎయిర్‌పోర్టులలో కూడా పంపులద్వారా వచ్చే నీటిని నిరభ్యంతరంగా త్రాగవచ్చు. కాబట్టి, నీటిని ప్రధానమైనటువంటి సహజవనరు క్రింద, అవసరం క్రింద దృష్టిలో పెట్టుకుని తగిన విధంగా ప్రణాళికలు రూపొందించి వాటికనుగుణమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సింగం బసవపున్నయ్య : అధ్యక్షా, ఇతర దేశాలలో ఏ విధంగా జరుగుతున్నాయో తెలుసుకోవాలనే కోరిక ఉంది మాకు. కౌన్సిల్ తరఫున కమిటీ టూర్ పంపిస్తే వెళ్లి చూసివద్దాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : ఈ వయసుకు మించిన వాళ్లు అవసరం లేదని కూడా ఒక రూల్ పెట్టాలి సార్. ఏదేమైనా బసవపున్నయ్యగారికి చమత్కారంగా మాట్లాడే హక్కు ఉన్నది. ఎందుకంటే, ఆయన అందరికంటే పెద్దవారు, ఛైర్మన్ గారికి సన్నిహితులు.

అధ్యక్షా, వెనుకబాటుతనం వల్లనే ఈ రోజున రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చింది. రాజకీయాలు, గందరగోళాలు ఎలా ఉన్నా కూడా అవునన్నా, కాదన్నా ఇప్పటికీ అవశేష ఆంధ్రప్రదేశ్‌లో ఈ తారతమ్యాలను కొంచెం దయయుంచి లెక్కలోకి తీసుకోండి. ఉదాహరణకు విశాఖపట్టణం జిల్లాలో 47.45 శాతం పట్టణీకరణ అయితే, శ్రీకాకుళం జిల్లాలో 16.66 శాతం మాత్రమే జరిగింది. ఈ పట్టణీకరణను అభివృద్ధికి సూచికగా తీసుకున్నట్లయితే, విశాఖపట్టణానికి ప్రక్కనే శ్రీకాకుళం ఉన్నా, రెండింటికీ పోలిక లేనటువంటి పరిస్థితిలో ఉంది. పశ్చిమ గోదావరిలో 74.06 శాతం అక్షరాస్యత ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్టీల అక్షరాస్యత 42.78 శాతం మాత్రమే.

11.20 AM

42.78 శాతం అంటే సబ్ సహారా దేశాల్లో కూడా ఇంతకంటే తక్కువ అక్షరాస్యత ఉండదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, దేశంలో ఒక నమూనాగా చెప్పుకుంటున్న చోట ఎందుకని ఇంత తీవ్రమైన అసమానతలున్నాయి? ప్రకాశం జిల్లా, అనంతపురం జిల్లా, రాయలసీమలోని అన్ని జిల్లాలు, ఉత్తరాంధ్ర మాత్రమే కాదు మండలాల వారీగా అభివృద్ధి సూచికలను రూపొందించి ఏ మండలం ఏ స్థాయిలో ఉందనే విషయాలను కూడా తయారుచేయవలసిన అవసరముంది. విశాఖపట్నం మాత్రమే గాక అక్కడ నుంచి అరకు ప్రాంతానికి, శ్రీకాకుళం హెడ్‌క్వార్టర్స్ మాత్రమే కాక రాజాం ప్రాంతానికి, చిత్తూరు జిల్లాలో తిరుపతి మాత్రమేకాక తంబళ్లపల్లికి, ఒంగోలు హెడ్‌క్వార్టర్స్ మాత్రమేకాక పుల్లలచెరువు ప్రాంతానికి కూడా వారు వెళ్లవలసిన అవసరముంది. ఆ విధంగా సూచికలు, గణాంకాలను వారు తయారుచేయవలసిన అవసరముందని తమరిద్వారా ప్రభుత్వానికి నేను మనవిచేస్తున్నాను.

నగరీకరణ విషయంలో కొన్ని జాగ్రత్తలను కూడా మనం గమనించాలి. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఏ రాజధానిలో లేనంతగా హైదరాబాదులో సుమారు 20 లక్షలమంది ప్రజలు మురికివాడల్లో నివసిస్తున్నారు. హైదరాబాదును మాత్రమేకాక మురికివాడల్లో నివసించే 20 లక్షలమంది ప్రజలను కూడా మనం పోగొట్టుకున్నాము. విశాఖపట్నం నగరం భారతదేశంలోనే అధిక కాలుష్యం గల నగరంగా ఉంది. విజయవాడ సిటీ ఎక్కువ మంది వీధిబాలలుండే సిటీగా లెక్కల్లోకి వచ్చింది. కాబట్టి నగరాలు అభివృద్ధి చెందితే ఈ నగరాల్లోకి ఎవరు వస్తున్నారు? గ్రామాల్లో ఉపాధి మరియు ఇతర అవకాశాలు లేక ఇటువంటివారు పట్టణాలకు వలసపోతున్నారు. వీరిద్వారా నగరీకరణ జరిగితే అది నగరాలకు ఉపయోగం లేదు. మనం గమనించినట్లయితే, ఎక్కడైతే మానవ వనరులు అభివృద్ధి చెంది, వారి నైపుణ్యాలు పెరిగి గ్రామంలో పనిచేయడం కన్నా, మెరుగైన ఉపాధి, మెరుగైన ఆదాయం సంపాదించుకోవడానికి నగరాలకు వెళ్లడం జరుగుతుందో, ఆ నగరీకరణ న్యాయమైన నగరీకరణగా ఉంటుంది. ఈ పనిచేయగలిగింది భారతదేశంలో ఒక్క కేరళ రాష్ట్రం మాత్రమే. మీరు గమనిస్తే, ఢిల్లీ నగరానికి సుమారు 1.08 లక్షలమంది నర్సులు కేరళ రాష్ట్రం నుంచి వెళ్లడం జరిగింది. 12వ తరగతి వరకూ చదువుకున్న వారికి మంచి నైపుణ్యాలను ప్రభుత్వం అందించినట్లయితే వారు ఢిల్లీకి వెళ్లి చలామణీ అవ్వగలుగుతున్నారు. మనం గొప్పగా చెప్పుకునే సింగపూర్‌లో కూడా సుమారు 70 వేలమంది కేరళ రాష్ట్రానికి చెందిన నర్సులున్నారు. కాబట్టి, ఆ రకంగా నిరుద్యోగులు ఉపాధికి మెరుగైన అవకాశాలు అందుకునే విధంగా, నైపుణ్యం ఉండే విధంగా వారు చదువుపై శ్రద్ధపెట్టి, వారిని అభివృద్ధి చేసి నగరాలకు పంపించండి. ఆ విధంగా పంపించకపోతే చాలా కష్టనష్టాలను ఎదుర్కోవలసి వస్తుంది. దీనిని గమనించే విశాఖ స్టీల్ ప్లాంటును స్థాపించిన సమయంలో శ్రీ జయప్రకాష్‌నారాయణ గారు విశాఖ జిల్లా వారు ఒక్కరు కూడా ఆ స్టీల్ ప్లాంటులో ఉద్యోగం పొందలేరని అర్థంచేసుకుని, విశాఖలో ఉన్న ఐ.టి.ఐ. ల ద్వారా శిక్షణను ఇప్పించి వారికి విశాఖ స్టీలు ప్లాంటులో ఉద్యోగాలు వచ్చేలా చేశారు. ఆయన ఆ పనిచేయకపోయి ఉంటే నేడు విశాఖ స్టీలుప్లాంటులో విశాఖ జిల్లా వారికంటే బయట వారు ఎక్కువగా ఉండే అవకాశం ఉండి ఉండేది. నేడు రాయలసీమ జిల్లాల్లో పట్టభద్రులు చాలామంది ఉన్నారు. వారికి ఆ ప్రాంతంలో ఏ రకమైన పరిశ్రమలు లేకపోవడం వల్ల వారు మనదేశంలో ఉన్న నగరాలను కూడా వదలి దుబాయికి వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడింది. నగరీకరణ జరగాలంటే నగరాలకు వచ్చేవారు మరింత నైపుణ్యం కలిగిఉన్న వారు అయి ఉండాలి. ఆ విధంగా జరగాలంటే ప్రభుత్వం మానవ వనరులను అభివృద్ధి చేయాలి. నాకు తెలిసినంతవరకూ ప్రపంచంలో 10 లేదా 12 వ తరగతి వరకూ పిల్లలకు మంచి చదువును ఇప్పించి వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసి, అవసరమైతే ఆధునిక నైపుణ్యాలను కూడా వారికి అందించి, వారు నగరాలలో ఉపాధి అవకాశాలు పొందినట్లయితే, నగరాలలో అనేక వస్తూత్పత్తి సంస్థలు పెరిగి నగరాలు అభివృద్ధి చెందుతాయి. అలాకాక మేము నగరాలను నిర్మిస్తాము, భవనాలను నిర్మిస్తాము, అపార్టుమెంట్లలో వాచ్‌మెన్లుగా, ఇళ్లలో పనిచేసే పనిమనుషులుగా గ్రామాలలో ఉండే వారిని తీసుకురావడం చూసి చాలా బాధనిపిస్తోంది. చత్తీస్‌ఘడ్ నుంచి ఏడాదికి సుమారు 9 లక్షలమంది ఢిల్లీ నగరానికి ఇళ్లలో పాచిపనులు చేయడానికి రావడం జరుగుతోంది. వీళ్లను తీసుకురావడానికి, మేనేజ్ చేయడానికి, వీళ్లను అదుపులో పెట్టడానికి మాఫియాలు కూడా తయారైన పరిస్థితి ఉంది. వారంతా గిరిజనులు. ఈ రకమైన నగరాలు చాలా ప్రమాదకరమైన నగరాలుగా మారతాయి. కాబట్టి ఆంధ్రప్రదేశ్‌కు కూడా కొన్ని మంచి అవకాశాలున్నాయి. మంచి నగరీకరణ కోసం మానవ వనరులను అభివృద్ధి చేయండి.

ఈ మధ్యనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత విద్యాశాఖ కొత్త గణాంకాలను బయటపెట్టడం జరిగింది. బడికి వెళ్లే వయసు వచ్చిన పిల్లలు ఆంధ్రప్రదేశ్‌లో 86.50 లక్షలున్నారు. బడిలో 73.37 లక్షల మంది పిల్లలున్నారు. అంటే, బడి బయట 13.12 లక్షల మంది పిల్లలున్నారు. 13 జిల్లాలున్న ఆంధ్రప్రదేశ్‌లో ఇంతమంది పిల్లలు బయట ఉండడమనేది ఏ రకమైన అభివృద్ధికి సూచిక? భవిష్యత్తులో మనం చేయదలచుకున్న అభివృద్ధికి అది ఏరకంగా ఉపయోగపడే అంశమో చెప్పండి. అవశేష ఆంధ్రప్రదేశ్‌లో ఒకటవ తరగతిలో 7.70 లక్షలమంది చేరుతున్నారు. పదవ తరగతికి వచ్చేటప్పటికీ 5.62 లక్షలమంది మాత్రమే బడికి వస్తున్నారు. ఇంటర్మీడియట్ నాటికి 2. 87 లక్షలమంది మాత్రమే జూనియర్ కళాశాలల్లో మిగులుతున్నారు. తమిళనాడులో ఇది 78 శాతం, కేరళలో ఇది 91 శాతంగా ఉంది. ఎక్కడ మనం దెబ్బతిని పోయాము? నేనెవరినీ విమర్శించడం లేదు. ఈమధ్య కేంద్రప్రభుత్వం కూడా విద్యారంగంలో కొన్ని గణాంకాలను 'ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్' రూపంలో తయారుచేస్తోంది. అంటే, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏ విధంగా ఉన్నాయి, పిల్లల హాజరు ఏ విధంగా ఉంది, టీచర్ల హాజరు ఏ విధంగా ఉంది, పిల్లల పెర్‌ఫార్మన్స్ ఏ విధంగా ఉన్నదో మొదలైన వాటన్నింటినీ లెక్కవేసి 'ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్' రూపంలో సమాచారం సేకరిస్తే సమైక్య ఆంధ్రప్రదేశ్ 17వ ర్యాంకులో ఉన్నట్లుగా తెలిసింది. అదే విధంగా, ప్రయివేటు పాఠశాలల్లో చేరే పిల్లలు సంఖ్య కూడా భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో 40 శాతం ఉంది. ఈ మధ్యనే ఒక సర్వే ద్వారా ఈలెక్క తేల్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రయివేటు పాఠశాలల్లో చేర్చే పిల్లలకు పెట్టే ఖర్చు ఎంతంటే, రూ. 8,346 కోట్లు. ఈ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతోమందిని ఉపాధ్యాయులుగా నియమించి ఇన్ని వేల కోట్లు ఖర్చు చేస్తోంటే భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పిల్లలను నగరాలలోని ప్రయివేటు పాఠశాలల్లో చదివిస్తున్న అవసరం ఎందుకు వచ్చింది?

స్వర్గీయ శ్రీ వై.యస్.రాజశేఖరరెడ్డిగారు రైతుల ఆత్మహత్యలపై పరిశీలన చేయమని శ్రీమతి జయతీ ఘోష్‌గారిని ఆంధ్రప్రదేశ్‌కు పిలిస్తే, వారు ఒక మాట చెప్పారు. "రైతులు వారి పిల్లలను చదివించుకోవడానికి ఏడాదికి కొన్ని లక్షల రూపాయలు చాలడం లేదు. వారికి వచ్చే ఆదాయంతో వారి పిల్లల చదువులు సాగడం లేదు. వారు నగరాలకు పిల్లలను పంపించి చదివిస్తూ ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బాగుండి ఉంటే వారి పిల్లలను ఆ పాఠశాలల్లో చదివించుకునే పరిస్థితి ఉన్నట్లయితే రైతులపై ఇంత భారం పడి ఉండేది కాదని" శ్రీమతి జయతీ ఘోష్‌గారు రైతుల గురించి చెప్పమంటే వారి పిల్లల విద్య గురించి తన నివేదిక ద్వారా ప్రభుత్వానికి తెలిపారు.

మానవవనరుల అభివృద్ధిపై దృష్టిని కేంద్రీకరించాలి. ఒకేషనల్ స్కిల్స్‌ను డెవలప్ చేయడంలో కొరియా దేశం 96 శాతం మంది యువకులకు, జర్మనీ దేశం 75 శాతం మంది యువకులకు, జపాన్ దేశం 80 శాతం మంది యువకులకు, యు.కె. దేశం 68 శాతం మంది యువకులకు చేస్తుంటే, భారతదేశం కేవలం 24 శాతం మంది యువకులకు మాత్రమే ఒకేషనల్ స్కిల్స్‌ను అందివ్వగలుగుతోంది. పాఠశాల విద్యారంగం ప్రపంచంలో ఎక్కడ బాగుందో సర్వే చేస్తే, ఫిన్‌ల్యాండ్ దేశం ప్రథమస్థానం, జపాన్ దేశం ద్వితీయ స్థానం, చైనా దేశం తృతీయ స్థానాల్లో ఉన్నాయి. ఉత్పత్తి రంగంలో కూడా ఆ మూడు దేశాలు ప్రపంచంలో ముందుండి ప్రపంచాన్ని నేడు శాసిస్తున్నాయి. పాఠశాల విద్యారంగ అభివృద్ధికి, ఉత్పత్తి రంగ అభివృద్ధికి మధ్య అద్భుతమైన సంబంధముందనే వాస్తవం ఈ గణాంకాల ద్వారా తెలిసింది.

ఈ రాష్ట్రంలో ఉన్న పిల్లలందరికీ 12 వ తరగతి వరకూ చదువుకునే బాధ్యతను మేము తీసుకుంటాము, అటువంటి పాఠశాలలను మేము నడుపుతామనే ఒక హామీని ప్రభుత్వం ప్రకటిస్తే తప్ప నవ్యాంధ్రప్రదేశ్ సాధ్యం కాదు.

మేము ఉద్యోగులు, ఉపాధ్యాయులు కంటే బడి విషయాలు, పిల్లల విషయాల గురించే ఎక్కువగా మాట్లాడాము. మా మేనిఫెస్టోలో కూడా ఆ విధంగానే చెప్పాము. స్ట్రాటెజికల్‌గా, వ్యూహాత్మకంగా చూసినా పాఠశాలలు బాగుపడకుండా ఉపాధ్యాయులు బాగుపడరు. పాఠశాలలు మూసివేస్తే ఉపాధ్యాయులు ఎక్కడ ఉంటారు? ఉపాధ్యాయులు బాగుపడాలన్నా పాఠశాలలు బాగుపడాలి. ఉపాధ్యాయుడు, విద్యార్థి మధ్యలో ఒకరి గురించి తేల్చుకోమంటే మేము విద్యార్థివైపే మొగ్గుతామని ఈ సందర్భంగా ఉపాధ్యాయ శాసనపరిషత్ సభ్యునిగా తెలియజేస్తున్నాను.

58 నుంచి 60 సంవత్సరాలకు ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచారు. మేము దానిని స్వాగతిస్తున్నాము. కానీ, అదే సందర్భంలో పి.ఆర్.సి.ను కూడా ఈ ప్రసంగంలో చేర్చాలి కదా! దానిని కూడా స్కిప్ చేశారు. ఈ రాష్ట్రంలో సుమారు 3 లక్షల మంది కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగు ఉద్యోగులు దినదిన గండంగా బ్రతుకుతున్నారు. విశ్వవిద్యాలయానికి వెళ్లి ప్రొఫెసర్లను కలిస్తే వారూ కాంట్రాక్టు వారే, తిరుమలకు వెళితే అక్కడ మనకు శిరోముండనం చేసే వారు కూడా కాంట్రాక్టు సిబ్బందే. ఈ 3 లక్షల మంది కాంట్రాక్టు ఉద్యోగులను ఎవరు పట్టించుకుంటారు? వీరి గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించలేదు. అనేక విధానాలు ప్రకటిస్తున్న విధంగానే కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగు ఉద్యోగులకు కూడా ఒక విధానాన్ని ప్రకటించండి. రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే జీతాలలో ఇంత భాగం మీకు చెల్లిస్తాము, ఈ రూపంలో మిమ్మల్ని పెట్టుకుంటాము, మీకు ఇన్ని లీవులు ఇస్తాము, ఈ సౌకర్యాలు మీకు కల్పిస్తామనే ఒక విధానాన్ని కాంట్రాక్టు ఉద్యోగులకోసం దయచేసి ప్రకటించాలి.

ఉ.11.30

అంతే కానీ ఒక్కో డిపార్టుమెంటును ఒక్కోరకంగా వారిని ఆడుకునే విధంగా ప్రవర్తిసే, ఇది చాలా బాధాకరము, దీనికి సంబంధించినంత వరకు ఒక విధానం కావాలి. అలాగే ఆంధ్రప్రదేశ్ సహజ వనరులకు సంబంధించి కూడా ఒక విధానం కావాలని నేను అడుగుతున్నాను. ఎందుకు అడుగుతున్నానంటే, కృష్ణా గోదావరి బేసిన్‌లో గ్యాస్ ఉంది, ఇది మనకేమి ఉపయోగపడగలిగిందని? జార్ఖండ్ భారత దేశంలో గొప్ప వనరులున్న రాష్ట్రం, కానీ దానిలో ఉన్న పేదరికం 80 శాతం. వనరులున్నంత మాత్రాన ఉపయోగమేమీ ఉండదు. దీనిపైన ఒక విధానం ఉండాలి. వనరులు స్థానికంగా ఆ రాష్ట్రంలో ఉపయోగపడాలి. మన ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి ఉపయోగపడాలి. అవి మన ఆస్తిగా మారాలి, ఆ విధంగా ఒక విధానం చేయండి. అలా కాకుండా బాక్సైట్ గనులన్నీ ఎవరితోనో తవ్వించి, ఎక్కడికో పంపిస్తామంటే కుదరదు. మరొక్క విషయం అధ్యక్షా, మన రాష్ట్రాన్ని ఐక్యంగా ఉంచాలని ఎవరు ప్రయత్నం చేసినా, చేయకపోయినా, కనీసం మన తెలుగు భాష అయినా మనందరిని ఒకటిగా ఉంచుతుందని ఆశించాలి. దురదృష్ట వశాత్తు... భారతదేశంలో ఒక గొప్ప భాష తెలుగు భాష, మనలను ఐక్యంగా ఉంచడంలో విఫలమయింది. ఆ భాషని అంతగా మనం విఫలం చేశాం, అది తప్పు.

ఈ రోజు ఎవరైనా ఉక్రెయిన్ సంక్షోభం గురించి అధ్యయం చేసి ఉంటే, సభ్యులు వెంకట రావు గారు ఫాలో అవుతుంటారనుకుంటాను. ఉక్రెయిన్ సంక్షోభంలో ఎన్నో పరిణామాలు జరిగినా, తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సందర్భంలో కూడా రష్యన్ భాష మాట్లాడే వారందరిని ఆ భాష ఐక్యంగా కట్టిపడేసింది. దురదృష్ట వశాత్తు తెలుగు భాషకు ఆ గౌరవాన్ని, ప్రతిపత్తిని లేకుండా మనం చేశాం. ఈ రోజు తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దయచేసి తెలుగు భాషను నిలబెట్టమని మిమ్మల్ని కోరుతున్నాను. మనం దాన్ని కూడా వదిలేసిన తరువాత మనం మనంగా నిలబడమేమోనని, మనకు ఏమీ మిగలదని నేను బాధపడుతున్నాను. అధ్యక్షా నేను గతంలో కూడా ఈ మాటను ప్రస్తావన చేశాను. ఒక రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే, దానికి అనుగుణంగా అనేకమైన కోణాలనుంచి అనేకమైన అంశాలను అనుకూలంగా మలచుకోవాలి. అన్నిటినీ కలుపుకుంటేనే సమగ్రముంగా అభివృద్ధి అవుతుందే తప్ప, ఏ ఒక్క దానికో పరిమితమై దాని గురించి మాట్లాడితే అభివృద్ధి జరగదు. ఆ విధంగా ప్రభుత్వం వ్యవహరించాలని, దానికి సంబంధించి విధాన పత్రం విడుదల చేయాలని, దాని మీద లోతైన ప్రజాస్వామిక చర్చ జరపాలని, ఆ చర్చ ద్వారా ప్రభుత్వం సమగ్రంగా ముందుకు వెళ్లడానికి కావలసిన బాట ఏర్పడాలని, ఆ బాటలో మనందరం కలిసి పని చేద్దామని, చేతులు, చేతులు కలిపి మనందరం నడవడంలో మేము కూడా సహకరిస్తామని, అందుకు ఏ మాత్రం వెనుకకు పోమని, ఆ బాట న్యాయమైనదిగా లేకపోతే మేము పోరుబాట వదిలిపెట్టమని తెలియజేస్తూ ధ్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడుః అధ్యక్షా, కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీరు అధ్యక్ష స్థానంలో ఉండటం, నిన్ననే శ్రీ యనమల రామకృష్ణుడు గారిని శాసన పరిషత్తు అధికార పక్ష నాయకునిగా, శ్రీ సి. రామచంద్రయ్య గారిని ప్రతిపక్ష నాయకునిగా ఎన్నుకోవడం జరిగింది. ఇంకా ఈ శాసన మండలికి కొత్తగా ఎన్నికైన మంత్రులకు, సభ్యులకు కూడా నా అభినందనలు తెలియజేస్తున్నాను. అయితే ఈ రాష్ట్ర విభజన అనేది రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల మనుగడకు, విద్యార్థుల భవిష్యత్తుకు, విద్యాభివృద్ధికి, రైతన్నలకు, సాగునీటి సమస్యలకు, ఉద్యోగులకు, నిరుద్యోగులకు, అలాగే సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న బడుగు, బలహీన వర్గాల వారికందరికీ ఒక అభద్రాతా భావం, తీవ్రమైన నష్టం జరిగింది అనే భయాందోళనలో ఉన్న తరుణంలో దీన్ని భర్తీ చేసే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు గౌరవనీయులు చంద్రబాబునాయుడు గారిని నమ్మి తమ కష్టాలన్నీ తొలగిపోతాయని భావించి మొన్న జరిగిన ఎన్నికల్లో అధికారాన్ని అప్పజెప్పారని సుస్పష్టం అవుతుంది.

అయితే రాష్ట్రం విడిపోయిందనే బాధకంటే, ఈ ఆశలు పెట్టుకున్న ఈ వర్గాలన్నిటికి న్యాయం చెసి సంతృప్తిపరచడంలో బాధ్యత పెరిగిందని కనుక కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం, మనమందరం కృషి చేయాలని, ఒక సమైక్యవాదిగా ఈ కష్టనష్టాలని అధిగమించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్‌లకు మేలు చేయడానికి, మరియు నవ్యాంధ్రప్రదేశ్ నిర్మించి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చడానికి ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. అయితే రాష్ట్ర విభజనలో పంపకాల విషయంలో మాత్రం మనకు తీరని అన్యాయం జరిగింది, తృప్తిగా లేదు. ఆస్తుల, అప్పుల పంపిణీ, విద్యుత్ మరియు సిబ్బంది పంపిణీలో అనుసరించిన విధానం సరిగాలేదు. సరిహద్దుల గురించి కూడా అనేక వివాధాలు రావడం కూడా మీకు తెలిసిందే. ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలంటే, విద్యారంగంలో కేడర్‌ను వివాదం చేసే అంశంలో కూడా సమానత్వం సాంధించి న్యాయబద్ధంగా జరగాలంటే, పై

విషయాలన్నిటిని సరిచేయడంలో ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి, విభజన సమయంలో జరిగిన ఏకపక్ష నిర్ణయాలపై దృష్టిని సారించి, కేంద్రంలో కూడా అనుబంధ ప్రభుత్వం అత్యంత మెజారిటీతో ఉంది కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం అసమానతలను సరిచేయాడానికి చట్టాలను సవరించి సమానత్వం తేవడానికి ప్రయత్నం చేయాలని మీ దృష్టికి తెస్తున్నాను. అయితే గత ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసే సమయంలో రాజధాని ఎక్కడో చెప్పకుండా, లోటు బడ్జెట్‌ను పూరించడానికి కొంత డబ్బును మేము ఇస్తున్నామని ఎక్కడా చెప్పకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం బాధాకరం. కనీసం ఇప్పుడైనా కూడా మన రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ద్వారా ఏ రకమైనా ప్యాకేజీలొస్తాయి, మనకున్న రూ.15000 కోట్ల లోటు బడ్జెట్‌ను పూరించడానికి ఏ రకమైన సహాయం చేయబోతోంది అని చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, మనమూ అడగాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అవసరాలకు తగ్గట్టుగా కూడా కేటాయింపులు లేకపోవడం బాధగా ఉంది. సాగుతోటల వినియోగం అనేది మనకు చాలా కీలంగా మారే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం భూమిపైన, అటవీ సంపదపైన, ఖనిజాలపైన, గనులపైన దృష్టిని సారించాలి. ముఖ్యంగా మనకు ఇచ్చిన వనరు సముద్రం, ఆ సముద్రం తొమ్మిది జిల్లాలకి వ్యాపించి ఉంది కాబట్టి తొమ్మిది తీర ప్రాంతాల్లో కూడా బోట్లు, పారిశ్రామికంగా ఇతర ఎగుమతులు, దిగుమతుల విధానాన్ని ప్రోత్సహించే విధంగా ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకున్నట్లయితే ఎంతో మేలు కరంగా ఉంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను అధ్యక్షా. అందరం కలిసి కృషి చేసి వేర్పాటు వాదంతో మనం రాష్ట్రంలో ఏర్పడిన లోటు బడ్జెట్ నుంచి మిగులు బడ్జెట్‌కి వచ్చే విధంగా మనం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రం విద్యుత్ ఉత్పాదన విషయంలో మిగులు స్థితిలో ఉండీ ప్రస్తుతం కరెంటు కోతలతో, అత్యధిక వేడితో చిన్నపిల్లల దగ్గిరి నుంచి వృద్ధుల వరకు మరణాలు సంభవించిన ఈ తరుణంలో ఇది చాలా దారణమైన సంఘటన. మన 13 జిల్లాల్లో సంపాదించుకుంటున్న వాటినైనా మనకు స్వేచ్ఛగా విడిచిపెట్టాల్సిన బాధ్యత కేంద్రంపైన ఉంది. విద్యుత్ అనేది కాబట్టి రైతులకు, విద్యార్థులకు చాలా అవసరం, అది ప్రతి ఒక్కరికి ముఖ్యమైనది, జీవన విధానంలో భాగమైపోయింది, అది లేకపోతే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. 24 గంటలు విద్యుత్ ఇవ్వడానికి మనకు అన్ని వనరులు ఉన్నాయి, దానిపై కృషి చేయాలని కోరుతున్నాను. విభజన వల్ల ఉద్యోగస్తులకు కొన్ని కేడర్లలో తీరని అన్యాయం జరిగింది. ఉద్యోగస్తుల పంపకాలకు సంబంధించి, వారి సర్వీసు నిబంధనలకు సంబంధించి ఒక ప్రత్యేక కమిటీని నియమించి, ఆ కమిటీ ద్వారా జరిగిన లోపాలను సవరించి న్యాయం చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వరకు పెంచడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను.

ఉ.11.40

అనేక సంవత్సరాలుగా ప్రభుత్వానికి సేవ చేసినటువంటి ఉద్యోగి ఈ ఉద్యమాల వల్ల, రాజకీయ నిర్ణయంవల్ల జరిగిన ఇబ్బందులవల్ల పదోన్నతి పొందకుండా తాను నష్టపోతున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మొన్న ప్రమాణ స్వీకారం చేసినరోజు అయిదవ సంతకంగా పదవీ విరమణను 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచారు. దీనివల్ల ఉద్యోగులకి ఆ ఒక్క సంవత్సరం జరిగిన నష్టాన్ని

రాబోయే రోజులలో భర్తీచేసి మీరు నష్టపోలేదు, మీకు న్యాయం చేశామని తెలియచేస్తూ మంచి నిర్ణయం తీసుకున్నందుకు వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా పదవీ విరమణ వయోపరిమితిని 60 సంవత్సరాలుగా చేయడంవల్ల, నిరుద్యోగులు ఎంతగానో ఆందోళన చెందుతుంటారు. కనుక, అన్ని శాఖలలోని ఖాళీలను భర్తీచేయడానికి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం నియామకాలు చేపడితే నిరుద్యోగులకి కూడా అవకాశాలు లభిస్తాయి. తద్వారా వాళ్ళు కూడా వయోపరిమితి దాటిపోకుండానే ఉద్యోగాలలోకి రావడంవల్ల వాళ్ళని కూడా రక్షించడానికి వీలవుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

కొత్త రాష్ట్రం కాబట్టి కొత్త పరిశ్రమలను నెలకొల్పడానికి ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని కల్పించి రాయితీలను ప్రకటించాలి. మన వాతావరణం కూడా కొన్ని పరిశ్రమలకు అనుకూలంగా ఉంటుంది కాబట్టి కొత్త పరిశ్రమల ఏర్పాటుద్వారా స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు పెరిగడమేగాక, ఆదాయ వనరులు కూడా పెరగడానికి అవకాశముంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఇందాక సుబ్రహ్మణ్యంగారు ప్రస్తావించినట్లుగా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు సుమారు మూడు లక్షలమంది రాష్ట్రంలో పనిచేస్తున్నారు. వారికి అభద్రతాభావం ఎక్కువగా ఉంది. దానిని సరిచేయాల్సిన బాధ్యత కూడా ఈ ప్రభుత్వం మీద ఉన్నదని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము. అర్హతలున్నవారిని క్రమబద్ధీకరిస్తామని మేనిఫెస్టోలో చెప్పినందున దానిపైన ప్రత్యేకంగా దృష్టిపెట్టి అన్ని శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి ఒక విధానాన్ని రూపకల్పనచేసి ముందుకు తీసుకు వెళ్ళాలని కోరుతున్నాము. అదేవిధంగా ఇకపై ఏర్పడే ఖాళీలలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీచేయకుండా డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా తీసుకుని, ప్రస్తుతమున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసి వాళ్ళకి న్యాయం చేయాలని మీ ద్వారా తెలియజేస్తున్నాము. అలాగే వీరి జీతాల చెల్లింపులో కూడా సమానత్వం పాటించడం లేదు. కనుక సమానత్వం పాటించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ గత ప్రభుత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు గవర్నర్‌గారి నివేదికలో బి.సి సబ్‌ప్లాన్ కూడా సిద్ధంగా ఉందనీ, దాని ప్రకారం ముందుకెళ్ళడం జరుగుతుందని చెప్పడం జరిగింది. బి.సి పేదలకు మంచి జరుగుతుంది కనుక ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము.

అదే విధంగా పెన్షనర్స్‌కి, ఉద్యోగులకి సంబంధించిన హెల్త్ కార్డుల గురించి గత ప్రభుత్వాల నుంచి కూడా ప్రయత్నాలు జరిగాయి. కానీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు హెల్త్‌కార్డు వస్తుందా లేకపోతే పాత విధానమే కొనసాగుతుందా అన్నదానిపైన స్పష్టత లేక కొన్ని ఆసుపత్రులలో వారికి వైద్యం కూడా సరిగా జరగడంలేదు. కాబట్టి దయచేసి దానిపైన ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని రూపకల్పన చేయాల్సిన అవసరముంది. ఎన్.టి.ఆర్ హెల్త్‌కార్డులు ఇస్తామని చెప్తున్నారు. అది ఉద్యోగస్తులకు ఎలా చేస్తారన్న దానిపైన ఒక నిర్ణయం తీసుకోవాలి. హెల్త్‌కార్డులు ఇవ్వాలనుకుంటే ఇవ్వాలి. అలా చేయలేకపోతే, ప్రస్తుతం రెండు లక్షల రూపాయలున్న మెడికల్

రీయంబర్స్‌మెంట్‌ను నాలుగు లక్షల రూపాయలకు పెంచే విధంగా చర్యలు తీసుకుని పెన్షనర్స్‌కు, ఉద్యోగులకు అనారోగ్య ఖర్చులు తట్టుకునే శక్తిని ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.

పోలవరం ప్రాజెక్టుకు జాతీయహోదాను ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టుకు ఒక్కదానికే జాతీయహోదా ఇస్తే సరిపోదు. ఇది కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. అన్నీ నష్టపోయి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకుంటున్నాము. రాష్ట్ర ఏర్పాటనేది రాజకీయ నిర్ణయం ప్రకారంగా జరిగింది కాబట్టి కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెప్రజెంట్ చేసి అన్ని ప్రాజెక్టులకు కూడా జాతీయహోదాను ఇచ్చి మళ్ళీ మనం పూర్వ స్థితికి తీసుకు రావడానికి సహకరించే విధంగా కృషి చేయాలని మీ ద్వారా కోరుతున్నాము.

గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రభుత్వం తరఫున అన్ని గృహాలకి పారిశుద్ధ్యం, మంచినీటి సౌకర్యాలన్నీ కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రైమరీ స్కూల్స్, హైస్కూల్స్, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీలలో పారిశుద్ధ్యానికి సంబంధించి కనీస అవసరాలు లేవు. దయచేసి వాటిపైన ప్రత్యేక దృష్టి పెట్టి అక్కడ కూడా మౌలిక వసతులు కల్పించాలి. ముఖ్యంగా బాలికలు ఇబ్బందిపడి డ్రాపవుట్స్ కాకుండా ఉండడం కోసం ఈ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మీద్వారా కోరుకుంటున్నాము.

విశ్వవిద్యాలయాల విషయాన్ని తీసుకుంటే తెలంగాణాలో 14, కోస్తాలో 10, రాయలసీమలో 10 ఉన్నాయి. అలాగే మొత్తం 5 డీమ్డ్ యూనివర్సిటీలకు గాను తెలంగాణాలో 2, కోస్తాలో 1, రాయలసీమలో 2 ఉన్నాయి. మెడికల్ కాలేజీలు కోస్తాకు చాలా తక్కువగా ఉన్నాయి. వీటన్నిటినీ హైదరాబాద్ చుట్టూనే ఏర్పాటు చేసి ఉన్నారు. అలాగే పెద్ద పెద్ద సెంట్రల్ యూనివర్సిటీలన్నీ కూడా హైదరాబాద్‌లోనే ఉన్నాయి. ఇప్పుడు హైదరాబాద్ మనకి దూరమైంది కాబట్టి కొత్తగా ఏర్పడబోతున్న రాష్ట్రంలో వీటన్నింటినీ కూడా ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది.

చాలాచోట్ల విశ్వవిద్యాలయాలు ఉన్నా పోస్టులు కానీ, మౌలిక వసతులు కానీ లేవు. కాబట్టి మన 13 జిల్లాలలో ఉన్న యూనివర్సిటీలను బలోపేతం చేయాలి. ఆ యూనివర్సిటీలలో కేంద్రం నుంచి వచ్చిన రూసో ప్రోగ్రాంను కొత్త ప్రభుత్వం కొనసాగిస్తుందా, లేక మార్పుచేస్తారా అనేది తెలియచేయాలి. విద్యావ్యవస్థను పటిష్టపరిచి, నాణ్యమైన విద్య అందించడం కోసం ఎయిడెడ్ కళాశాలలలో పనిచేస్తున్నటువంటి అధ్యాపకులను క్రమబద్ధీకరించడానికి కృషి చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా, రాష్ట్ర విభజనవల్ల విద్యార్థులకు నష్టం జరిగిందనే భావన పోయే విధంగా విద్యార్థుల అవకాశాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కీమును యథావిధిగా ఉండేటట్లుగా చూడాలి. ముఖ్యంగా ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కీమ్ విషయంలో ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి రెండు ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిపెట్టి మాట్లాడుకుని చేసుకోవాలి. అలాగే ఈ విషయంలో విద్యార్థుల జోలికి మేనేజ్‌మెంట్ వెళ్ళకుండా తగు చట్టం కానీ, తగు జీ.ఓ కానీ తెచ్చి విద్యార్థులు నష్టపోకుండా చేసే బాధ్యత కూడా ఉందని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా సి.బి.ఐ.టి, యం.జి.ఐ.టి, ఏ.యస్.బి.ఐ.టి కళాశాలలు, క్రిస్టియన్ మిషినరీ కళాశాలలు, ముస్లిం ఇస్లామిక్ విశ్వవిద్యాలయాలు, అంతర్జాతీయ ఖ్యాతికి చెందిన బిజినెస్ స్కూల్స్,

స్పోర్ట్స్ స్కూల్స్, ఫ్యాషన్ టెక్నాలజీ కళాశాలలు, హోటల్ మేనేజిమెంట్ కళాశాలలు వంటివన్నీ కూడా హైదరాబాద్ చుట్టుపక్కలే ఉన్నాయి. కాబట్టి హైదరాబాద్‌లో ఉన్న కళాశాలల వంటివి మన రాజధాని కేంద్రంలో కూడా ఏర్పాటు చేస్తే ఆ కోర్సులు చేసిన చాలామందికి ఉపాధి అవకాశాలు లభించడమేగాక, నిరుద్యోగ సమస్య కూడా కొంత తీరడానికి అవకాశముంటుంది. కనుక, ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టాలని మీద్వారా నేను కోరుతున్నాను. అదేవిధంగా హైదరాబాద్‌లో ఆయుర్వేదిక్ యూనివర్సిటీ, హోమియో యూనివర్సిటీ లాంటివి ఉన్నాయి. వీటన్నింటినీ ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరముందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. హైదరాబాద్‌లో ఉన్నటువంటి ఫ్యాషన్ టెక్నాలజీ, హోటల్ మేనేజ్‌మెంట్, ఫిషరీస్, జర్నలిజం, ఫిల్మ్ ఇన్‌స్టిట్యూషన్స్, డ్రెస్ మేకింగ్, హెయిర్‌కు సంబంధించిన విద్యాసంస్థలను కూడా మనం ఏర్పాటు చేసుకోవాలని నేను మనవిచేస్తున్నాను.

గత ప్రభుత్వం కొన్ని జీ.ఓలపై సంతకం పెట్టడం జరిగింది. అది ఇంకా అమలులోకి రాలేదు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సంబంధించి కారుణ్యా నియామకాలకు సంబంధించి జీ.ఓ ఇచ్చిన తేదీ నుంచి కాకుండా రెట్రాస్పెక్టివ్‌గా చేయడం కోసం గతంలో ప్రభుత్వం సంతకం పెట్టినా విభజన నేపథ్యంలో జీ.ఓ జారీ కాలేదు. గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సి.ఆర్.టిలను రెగ్యులరైజేషన్ చేస్తూ గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టిన జీ.ఓ కూడా రాష్ట్ర విభజనవల్ల రాలేదు. అందులో కూడా 300 మంది రెగ్యులరైజ్ అవ్వాల్సిన అవసరముంది. అదేవిధంగా ఇంకా కొన్ని కొన్ని విషయాలున్నాయి. వాటన్నింటినీ కూడా గత ప్రభుత్వం చేసిందా, ఈ ప్రభుత్వం చేసిందా అనే వ్యత్యాసం లేకుండా అవి న్యాయబద్ధంగా ఉన్నవని భావించినట్లయితే తప్పనిసరిగా ఆ జీ.ఓలను తక్షణమే విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా పి.ఆర్.సికి సంబంధించి 27 శాతం ఐ.ఆర్‌ను గతంలో ఇవ్వడం జరిగింది. ఇప్పుడు పి.ఆర్.సిని అమలుచేసేటప్పుడు రాష్ట్రంలో ఏ రకమైనటువంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగస్తులు వారి కుటుంబాలు కూడా ప్రజలలో భాగమే కాబట్టి ప్రస్తుత పరిస్థితులు ఎదుర్కొని జీవనం సాగించడం కోసం 60 శాతంకు తక్కువ లేకుండా ఫిట్‌మెంట్ ఉండేవిధంగా నిర్ణయం తీసుకుని వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా ఉద్యోగుల సమ్మె కాలాన్ని ఎవరూ నష్టపోకుండా హాలిడేస్‌గా ప్రకటిస్తామని నిన్న ముఖ్యమంత్రిగారి ప్రసంగంలో చెప్పారు. అందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం ప్రకటించినవాటిని అమలుచేయడం కోసం మేము కూడా వారికి సహకరిస్తాము. తప్పనిసరిగా ఆ మేనిఫెస్టోను అమలుచేసి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, విద్యార్థులను కాపాడాలని మీద్వారా కోరుకుంటూ, ధన్యవాద తీర్మానానికి ఆమోదం తెలియజేస్తూ సెలవు తీసకుంటున్నాను. జైహింద్.

11-50 a.m.

MR. CHAIRMAN: The Hon'ble Chief Minister will give reply on Motion of Thanks on the Governor's Address at 3-00 p.m. Before that, we have to complete the Agenda.

**ANNOUNCEMENT**

MR. CHAIRMAN: I am to announce to the House that working Lunch has been arranged at 1.00 p.m. for the Members in the Dining Hall of A.P. Legislative

Council Buildings, as such all the Members are requested to participate in it. The Press is also invited to participate in the Lunch.

Now, the House is adjourned for 15 minutes for Tea Break.

(Then the House adjourned at 11-53 a.m.)

12.30 pm

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12.30 PM (HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

శ్రీ పాలడుగు వెంకట్రావుః అధ్యక్షా, చితికిపోయి అవమానపడ్డ ఆంధ్రుడిగా, శాసనమండలి సభ్యునిగా బక్కచిక్కిన ఈ సభలో మాట్లాడవలసి వచ్చింది. నేను ఆనాడే అందరం కలిసి ఉన్నప్పుడే మనలను మనం తగ్గించుకుంటున్నాము, సన్నబడిపోతున్నామని చెప్పాను. పెద్దలు గౌరవ ఫ్లోర్ లీడర్ గారు స్టాటిస్టిక్స్ మాట్లాడారు. ఆ స్టాటిస్టిక్స్‌లోకి వెళ్లలేను గాని, కొన్ని చారిత్రక ఘట్టాలు చెప్పాల్సిన అవసరం ఉంది. నేను 1972వ సంవత్సరంలో ఎం.ఎల్.సీగా వచ్చాను. ఇప్పుడు ఒకాయనేమో ముఖ్యమంత్రినయ్యానని చాలా సంతోషంగా ఉన్నారు. మరొక ఆయనేమో నేను ముఖ్యమంత్రి పదవిని సాధించుకోగలిగానని అనుకుంటున్నాడు. ఇందులో రెండూ నిజాలే. కాని, అసలు నిజాల్లోకి తొంగి చూడగలిగిన శక్తి ఉంటే ఇన్ని సంతోషాలుండవు. 10 రోజుల క్రితం ఒకరోజు రాత్రి సమయంలో టి.వీలో గద్దర్ మాట్లాడుతూ చివరిలో ఒక మాట చెప్పాడు. ఆ మాటతోటి ఇప్పుడనుకునే ముఖ్యమంత్రులందరి ఆశలన్నీ కూడా చెదిరిపోతాయి. ఇప్పుడు పెద్దలకు అనుగుణంగా కావాల్సిన పద్ధతుల్లో మేము ఉద్యమాన్ని బలపరిచాము. ఈ ఉద్యమంలో ప్రజలకు కావాల్సింది ఇచ్చామని అనుకుంటున్నారు. ప్రజలకు కావాల్సినటువంటి కోర్కెలన్నింటిని నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో మేము ముందుకు వెళ్లి అధికారాన్ని ఇచ్చాం. కాని మేము ఎంత ఆశించి, మా సిద్ధాంతాలను వదిలిపెట్టి ముందుకెళ్లి అందరికి సపోర్టు చేసి ముఖ్యమంత్రులను చేశాం. ఒకవేళ కొద్ది కాలం తరువాత ఇప్పుడున్న పరిస్థితి ఇలాగే కొనసాగితే మేము అనుకున్న సమయం వస్తే..there is no gap in the democracy. మరి గ్యాప్ లేకపోతే ఏమి చేస్తారంటే మమ్మల్ని ముందుకు తీసుకువచ్చి గెలిపించుకొని మా ఆశలు నెరవేరతాయని చెప్పి పదవులలోకి వచ్చిన తరువాత, వాళ్లు fail అయిన తరువాత ఇపుడు ఇక వాళ్ల చేతుల్లో ఉండదు. అప్పుడు అది మా చేతుల్లోకి వస్తుందని చెప్పారు. (అపుడు తన భుజం మీద ఉన్న కర్రను ఎత్తి చూపించాడు.) It comes to us. దీనిని ముఖ్యమంత్రులు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. నేను గద్దర్ కోసం చెప్పిన మాట కాదు ఇది. ఏముంది భవిష్యత్తు? దీని తరువాత ఎవరేమి ఆలోచించుకుంటున్నారు. దానిని ముఖ్యమంత్రులు కనుక assess చేసుకోలేకపోతే ఈ సమాజం మీ కాళ్ల క్రింద ఉండదు. ఈ సమాజం తనకు తాను నిర్మించుకుంటుంది. ఈ సమాజం మీచేత, మీవల్ల, మీకోసమే ఉంటుందని మీరు అనుకోవద్దు. It takes its goods. దానికి కావల్సిన పద్ధతులన్నింటిని కూడా తామే (యువత) నిర్మించుకొని వెళ్లిపోతుంది. ఈ యువతను మీరు కంట్రోల్ చేసుకోవాలని అనుకుంటున్నారేమో. కాదు. ఈ యువత కొద్ది రోజుల తరువాత మీ చేతుల్లో ఉండదు. యువత ఆశలు నెరవేరే విధంగా మీరు ఉండకపోతే మీ చేతుల్లో ఈ పరిపాలన ఉండదనే మాటను చెప్పడమే కాదు, నేను నమ్ముతున్నాను కూడా. ఒక మంత్రి పదవి రావడమో, ఇంకో పదవి

రావడమో ఇది కాదు కావలసింది. ఈ సమాజాన్ని నిర్మాణం చేసేటప్పుడు వారికి అనుగుణంగా, వారు కోరేటువంటి సమాజాన్ని మనం ఇవ్వగలమా? లేదా? ఇస్తారనే నమ్మకం నాకైతే లేదు.

ఈరోజు ఏర్పడినటువంటి ఈ ఘట్టన ఏదైతే ఉన్నదో ఈ సంఘటన వెనుక మా పార్టీలోనే కొంతమంది ఉన్నారు. వారిని Fifth columnists అని అంటారు. అలాగే, మా పార్టీలోనే ఈరోజు జీరోకు వచ్చినటువంటి పరిస్థితి ఉంది. ఈ పరిస్థితికి కారణం ఎక్కడో ఒక పునాది, కావాల్సినటువంటి ప్రణాళిక, దాని గురించి ఆలోచన చేసినటువంటి పెద్దలున్నారు. వారు ఆ ముసుగులో ఉన్నారు. ఆ ముసుగులో మా పార్టీలో ఉండి మా పార్టీని జీరో లెవల్‌కి తీసుకువచ్చారు. నేనేమి చంద్రబాబునాయుడు గారిని అనడం లేదు.

భారతదేశ చరిత్రలో ఊహించని స్థితికి మా పార్టీ వచ్చింది. కొంతమంది దీనిని ఇముడ్చుకోవచ్చు. నేనైతే ఇముడ్చుకోలేకపోతున్నాను. ఓడిపోయిన తరువాత ఇముడ్చుకోలేరా అంటే నేనైతే ఇముడ్చుకోలేను. ఎందుకంటే.. దీనిలో చారిత్రిక ప్రమాదం ఉంది. పదవులు రావడం, పోవడం కాదు. ఈ చారిత్రక ప్రమాదానికి కారణం కౌరవులలో శకుని ఉండి ఏ రకంగా అయితే మొత్తం కౌరవులను పొట్టన పెట్టుకున్నాడో ఆ రకంగానే మా దగ్గరే ఉన్నారు. వాళ్ల గురించి నాకు తెలుసు కాని వారి పేర్లను చెప్పడం భావ్యం కాదు. పొలిటీషియన్‌గా , పొలిటికల్‌గా మాట్లాడాలనేది మా ఉద్దేశ్యం కాదు. నూటికి నూరు పాళ్లు మన తప్పిదాలే కాదు దీనిలో కుట్రలున్నాయి. ఈ కుట్రల వల్లనే ఇక్కడ మన రాష్ట్రంలో నాశనం కావడం కాని, అక్కడ ఢిల్లీలో కూడా అధికారం పోవడం వీటన్నింటికి ఆపాదించవచ్చు. దీనికి ఇతరులనెవ్వరినీ ఆపాదించడం లేదు.

అధ్యక్షా, ఎంతో కష్టంతో చైనాలోనో, రష్యాలోనో లాంగ్ మార్చ్‌స్ జరిగేవని మనం అనుకునేవాళ్లం. అంతటి కష్టం రాజశేఖర్ రెడ్డి గారు పడ్డారు. రాజశేఖర రెడ్డి గారు కష్టపడి క్రింద బడ్డ వాళ్లనందరిని పైకి తీసుకువచ్చారు. అతను పడ్డ కష్టమే కాంగ్రెస్ ఫలితం. ఆ దారిన మరల నేను వెళితే నాకు కూడా అంతటి గౌరవం, పదవి, పరిపాలన వస్తుందని, ప్రజలు నా వెంట వస్తారని చంద్రబాబునాయుడు గారు అనుకున్నారు. చంద్రబాబునాయుడు గారు మీ అందరికన్నా నాకు చాలా దగ్గర. అతను పాదయాత్రను చేస్తున్నప్పుడు నడుస్తుంటే నేను చూశాను. ఒక దశలో కాళ్లు అటు, ఇటు పడిపోతున్నాయి.

12.40 PM

అంటే ఎంత ప్లెయిన్ దృష్టితో ఆయన తన కోర్కెను, తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించడం కోసం నడుస్తున్నాడన్నది చూశాను. అది చూసినప్పుడు నాకు అనిపించింది. ఈయన ఇంత కష్టపడుతున్నాడు. మరి మా వైపేమో వేరే కారణాలొచ్చి ఇబ్బందిపెడుతున్నాయి. ఇది ఇతనికి అనుకూలంగా ఉండే పరిస్థితి కనపడుతోందే అని భావించాను. అంత కష్టపడి అన్ని వేల మైళ్లు నడిచి ప్రజలకు ఏం చెప్పాడంటే అది వేరే విషయం. కానీ, తనకు కావాల్సిన పదవిని, ప్రజల నుండి తనకు రావాల్సిన పనిని ఖచ్చితంగా సాధించుకున్నాడు. అందుకు కావాల్సిన ఎత్తుగడలతో తాను అనుకున్నది సాధ్యం చేసుకున్నాడు. దాంట్లో నాకేమీ అభ్యంతరం లేదు. తాను అంత కష్టపడ్డందుకు కంగ్రాట్యులేషన్స్ చెబుతున్నాను. రేపు మళ్లెవరన్నా ముందుకు వస్తారు. రిస్క్ తీసుకుంటారు. ప్రజలను ఆకట్టుకుంటారు. మళ్లీ వాళ్లేమన్నా ఈ పదవిని ఎత్తుకుపోతారంటే చెప్పలేను. I leave it to the future. కాబట్టి, ఇంతవరకు చంద్రబాబు నాయుడు పడ్డ కష్టానికి

ఫలితం దక్కింది. I also greet him. But, at the same time, ఫ్లోర్ లీడర్లందరూ చెప్పారు. మళ్లా నేను కూడా చెబుతున్నాను. మీరు సాధించుకున్నది నూటికి నూరు పాళ్లు సత్యం. మీరుపడ్డ కష్టం. ఇందులో అనుమానం లేదు. కానీ, ఇక్కడ అధికారాన్ని నిలుపుకోవడానికి మీరు వేసిన అడుగులు బిజెపితో జతకట్టాయి.

ఇది పెద్ద మాట అనకూడదు గానీ... భయంకరమైన నిర్ణయం. మా కాంగ్రెస్ పార్టీకి కాదు. ఇప్పుడున్నటువంటి స్థితిలో బాగా గట్టిపడేటటువంటి వ్యవహారం. ఈ సందర్భంగా ఒక్క విషయం మనవి చేస్తాను. కానీ, మతం ద్వారా ఈ దేశాన్ని ఎవరూ కాపాడలేకపోయారు. అట్లా వద్దని చెప్పినందుకు మహాత్మాగాంధీ గారిని బలితీసుకున్నారు. ఆ బలి తీసుకున్నటువంటి ఘటన మర్చిపోయి మళ్లీ దాని వెనకపడుతున్నారు. మధ్యలో అధికారంలో లేకపోయినా, మీరు పడ్డ కష్టానికి మళ్లీ ఫలితం వచ్చింది. మళ్లీ తొందరలోనే అధికారాన్ని వాళ్లు సాధించుకున్నారు. ఢిల్లీలో బ్రహ్మాండమైన మెజారిటీ వచ్చింది.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిః అధ్యక్షా, ఒక స్ట్రాంగ్ అబ్జెక్షన్. ఇప్పుడు ఇక్కడ కూర్చుని ఒక పార్టీని మతతత్వ పార్టీ... మత తత్వ పార్టీ అని మాట్లాడటంలో వారి ఆంతర్యం ఏమిటి అధ్యక్షా? మేం ఎవరితో జతకట్టినా కూడా ఒక మతతత్వ పార్టీతో జతకట్టామని చెప్పారు. అంటే కాంగ్రెస్ పార్టీ మజ్లిస్ పార్టీతో జతకడితే మాత్రం మతతత్వ పార్టీ కాదు. ఒక జాతీయ భావాలు కలిగిన బిజెపితో జతకడితే తప్పా? దయచేసి, గౌరవ సభ్యుల్ని ఆ మాటలు విత్‌డ్రా చేసుకోమని చెబుతున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్యః ఇది ఒకప్పుడు చంద్రబాబు నాయుడు గారే బిజెపి గురించి చెప్పారు. ఒకసారి రికార్డ్స్ వెరిఫై చేయండి. " మేము పొరపాటు చేశాము. మతతత్వ పార్టీతో చేతులు కలిపాము " అని ఆయనే చెప్పాడు. He has gone on record. ఆ విషయమే నేను చెబుతున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిః భారతీయ జనతా పార్టీ మతతత్వ పార్టీ కాదు. ఇది ఒక జాతీయ పార్టీ. It has no affiliation with any caste or religion. ఇది ఫలానా మతానికి సంబంధించిన పార్టీ అని వాళ్లు ఎప్పుడూ చెప్పలేదు. దాన్ని పట్టుకుని మీరు మతతత్వ పార్టీ అనే అభిప్రాయాన్ని అంటగట్టడం, దాంతో జతకట్టిన మమ్మల్ని (తెలుగుదేశం పార్టీ) కూడా మతతత్వ పార్టీగా చూపించడం మంచి పద్ధతి కాదు.

శ్రీ పాలడుగు వెంకట్రావుః మమ్మల్ని అంటకట్టొద్దనంటే, మీరే అంటకట్టొద్దని బహిరంగంగా చెప్పండి. సేవ్ అయిపోతారు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిః అంటే మతతత్వ పార్టీ అని మాకు అంటకట్టడం కాదు. అది ఒక జాతీయ పార్టీ. జాతీయ భావాలు కలిగిన పార్టీ. ఈ రోజు జాతంతా ఒప్పుకున్న పార్టీ. మీరు మజ్లిస్ పార్టీతో జతకట్టినప్పుడు మాత్రం మీరు చాలా గొప్ప వ్యక్తులు. మేమెవరన్నా భారతీయ జనతా పార్టీతో జతకలిస్తే మాత్రం మేమంతా చేతకానివాళ్లమా? దయచేసి, ఆ మాటల్ని విత్‌డ్రా చేసుకోమని సభ్యులకు చెబుతున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావుః సార్, ఇది చారిత్రక విషయం..

మిస్టర్ ఛైర్మన్ః ఆయన అభిప్రాయంతోపాటు, మీ అభిప్రాయం చెప్పారు. రెండు అభిప్రాయాలు రికార్డుల్లో ఉన్నాయి. పాలడుగు వెంకట్రావు గారూ.. మీకు అవకాశమిచ్చి 15 నిమిషాలు అయ్యింది. దయచేసి కూర్చోండి. Try to complete. మీకు 10 నిమిషాలని, 15 నిమిషాలపాటు సమయమిచ్చాను. పార్టీల తరఫున, all floor leaders were given full time and they are representing their party views. ఇంత వరకు 5 నిమిషాలంటే, నేను 10 నిమిషాల సమయం అన్నాను. 15 నిమిషాలిచ్చాను. We have to run new platform for others. You are a Senior Member.

శ్రీ పాలడుగు వెంకట్రావుః అందుకోసమే టైమివ్వండి.

MR.CHAIRMAN: Please complete soon...

శ్రీ పాలడుగు వెంకట్రావుః అధ్యక్షా, నేను బిజెపి గురించి అన్నానని అంటున్నారు. మీరు అన్నమాటలే నేను అన్నాను. చాలా విషయాలున్నాయి. బిజెపి గురించి చాలా పెద్ద పెద్ద పుస్తకాలు కూడా ఉన్నాయి.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిః ఏమేం పుస్తకాలున్నాయో చెప్పండి సార్. నాకర్థం కావడం లేదు. బిజెపి పార్టీ ఒక మతానికి సంబంధించిన పార్టీ అని ఎక్కడుందో చెప్పండి. మీ గురించి మీరు మాట్లాడుకోకుండా, మతతత్వ పార్టీ అంటే ఎట్లా? బిజెపి ఒక మతానికి సంబంధించిన పార్టీ అని ఎక్కడన్నా రాసుందా?

శ్రీ పాలడుగు వెంకట్రావుః మీరు ఎక్కువగా లేచి పెద్దవాడినౌదామనుకుంటే సరికాదు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిః అలా అనడం లేదు సార్. మీరే పెద్దవాళ్లు. నేనేమీ మాట్లాడటం లేదు. మీరు మాట్లాడినంత సేపు మేం ఓపిగ్గానే విన్నాం.

SRI. C.RAMACHANDRAIAH: Sir, Members are free to express their opinions about various political parties. Then, what is the objection to the member, I don't know!

SRI. VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: Yes Sir. When there is something objectionable, we certainly object to the same.

శ్రీ సి. రామచంద్రయ్యః ఏది అబ్జెక్షనబుల్? నీకు తెలుసా, ఒకప్పుడు అది అన్‌టచబుల్ పార్టీ ఈ దేశంలో. Nobody was dare enough to touch it. That was the history of that party. అదిప్పుడు వద్దు. లోతుగా నేను పోదలుచుకోలేదు. ఆయన అభిప్రాయాన్ని మాత్రమే చెప్పాడు. మీరు కాదన్నారు. ఓకె. అక్కడికి సరిపోయింది కదా. But, how can you demand him to withdraw those words?

SRI. PALADUGU VENKATRAO: RSS was also banned for sometime.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిః కాంగ్రెస్ పార్టీని కూడా మేం మతతత్వ పార్టీ అనంటే మీరు ఊరుకుంటారా? మీరేం మాట్లాడుతున్నారు?

SRI. C. RAMACHANDRAIH: See, public perception is more important. బయట ఏమనుకుంటున్నారనేది చూడండి.

SRI. VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: Which is public perception? మ్యాండేట్ ఇచ్చిన పబ్లిక్‌ది తప్పా?

శ్రీ సి. రామచంద్రయ్యః మ్యాండేట్ దీనికి (బిజెపికి) ఇవ్వలేదు. తమిళనాడులో, వెస్ట్‌బెంగాల్లో, ఒరిస్సాలో మ్యాండేట్ ఇవ్వలేదే! దీనికే మ్యాండేట్ ఇచ్చారని ఎట్లా అనుకుంటారు? అది కరెక్టు కాదు. ఆయన ఒక అభిప్రాయం చెప్పాడు. మీ అభిప్రాయం మీరు చెప్పండి. ఓకె. ఒకప్పుడు చంద్రబాబు నాయుడు గారే చెంపలేసుకుంటున్నాననే మాట చెప్పాడు.

శ్రీ కె.వి.వి. సత్యనారాయణ రాజుః అప్పుడు గౌరవనీయ ఎల్‌ఓపి గారు కూడా అక్కడే ఉన్నారు సార్..

SRI.C.RAMACHANDRAIAH: For your kind information, that was one of the reasons I left Chandrababau Naidu. I also raised the issue in the Polit Bureau meeting and argued vociferously. మీరేమో అనుకుంటున్నారు.

శ్రీ వెంకట్ సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిః భారతీయ జనతా పార్టీ గెలిచినప్పుడల్లా మేం అధికారంలోకి వచ్చాము. We got the acceptance of the public.

(INTERRUPTIONS)

MR.CHAIRMAN: Try to complete....

శ్రీ పాలడుగు వెంకట్రావుః సార్, మొత్తం మీద చంద్రబాబు నాయుడు గారు అనేకమార్లు మాట్లాడుతుంటే టీవీల్లో చూశాను. జపాన్ అని, సింగపూర్ అని కోట్ చేయడం చూశాను. ఇక్కడొక విషయం మనవి చేస్తున్నాను. జపాన్‌లో సెకండ్ వరల్డ్ వార్ తరువాత వాళ్లకి సొంత ఆర్మీ లేదు. రష్యా మరియు అమెరికా దేశాలు – మీ దగ్గర ఆర్మీ ఉండటానికి వీల్లేదు. కాబట్టి, ఆ బాధ్యతలు మేం తీసుకుంటామని చెప్పి, కేవలం పోలీసులను అలా చేసి, అటు పోలెండ్‌లో గానివ్వండి, హాలెండ్‌లో గానివ్వండి, జర్మనీ దగ్గర గానివ్వండి, ఇలా అందరి దగ్గర ఆర్మీ లేకుండా ఆ బాధ్యతలు మేం తీసుకుంటామని అమెరికా మరియు రష్యాలు ప్రామిస్ చేసి అగ్రిమెంట్ అయ్యి, సొంతంగా మీ పరిపాలన మీరు చేసుకోండి, మీ అభివృద్ధిని మీరు చేసుకోండని సెకండ్ వరల్డ్ వార్ తరువాత చెప్పారు.

12.50 PM

చెప్పిన ఆ మాట బ్రహ్మాండంగా ఉపయోగపడింది. ప్రతి మనిషి తన దేశాన్ని పునర్నిర్మాణం చేసుకోవడానికి ఆనాడు అవకాశమిచ్చింది. తిరిగి యుద్ధాలవైపు వారు చూడలేదు. "ఇది ఎలా అభివృద్ధి చెందిందనే విషయం, ప్రమాదకరమైన పనిని మనం చేశాము, వారి పరువు మొత్తం మనం మోసామని" గోర్బచేవ్ ఆనాడు అర్థం చేసుకోవడం జరిగింది. అదే విధంగా, జర్మనీ పరువు

కూడా ఆనాడు కొంత మేరకు అమెరికా మోసింది. "ఇటలీ లాంటి వివిధ దేశాలను మనం మోయవలసివచ్చింది, ఇకనుంచి ఎవరిది వారికి అప్పజెప్పి ఎవరి బాధ వారు పడాలని చెప్పి" గోర్బచేవ్ వచ్చిన తరువాత కొత్త ఒప్పందాలను చేసుకోవడం జరిగింది. అంటే వారి పరిపాలన విషయంలో పొరుగున ఉన్న వారి గురించి ఆలోచించవలసిన పరిస్థితి వారికి ఆనాడు వచ్చింది. కాబట్టి జపాన్ దేశాన్ని ఒక ఉదాహరణగా మీరు తీసుకోవాలి.

(అంతరాయం)

ఒకసారి నేను గతంలో సింగపూర్ దేశాన్ని సందర్శించాను. ఆ తరువాత నా స్నేహితుడు ఒకాయన ఆ దేశం గురించి నన్ను అడిగితే "ఆదేశం మన ఆంధ్రాలో ఉన్న నాగాయలంక మాదిరిగానే ఉంది, కాకపోతే అక్కడ కొన్ని పెద్దభవనాలు ఉన్నాయి" అని నేను చెప్పాను. నేడు కూడా నేను అదే మాటను చెబుతున్నాను. సింగపూర్ లాంటి దేశాన్ని ప్రజల ముందు పెడుతున్నారు. ఆ విధంగా వద్దు. నిజంగా మీరు ప్రజల ముందు పెట్టదలచుకుంటే 28 సంవత్సరాలు యుద్ధంలో ఉన్నటువంటి వియత్నాం గురించి చెప్పండి. రెండవ ప్రపంచ యుద్ధం కంటే ఎక్కువ బాంబులను ఆనాడు వియత్నాంపై వేయడం జరిగింది. అలాంటి నేలను మళ్లీ కాపాడుకుని రెండు దేశాలతో పోరాడి వారు అభివృద్ధి చెందడం జరిగింది. అటువంటి దేశాల్లో వ్యవసాయం ఏ విధంగా ఉందో చూడండి. అటువంటి వియత్నాం లాంటి దేశాల రాజధానులకు ధీటుగా మన రాజధానిని తీర్చిదిద్దుతామని చెప్పండి. పెద్ద పెద్ద భవనాలు దుబాయ్ దేశంలో కూడా బాగానే కడుతున్నారు, కట్టుకోమనండి. అవి కావు ఇక్కడ కావలసింది. అన్నింటికంటే మించి అవినీతి, అవినీతి అని శ్రీ చంద్రబాబుగారు మాట్లాడుతున్నారు. అయ్యా, నేను నా ఇంటిని శుభ్రం చేసుకోలేకపోయాను. ప్రజలు నన్ను నమ్మలేదు. ఒక ఫ్లోర్ లీడర్ చెప్పినట్లు మమ్మల్ని 400 సంఖ్య నుంచి 40 కు తీసుకువచ్చారు. మీరు ప్రభుత్వాన్ని నడపండి. పదేపదే కరప్షన్ అని చెప్పడం వల్ల రాష్ట్రానికి వచ్చే ప్రయోజనమేమీ లేదు. మీరు గతంలో తొమ్మిది సంవత్సరాలపాటు బాగానే చేశారు. మేము అనేక ఇబ్బందులను పడ్డాము. నేనయితే మీ ప్రభుత్వంలో 20 సార్లు అరెస్టయ్యాను. మళ్లీ నేను ఎన్నిసార్లు అరెస్టు కావలసి వస్తుందో నాకు తెలియదు. ఎందుకంటే మీకున్న అజెండా వేరు, నాకున్న అజెండా వేరు. నా అజెండా ప్రజల అజెండా. మీరు ఒక్కరోజు కూడా ప్రజల అజెండా గురించి మాట్లాడలేదు. ఈనాడు కూడా మాట్లాడలేదు. ఎంతసేపూ మీరు పెద్దపెద్ద వాళ్ల గురించి మాట్లాడుతున్నారు. కానీ, మమ్మల్ని మీరు unclean and unethical అని అన్నపుడు మేము ఒప్పుకుంటున్నాము. కానీ, మా ప్రభుత్వ హయాంలో మా మంత్రులుగానీ, అధికారులుగానీ చేసిన తప్పులు ఒక్కటి కూడా బయటకు చెప్పకుండా, వేలెత్తి చూపకుండా మాట్లాడడం మాత్రం కరెక్టు కాదని నేను మనవిచేస్తున్నాను. ఎందుకంటే, ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు సర్వం కూడా మీకు తెలుసు. ఒకరి మీద కూడా యాక్షన్ తీసుకోకుండా, మళ్లీ వారికి దండలు వేస్తున్నారు. నా స్నేహితుడు చెప్పినట్లు, వీరే దండలు వేసుకుని ఆయన దగ్గరకు వెళితే, పార్టీలో చేరినట్లు కూడా అనుకుంటున్నారట! నాకేమీ అర్థం కాలేదు. ఇక్కడ దొంగగా ఉండి, ఇక్కడ ఇక లాభం లేదనుకుని అక్కడకు వెళితే వారు వీరికి దండలు వేశారు. నేను శ్రీ చంద్రబాబుగారిని తప్పుపట్టడం లేదు. కానీ, రాజకీయ సిద్ధాంతాలను మరియు ఎథిక్స్‌ను పరిగణనలోకి తీసుకుని చేయడం లేదు, కేవలం రాజకీయం కోసమే మీరు చేస్తున్నారు. మీకు అధికారం ఉంది కాబట్టి మా వద్ద నుంచి ఎంతమంది మీ వద్దకు వచ్చారో నాకు తెలుసు. ఇక్కడ నుంచి చైతన్యరాజు మీ వద్దకు రాబోతున్నాడట!

(అంతరాయం)

MR. CHAIRMAN: Please conclude, I have given half an hour's time. సభ్యులందరూ దయచేసి కూర్చోండి. ఇంకా సభలో మాట్లాడవలసిన వారు 21 మంది ఉన్నారు. Please conclude.

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా, చివరి అంశం గురించి మాట్లాడతాను. ఈ ప్రభుత్వానికి ప్రజల అజెండా ముఖ్యం కావాలి. ఈ విషయంలో మేము కూడా గతంలో విఫలమయ్యాము. రూ. 50 వేలు లేదా రూ. 1 లక్షతో ప్రజలకోసం గృహాలను నిర్మించవద్దని స్వర్గీయ శ్రీ వె.యస్.రాజశేఖరరెడ్డిగారితో నేను చెప్పాను. కానీ, ఆయన ధోరణిలో ఆయన వెళ్లిపోవడం జరిగింది. కానీ, ప్రస్తుతం రూ. 3 లక్షలతో గృహాలను నిర్మిస్తామని శ్రీ కె.చంద్రశేఖరరావు తెలంగాణ రాష్ట్రంలో చెప్పడం జరిగింది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో రూ. 4 లక్షలతో ఇళ్లను నిర్మించి గ్రామంలో అందరూ కలసి ఒకచోట ఉండే విధంగా, వారు ఒక కులం, వీరు మరొక కులం అనే భావన లేకుండా, can you take oath on this?

మ.1.00

ఈ మొత్తం సమాజం కలిసి ఉండే విధంగా, మంచి ప్రమాణాలతో ఇళ్లను నిర్మించే విధంగా బాధ్యత తీసుకొని సమ సమాజ నిర్మాణాన్ని మీరు చేయగలుగుతారా అని అడుగుతున్నాను? చంద్రబాబునాయుడు గారిని నేను ద్వేషించడం లేదు, ఆయన నాకు కావలసిన వ్యక్తే. మంచి వాడు. He is a prominent Leader not only in Andhra Pradesh, but also in the entire Country. అధికార, ప్రతిపక్షంలో ఉన్న సమయంతో కలిపి 20 సంవత్సరాలు ప్రజలతో ఉండే అవకాశం ఆయకు వచ్చింది. మోడీ గారి ప్రక్కన కూర్చొనే అర్హత వచ్చింది. మాకు ముఖ్యమంత్రి ప్రక్కన కూర్చునే అవకాశం కూడా రాలేదు. మీకు బంగారం లాంటి అవకాశం వచ్చింది కాబట్టి చేతులు ఎక్కడంటే అక్కడ పెట్టకండి జాగ్రత్తగా ఉండండి, లేకపోతే కాలిపోతాయి. మీరు సమ సమాజ నిర్మాణాన్ని చేయాలే గానీ, సమ సమాజాన్ని దాటి పెద్దలతో చేతులు కలిపి దాన్ని నిర్లక్ష్యం చేస్తే బయట సమాజం గమనిస్తోంది. ఎవరు ఎవరితో కలిసి నడుస్తున్నారో అని చూస్తున్నారు. తప్పు చేసిన వారిని గమనించి, కనీసం నలుగురైదుగురిని జైళ్లలో పెట్టండి. దయచేసి మీరు చెప్పిన మాటలేమైతే ఉన్నాయో వాటిని భౌతికంగా రుజువు చేయమని నేను అడుగుతున్నాను. దొంగలందరిని మీ దగ్గర పెట్టుకొని మీరు తప్పు అంటే అది నాకు అర్థం కావడంలేదు. I am sorry.

శ్రీ కె.వి.వి. సత్యనారాయణ రాజు : అధ్యక్షా, గౌరవనీయులు పెద్దలు పాలడుగు వెంకటరావుగారు నాపేరు చెప్పారు కాబట్టి నేను ఒక్క నిమిషం వివరణ ఇవ్వదలచుకున్నాను. నేను 1982లో రాజకీయాల్లోకి వచ్చాను. పెద్దలందరితో కలిసి పని చేసే అవకాశం వచ్చింది. 13, 14 రెండు సభల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేశాను, కానీ నేను ఏక్కడా, ఏదీ ఆశించలేదు. పూర్తిగా సహరించి చేశాం. వారు కూడ నన్ను గౌరవంగా చూశారు.

(ఆ సందర్భంలో శ్రీ పాలడుగు వెంకట రావు మీరు లేకపోతే దేశం అంతా అల్లాడిపోయేదేమో అని వ్యాఖ్యానించగా, ఊరుకోండి పెద్దలని ఎంత గౌరవంగా మాట్లాడుతుంటే

గౌరవ నిలబెట్టుకునే విధంగా మాట్లాడటం లేదని వారించారు. మరియు కొంతమంది అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదంతో సభలో స్వల్ప అంతరాయం చోటు చేసుకుంది.)

మిస్టర్ చైర్మన్ : ఈ విషయాన్ని ఇంతటితో ముగించండి.

శ్రీ కె.వి.వి. సత్యనారాయణ రాజు: స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి ప్రజల అభిమానాన్ని పొందారు అని మంచిగా ఆయన గురించి మాట్లాడుతుంటే గౌరవం పోగొట్టుకునే విధంగా మాట్లాడుతున్నారు, దయచేసి ఆయన మాటలను ఉపసహరించు కోమని మీ ద్వారా కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి : గవర్నరు గారి ప్రసంగం మీద మాట్లాడటానికి కొత్తగా ఏర్పడిన శాసన పరిషత్తులో అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి నమస్కారాలు తెలియజేస్తున్నాను.

( ఆ సందర్భంలో మిస్టర్ చైర్మన్ ఇది పాత సభనే, పాత భవనమే, పాత సభ్యులే అని వ్యాఖ్యానించగా, ఏదైనా సరే ప్రభుత్వం కొత్తది, సభ కూడా కొత్తగా ఏర్పడింది, 90 మంది సభ్యులుగా ఉన్న దాన్ని 50 మందికి కుదించుకున్నాం, ఇక్కడి నుంచి కొంతమంది వెళ్లిపోయారు, కొంత మంది రాబోతున్నారు కాబట్టి ఆ విధంగా సంబోధించాను అధ్యక్షా అని సమాధానం ఇచ్చారు)

గత ఎన్నికల్లో ప్రజల విశ్వాసం పొంది, గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ సభ్యులకు, ఇక్కడికి విచ్చేసిన మంత్రులకు, పెద్దలు చంద్రబాబునాయుడు గారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. మనం ఎప్పుడూ ఈ సభలో ప్రతి దాన్ని పార్టీల కోణంలో మాట్లాడుకుంటున్నామే గానీ, ప్రజల సమస్యల మీద, వారికి ఏ ఏ అవసరాలున్నాయో అనేదాని మీద మాట్లాడటం లేదని మీకు ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. ఇంతకు మునుపే సభలో ఒక చిన్న వివాధం వచ్చింది. ఏ పార్టీ వారైనా సరే, కాంగ్రెస్, కమ్యూనిస్ట్, బిజేపి, తెలుగుదేశం మొదలగు పార్టీల వారు ప్రజల చేత ఎన్నుకోబడిన తరువాత సభా సాంప్రదాయాల ప్రకారంగా మనం వారిని గౌరవించాల్సిన బాధ్యత మన మీద ఉందని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

ఇకపోతే గతంలో ఎన్నికలు జరిగినప్పుడు తప్పకుండా మేమందరం కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందులు పడ్డాం. ఈ విభజన జరిగినందువల్లే కాంగ్రెస్ పార్టీకి చాలా ఇబ్బందులు వచ్చాయి. ఆ విభజన వల్ల కేవలం కాంగ్రెస్ పార్టీకే కాకుండా, సీమాంధ్రలోని ప్రతి అక్కా చెల్లెల్లకీ ఇబ్బందులు జరిగాయి. ఎందుకంటే వాళ్లకున్న అభిప్రాయాలకు, ఆలోచనలకూ ఏ విధంగానూ మనం వాళ్ల దగ్గరికి చేరలేకపోతున్నాం. ముఖ్యంగా రాజధాని విషయంలో. మనకు రాజధాని పోయింది, మనకు రాజధాని ఎక్కడ వస్తుందో, ఎప్పుడు తయారవుతుందో అన్నటువంటి ఆలోచనలో ఉన్నారు. అదేవిధంగా మన రాజధానే కదా అని ఉన్న ఆస్తులను అమ్ముకొని, ఆ ప్రాంతం నుంచి హైదరాబాదు వచ్చి ఇక్కడ స్థిరపడిపోయి, ఈ ప్రాంతంలోని పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఏమైపోతారో, వారి పరిస్థితి ఏమిటి అని మనం ఆలోచించాలి. ఎందుకంటే 10 సంవత్సరాల పాటు హైదరాబాదు ఉమ్మడి రాజధాని అని అంటున్నారు. ఆ తరువాత వెళ్లిపోవాలంటున్నారు. అలాంటి పరిస్థితుల్లో పరాయి రాష్ట్రంలో చదువుకునే పరిస్థితుల్లో మన విద్యార్థులున్నారు. అదే విధంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ విషయానికి వస్తే, ఒక్క

హైదరాబాదులో తప్ప ఎక్కడైనా ఉన్నాయా? వైద్యం కోసం మద్రాసు రాష్ట్రానికి వెళ్లినట్లుగా ప్రస్తుతం మనం కూడా మనదిగా భావించి అన్ని ప్రాంతాల వారు హైదరాబాదులో నిర్మించుకున్న హాస్పిటల్స్‌లో పరాయి వాళ్ల లాగా వైద్యం చేయించుకోవలసిన పరిస్థితి వచ్చింది. విద్యుత్ విషయానికి వస్తే మన ప్రాంతంలో విద్యుత్ మిగులు ఉంది. మన పరిశ్రమలకు కావలసిన విధంగా ప్రత్యేకంగా ఎక్కువ శాతం విద్యుత్ ఇచ్చే అవకాశం ఉంది. రైతులకు కావలసిన విద్యుత్తును పూర్తిగా ఇచ్చే అవకాశం ఉంది. మరి ఎవరికీ సరిపోని విధంగా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా గానీ, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లులో పొందుపరిచిన విధంగా తెలంగాణ ప్రాంతానికి కూడా ఇవ్వాలని సూచనలను చేయడం వల్ల మనకు తక్కువ వాటా వస్తుంది. ఏమైనా ఒక కమిటీ నిర్ణయాన్నో, లేక ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాన్ని చూసి స్పందించవలసిన సమయంలో, ఈ ప్రాంతంలోని ఒక మంత్రి గారు మాకు కరెంటు ఇవ్వకపోతే సీమాంధ్ర మంత్రుల ఇళ్లకు కరెంటు కట్ చేస్తామని చెప్పటం ఎంత దురదృష్టకరం అధ్యక్షా. ఆంధ్ర ప్రదేశ్ ప్రజా ప్రతినిధుల పరిస్థితే ఈ విధంగా ఉంటే సీమాంధ్రకు సంబంధించిన సామాన్య, చిన్న, సన్నకారు ప్రజల పరిస్థితి రేపు ఏ విధంగా ఉంటుంది, ఎన్ని బాధలు పడాలో అనే ప్రశ్నార్థకంగా తయారయిందని, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది కాబట్టి మంత్రులకు, ముఖ్యమంత్రిగారికి ఈ విషయం తెలియజేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. ప్రైవేటు ఉద్యోగాలకు, ప్రైవేటు ఫ్యాక్టరీలకు వెళ్లేవాళ్లకు చివరికి ఒక సెక్యూరిటీ గార్డ్ జాబ్‌నైనా సరే ఈ ప్రాంతం వారికే ఇవ్వాలి తప్ప, ఈ ప్రాంతం నుంచి సీమాంధ్ర వారికి ఇవ్వకూడదని అంక్షలు విధిస్తున్నారు. మరి ఈ ప్రాంతంలో ఉన్న చిన్న కుటుంబాలు ఏ విధంగా బ్రతకాలనే విషయం ఒకసారి ఆలోచించాలి. గవర్నరు గారి ప్రసంగంలో చాలా విషయాలు పొందుపరిచారు, కానీ నేను చెప్పిన విషయాలను కూడా మానవతా దృక్పథంతో పరిశీలించి వారికి న్యాయం చేసే విధంగా తగుచర్యలు తీసుకోవలిందిగా కోరుతున్నాను. గవర్నరు గారి ప్రసంగంలో రైతులగురించి చాలా బాగా చెప్పడం జరిగింది. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు కూడా ప్రజల్లోకి వెళ్లి రుణ మాఫీ చేస్తామన్నారు. రైతులగురించి చేసిన మంచి ఆలోచనకు మేము కూడా సహకరిస్తామని తెలియజేస్తున్నాను. డ్వాక్రా మహిళల రుణాల్ని మాఫీ చేస్తామన్నారు, ఈ నిర్ణయం వల్ల మహిళలందరూ తప్పకుండా లక్షాధికారులై వారి ఇంటి భవిష్యత్తును ముందుకు తీసుకుపోయేందుకు అవకాశం ఉంటుంది కాబట్టి ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దాన్ని పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాం.

మ.1.10

పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు తీసుకువచ్చి బిల్లులో రూపొందించినందుకు ముఖ్యంగా ఆరోజు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి కూడా అభినందనలు తెలియచేయాలి. ఏది ఏమైనా ఈ రోజున్న ప్రభుత్వం కూడా దానిమీద ప్రత్యేక శ్రద్ధ చూపించినట్లయితే ఇటువైపు విశాఖపట్నం నుంచి, అటువైపు తడ వరకు అంటే దాదాపు నెల్లూరు వరకుకూడా త్రాగునీటికి కానీ, సాగునీటికి కానీ ఇబ్బందులుండవు. కానీ కొంతమందికి దానిమీద కృష్ణాజలాలు రావాలి కానీ, గోదావరి జలాలు ఏ విధంగా వస్తాయనేటటువంటి ఆలోచన కూడా ఉంది. ముఖ్యంగా మా ప్రాంతం వాళ్ళందరికీ కూడా ఉంది. దానికి కూడా చెప్పడం జరిగింది. పోలవరం నీళ్ళు వచ్చిన తరువాత కృష్ణా జలాలన్నీ కూడా పూర్తిగా దక్షిణంవైపు ఉన్నటువంటి భూభాగానికి చేరి అక్కడున్నటువంటి రైతులకు కూడా ఉపయోగపడతాయనేటటువంటి ఆలోచనతో మరి ఆ ప్రాంతం వాళ్ళంతా కూడా ఎదురుచూస్తున్నారు.

అలాగే పరిశ్రమల విషయానికి వస్తే సీమాంధ్రలో ఉన్నటువంటి వనరులు ఎక్కడా కూడా లేవు. ఇవాళ ఉన్నటువంటి రోడ్డు సౌకర్యాలైతేనేమి, ఓడరేవు సౌకర్యాలైతేనేమి, రైలు మార్గాలైతేనేమి ఈ ప్రాంతం నుంచి ఆ ప్రాంతం వరకు కూడాను సక్రమమైనటువంటి సదుపాయాలున్నాయి. ఇవాళ పరిశ్రమలకు రాయితీలు ఇచ్చేటటువంటి సూచనలు ఉన్నాయి కాబట్టి ఎక్కువ శాతం పరిశ్రమలు కూడా మన ప్రాంతానికి తీసుకువచ్చే దానికి ముఖ్యమంత్రిగారు చొరవ చూపించి ఎక్కడైనా పరిశ్రమలు స్థాపించేవాళ్ళు వస్తే వాళ్ళకు సింగిల్ విండో సిస్టమ్‌ను ప్రకటించి మరి ఆ ప్రాంతంలో ప్రత్యేకమైన పరిశ్రమలు తీసుకువస్తే అక్కడున్నటువంటి యువతకు కూడా ఉద్యోగ అవకాశాలు పెంపొందించేదానికి అవకాశాలుంటాయి. ఇదేకాదు మనకి కావలసినటువంటి మెట్రో ట్రైన్స్ అయితేనేమి అలాగే విశాఖపట్నం నుంచి అటువైపు తిరుపతి వరకు కూడా బుల్లెట్ ట్రైన్స్ రావాలి. పక్క దేశాలలో ఉన్నాయి. ఇటువైపు ఉన్నటువంటి చైనాలో కానీ, అటువైపు ఉన్నటువంటి జర్మనీలో కానీ గంటకి 280 మైళ్ళ కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేసేటటువంటి టెక్నాలజీ రెడీగా ఉంది. కేవలం ఆ టెక్నాలజీ తెచ్చుకోవాలి. డబ్బు వచ్చేటటువంటి ప్రాజెక్టులను తీసుకొచ్చి మన ప్రాంతంలో కొత్తదనాన్ని నింపుకోవడానికి ఇవాళ తెలుగుదేశంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రిగారికి, వాళ్ళ పాలకవర్గ సభ్యులందరికీ కూడా ఒక అవకాశం వచ్చింది. ఇవాళ కొత్త రాష్ట్రం ఏర్పాటు చేయబడింది కాబట్టి తప్పకుండా కూడా ఈ అభివృద్ధిని సాధించడానికి మావంతు సహకారం అందిస్తామని మేము తెలియచేస్తున్నాము. మరి అభివృద్ధిలో కానీ, ఏ విషయంలోనైనా సరే చంద్రబాబునాయుడుగారితో మేమందరమూ కూడా జతకడతాం. దానిలో వెనుకాడం. ప్రజలకి మంచిచేసే విషయంలో వాళ్ళకి అవకాశం వచ్చింది, ఎందుకంటే విభజన జరిగిపోయింది, ఏదైనా సరే చేసి చూపించేదానికి వాళ్ళకి అవకాశం వచ్చింది కాబట్టి కొత్తగా రైళ్ళు తీసుకురావడం కానీ, కొత్తగా రాజధానిని నిర్మించే విషయంలో కానీ, తక్కువ స్థలమైనా సరే పక్కనున్నటువంటి దేశాలలో ఇవాళ ఉన్న టెక్నాలజీతో బహుళ అంతస్థుల భవనాలను నిర్మించి, ఎక్కువ పచ్చదనం ఉండేవిధంగా చేసి కొత్తదనాన్ని తీసుకొచ్చి హైదరాబాద్‌కంటే ధీటైనటువంటి రాజధానిని సీమాంధ్రలో నిర్మించి వాళ్ళకంటూ ఒక ప్రత్యేకతను చాటిచెప్పేదానికి ఇవాళ వాళ్ళకి ప్రత్యేకమైన అవకాశాలున్నాయి. తప్పకుండా వాళ్ళు ఆ విధంగా చేస్తారనే నమ్మకం మాకు కూడా ఉంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు మావంతు పూర్తి సహకారం అందించి చంద్రబాబునాయుడుగారు కూడా గతంలో పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశారు కనుక ఆయనకి కూడా ఎన్నో అవకాశాలున్నాయి, ఎన్నో ఆలోచనలున్నాయి. అందువల్లే, ప్రజలందరూ కూడా ఆయనను అధికారంలోకి తెచ్చారు. మమ్మల్ని తోసేసినాకూడా సరే తప్పకుండా ఆయనకి మేము సహకారం అందిస్తాం. భవిష్యత్తులో కూడా మంచిగా ఈ కొత్త రాజధానిని నిర్మించే విషయంలో కానీ, విద్యాసంస్థలు తీసుకొచ్చే విషయంలో కానీ కొత్తగా ఆసుపత్రులను తీసుకొచ్చే విషయంలో కానీ, కొత్తగా పరిశ్రమలు తీసుకొచ్చే విషయంలో కానీ మావంతు సహకారమందించి సీమాంధ్రని కొత్తగా హైదరాబాద్‌కంటే, తెలంగాణా కంటే అత్యధికమైనటువంటి రేటింగ్‌లో చూసే విధంగా ఈ దేశంలోనే అగ్రగామియైన రాజధానిగా తీర్చిదిద్దేందుకు మా వంతు సహకారాన్ని పూర్తిగా అందిస్తామని, ఈ అవకాశం ఇచ్చినటువంటి అధ్యక్షులవారికీ, ఈ సభలో ఉన్నటువంటి పెద్దలకు, సభ్యులకు అందరకూ కూడా హృదయపూర్వక నమస్కారములు తెలియజేసుకుంటూ మరలా ఇంకొకసారి అవకాశం వచ్చినపుడు మాట్లాడతామని తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, ఎందరో మహానుభావులున్న ఈ సభలో గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో భాగంగా మాట్లాడేందుకు నాకు అవకాశమిచ్చినందుకు మొట్టమొదటగా తమరికి నా కృతజ్ఞతలు. ఇక్కడున్న ప్రతి ఒక్కరికీ నాయొక్క శుభాకాంక్షలు.

అధ్యక్షా, నవ్యాంధ్రప్రదేశ్‌లో ఈనాడు మనమందరమూ ఈ సభలో కూర్చుని నూతన ఆంధ్రప్రదేశ్ శాసనమండలిగా మనం ఈరోజు ఉండి ఆ శాసనసభలో సభ్యులుగా ఉండి భవిష్యత్తులో చిరస్మరణీయులుగా మనపేర్లు ఇక్కడ లిఖించబడడం నిజంగా మన అదృష్టంగానే నేను భావిస్తున్నాను. కానీ మనసులో మాట చెప్పాలంటే చాలా బాధగా ఉంది. గతంలో ఈ శాసనపరిషత్తు సంపూర్ణంగా నిండుకొని ఉండి ఒక మంచి శాసనపరిషత్తుగా పేరొందిన సభలో మనమంతా ఉండడం జరిగింది. కానీ విభజన జరిగిన తరువాత బక్కచిక్కిపోయి చిన్నబోయిన ఈ సభని చూస్తుంటే నిజంగా గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పినట్లుగా విభజన ఒక గాయం. ఒక గాయమని ఆయన అన్నారు కానీ నావరకైతే ఇది తీవ్రమైన గాయం. మాసిపోని గాయమని నేను తెలియజేస్తున్నాను. ఈరోజు ఈ యొక్క విభజనకి, ఈ యొక్క పరిస్థితికి రావడానికి కారణమెవరో మరలా ఒక్కసారి మనమందరమూ మననం చేసుకోవాల్సిన అవసరముంది. ఇది ఎవరబ్బ సొమ్ము కాదు. అదేదో అత్తసొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా అనాలోచితంగా, ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా, నాయకులయొక్క అభిప్రాయాలు తెలుసుకోకుండా, ఉద్యోగుల సమస్యలు, వారి అభిప్రాయం తెలుసుకోకుండా, ఎన్.జి.ఓల అభిప్రాయం తెలుసుకోకుండా అదేదో రాత్రి కలగన్నాము పొద్దున్నే మేము ఇంప్లిమెంట్ చేస్తామనే విధంగా దక్షిణాది రాష్ట్రాలలో అతిపెద్ద రాష్ట్రమైన ఆంధ్ర రాష్ట్రాన్ని విభజన చేసి ఈరోజు ఈ విధమైన దుస్థితికి కారణమైంది కాంగ్రెస్ పార్టీ అని నేను తెలియజేస్తున్నాను. ఒకటి మనం గుర్తుంచుకోవాలి. ఇప్పటివరకూ గౌరవసభ్యులు మాట్లాడుతూ, "ప్రజలయొక్క అభివృద్ధిని మనం ఆకాంక్షించాలి, ప్రజలయొక్క విధివిధానాలు మనం తెలియజేసుకోవాలి, అభివృద్ధివైపు మనం నడిపించాలని" చాలా బాగా చెప్పారు. కానీ, సద్విమర్శలైతే తీసుకుంటాము కానీ ఒకపక్క చెప్పుకుంటూ అవమానకరంగా మాట్లాడడం తగదు. నిజానిజాలు తెలుసుకోవాలంటే మూడు నెలలుగా పదమూడు జిల్లాల ప్రజలు రోడ్డుకెక్కి ఆడ, మగ భేదం లేకుండా గుండెలు అవిసిపోయేటట్లుగా జై సమైక్యాంధ్ర అంటే ఈయొక్క బాధ, ఆవేశం, ఆర్తనాదాలు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న అధిష్టానానికి వినబడలేదు. ఆరోజు కేంద్రంలో కూడా చాలామంది తెలుగువారు మంత్రులుగా ఉన్నారు. వారు కానీ, రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రులు కానీ చెప్పవచ్చు. అయ్యో ఈ విధంగా చేస్తే రాష్ట్రం భ్రష్టుపట్టిపోతుంది. సర్వనాశనమైతుంది రాష్ట్రము, అన్నదమ్ములుగా ఉన్న మనల్ని ఏ విధంగా విభజన చేస్తారని ఇక్కడున్న పెద్దలందరూ చెప్పవచ్చు కదా. చాలామంది సీనియర్స్ ఉన్నారు. ఆ అధిష్టానంతో సత్సంబంధాలున్న పెద్దలున్నారు. మరి వాళ్ళెందుకు చెప్పలేకపోయారు. అక్కడికెళితే మాత్రం శ్రీరాముడు మంచిబాలుడు అన్నట్లుగా ముక్కుమీద వేలేసుకుని వారు చెప్పిన ప్రతి ఒక్క దానికి తల ఊపి అందరూ కూడా కారణమయ్యారు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. రాష్ట్రాన్ని దరిద్రంవైపుకి నడిపించారు. ఒకపక్క నిజంగా చూస్తే తెలుగుతల్లిని రెండుగా చీల్చిన పాపం వీళ్ళదే. ఒక పక్క తెలంగాణా తల్లిగా మార్చారు. ఇంకొకపక్క ఆంధ్రాతల్లిగా మార్చారు. పంపకాలు సరిగా లేక ఏ విధమైన విద్యుత్‌లో కానీ, విద్యలో కానీ, ఆస్తుల్లో కానీ, అప్పుల్లో కానీ ఏ విధమైన పంపకాలు లేనందువల్ల ఒక పక్క తెలంగాణా తల్లి పాలిచ్చే తల్లిగా ఉంటే, ఆంధ్రాతల్లి బక్కచిక్కిపోయి ఒంటిమీద సరియైన బట్టలులేని దుస్థితికి తీసుకువచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని నేను

అడుగుతున్నాను. చేసిందంతా చేశారు. రాష్ట్ర విభజన అని కేంద్రమంత్రులకు ముందే తెలుసు. కానీ ఏమీ తెలియని అమాయకులులాగా కూర్చున్నారు.

01.20 pm

ఈ పొద్దు అందరూ అంటున్నారు. రాజధాని ఒంగోలులో, లేదా విజయవాడ మధ్యలో, లేదా వైజాగ్ మధ్యలోనే ఉంటుందని అంటూనే గుంటూరు,విజయవాడ, ఒంగోలు మధ్యలో ఉన్న భూములన్నీ ఒక్కొక్కరూ వందల ఎకరాలు కొన్నారంటే నిజంగా నాకైతే అనిపిస్తోంది. నిన్ననే సభ్యులు చంద్రశేఖర్ రావు గారు అన్నారు. భూములు కొన్నవారు రాజధాని తమ దగ్గర రాకపోతే టపాటపామని ఆత్మహత్యలు చేసుకుంటారన్నారు. అదే కేంద్రమంత్రులు భూములు కొన్న విషయం గనుక తెలిస్తే, టపాటపామని ఇక్కడే సొమ్మసిల్లి పోతారు. ఎందుకంటే, కేంద్రమంత్రులు అన్ని ఎకరాలు కొన్నారంటే, రాజధాని ఎక్కడన్నది తెలియని విధంగా ఎందుకు కొంటారు? చేసింది చేసి, రాష్ట్రాన్ని నాశనం చేసి, ఈ రోజు తగుదునమ్మా నేను చాలా మంచిదాన్నని చెప్పుకుంటూ, చంద్రబాబు నాయుడి గార్ని మాత్రం వంకపెట్టి తిడతారా? అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గార్ని అనడానికి వీళ్లకు నైతిక హక్కే లేదు. చంద్రబాబు నాయుడు గార్ని లెటరిచ్చాడని అనడానికి వీళ్లకు హక్కు ఎక్కడుంది? లెటరిస్తే ఏమౌతుంది? కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్నది మీరు. ఒక్క లెటర్‌కే అక్కడున్న అధిష్టానం ఒప్పుకుందంటే, చంద్రబాబు నాయుడి గారి సామర్థ్యం ఏమిటో అధిష్టానానికి కూడా తెలిసిందని మీరు అనుకోండి.

శ్రీ సి.రామచంద్రయ్య: అమ్మా... తెలంగాణాలో మీ లెటర్ చూపిస్తూ మీ నాయకుడు – ఇదిగో ఈ లెటర్‌తోనే తెలంగాణా ఇచ్చారని చెబుతున్నాడు. మరి దానికి మీరు సమాధానం చెప్పరేమిటి? మీరు చెప్పుకుంటూ పోతుంటే, మేం గమ్మున కూర్చుని వింటున్నాం.

శ్రీమతి పి. శమంతకమణి: అధ్యక్షా, రెండు రాష్ట్రాల్లోనూ మా పార్టీ ఉంది. అదిప్పుడు జాతీయ పార్టీగా ఉంది. ఎక్కడైనా మా పార్టీని పెట్టుకోవచ్చు. మా నాయకుడు ఎక్కడైనా ఉండొచ్చు.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, ఇంతకుముందు ఆదిరెడ్డి అప్పారావు గారు చెప్పారు. బిజెపి సహకరించకుంటే తెలంగాణా వచ్చేదా? బిల్లు పాసయ్యేదా? మీరు ఆ దినం ఎందుకు బి.జె.పి.ని నిలువరించలేకపోయారు? ఇప్పుడు అదే బి.జె.పి.తో చేతులు కలిపి ఎన్నికల్లో పోటీ చేశారు కదా! అది ప్రివిలేజు, మీ ఛాయిస్. ఓకె. అది మేం కాదనలేం. మరి అదే బి.జె.పి.ని మీరు ఎందుకు నిలువరించలేకపోయారు? కాబట్టి, ఈ పాపంలో ప్రతి ఒక్కరికీ భాగముంది. మీకూ భాగముంది, మాకూ భాగముంది.

SRI.VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: Yes Sir. It was gone episode. అయిపోయినటువంటి ఘటనలో ప్రజలు తీర్పునిచ్చారు. ఆ తీర్పును మనమందరం కూడా శిరసా వహించాలి. రాష్ట్ర విభజన సందర్భంలో తెలుగుదేశం పార్టీ చాలా కరెక్టుగా వ్యవహరించిందని భావించి, ఈ రోజున తెలుగుదేశానికి, బి.జె.పి.కి ప్రజలు పట్టం కట్టారంటే, మా విజన్ కరెక్టనే కదా! దాన్ని మీరు తప్పు పట్టడం, విమర్శించడం సరికాదు.

శ్రీ సి. రామచంద్రయ్య : 2004లో చంద్రబాబు నాయుడు గార్ని ప్రజలు ఎన్నికల్లో ఓడించారు. మరి ఎందుకు ఓడించారండీ? వారి పరిపాలన బాగలేదనే కదా?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిః ఈ ఎన్నికల్లో ఆయన నిజాయతీని ప్రజలు మెచ్చుకుని మాకు పట్టం కట్టారు. లేకపోతే మీ మాదిరిగా సున్నా సీట్లు వచ్చేవి. కాంగ్రెస్ పార్టీ ఒక్కటి గమనించాలి. మీరు 120 సీట్ల నుండి సున్నా సీట్లకు వచ్చారు. మేము సున్నా సీట్ల నుండి 110 సీట్లకు వచ్చాము. ఇది అయిపోయిన కథ. దాని గురించి ఇప్పుడు మాట్లాడాల్సిన అవసరం లేదు.

శ్రీ సి.రామచంద్రయ్యః ప్రజలు ఒక విష ప్రచారానికి లొంగిపోయారు. ప్రజలను రెచ్చగొట్టి విష ప్రచారం చేస్తే లొంగిపోయారు. మీరొక ఆర్నెల్లు టైమిచ్చి చూడండి. పరిస్థితి ఎట్లా ఉంటుందో!

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిః ప్రజలు అంత అమాయకులు కారు. ప్రజలు సరైన తీర్పిచ్చారు. చంద్రబాబు నాయుడు గారిలోని నిజాయతీని గ్రహించి, బి.జె.పి.లోని చిత్తశుద్ధిని గ్రహించి, ఈ రోజున ప్రజలు ఓట్లు వేశారు.

శ్రీ పి.శమంతకమణిః అధ్యక్షా, ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయమనే నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది.

మిస్టర్ ఛైర్మన్ః ఉండమ్మా.. మీరు మంత్రిగా పని చేశారు. మీకు చాలా అనుభవముంది. పోస్ట్‌మార్టం ఎందుకిప్పుడు? గవర్నమెంట్ సహాయమెంత? ఏం చేస్తుంది? అనేది చెప్పండి.

శ్రీమతి పి. శమంతకమణిః వాళ్లు అట్లా చెప్పడం లేదు కదా? వాళ్లు అలా చెప్పుంటే మేం కూడా ఈ రకంగా అడిగేవాళ్లం కాదు. వాళ్లు ఆ విధంగా అనుంటే మాకెందుకు బాధ? అధ్యక్షా, కోడలు కొడుకును కంటానంటే అత్త వద్దంటుందా? అట్లా వాళ్లు చెప్పరు కదా? చంద్రబాబు నాయుడి గార్నే లక్ష్యంగా పెట్టుకుంటే ఎట్లా?

మిస్టర్ ఛైర్మన్ః సభ్యులు ఎవరైనా ప్రిపేరయ్యి ఫిగర్స్‌తో రావాలి. స్టాటిస్టిక్స్‌తో రావాలి. మీది రూలింగ్ పార్టీ. వాళ్లు చెప్పారంటే అర్థముంది.

శ్రీమతి పి. శమంతకమణిః అందుకే అధ్యక్షా.. గవర్నర్ ప్రసంగం వాళ్ల ముందుంది. మంచి విమర్శలు చేయమనండి. ఏ విధంగా కొత్త రాష్ట్రంగా మనం అభివృద్ధి చెందాలనేది చెప్పాలి గానీ, మీరు వీళ్లతో కలిశారు, వాళ్లతో కలిశారు, మీరు పొల్యూట్ అయిపోయారనంటే ఎట్లా?

మిస్టర్ ఛైర్మన్ః ఆ సందర్భంలోనే సతీష్ కుమార్ రెడ్డి రిప్లై ఇచ్చాడు కదా. అది అయిపోయింది. అందుకే సభ్యులు ప్రిపేరయ్యి రావాలి.

శ్రీమతి పి. శమంతకమణిః మా నాయకుడి యొక్క నాయకత్వం మీద, విశ్వసనీయత మీద ప్రజలు తీర్పివ్వడం జరిగింది. అందువల్లే, ఈ రోజు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గానీ, కేంద్రంలో మాయొక్క సపోర్టింగ్ పార్టీగా ఉన్న బిజెపి పార్టీ గానీ అక్కడా, ఇక్కడా రెండు చోట్లా మేం ప్రభుత్వంలోకి రావడం జరిగింది. ఇప్పుడే బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పారు. కాంగ్రెస్ పార్టీని

ప్రజలు తిరస్కరించినట్లు కాదు, శిక్షించారు. ఆ శిక్షనైనా ఇప్పటికైనా వాళ్లు తెలుసుకుంటే బాగుంటుంది. ఉన్నంత కాలం ఒకళ్లని తిట్టడం కాదు.

అధ్యక్షా, ఈ రోజున గవర్నర్ గారి ప్రసంగంలో రైతులకు రుణమాఫీ అన్నారు. మా నాయకుడికి తెలుసు. ఈ చిక్కిపోయిన తల్లిని మళ్లా పోషకంగా, బలవర్ధరాలిగా చేయాలంటే వ్యవసాయమే ముఖ్యం. ఆ రోజున రైతులకు మోసకరమైన మాటలు చెప్పడం జరిగింది. ఉచిత కరెంటని చెప్పి మోసపూరితమైన మాటలతో రైతుల్ని మోసగిచ్చి, చిట్టచివరికి వారిని అప్పులపాలు చేయడం జరిగింది. అందువల్లనే ఈ రోజు రుణమాఫీ అనేది మా నాయకుడు తీసుకురావడం జరిగింది. రుణమాఫీని ఏవిధంగా చేస్తే బాగుంటుందనేది ఎవరూ చెప్పరు, ఎవ్వరూ సలహా ఇవ్వరు. కానీ, ఎట్లా అమలు చేస్తారు, ఎట్లా అమలు చేస్తారు అని అడుగుతారు. ఎట్లా చేస్తారంటే ఏముంది అధ్యక్షా..

అధ్యక్షా, ఇప్పటి వరకు అందినకాడికి దోచుకో – దోచుకున్నదంతా దాచుకో పద్ధతిలో జరిగింది. వాళ్ల నుండి రాబట్టాలి. ఆ దోచుకున్న డబ్బంతా ఎక్కడెక్కడుందో లాగితే... ఆ ప్రక్రియలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అప్పుడే చర్యలు తీసుకుంటున్నది. ఆ దాచుకున్నది–దోచుకున్నది బయటకు వస్తే, రైతులకు సంబంధించిన అనేక రకాల రుణాలన్నీ కూడా మాఫీ చేయడం జరుగుతుంది. అంతేకాదు అధ్యక్షా, నవ్యాంధ్రప్రదేశ్‌కు కావాల్సిన భవన నిర్మాణాలకు కూడా ఆ డబ్బు చాలదు.

శ్రీ సి. రామచంద్రయ్యః అప్పటి వరకు రైతులు వేచి చూడాలమ్మా?

శ్రీ పి. శమంతకమణిః రైతులు వేచి చూడాల్సిన అవసరం లేదు. ఏ రకంగా చేయాలో మీరే చెప్పండి. మేం కూడా ఆ విధంగా ఆచరణలోకి తేవడానికి ముందుంటాము. ఇదెట్లా, ఇదెట్లా అంటే ఎట్లాగుంటుంది? ఈ పొద్దు ఇంతమంచి ప్యాలెస్‌లో నుండి అడవిలోకి తోలారు మనందర్నీ. నీడలేని చెట్టు క్రిందకు ప్రజల్ని తోలారు. ఆ ప్రజలకు ముందు చెట్టు నీడన్నా కల్పించాలి. అలా కల్పించిన తరువాతనే మిగతా ఆలోచనలు. అధ్యక్షా, ఆ రోజున ప్రపంచ జనాభాలో సగభాగమైన డ్వాక్రా గ్రూపులు .. ఈ రోజున మహిళలకు డ్వాక్రా గ్రూపులు చేసిందెవరు? ఆ రోజున చంద్రబాబు నాయుడు గారు డ్వాక్రా గ్రూపులకు ప్రాణభిక్ష పెట్టారు.

శ్రీ బి. చెంగల్రాయుడుః డ్వాక్రా గ్రూపుల్ని ఇంట్రడ్యూస్ చేసింది పి.వి. నర్సింహారావు గారు...

శ్రీమతి పి. శమంతకమణిః వారు డ్వాక్రా గ్రూపుల్ని పెట్టారు గానీ, వాటికి ప్రాణం పోయలేదు. ఒట్టిగా బొమ్మల్లాగా పెట్టారు. చంద్రబాబు నాయుడు గారు ఆ రోజున ప్రాణభిక్ష పెట్టి, రివాల్వింగ్ ఫండ్ ఇచ్చి వాళ్లను విజయం వైపుకు తీసుకురావడం జరిగింది. మహిళా సాధికారిత అనేది తీసుకువచ్చి, డ్వాక్రా గ్రూపుల్లోని మహిళలను చైతన్యవంతమైన పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత కేవలం మా నాయకునిదే. ప్రపంచదేశాల నేతలు మన దేశానికి, ముఖ్యంగా హైదరాబాదుకు వచ్చినప్పుడు డ్వాక్రా గ్రూపులతో మాట్లాడించి " హలో బిల్ క్లింటన్ గారూ... బాగున్నారా? " అని చెప్పించిన ఘనత కూడా మా నాయకునిదే. అందుచేతే, ఈ రోజున కూడా డ్వాక్రా గ్రూపుల రుణాలు మాఫీ చేస్తామని వారు చెప్పడం జరిగింది.

అధ్యక్షా, ఈ రోజు విద్యా విషయంలో, సభ్యులు విటపు బాలసుబ్రహ్మణ్యం గారు చేసిన సూచనలకు గాను నేను వారిని అభినందిస్తున్నాను. గతంలో విద్యా విధానం ఎంత భ్రష్టుపట్టిపోయిందో, ప్రభుత్వ పాఠశాలలు గొడ్ల చావిడిగా మారినాయో అందరికీ తెలుసు. ఆ రకంగా మారినందుకు తల్లిదండ్రులు పిల్లల్ని బడికి పంపక, పిల్లలు లేని పాఠశాలల్లో ఉద్యోగాలు లేక, ఉపాధ్యాయుల్ని ఈ దుస్థితికి తీసుకువచ్చారు. అలాంటి సమయంలో, ఆనాడే " మళ్లీ బడికి పోదాం రా " అనే ఒక వినూత్న పథకాన్ని అమల్లోకి తీసుకురావడం జరిగింది. ఆ కాన్సెప్ట్‌ని అమలు చేసింది కూడా ఆయనే. బ్రిడ్జ్ స్కూల్స్ కట్టించారు. జన్మభూమి కార్యక్రమంలో తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ' మీ పిల్లలేం చేస్తున్నారు? ఎందుకు పశువుల కాపరులుగా మారుస్తారు, వాళ్లను నా దగ్గరకు పంపండి, నేను మీ పిల్లల్ని తీర్చిదిద్దుతాను ' అని చంద్రబాబు నాయుడు గారన్నారు. గతంలో అనేక సమస్యలు మరుగునపడడానికి, మీరు కారణమనే విషయం వాస్తవం కాదా?

మ.1.30

అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వాలు యూనివర్శిటీలను భ్రష్టు పట్టించారు. ద్రవిడ యూనివర్శిటీ గురించి ఇప్పుడే సభ్యులు బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పారు. ఎస్.కె. యూనివర్శిటీకి సంబంధమైన అనంతపురం వాసిగా నేను చెప్పుతున్నాను. ఎంతో పేరు గడించిన శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీని భ్రష్టు పట్టించి విద్యార్థులే తిరగబడేటట్లు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదే. అప్పుడున్న ప్రభుత్వానిదే. సర్వశిక్షా అభియాన్ అనేది పిల్లలకు ఇస్తే ఆ పిల్లల పేర్లకు బదులు మారు పేర్లు పెట్టి ప్రజల సొమ్మును దోచుకొన్నారు. ఈ రోజు విద్యా విధానం ఏ విధంగా వచ్చిందో ఒకసారి తెలియజేస్తాను. డిఎస్సీని ఎవరు తీసుకువచ్చారు? ఆరోజు చంద్రబాబు నాయుడు గారు తీసుకువచ్చారు. B.Ed., చదివిన పిల్లలందరికి కూడా ఉద్యోగవకాశాలు తీసుకువచ్చారు. ఆరోజులలో ఉద్యోగవకాశాలు చాలా తక్కువగా ఉండేవి. ఉద్యోగాలు రావడం చాలా కష్టం. అయినా డిఎస్సీని తీసుకువచ్చి నిరుద్యోగులైన బి.ఈడీ., చేసిన వారందరికి కూడా ఉపాధ్యాయ వృత్తిని కల్పించింది చంద్రబాబునాయుడు గారే. అన్-ట్రైన్డ్ టీచర్స్‌గా ఉన్న వాళ్లను కూడా ముందుకు ప్రోత్సహించింది చంద్రబాబునాయుడు గారే. దాని వల్ల పేద విద్యార్థులు, బలహీన వర్గాలకు చెంది బి.ఏ చదివిన అనేకమంది విద్యార్థులను టీచర్స్‌గా కొనసాగించడం జరిగింది. అటువంటి విద్యా వ్యవస్థలను ప్రోత్సహించింది ఆయనే. ఈరోజు 5 వ తరగతి నుండి పి.జీ వరకు కూడా ఉచిత విద్యను ఇస్తానని మా నాయకుడు ప్రకటించడం జరిగింది.

ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ విషయానికి వస్తే.. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ అనగానే దళిత మహిళగా నేను చాలా సంతోషించాను. పోనీ ఇన్ని రోజులకు మాకంటూ ఒక సబ్-ప్లాన్, మాకంటూ ఒక బడ్జెట్ పెట్టారనుకున్నాను కాని, ఇది అంకెల గారడీగానే ఉంది కాని లబ్దిదారులు ఏ మాత్రం కూడా లబ్ది పొందలేకపోయారు. వాళ్లకు కొండలు, గుట్టలు ఇచ్చారు. ఆ కొండలను, గుట్టలను సాగులోకి తీసుకురావడానికి వారి జీవితకాలమంతా అయిపోతుంది కాని ఒక ఎకరం కూడా సాగు కాదు. సాగుచేయడానికి వీలైన భూములను ఏ ఎస్టీ వ్యక్తికైనా వారు ఇచ్చారా అని అడుగుతున్నాను. ఈరోజు ప్రతి ఒక్కరికి కూడా రెండు ఎకరాల భూమిని ఇస్తానని మా నాయకుడు ప్రకటించడం జరిగింది.

సాగునీరు విషయానికి వస్తే.. కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం కాస్తా ధనయజ్ఞంగా మారింది. ఇప్పుడే టీ బ్రేక్‌లో మేము టీవీ చూస్తుంటే ఒక నాయకుడు అన్నాడు. అదేమిటంటే.. అయ్యో, ప్రాణహిత–చేవెళ్ల, ఆ వెళ్ల, ఈవెళ్ల అన్నీ కూడా మేమే పూర్తి చేశామన్నారు. ఒక ప్రాజెక్టు విషయంలో అయితే రాత్రికి రాత్రే ఆ ప్రాజెక్టు కాస్ట్‌ను పెంచి ఆ డబ్బునంతటిని కూడా సంబంధిత కాంట్రాక్టరుకు ఇవ్వడమనేది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. జలయజ్ఞం ఎందుకు ధన యజ్ఞంగా మారింది. ఈరోజుకు కూడా కాంట్రాక్టర్లు బాగుపడ్డారే కాని పేద ప్రజల భూములకు నీరు రాని దుస్థితిలో ఈ రాష్ట్రం ఉంది.

ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వయః పరిమితిని రెండు సంవత్సరాలు పెంచారు. ఒక ఉపాధ్యాయురాలి బిడ్డగా నేను చాలా గర్విస్తున్నాను. అధ్యక్షా, 58 సంవత్సరాలు నుంచి 60 సంవత్సరాల వరకు పొడిగించడం జరిగింది. 58 సంవత్సరాలు అంటే ఇంకా ఆ ఉపాధ్యాయులు ఆ భార్య, భర్తలు ఇద్దరు కూడా ఇంకా మంచి ఆరోగ్య పరిస్థితిలో ఉంటారు. వారు సడన్‌గా రిటైర్ అయితే పెళ్లి కాని పిల్లలుంటారు. పిల్లల చదువుల కోసం, పెళ్లిళ్ల కోసం తీసుకువచ్చిన అప్పులుంటాయి. తీర్చవలసిన అప్పులుంటాయి. ఈరోజు రెండు సంవత్సరాలు పెంచినందువల్ల ఎంతోమంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు లబ్ది పొందుతారు.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ప్రభుత్వాలు పడిపోయేది, నిలబడేది ఉద్యోగస్తుల అభిమానం మీదనే. వాళ్ల యొక్క ఆగ్రహానికి గురైన పార్టీలు ఎప్పుడూ కూడా అధికారంలో ఉండవు. వాళ్లు అభిమానించే పార్టీలే అధికారంలోకి వస్తాయి. అది గమనించిన మా నాయకుడు ఈరోజు అడక్కనే వారికి వరాలు ఇవ్వడం జరిగింది. చంద్రబాబునాయుడు గారికి పదవులు క్రొత్తవేమీ కావు. ఈరోజు అపోజిషన్ లీడర్ రామచంద్రయ్య గారే మెచ్చుకున్నారు. He is not an ordinary man అని పొగిడారు. నిజమే. ఆయన ఎకనామిస్ట్. అందువల్లనే సంస్కరణలను అమలుపరచి సంపదను అభివృద్ధి చేయడం జరిగింది. ఈరోజు సైబరాబాద్ అనేది కూడా ఆయన చలువ వల్లనే ఏర్పడింది. టెక్నాలజీని నేర్చుకొనడం ద్వారా పేద కుటుంబాలకు చెందిన పిల్లలు ఈరోజు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా, హార్డ్‌వేర్ ఇంజనీర్లుగా విదేశాలలో, బెంగుళూరు, మద్రాసు వంటి ముఖ్య పట్టణాలలో ఉద్యోగాలు చేస్తూ పేదలైన తమ తల్లిదండ్రులకు వారు సహాయం చేయడం జరుగుతోంది. ఎకనామిస్ట్ అయిన మన ముఖ్యమంత్రి గారు నిరాదరణకు, ఎండలో బడ్డ ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తులో తీర్చిదిద్దుతారనే దానిలో మాకు చాలా నమ్మకముంది.

అధ్యక్షా, గ్రోత్ విషయానికి వస్తే.. అప్పుడు ఆ సంవత్సరంలో ఇంత ఉంది. 2014 సంవత్సరం వచ్చే లోపు 7 శాతం లేక 8 శాతం అని అన్నారు. గ్రోత్ అనేది అంకెల గారెడీ తప్ప వీళ్లు చదివడానికి తప్ప మరేది కాదు. గ్రాస్ రూట్‌లోకి పోతే, పల్లెలకు పోతే గ్రోత్ అనేది ఆ పార్టీ నాయకులకు, ఆ పార్టీ కార్యకర్తలకు గ్రోత్‌గా ఉంది కాని ఇతరులకెవ్వరికి లేదు. ఈరోజు పేదవారు పేదవారిగానే ఉన్నారు. రేషన్ కార్డుల విషయంలో, రేషన్ షాపుల విషయంలో, జాబ్ కార్డుల విషయంలో ఏవి చూసినా ఆ పార్టీ నాయకులే ఉంటారు. ఉపాధి హామీ ఎవ్వరి దగ్గర ఉంది అధ్యక్షా? ఉపాధి హామీ అనేది వాళ్ల నాయకులకు ఉపాధిగా మిగిలిపోయింది తప్ప పేదవారికి ఉపాది కల్పించింది ఎక్కడా లేదు. ఈరోజు మనం పల్లెలకు వెళ్లి చూస్తే పేదవారు నిరుపేదలై ఉన్నారు.

ముఖ్యంగా వృద్ధులకు, ముసలివారికిచ్చే పెన్షన్లలో కూడా తక్కువ చేసి ఇస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? కేంద్రం రూ.400లు ఇస్తే వీరికి రూ.200లు కూడా ఇవ్వడం లేదు. ఈ రూ.200లతో వాళ్లు పిల్లలకు పెట్టుకోలేక, వాళ్లు తినలేక జీవిస్తున్నారు. పిల్లలు వాళ్లను చూడకపోవడంతో వారు నిరాదరణకు లోనైనారు. అటువంటి వారికి పెన్షన్‌గా నెలకు రూ.1000లు ప్రకటిస్తే దానిని కూడా చూచి నవ్వితే ఎలా? వికలాంగులైన వారికి నెలకు రూ.1500 ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. కేంద్రం ఇచ్చిన దానికి ఇంకా ఎక్కువ కలిపి ఇస్తున్నాము కాని, కేంద్రం ఇచ్చిన దానిలో సమ్మర్ కటింగ్ చేయడం లేదు మా నాయకుడు. మా నాయకుడు సరైన నాయకుడు. విశ్వసనీయత పొందిన నాయకుడు. ప్రజల నమ్మకాన్ని చూరగొని ప్రజల యొక్క తీర్పుకు నిలబడిన నాయకుడు మా నాయకుడు.

ఫ్లోర్ లీడర్ గారు నిన్న చెప్పారు. ఆయన ప్రసంగంలో అహంకారం నిండి ఉంది. అభద్రతా భావం ఉందని అన్నారు. ఆయన మాట్లాడవచ్చు. కాని, వెనకాల ఇంతమంది నాయకులను ఎందుకు పిలుచుకున్నారు అని?

మిస్టర్ ఛైర్మన్ : శమంతకమణి గారూ.. మరల రిపీట్ చేస్తున్నారు.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, మేము ఎన్‌డిఏలో భాగస్వాములమవడం వల్ల ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించడం మన సంస్కృతి. మన సాంప్రదాయం. అందువల్లనే అందరిని పిలుచుకున్నాం. ఎన్‌డిఏలో భాగస్వాములుగా ఉన్నవారినందరిని పిలుచుకున్నాం.

శ్రీ సి. రామచంద్రయ్య : పిలుచుకున్న దానికి నేను తప్పు పట్టలేదు.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, అహంకార భావం అని ఏ విధానాన్ని అంటారు? ఇప్పుడున్న ఫ్లోర్ లీడర్ గారు గతంలో మా పార్టీలో ఉన్నారు. ఆయనకు సలహాలు ఇవ్వవచ్చని కాదు. ఏడు అడుగులు నడిస్తేనే వాళ్లు వీళ్లు అవుతారు. వీరు వాళ్లవుతారంటారు.

ఏకపక్షంగా రాష్ట్ర విభజన జరిగినా రాబోయే ఐదు సంవత్సరాలలో మా అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారు ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దుతారని మేము నూటికి నూరు పాళ్లు విశ్వసిస్తున్నాము. చితిలో ఉన్న ఈ ఆంధ్రప్రదేశ్‌కు ఇక్కడ చేరిన మహానుభావులందరూ కూడా ఒక్కొక్కరు ఒక పునాది రాయిగా నిలబడి ఆంధ్రప్రదేశ్‌ను సువర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి ముందుకు రావాలని కోరుతున్నాను. ఈ అవకాశాన్ని ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

1.40pm

మిస్టర్ ఛైర్మన్ : ఇంకా మాట్లాడవలసిన వాళ్లు చాలామంది ఉన్నారు. దీనిపై ముఖ్యమంత్రిగారు రిప్లై ఇవ్వాలి. ఇంకా రిజల్యూషన్స్ ఉన్నాయి. దయచేసి అందరూ సహకరించండి.

శ్రీ సి. రామచంద్రయ్య: సార్, బిజినెస్ ఎక్కువ ఉంది కాబట్టి, ఇవాళ వర్కింగ్ లంచ్ పెట్టుకుని సభను కంటిన్యూ చేసుకుందాము. గౌరవ సభ్యులు ఎవరికి సమయం ఉన్నప్పుడు వారు వెళ్లి లంచ్ చేసి రావచ్చు. ఆ విధంగా అయితే, సమయం సరిపోతుందని నా అభిప్రాయం.

మిస్టర్ ఛైర్మన్ : ప్రెస్ వాళ్లు గానీ, గౌరవ సభ్యులు గానీ వెళ్లి లంచ్ చేసి రావచ్చు.

శ్రీమతి పమిడి శమంతకమణి : మీరు కూడా లంచ్ చేయలేదు సార్.

మిస్టర్ ఛైర్మన్ : ముందు మీరు చేసి రండమ్మా. మిమ్మల్ని ఛైర్‌లో కూర్చోబెట్టి నేను వెడతాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, 21-06-2014నాడు గవర్నర్ శ్రీ ఇ.ఎస్.ఎల్.నరసింహన్ ఉభయసభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంపై మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కొత్త రాష్ట్రం, కొత్త ముఖ్యమంత్రి, కొత్త మంత్రులు ఉన్నారు. అదీకాకుండా, 8 సంవత్సరాల 8 నెలలు ఇదివరలో ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు తదుపరి పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండి అపారమైన అనుభవం కలిగినటువంటి వారు నేడు ఈ రాష్ట్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారికి, వారి మంత్రివర్గ సహచరులకు నేను అభినందనలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని నేను ఆమూలాగ్రం చదివాను. నాకు ముఖ్యంగా అనిపించిందేమంటే – చంద్రబాబునాయుడి గారి హయాంలోనే అభివృద్ధి జరిగింది, తదుపరి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏమీ అభివృద్ధి జరగలేదని అవినీతి, ఆశ్రిత పక్షపాతంతోనే కాలక్షేపం చేశారనే సారాంశాన్ని నేను గుర్తించాను. ఈషన్మాత్రంగా కూడా నేను దీనిని అంగీకరించడం లేదని తెలియచేస్తున్నాను. చంద్రబాబు నాయుడుగారు పరిపాలనా దక్షుడు కావచ్చు, ఆర్థికవేత్త కావచ్చు, అవకాశం వచ్చింది కాబట్టి ఆ సమయంలో ఆయనకు చేతనైనంతవరకూ ఆర్థిక సంస్కరణలు చేసి ఉండవచ్చు. తదుపరి సమాచార సాంకేతిక రంగంలో అభివృద్ధి జరిగిన మాట వాస్తవమే. కాంగ్రెస్ పార్టీ 2004వ సంవత్సరంలో అధికార పగ్గాలు చేపట్టిన తరువాత కూడా పారిశ్రామిక, సమాచార, సాంకేతిక, సేవా రంగాలలో అభివృద్ధి రేటును చూసినట్లయితే ఖచ్చితంగా గడచిన పది సంవత్సరాలలో అభివృద్ధి జరిగిందనే గణాంకాలు ఉన్నాయని కొంతమంది పెద్దలు చెప్పారు. చర్వితచర్వణంగా నేను వాటిని చెప్పదల్చుకోలేదు. చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలముందు చేసిన వాగ్దానాలు అనేకం ఉన్నాయి. వారు అధికారంలోకి రావడానికా, లేక సుదీర్ఘంగా పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ ఇప్పుడైనా అధికారంలోకి రాకపోతే భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంటుందని వాగ్దానాలు చేశారా అని నేను అనుకుంటున్నాను. అయితే, ఆయన చేసిన వాగ్దానం తు.చ. తప్పకుండా పాటిస్తారనే ప్రగాఢమైన విశ్వాసం నాకుంది. I am not a pessimist. I am an optimist. I have got full faith and confidence on Mr. Chandrababu Naidu. కానీ, ఆయన చేసినటువంటి వాగ్దానాలలో ముఖ్యమైనది రైతులకు ఇచ్చిన రుణమాఫీ. ఈ వాగ్దానం పంట రుణాలకే పరిమితమని ఒకసారి, మహిళలకే పరిమితమని మరోసారి వస్తున్నటువంటి వార్తలను చూస్తుంటే రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. అధినేతగా ఆయన ఈ విషయంలో జాగ్రత్త వహించాలని, రైతుల ఆగ్రహావేశాలకు గురికాకుండా చూసుకోవాలని కోరుతున్నాను. గవర్నరు గారి ప్రసంగంలో దేనిని విడిచిపెట్టలేదు. అన్ని రంగాలను

స్పృశించి అన్ని వర్గాలవారికి సహాయం చేసే రీతిలో ఆయా అంశాలను గవర్నర్ ప్రసంగంలో పొందుపరచడం చూసి నేను ఆశ్చర్యచకితుడనయ్యాను. ఇటువంటి పరిస్థితులలో రాష్ట్ర విభజన జరిగింది. గణాంకాలను చూసినట్లయితే, రెవెన్యూ లోటు సుమారు రూ.15,900కోట్లు అని చెప్పడం జరిగింది. దీనిని కేంద్రం ఇస్తుందని బిల్లులో పొందుపరచడం జరిగింది. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఒకటే కాదు బి.జె.పి. మంత్రులు కూడా ఇందులో భాగస్వాములుగా ఉన్నారు. ఈ సంకీర్ణ ప్రభుత్వం ద్వారా రెండు పార్టీల సయోధ్య ద్వారా రాష్ట్ర ప్రజల ఈతిబాధలనుండి, కష్టాలనుండి, అనుమానాలను నివృత్తి చేయడానికి, వారికి అనుకూలంగా ఉండడానికి దోహదపడుతుందని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈనాడు రైతాంగంమీద అపారమైన ప్రేమను ఒలకబోస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు వ్యతిరేకంగా అనేకమైన కార్యక్రమాలు చేశారు. వారిపై ఏ విధంగా శ్రద్ధ చూపని కారణంగా వారి పరిస్థితి దయనీయమైనటువంటి సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్తుతోబాటు, విద్యుత్తు బకాయిలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా నేను చెబుతున్నాను.

1.50 PM

ఆనాడు 2004వ సంవత్సరంలో కాంగ్రెస్పార్టీ అధికారంలోకి వచ్చినపుడు స్వర్గీయ శ్రీ వై.యస్. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజునే రూ. 1250 కోట్ల విద్యుత్ బకాయిలను మాఫీ చేయడంతోపాటు రైతులకు ఉచిత విద్యుత్తు సరఫరా దస్త్రంపై కూడా ఆయన సంతకం చేయడం జరిగింది. ఈనాడు రైతులకు రుణమాఫీ విషయంలో మీనవేషాలు లెక్కపెడుతున్నారు. ఏమిటీ అలసత్వం, ఎందుకు ఈ విధంగా చేస్తున్నారో ఒక్కసారి ఆలోచన చేయాలి. వారి ఇబ్బందులన్నీ మాకు తెలుసు. అన్ని విధాలా వారు చేసిన వాగ్దానాలే వారి మెడకు చుట్టుకుంటాయనే భయంతో కూడా ఉన్నారా అనేటటువంటి అనుమానం కూడా కలుగుతోంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో మనో ధైర్యంతో ముందుకు వెళ్లమనండి. కేంద్రాన్ని ఒప్పించి కావలసిన వనరులను తెచ్చుకోమనండి. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఈ రాష్ట్రానికి ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా తమరి ద్వారా ప్రభుత్వానికి నేను తెలియజేస్తున్నాను.

మరీ ముఖ్యంగా చూసినట్లయితే, విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీఇంబర్స్మెంటు విషయంలో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో చదువుకుంటూ ఉన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుకుంటూ ఉండే పరిస్థితుల్లో ఫీజు రీఇంబర్స్మెంటు అనేటటువంటి ఈ పథకం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ప్రారంభమైంది. ఈ రెండు కొత్త రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని ఖచ్చితంగా అమలు చేస్తారా, లేదా అనే అనుమానం ఉన్నటువంటి పరిస్థితుల్లో విద్యాసంస్థలన్నీ ప్రారంభమయ్యే సమయంలో ఈ అంశంపై కూడా ప్రభుత్వం శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా తమరిద్వారా నేను కోరుతున్నాను.

రాష్ట్రంలోని మహిళలకోసం ప్రత్యేకంగా 'మహాలక్ష్మి' అనే ఒక పథకాన్ని ప్రవేశపెట్టినట్లుగా చెప్పారు. ఇది మంచిదే. ఆడబిడ్డ పుడితే రూ. 30 వేలు డిపాజిట్ చేస్తామని చెప్పారు. అది తప్పకుండా చేసి మహిళలను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ సమైక్య రాష్ట్రంలో 1.40 కోట్ల స్వయం సహాయక గ్రూపులుంటే, నేడు అవశేష ఆంధ్రప్రదేశ్లో సుమారు 87.90 లక్షల గ్రూపులు మాత్రమే ఉన్నాయి. వారికి సంబంధించిన రుణాలు సుమారు రూ. 13,850

కోట్లు ఉన్నాయి. ఆ రుణాలను కూడా రద్దు చేస్తామని చెప్పిన శ్రీ చంద్రబాబునాయుడు గారు తక్షణమే శ్రద్ధ వహించి రుణమాఫీ చేయవలసిన బాధ్యత ఉందని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

నూతన రాజధాని విషయంలో, ఇప్పటికే కేంద్రం నియమించిన సాంకేతిక కమిటీ ఇచ్చిన సిఫార్సుల మేరకు ముందుకు వెళ్లవలసిన ఆవశ్యకత ఉంది. మనమంతా వేరే రాష్ట్రంలో ఉండి పరిపాలన చేయడం సబబా లేక మన రాష్ట్రానికి వెళ్లి కార్యనిర్వహణ చేసే ఆలోచనలో ఉన్నారా అనే దాని గురించి వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుని అక్కడకు వెళ్లిపోవాలని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో నేను రైతాంగం కోసం కొన్ని ముఖ్యమైన సూచనలు చేయదలచుకున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 13 జిల్లాల్లో, 9 జిల్లాలు తరచుగా తుఫానులు, వరదలతో మరియు రాయలసీమలో ఉన్న 4 జిల్లాలు కరవు కాటకాలతో అలమటిస్తున్నటువంటి పరిస్థితి ఉంది. ఈ మధ్యనే సంభవించిన నీలం, జల్ మరియు లైలా వంటి తుఫానులు వచ్చి ఆంధ్ర ప్రాంతంలోని రైతాంగాన్ని అతలాకుతలం చేసిన వాస్తవాన్ని మనమంతా కళ్లారా చూడడం జరిగింది. అహర్నిశలు శ్రమిస్తే గానీ రెండు పూటలా తిండి తినలేని దుస్థితిలో ఉన్న ఈ రాష్ట్ర రైతాంగానికి వారు ఏమి చేయబోతున్నారో ఖచ్చితంగా చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను. రైతులకు కావలసిన ఎరువులు, క్రిమి సంహారక మందులు, మొదలైనవన్నీ సబ్సిడీ ధరలకు ఇస్తున్నారా, లేదా? అదే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడం జరుగుతుందని వారు చెప్పడం జరిగింది. Yes, it is a welcome step. దీనిని ఖచ్చితంగా ఆహ్వానిస్తున్నాము. ఈ అంశానికి సంబంధించి కూడా ప్రభుత్వం తప్పకుండా తగిన చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

రాష్ట్రానికి 9 గంటలపాటు నిర్విరామంగా ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విద్యుత్ కొరత ఉండదు, మనకు కావలసిన విద్యుత్ ఉందనేది ఇప్పటికే సుస్పష్టం అయినటువంటి పరిస్థితుల్లో ఖచ్చితంగా రైతాంగానికి వెన్నుదన్నుగా ఉండాలి. గతంలో వారు వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసిన పరిస్థితులున్నాయి. రాబోయే కాలంలో రైతాంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే వ్యవసాయరంగానికి, నీటిపారుదల రంగానికి పెద్దపీట వేయడం జరిగింది. రైతాంగానికి కనీస మద్ధతు ధరను, రూ. 10 వేలు ఒక హెక్టారుకు సబ్సిడీని ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్‌పార్టీకే దక్కిందని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. రాబోయే రోజుల్లో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో ప్రభుత్వం కొంచెం లిబరల్‌గా ఉండి రైతులకు మేలు చేయవలసిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

తూర్పుగోదావరి మరియు పశ్చిమగోదావరి జిల్లాలు 'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా' అని యావత్ ప్రపంచమే కొనియాడే పరిస్థితి గురించి మనందరికీ తెలుసు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇప్పటికే హార్టీకల్చర్ యూనివర్సిటీ ఉంది కాబట్టి రాబోయే రోజుల్లో తూర్పుగోదావరి జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్సిటీని నెలకొల్పవలసిందిగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే, ఈ రెండు ప్రాంతాలు కూడా ధాన్యాగారమని మనందరికీ తెలుసు. రైతాంగానికి ఎంత చేసినా అది తక్కువే. వారు అభివృద్ధి చెందిననాడే ఈ రాష్ట్రం అభివృ

ద్ధి చెందుతుంది, దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. నేటికీ సుమారు 65 శాతం మంది రాష్ట్ర ప్రజానీకం వ్యవసాయరంగంపైనే ఆధారపడి జీవిస్తున్న పరిస్థితిని మీ అందరికీ గుర్తుచేస్తున్నాను.

పెండింగులో ఉన్న ప్రాజెక్టులన్నింటికీ తగిన ప్రాధాన్యతనిచ్చి వీలైనంత త్వరలో వాటిని పూర్తి చేయడానికి నిధులను కేటాయించవలసిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. విభజన బిల్లులో పొందుపర్చిన విధంగా పోలవరం ప్రాజెక్టుకు జాతీయహోదా ఇవ్వడం వల్ల కేంద్రం నుంచి రావలసిన అన్ని రాయితీలను, ఆ ప్రాజెక్టుకు కావలసిన అన్ని అనుమతులనూ కేంద్రం ద్వారా వచ్చేలా చేయాలి. తెలంగాణ ప్రాంతంలోని ఖమ్మం జిల్లాకు చెందిన ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలపడం జరిగింది. ఆ ఏడు మండలాలను తిరిగి తెలంగాణ ప్రాంతంలో కలపాలని, దానిపై వచ్చిన ఆర్డినెన్స్‌ను రద్దు చేయాలని తెలంగాణ ప్రాంత నాయకులంతా ఆందోళన చేస్తున్నారు. ఇది ఎంత దౌర్భాగ్యమైన పరిస్థితి? 1956 వ సంవత్సరానికి ముందు ఈ మండలాలే కాదు, భద్రాచలం డివిజనంతా కూడా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఉండే విషయాన్ని ఒకసారి గుర్తుచేసుకోవాలని వారందరికీ ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. ఏ గిరిజనులకైతే ఈనాడు ఇబ్బంది కలుగుతుందో వారికి రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్‌ను దేశంలో ఎక్కడా లేని విధంగా ఖచ్చితంగా అందజేయవలసిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

సీమాంధ్రకు సంబంధించి పోలవరం ప్రాజెక్టు ఒక జీవనరేఖ. దానివల్ల ఉభయగోదావరి జిల్లాలకు రెండవ పంటకు సంబంధించిన నీటికి ఏ విధమైన ఆటంకం కలగకుండా ఉంటుంది. కృష్ణా డెల్టా స్థిరీకరణ విషయంలోగానీ, విశాఖ జిల్లాలో ఉన్న కర్మాగారాలకు నీటిసౌకర్యం కల్పించడం, తెలంగాణ రాష్ట్రానికి, పొరుగున ఉన్న రాష్ట్రాలకు కూడా పోలవరం ప్రాజెక్టు వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి కాబడే విద్యుత్తు వల్ల కూడా ఈ రాష్ట్రానికి విద్యుత్ కొరత తీరే అవకాశం ఉంది. సుమారుగా 970 మెగావాట్ల విద్యుత్‌ను ఆ ప్రాజెక్టు ద్వారా మనం పొందే అవకాశం ఉంది. ఒక బహుళార్థసాధక ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టును నిర్ణీతమైన వ్యవధిలో పూర్తిచేయడానికి ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా రాష్ట్ర శ్రేయస్సుకోసం కలిసికట్టుగా పనిచేసి ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

రాష్ట్ర పునర్విభజన, 2014 బిల్లుకు సంబంధించి కేంద్రం నుంచి వచ్చే విద్యాసంస్థలు, పారిశ్రామిక రాయితీలు, మరియు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కనీసం 15 సంవత్సరాల పాటు ఇచ్చినపుడే నూతనంగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్‌కు భవిష్యత్తు ఉంటుంది. లేనట్లయితే ఈ రాష్ట్ర భవిష్యత్తు అగమ్యగోచరమవుతుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

మరీ ముఖ్యంగా, రాయలసీమ ప్రాంతంలో ఉన్న నాలుగు జిల్లాల్లో నివసిస్తున్న ప్రజలు నేడు కరవుకాటకాలతో అలమటిస్తున్న పరిస్థితి ఉంది. అదే విధంగా, ఉత్తరాంధ్రలో ఉన్న మూడు జిల్లాల్లో నివసిస్తున్న ప్రజలు కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదు. ఆ ఏడు జిల్లాల్లో పారిశ్రామిక రాయితీలను 15 సంవత్సరాలపాటు తప్పకుండా ఇవ్వాలి. తద్వారా ఆ ప్రాంతాల్లో పారిశ్రామిక రంగాన్ని వికేంద్రీకరణ చేయడం ద్వారా అభివృద్ధిని త్వరితగతిన సాధించవచ్చు. అన్ని రంగాలను ఒకేచోట కేంద్రీకరించడం వల్ల లాభం ఉండదు. అన్ని రకాల విద్యా సంస్థలు, ఆరోగ్య

సంస్థలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు మొదలైనవన్నీ హైదరాబాదు నగర పరిధిలోనూ, చుట్టుపక్కల ఉండడం వల్లనే ఈ రోజు రాష్ట్ర విభజనకు కారణమైందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

మ. 2.00

మరి రాష్ట్ర విభజన గురించి అధికారంలో ఉన్న కొంత మంది మాట్లాడుతున్నారు. నేను ఒక్కటే చెబుతున్నా, ఈ రాష్ట్రం సమైక్యంగా ఉండాలి, తెలుగువారందరూ కలిసికట్టుగా ఉండాలి, అప్పుడే పురోభివృద్ధి ఉంటుంది, యావత్ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌కు ఒక ప్రత్యేకమైన గౌరవం ఉంటుంది. మన పార్లమెంటు సభ్యులు 42 మంది ఉన్నప్పుడు కేంద్రంపై ఒత్తిడి తీసుకు వచ్చి మన రాష్ట్రానికి కావాల్సినవన్నీ తీసుకురావచ్చని నొక్కి వక్కాణించి, కేంద్రంపై అన్ని విధాలుగా ఒత్తిడి తీసుకువచ్చిన వారిలో మేము కూడా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీకృష్ణ కమిటీకి, ఆంటోని కమిటీకి మేము కూడా వ్యక్తిగతంగా ప్రజెంటేషన్ ఇచ్చామని తెలియజేస్తున్నాను. ఎవరు చెప్పారు అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ఈ రాష్ట్రాన్ని విభజన చేసిందా? దానికి తెలుగుదేశం పార్టీకి బాధ్యత లేదా? మీరు విభజన చేయమని రెండు సార్లు లేఖలు ఇవ్వలేదా? వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్టికల్ 3 ప్రకారం విభజన చేయమనడం వాస్తవం కాదా? ఈ పరిస్థితులను బట్టి అధికారంలో ఉన్న మా కాంగ్రెస్ పార్టీ దానికి అంగీకరించే పరిస్థితికి వచ్చింది వాస్తవం కాదా? తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా దీనిలో అందరూ భాగస్వాములే. మీరందరూ అంగీకరించిన తరవాతే కేంద్రంలో మా అధిష్టానం, కాంగ్రెస్ ప్రభుత్వం దీనికి అంగీకరించిందని గుర్తుపెట్టుకోవాలి. దీన్ని వక్రీకరించి, చిలువలు పలువలు చేసి, మసి పూసి మారేడు కాయ చేసి దీనికి కాంగ్రెస్ పార్టీ ఒక్కటే కారణం అంటే ప్రజలు నమ్మేటువంటి పరిస్థితి లేదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. చివరగా, అధ్యక్షా ఈ రాష్ట్రం, కొత్త రాష్ట్రం, కొత్త ముఖ్యమంత్రి, అక్కడున్న పరిస్థితులు దయనీయమైనవి. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారు గవర్నరు గారి ప్రసంగంలో జపాన్ నగరాలైన హిరోషిమా, నాగసాకియాలు రెండవ ప్రపంచ యుద్ధంలో ఏ విధంగా సమూలంగా నాశనం అయిపోయాయో, ప్రస్తుతం పరిస్థితి ఆ విధంగా ఉందని ఆంధ్రప్రదేశ్‌ని వర్ణించారు. అదే సమయంలో సింగపూర్‌లాగా అభివృద్ధి చెందాలని, ఒక మత్స్యకారు గ్రామం ఏ విధంగా సింగపూర్ ఎదిగిందో కోట్ చేశారు. కానీ, ఆంధ్రప్రదేశ్ అంత దయనీయమైన స్థితిలో లేదు, ఎప్పుడూ విద్యాధికుల్లో అగ్రస్థానంలో ఉంది. మానవ వనరులు సంపూర్ణంగా ఉన్నాయి, కావలసినంత ఖనిజ సంపద ఉంది. గ్యాస్, నీటి వనరులున్నాయి. ఇవన్నీ ఉన్న ఆంధ్రప్రదేశ్ ఖచ్చితంగా రాబోయే రోజుల్లో దేశంలో అగ్రగామిగా ఎదగడానికి మేమందరం సమిష్టిగా, సంపూర్ణమైన సహకారాన్ని మీకు అందిస్తాం. మీరు మా సహకారాన్ని తీసుకోండి, రాష్ట్రాన్ని పురోభివృద్ధిలోకి తీసుకువెళదాం. చేయి చేయి కలుపుదాం, భుజం భుజం కలుపుదాం తద్వారా అంధ్రప్రదేశ్ భవిష్యత్తుని బంగారు బాటలో ముందుకు తీసుకువెళదాం. నవ్యాంధ్రప్రదేశ్‌కి పునాదులు వేద్దాం. తద్వారా ఆంధ్రప్రదేశ్ దేశంలో ఎప్పుడూ అగ్రగామిగా ఉంటుందని, అక్షర క్రమంలోనే కాకుండా అభివృద్ధిలో ముందుంటుందని మనం గుర్తెరిగి, ప్రపంచానికి చెప్పాల్సిన బాధ్యత ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ఒక్కరికీ ఉంది.

రాబోయే రోజుల్లో గిల్లికజ్జాలు లేకుండా మన పక్క రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి గానీ, మన ముఖ్యమంత్రి కానీ సయోధ్యతో ముందుకు పోవాలి. నీటి వనరుల విషయంలో కృష్ణ, గోదావరి నీటి

విషయంలో మేనేజ్‌మెంట్ బోర్డులని వీలైనంత త్వరగా ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉంది. నీటి వనరుల విషయంలో న్యాయోచితంగా సమపాళ్లలో పంచాల్సిన అవసరం ఉంది. ఇటువంటి అనేక సమస్యల సమాహారంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో స్పర్థలు మాని, మనందరం కలిసి మెలిసి పని చేయాల్సిన, అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. పారిశ్రామిక రంగానికి పెద్ద పీట వేయాల్సిన అవసరం ఉంది. ఉపాధి అవకాశాలు మెండుగా రావాలి. దానికి విదేశాలనుంచి కావచ్చు, ఇతర రాష్ట్రాల నుంచి కావచ్చు పారిశ్రామిక వేత్తలందరిని ఆహ్వానించాలి. వారికి కావలసిన రాయితీలు ఇవ్వాలి, తద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి.

నిరుద్యోగులకు కూడా భృతి ఇస్తామన్నారు, అవును తప్పనిసరిగా వారికి భృతి ఇవ్వాల్సిన అవసరం ఉంది. సామాన్యులకి 120 గజాల్లో సౌకర్యవంతంగా ఉండేవిధంగా నాలుగు గదులు ఇళ్ల నిర్మాణం చేస్తామన్నారు. వారికి సౌకర్యవంతమైన నాలుగు గదులు ఇళ్ల నిర్మాణం మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించండి, దాన్ని మేము ఖచ్చితంగా అభినందిస్తాం. ఎందుకంటే అధికారం కోల్పోయినందుకు ఆక్రోశం మాట్లాడుతున్న మాటలు కావివి. మేము ఆశావాద దృ క్పథంతో ఉంటాం. రాష్ట్రాభివృద్ధికి మేమెప్పుడూ శ్రేయోభిలాషులుగా ఉంటామని ఈ సందర్భంగా మీకందరికి తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ఇదివరలో ఏ విధమైన అభివృద్ధిని సాధించిందో, మరొక వైపు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలో ఆ రెండు వర్గాలకి విద్య, ఉద్యోగావకాశాలు మెండుగా ఉండటానికి, జనాభా ప్రాతిపదికన యావత్ భారతదేశంలో ఎప్పుడూ చవి చూడనటువంటి విధంగా చట్టబద్ధత కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్‌కు దక్కిందని, అదే విధంగా సంకీర్ణ ప్రభుత్వమైన తెలుగుదేశం ప్రభుత్వం దాన్ని అక్కున చేర్చుకోవాలని, బిసి డిక్లరేషన్‌కు సంబంధించి బిసిలకు కూడా ఉప ప్రణాళికను ఏర్పాటు చేయాలని పొందుపరచడం జరిగింది, దీన్ని కూడా ఖచ్చితంగా అభినందిస్తున్నాం. మీరు చేసే ప్రతి మంచి పనికి నిర్మాణాత్మకమైన సహకారాన్ని అందిస్తాం, ప్రతిపక్షంలో ఉన్న మేమందరం మీకు సహకరిస్తాం. మన రాష్ట్రాన్ని బంగారు రాష్ట్రంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తు సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు : అధ్యక్షా, సభ్యులందరికీ నమస్కారాలు తెలియజేస్తూ, మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ యొక్క విభజన తీరుతెన్నులు చూస్తే, చాలా బాధాకరం. ఎంత బాధంటే, హైదరాబాదు మనది అనుకుని 1956లో రాష్ట్రం ఏర్పడిన తరువాత అందరూ వచ్చి, ఇక్కడ స్థిరపడి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళడం జరిగింది. ఈప్రాంతం అన్నింటికీ అనుకూలంగా ఉండడం వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వరంగ సంస్థలు మొదలైనవన్నీ దాదాపు 13.20 వేల లక్షల కోట్ల రూపాయలను ఇక్కడ పెట్టుబడిగా పెట్టడం జరిగింది. అంతకుముందే ఆంధ్రాప్రాంతం అభివృద్ధి చెందింది. ఇక్కడ 1956 తరువాత ఎంత బాగా అభివృద్ధి జరిగిందంటే, నేను శ్రీ కృష్ణ కమిటీ వస్తోందనుకున్నప్పుడు ఒక నివేదికను తయారు చేసి, దానిని శ్రీ రోశయ్యగారికి కూడా చెప్పి, దుగ్గల్ కమిటీ రాకముందే వారికి ఈ నివేదిక ఇవ్వడం జరిగింది. తెలంగాణా వాళ్ళకి నష్టం జరిగిపోయిందని, ఆంధ్రావాళ్లు దోచుకున్నారని చాలా మంది అన్నారు. చెప్పాలంటే, ఆంధ్రావాళ్లు ఏమీ దోచుకోలేదు, చాలా నష్టపోయారు. అధ్యక్షా, ఈనాడు క్లిష్ట పరిస్థితుల్లో ఆంధ్రరాష్ట్రం చాలా నష్టపోయింది. కేంద్రం ద్వారా చాలా పథకాలు ఇస్తామని, ఎన్నో చెప్పారు. ఇప్పటికి దాదాపు 30 సంవత్సరాల క్రితం కొన్ని ప్రాజెక్టులు కడతామని అన్నారు కానీ, ఇంతవరకూ వాటికి కాలువలు త్రవ్వడం తప్ప, మరే పనులు

ముందుకు జరగలేదు. కాబట్టి, ఇటువంటి పరిస్థితులలో మనము ఉన్నాం. చాలామంది వాగ్దానాలు చేస్తున్నారు కానీ, అవి నెరవేరడానికి డబ్బులు ఉండాలి కదా! శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారు, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీగారు ఎన్నో కార్యక్రమాలు చేస్తారని, ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెడతారని ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుని వారిని అక్కడ, ఇక్కడ ఎన్నికలలో ఘనంగా గెలిపించడం జరిగింది. అంతేగాకుండా, ఈ పార్టీ మెజారిటీతో రావడమే ఒక శుభపరిణామము. మరొక అంశం ఏమిటంటే, విద్యారంగానికి సంబంధించి విద్యార్థులు చదువుకోవడానికి స్కాలర్‌షిప్పుల విషయమై ఎటువంటి క్లారిటీ రాలేదు. ఒక వారం రోజులలోపల కన్వీనర్ కోటా ప్రారంభమవుతోంది. పిల్లలు ఎక్కడికి వెళ్ళాలి? 1956 తరువాత వచ్చిన వారి పిల్లలకు ఎవరికీ ఇక్కడ ఉండడానికి అర్హత లేదు. ఈ ప్రాంతం హెడ్‌క్వార్టర్స్ కావడం వలన అన్ని రకాల కళాశాలలు ఇక్కడే ఉన్నాయి కానీ, విద్యార్థులకు మాత్రం చదువుకునే అర్హత లేదు. లా అండ్ ఆర్డర్ గవర్నరుగారి చేతుల్లో ఉందని అన్నారు. ఇక్కడ పోలీస్ స్టేషన్లు గానీ, రెవెన్యూ గానీ చూసినట్లయితే, ఆంధ్రావాళ్ళకి ఇక్కడ స్థానం లేకుండా పక్షపాతవైఖరి చూపిస్తున్నారు. ఆంధ్ర మహిళా సభ, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఆసుపత్రి మొదలైనవన్నీ ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ యూనియన్ వారు వచ్చి ఆంధ్రా అనే పదం తీసేయమన్నారు. చైనీస్ హోటల్‌లో భోజనం చేస్తాము కానీ, ఆంధ్రా అనే పదం ఉండకూడదని అన్నారు. ఈ మధ్య నా దృష్టికి ఒక అంశం వచ్చింది అదేమిటంటే, ఒక పరిశ్రమలో సెక్యూరిటీ కోసం ఒక ఏజన్సీకి ఇస్తే, ప్రక్కన వాళ్లు వచ్చి వీళ్లు ఉండడానికి వీలులేదని కొట్టి, తరిమితే, వాళ్లు పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి కంప్లైంట్ ఇద్దామంటే కంప్లైంట్ ఎవరూ తీసుకోలేదు. ఇక లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉంది? కమీషనర్ వాళ్ళ మనిషి, కానిస్టేబుల్ కూడా వాళ్ళ మనిషే, అక్కడ అందరూ వాళ్ళే ఉన్నారు. కాబట్టి, ప్రభుత్వం కూడా దీనికి సంబంధించి ఒక గ్రీవెన్సెస్ సెల్ వేసుకోవాలి. గత 20 రోజుల క్రితమే ఈ అంశాలను ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారి దృష్టికి తీసుకువస్తే, ఆయన ఏం ఫరవాలేదు, మనమంతా ఉంటాము కదా అన్నారు. కానీ, మనం ఉండి ఏం చేయగలుగుతున్నాం. ఈ అంశాలన్నీ గ్రీవెన్సెస్ సెల్ పెట్టి, వాటి ద్వారా గవర్నరుగారి దృష్టికి కూడా తీసుకువెళ్ళడం ద్వారా కొంత పరిష్కారం అవడానికి అవకాశం ఉంటుంది. ఇక రైతుల విషయానికి వచ్చేసరికి నూటికి నూరు శాతం కూడా తెలుగుదేశం పార్టీ గెలవడం జరిగింది. 1999లో ఒక జీ.వో. పట్టుకు వచ్చి, ఆ ప్రాంతంలోగల భూములు మరియు పట్టాదారుల పొలాలలో ఫిషరీస్ మొదలైనవన్నీ సాగుచేసుకుంటామంటే, శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుగారు అధికారంలో నుంచి దిగిపోయిన తరువాత 2004లో ఈ అంశానికి సంబంధించి ఒక వంక పెట్టి, తుపాకులతోను, బాంబులతో బ్లాస్టింగు పెట్టి వాటిని పేల్చేసేసి పగలగొట్టేసి సుమారు 12,000 ఎకరాలను నాశనం చేసేశారు. ఆ సంపద ఎంత సంపద అంటే మనం చెప్పలేము. సుమారుగా 5 లక్షల టన్నుల ప్రొడక్షన్ ఉంటే, రూ.5,000 టన్నుల ఆదాయం వచ్చేది. అటువంటివన్నీ కొట్టిపడేశారు. ఇవన్నీ మ్యానిఫెస్టోలో కూడా పెట్టారు.

మ.2.10

వీళ్ళు మేనిఫెస్టోలో పెట్టారు. అది వెంటనే చేయకపోతే చాలా నష్టపోతారు. అంత సంపదని అనేకరకాలుగా మనం పోగొట్టుకునేవాళ్ళమవుతున్నాము. కాబట్టి దీని విషయంలో వెంటనే కేంద్రప్రభుత్వంతో సంప్రదించి చేయాల్సిన అవసరమెంతైనా ఉంది.

అలాగే రూ. 15 వేల కోట్లు లోటు బడ్జెట్ అన్నారు. మళ్ళీ కూడా ఈ పి.ఆర్.సి వల్ల 73 శాతం జీతాలకు ఆదాయం పోతోందన్నారు. ఎక్కడ చేయగలుగుతారు ఇవన్నీ కూడా. ఏదో వాగ్దానాలు చేస్తున్నారు. ఇవన్నీ ఎక్కువ పెరిగిపోయినందువల్ల కూడా చాలా నష్టం జరుగుతుంది. ఎందుకంటే పిండికొద్దీ రొట్టె. వాళ్ళకి విస్తరాకులో భోజనం పెట్టి కంప్లీట్ అన్నీ కూడా పెట్టిపోయారు. ఇక్కడ ఆకూ లేదు, ముల్లూ లేదు, ఏమీలేదు, తినడానికి ఏమీలేదు. ఏదో అభివృద్ధి, అభివృద్ధి అంటూ ఏదో ఐఐయం, ఐఐఐటి, అవి వచ్చేస్తాయి, ఇవి వచ్చేస్తాయి అంటున్నారు. ఇవన్నీ రావాలి. ఎందుకంటే నవాబు రాజ్యం కాదు కదా. మనం కూడా ప్రజాస్వామ్యదేశంలో ఉన్నాము. వాళ్ళు కూడా చేయలనుకున్నా వాళ్ళకీ ఎన్నో ఇబ్బందులుంటాయి. ఇవాళ కేంద్రప్రభుత్వంలో కూడా లోటు బడ్జెట్ ఉంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు వాళ్ళ అలయెన్స్ పార్టనర్ ఉన్నారు కాబట్టి ఏదోరకంగా డబ్బులు పట్టుకొచ్చి ముందుకు సాగితే కనుక కొద్దిగా ముందుకెళ్ళడానికి అవకాశాలున్నాయి. అలాగే రాజధాని విషయంలో మంచి ఎక్స్‌పర్ట్ కమిటీ వేశారు కాబట్టి వాళ్ళ సలహాలు తీసుకుని మనం ముందుకెళితే మంచిది. అంతేతప్ప గుంటూరు, విజయవాడ, తెనాలి పెడుతున్నామని హైప్ క్రియేట్ చేయడం మంచిదికాదు. అక్కడ భూములు పెరిగిపోతాయి కాబట్టి దాని విషయంలో ప్రత్యేకమైన దృష్టితో చూసుకుని చేయాలే తప్ప ఏదో అంతా మనం చెప్పడానికి వీలులేదు. కేంద్రప్రభుత్వం వారు మంచివాళ్ళనే కమిటీగా వేశారు కాబట్టి వాళ్ళ సలహాలు తీసుకుని ముందుకెళ్ళడం మంచిదని భావిస్తూ మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, జూన్ 21వ తేదీ, 2014 నాడు నూతన ప్రభుత్వాన్ని ఆహ్వానిస్తూ ఈ రాష్ట్ర గవర్నర్‌గారు చేసిన ప్రసంగంమీద మాట్లాడే అవకాశాన్ని కల్పించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియచేస్తూ, ఈరోజుతో ఈ రాష్ట్ర శాసనమండలి, శాసనసభ రెండూ ముగుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మళ్ళీ 58 సంవత్సరాల తరువాత అవతరించిన మీదట జరుగుతున్న సమావేశాన్ని మనం జరుపుకుంటూ మీరిచ్చినటువంటి అవకాశం ఇది. కొత్తగా రాష్ట్రం ఏర్పడింది. ఎన్నికైన సభ్యులకు, కొత్తగా ఎన్నికైన ప్రభుత్వానికి, మంత్రిమండలికి అభినందనలు తెలియచేస్తూ కొత్త రాష్ట్రం ఏర్పడుతుందని, ముఖ్యమంత్రి నుంచి అందరూ పార్టీలకు అతీతంగా గతంలో ప్రస్తావిస్తూ వచ్చారు. ఇది నిజం కూడా. అయితే కొత్తగా ఒక బిడ్డ పుడుతున్నప్పుడు పురుటినొప్పులు ఉన్నా కూడా తల్లికుండే ఆనందం, కొత్తగా రాష్ట్రం ఏర్పడుతున్నప్పుడు ఆ రాష్ట్ర ప్రజలకుండే ఆనందం ఇక్కడెందుకో మిస్ అవుతున్నట్లుగా కనబడుతోంది. మన నుంచి విడిపోయిన రాష్ట్రం నూతన రాష్ట్రంగా ఆవిర్భవించినరోజు అర్ధరాత్రి సమయంలో చేసుకున్నటువంటి సంబరాలు ఈ రాష్ట్ర ప్రజలు చేసుకోలేక ఎక్కడో దుఃఖంతోటి, గుండెల్లో బాధతోటి తీక్షణంగా వీక్షించిన రోజు నాకు గుర్తుంది. దానిని చూసిన వాడిగా ఈ రాష్ట్రం ఆవిర్భవించిన సందర్భం ఏ తప్పు చేసుకుందో కానీ ఆ సంతోషాలు, ఆనందాలు ఎక్కడా కనబడలేదు. భారతచరిత్రలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే ఒక రాష్ట్రం అవతరించిన సందర్భంగా ఎలాంటి పండుగా ఏ ఒక్క ఇంటా జరగకుండా అవతరించిన రాష్ట్రం మనది. ఎందుకిలా జరిగింది అన్న ప్రశ్నకు సమాధానం మనందరికీ తెలుసు. నాకన్నా ముందు నిన్నటినుంచి మాట్లాడిన గౌరవ సభ్యులయొక్క ఉపన్యాసాలలో ఇది కొట్టొచ్చినట్లుగా కనబడుతోంది. ఒకరిని ఒకరు విమర్శించుకోవడం, జరిగిన సందర్భాలను నెమరేసుకోవడం, ఎవరు దీనికి బాధ్యత? ఈరోజు మళ్ళీ దీనిని ఎవరిమీదనో మోపాలనే దృక్పథమే తప్ప ఈ రాష్ట్రాన్ని ఎటు తీసుకెళ్ళాలి? ఎలా తీసుకెళ్ళాలి? తీసుకెళ్ళేవాళ్ళకి సరైనటువంటి డైరెక్షన్ ఇవ్వగలమా, లేదా అన్న అంశాలను దృష్టిలో

పెట్టుకునే ఈ రోజు మీరిచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకో దలచుకున్నాను. కొంతమంది స్వార్థం కోసం ఏర్పడిన రాష్ట్రమిది. దీనిలో ఎటువంటి సందేహం లేదు. I have dared to tell this word. స్వార్థంలేకపోతే ఈరోజు ఈ రాష్ట్రం ఈ విధంగా ఉండేదికాదు. ఇది కొద్దిమంది స్వార్థంకోసం జరిగిన విభజన అని కూడా నేను భావిస్తున్నాను. ఇంత దారుణంగా విభజించిన తరువాత మనమెన్నో పాఠాలు నేర్చుకున్నాము. కానీ మనం ఎక్కడా పాఠాలు నేర్చుకున్నట్లుగా మన ప్రవర్తన కనబడడంలేదు. కళ్ళముందు ఏమీ లేనటువంటి ఒక రాష్ట్రం ఒక నిర్మాణం కానీ, ఒక రాజధాని కానీ లేకపోతే ఇదిగో ఇది ఉంది నాకు అని ధైర్యంగా చెప్పలేనటువంటి సందర్భంలో మనమున్నాము. చరిత్ర, వర్తమానం అన్నవి ఎప్పుడూ మన నిర్ణయాలకి ప్రాతిపదికలవుతాయి. కానీ మన రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తీరు కానీ, ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించిన విధానం కానీ మనకు ఏ పాఠాలూ నేర్పలేదు. విభజన మన మధ్య మరింతగా గీతలు గీసింది. విభజన మన మధ్య మరింతగా స్వార్థాన్ని పెంచింది. విభజన మన ప్రాంతాలమధ్య అగాధాలు మరింతగా పెరిగేలా చేసింది. మనసుల మీద గాయాలు రేపింది. విభజన మనం ఒకరినొకరు నమ్మని పరిస్థితికి మరింతగా తీసుకెళ్ళింది. విభజన మన సామాజిక సమతౌల్యాన్ని బాగా దెబ్బతీసింది. విభజన కారణంగా, ఇతర కారణాలవల్ల గ్రామస్థాయి నుంచి సమాజం నిట్టనిలువుగా రెండు ముక్కలైన సందర్భంలో మనం మాట్లాడుతున్నాము. మనమంతా గమనించిన నిజమిది. దేనికి ఈ తొందరా అని అడిగితే, ఎన్నికలొస్తున్నాయి. ఎన్నికలొస్తున్న సందర్భంలో మేము గెలవాలన్న తాపత్రయం తప్ప ఇంకేమీలేదు. ఎన్నికలు ఎవరికోసం ఈ దేశ సౌభాగ్యం కోసమా లేకపోతే ఈ రాష్ట్రాన్ని సరైన పద్ధతిలో ప్రజల మనస్తత్వాల్ని, భావాల్ని అర్థమయ్యేటట్లుగా చెప్పడం కోసమా అన్న విషయాన్ని మరిచిపోయి ఎవరికివాళ్ళు తొందరపడి ఎన్నికల సమయంలో చేసినటువంటి ఒక దౌర్భాగ్యపు ఘటన ఇది. విభజన సమయంలోనే ఎన్నికలు రావడం మన సమాజంలో విభేదాలు ఎంతగా పెంచాయో అధ్యయనం జరగాలి. అది జరగకుండా విభజన వాగ్దానాలు మాత్రమే కాకుండా విభజన సమయంలో మనసులు, మనుష్యులు ఏ విధంగా నిట్టనిలువుగా విభజించబడ్డారో, సమాజాన్ని ఎంత గాయపరిచారో అధ్యయనం జరగాలి. ఇవి మన భవిష్యత్తును ఎంతగా దెబ్బతీస్తున్నాయో, పునాదుల్లోనే మన రాష్ట్రం ఈ విభజనవల్ల ఎంతగా బలహీనం కాబోతోందో మనమంతా అర్థంచేసుకోవాలి. అలాంటి పరిస్థితి శాసనసభలో కానీ, శాసన పరిషత్తులో కానీ నాకైతే కనబడడంలేదు. ఇంతకుముందుకంటే ఎక్కువగా విభేదించే వ్యూహాలే మన రాజకీయంలో అవుతున్నాయి. వ్యక్తుల్ని ద్వేషించడమే వ్యవస్థగా మనం చూస్తే ఇది పొరపాటవుతుంది. రాబోయే తరాలకు సరైనటువంటి మార్గాలను అన్వేషించవలసినటువంటి సభలు ఇవి. అపారమైనటువంటి అనుభవం, జ్ఞానమున్న మీలాంటి వాళ్ళ మధ్య కొత్తగా వచ్చి అనేకమైన పాఠాలు నేర్చుకుని, మేము మాట్లాడే పద్ధతులను కూడా మార్చుకుని మాట్లాడడానికి ప్రయత్నిస్తున్న నేపథ్యం, అవకాశం ఇది. అందుకే గవర్నర్‌గారి ప్రసంగం ఈ సీమాంధ్ర అనబడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విభజనకు ప్రతిబింబంగా ఉంది తప్ప విభజనకు ప్రతిబంధంగా లేదు. ఈ ప్రసంగం ఒక హోప్‌ను ఇవ్వలేకపోయింది. మరో రణ రంగాన్ని సిద్ధం చేస్తున్నట్లుగా కనబడుతుంది తప్ప రాబోయే తరాలకు ఒక ఆశను కలిగించే విధంగా నాకు ఎక్కడా కనబడలేదు.

02.20 pm

రణరంగ మన్నది కేవలం పార్టీల మధ్య కానే కాదు. ఈ రణం ప్రధానంగా రెండు ఫ్రంట్‌లలో జరుగుతుంది. ఒకటి ఆర్థికంగా, రెండవది సామాజికంగా. అధ్యక్షా, ఈ మండలి సాక్షిగా నేనొక విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు మనకు కావాల్సింది పారిశ్రామిక విధానాల్లో మార్పులు మాత్రమే కాదు.

సామాజిక న్యాయాన్ని తవ్వి వెదకాల్సిన సమయమిది. సోషల్లీ ఎక్స్‌క్లూషన్ కాదు, ఇన్‌క్లూషన్ కావాలి. ఆర్థిక విధానాల్లో అంటరానితనాన్ని పాటిస్తున్న ప్రభుత్వాలు మనకు కావాలా? untouchability is a form of crime. అస్పృశ్యత అన్నది ఏ రూపంలో ఉన్నా అది నేరమౌతుందని భారత రాజ్యాంగం చెబుతోంది. ఇప్పుడు పాటిస్తున్నది ఆర్థిక అస్పృశ్యతను. ఇప్పుడు ప్రభుత్వాలు కూడా ఆర్థిక అస్పృశ్యతను సృష్టించడం ద్వారా, సామాజిక అస్పృశ్యతని పెంచి పోషిస్తున్నారు. సెజ్‌లు, పరిశ్రమలు, కంపెనీలు, వ్యాపార వాణిజ్యాలు.. ఇలా లిబరలైజేషన్ సృష్టించిన ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వోద్యోగాలు తగ్గిపోతాయి. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు లేవు.

సమాజంలో 80 శాతంగా ఉన్న కులాలకు, శాశ్వతంగా బానిసత్వం తప్పదని రూఢీ అయిపోతున్న సందర్భమిది. గత 20 ఏళ్లుగా మనం చూస్తున్నదిదే. భారత కంపెనీల చట్టం, ఈస్టిండియా కంపెనీ వారి చట్టాల కంటే ఎక్కువగా సోషల్ ఎక్స్‌క్లూషన్ అనే సామాజిక అంటరానితనాన్ని పెంచి పోషిస్తున్న సమయం ఇది. అందుకే ఈ నయా సమాజంలో జనరల్‌గా మనం పిలుస్తుంటాము. నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలో అగ్రవర్ణ అనే స్థానంలో ఉగ్రవర్ణ పుట్టుక ఇక్కడ వచ్చింది. రాజకీయ, ఆర్థిక, సామాజిక అధికారాన్ని చేతిలో పెట్టుకున్న కొన్ని ఉగ్రకులాలకు బానిసత్వం చేస్తూ, మొత్తంగా మన సమాజం బ్రతికే పరిస్థితులు తలెత్తాయా అన్న అనుమానం కలుగుతోంది. కొన్ని సహస్రాబ్దాల పాటు మన సమాజంలో ఇన్ని కులాల విభజన జరిగి, కొన్ని కోట్ల మందిని ఎలా బానిసలుగా, మనుషులే కాదన్నట్లుగా వెలివేసిందో, అలాంటి వెలివేత ఇప్పుడు ఆర్థిక, రాజకీయ ప్రాతిపదికగా తయారౌతుందేమోనని భయమేస్తోంది. అందుకే, ఈ సమాజం మొత్తంలో అస్థిరత కనిపిస్తుంది. అందుకే పల్లెలు మొదలు, మహానగరాల వరకు మన బిడ్డల భవిష్యత్తు కోసం ఆందోళన ఎక్కువైంది. ఈ తరం ఎవరికోసమో ఆలోచించడం లేదు. రాబోయే వారి బిడ్డల కోసం ఆలోచిస్తున్నది. హైదరాబాదులో నా బిడ్డలందరూ ఎక్కడికి వెళ్లిపోతారు. ఒక రాజధాని నగరం లేదు. క్యాపిటల్ లేదు అన్న భయాందోళన ప్రజల్లో నెలకొని ఉంది.

గతంలో మన వాళ్లందరూ మాట్లాడారు. శిక్ష పడింది, ఉరి శిక్ష పడిందన్నారు. ఇవన్నీ కూడా ప్రజల మధ్యలో ఉండే భయాలు. Here, I don't want to criticise any political party. కానీ, సమాజంలో ఏం జరుగుతుందన్నది చెప్పడానికి మీ ద్వారా ఒక ప్రయత్నం చేస్తున్నాను. పరిశ్రమలు పెట్టే సామాజిక వర్గాలు ఒకవైపు, కార్మికులుగా పనిచేసే సామాజిక వర్గాలు మరోవైపు. వాణిజ్యం చేసే సామాజిక వర్గాలు ఒకవైపు, మూటలు మోసే సామాజిక వర్గాలు మరోవైపు. భూమి కలిగిన సామాజిక వర్గాలు ఒకవైపు, కూలి పని చేసుకునే సామాజిక వర్గాలు మరోవైపు. 50 లక్షల నుండి 5 కోట్ల ఖరీదైన కార్లలో తిరిగే సామాజిక వర్గాలు ఒకవైపు, ఆ కారు డ్రైవరుగా పనిచేసే వ్యక్తులు మరోవైపు. మహారాజ సౌధాలు నిర్మించుకునే సామాజిక వర్గాలు ఒకవైపు, గుడిసెల్లో ఉంటూ వారికి సేవ చేసుకునే సామాజిక వర్గాలు మరోవైపు. అధికార వ్యవస్థల్ని కనుసైగలతో శాసించే సామాజిక వర్గాలు ఒకవైపు, అధికారానికి ఆమడ దూరంలో నిలిచిపోయిన సామాజిక వర్గాలు మరోవైపు. అధ్యక్షా, ఇదీ మన సమాజం. ఇదీ మన నవ్యాంధ్రప్రదేశ్. ఇదే మన భారతదేశం. ఈ సమాజాన్ని ఇలాగే ఉంచి, అభివృద్ధి అనే అందమైన మాట మాటున ఈ సమాజంలో దోపిడీకి ఐదారు శాతం ఉగ్రవర్గాలుగా లైసెన్సులు ఇచ్చుకోవడం కోసం, ఈ నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమౌతోందా అన్న భయం నెలకొని ఉంది. ఇది మన సామాజిక రుగ్మతలకు ఒక పరిష్కారమౌతుందా అన్న దానికి ఈ సభ నుండి సమాధానం కావాలని అడుగుతున్నాను.

మనుషులుగా మనం ఎంతకు దిగజారిపోతున్నాము! మితిమీరిన ద్వేషం, స్వార్థం నుండి సమాజాన్ని ఎలా పుట్టించాడని అనుకుంటున్నాం. ఈ పెద్దల సభలో ఉన్న ప్రతి ఒక్కర్నీ ఆలోచించమని కోరుతున్నాను. ఈ కొత్త రాష్ట్రంలో రాజధాని చుట్టూ భూములు కావాలని, కొనాలని, వందల కోట్లకు పడగలెత్తాలని, తమ కంపెనీలు పెట్టి వేల కోట్లు సంపాదించాలని మొత్తం అక్కడ ప్రజలనంతా తమ చెప్పు చేతల్లో ఉంచుకోవాలని అనేకులు కలలు కంటున్నారు. అదే సందర్భంలో కలలు కనలేని సమాజం ఒకవైపు ఉండిపోయింది. పేదల కలలు నిజమయ్యే సమాజం కూడా మన చుట్టూ ఉంది. వారి భావాల్ని ఇక్కడ ప్రతిబింబించడం నా ధర్మంగా భావిస్తున్నాను. కలలు కనలేని, కన్న కలలను కూడా నిజం చేసుకోలేని సమాజానికి కూడా ఆశలు, ఆకాంక్షలు ఉంటాయి. మార్టిన్ లూథర్ కింగ్ చెప్పినట్లు ఆ కలలు కూడా నిజమవ్వాలి. నవ్యాంధ్రలో అధికార వ్యవస్థని చేపట్టి, ఆర్థిక వ్యవస్థని శాసించి, పేదల భూముల్ని కబళించి, పెద్ద పెద్ద భవంతులు, కంపెనీలు, వాణిజ్య సముదాయాలు, ఆకాశహర్మ్యాలు కట్టుకోవాలని కలలు కంటున్న వారి పిల్లలతో, మాలాంటి వారి పిల్లలు ఆడుకోవాలనో, వారు చదువుతున్న బడుల్లో మా పిల్లలు కూడా చదువుకోవాలనో కలలు కనడంలో తప్పు లేదు. మా పిల్లలు, సమాజంలో అంటరానితనాన్ని ఎదుర్కొంటున్నారు. అన్ని కులాల, సామాజిక వర్గాల వారి పిల్లలతో కలిసి భారత రాజ్యాంగమిచ్చిన ప్రాథమిక హక్కులన్నింటినీ అనుభవించే సమాజం కావాలని కోరుకుంటున్నాను. ఇలాంటిది మాత్రమే నవ్యాంధ్ర అవుతుంది గానీ, వేరొక వక్ర మార్గంలో వచ్చేది నవ్యాంధ్ర కాదు.

మరి నవ్యాంధ్రకు రాజధాని లేదు. అది మరి స్వార్థమో, ఆశో తెలియదు గానీ, when you see Seemandhra geographically... భౌగోళిక, నైసర్గిక స్వరూపం దృష్ట్యా ప్రస్తుతం ఏర్పడినటువంటి సీమాంధ్రను మీరు చూడగలిగితే.. మీ ద్వారా నా అభ్యర్థన ఏమిటంటే – ఆంధ్రప్రదేశ్‌కి సరైన ప్రాంతంలో రాజధాని పెట్టండి. Prakasam District is going to be centrally located area for Seemandhra. It is geographically located area. May be it is backward now. మీరు దీన్ని విస్మరించి, ఎక్కడో అన్నీ ఉన్నచోట, అందరూ ఉన్నచోట, కావాల్సిన వాళ్లు ఉన్నచోటకే రాజధాని వెళ్లిపోతే, రామచంద్రయ్య గారు చెప్పినట్టు రాబోయే కాలంలో ఇంకొక ఉద్యమం వస్తుంది. ఆ ఉద్యమానికి మీరే మళ్లా నారు పోసి, నీరు పోసిన వాళ్లు అవుతారేమో! చూసుకోండి. నిజంగా విజన్ ఉన్న వాళ్లైతే, నిజంగా ఈ రాష్ట్రాన్ని సరైన పద్ధతిలో నడిపించాలని కోరుకున్న వాళ్లైతే, మన ముందున్నటువంటి ప్రత్యేకమైన, ప్రధానమైన అంశం ఏమిటంటే ఈ రాష్ట్ర రాజధాని ఏర్పాటుతోబాటు, రాబోయే తరాలకు సరైనటువంటి నాయకత్వం ఇవ్వగలిగినటువంటి మార్గాన్ని చూపించాల్సిన అవసరముంది. అవన్నీ కూడా గవర్నర్ ప్రసంగంలో అక్కడక్కడా ఉన్నాయి. కానీ, సంపూర్ణంగా లేనటువంటి నేపథ్యం చూసి, నా ఆవేదనని, ఆలోచనని ఈ సభ ద్వారా తెలియజేయాలనుకున్నాను. ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా. బచల పుల్లయ్యః అధ్యక్షా, ముందుగా గవర్నర్ ప్రసంగం మీద చర్చలో పాల్గొనే అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పెద్దలందరూ కూడా చెప్పారు. ఒక్కసారి పూర్వాపరాలను పరిశీలిస్తే, తెలుగు భాష మాట్లాడేవాళ్లందరికీ కలిపి ఒకే రాష్ట్రముండాలని చెప్పి, పొట్టి శ్రీరాములు గారు తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి, ఒక రాష్ట్రాన్ని మనకిచ్చిపోయారు. అప్పట్లో మొట్టమొదట మద్రాసు రాష్ట్రం నుండి కర్నూలుకి రాజ ధాని రావడం, భాషాప్రాతిపదిక మీద తిరిగి కర్నూలు నుండి హైదరాబాదుకు రాజధాని రావడం వంటి విషయాలన్నీ మనకందరికీ తెలుసు. 1956 వ సంవత్సరం నుండి హైదరాబాదులో ఉన్న పెట్టుబడులను మనం గమనించినట్లయితే, గవర్నర్ గారి ప్రసంగ పాఠంలో కూడా పొందుపరచడం

జరిగింది. కేంద్ర ప్రభుత్వం 1.40 లక్షల కోట్ల రూపాయలు కేటాయిస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెట్టుబడులు 5.80 లక్షల కోట్ల రూపాయలు, ప్రైవేటు రంగం నుండి వచ్చిన పెట్టుబడి 6 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది.

2.30-2.40 pm

ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టిన తరువాత, రాష్ట్రాన్ని, రాష్ట్ర రాజధానిని ఏర్పాటు చేసిన తరువాత కొంతమంది స్వార్థమని చెప్పాలనో, నిస్వార్థమని చెప్పాలనో రాజకీయ నాయకుల యొక్క ప్రోద్బలంతో ఈ మధ్యన ఒక ఉద్యమం వచ్చింది. తెలంగాణ రాష్ట్రం మాకు కావాలి. తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు కాబట్టి మాకు తప్పకుండా ఇవ్వండని ఒక ఉద్యమం బయలుదేరిన విషయం మనందరికీ తెలుసు. ఆ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీని వేస్తున్నామని ఒక ప్రకటన చేసింది. శ్రీకృష్ణ కమిటీలో ఉన్న సభ్యులందరూ కూడా వివిధ ప్రాంతాలను సందర్శించి, అన్ని రీజియన్లకు వెళ్లి ఆయా ప్రాంత ప్రజల మనోభావాలను, అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. దాని మీద ఒక నివేదికను తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. దురదృష్టవశాత్తు, ఆ నివేదక గురించి ఇక్కడ అసెంబ్లీలో కాని లేదా కౌన్సిల్లో కాని, పార్లమెంట్‌లో కాని డిస్కస్ చేసిన సందర్భం లేదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. విభజన అనంతరం ఇప్పటి పరిస్థితిని మనం గమనించినట్లయితే.. భారతదేశ చిత్ర పటంలో రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే అనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. ఇటువంటి పరిస్థితులలో మనకు ఎన్నికలు వచ్చాయి. దానికన్నా ముందుగా అహంకారమో, అధికారమో తెలియదు కాని, అధికారం ఎక్కడైతే ఉంటుందో అక్కడ అహంకారం చోటు చేసుకుంటుంది. అధికారం ఉన్న చోట అహంకారం ఉంటుంది. అధికారం ఉన్నప్పుడు అహంకారాన్ని దగ్గరకు రానివ్వకుండా ఉంటే పది కాలాలపాటు మనం మన కలుగుతాము. కేవలం ఆరోజు కూడా ఈ సభలో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడు పార్టీలతో నిమిత్తం లేకుండా, ప్రాంతాలతో సంబంధం లేకుండా ఇదే కౌన్సిల్లో తీర్మానం చేసి పంపించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. కేవలం కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలు మా దగ్గర అధికారం ఉంది, అహంకారంతో ఏమి చేసినా ఫరవాలేదనే అభిప్రాయంతో రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేయడమనే విషయాన్ని మనం గమనించాలి. ఈ సందర్భంలో ఎన్నికలు వచ్చాయి. నాకు ఈ గౌరవ సభలో ఉన్న ప్రతి ఒక్కరి కన్నా కూడా రాజకీయ అనుభవం తక్కువ అనే అభిప్రాయం నా మనస్సులో ఉంది. కొంతమంది పెద్దలు ఇప్పుడే రెండు, మూడు సందర్భాలలో చైత్యనరాజు గారి గురించి ప్రస్తావించారు. అయ్యా నీవు ఆ పార్టీలో ఉన్నావు. ఇప్పుడు ఈ పార్టీలోకి వచ్చిన విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. ఈ సందర్భంలో నేను కూడా కొంత వివరణ ఇచ్చుకోవాల్సిన నైతిక బాధ్యత ఉందని నేను ఫీల్ అవుతున్నాను.

అధ్యక్షా, మనం ఒక్కసారి గమనించినట్లయితే.. ఏమైనా సరే రాష్ట్రం ముక్కలు కాకూడదని మనం భావించాం. అయినా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరువాత కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం చేసే పరిస్థితి ఎక్కడా లేదని మనవి చేస్తున్నాను. నాకు కేవలం టీచర్ ఎం.ఎల్.సీగానే కాకుండా, ఊర్లో రాజకీయం ఉంది. గ్రామంలో రాజకీయం ఉంది. వీధిలో రాజకీయం ఉందని అందరికి ముందే తెలుసు. దానిని పరిగణలోకి తీసుకున్నట్లయితే... అయ్యా.. మీరు కాంగ్రెస్ పార్టీ అని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతునిస్తామని అంటున్నారు. మరి ఇక్కడ పరిస్థితిని గమనించినట్లయితే అటువంటి పరిస్థితులు ఇక్కడ లేవు కాబట్టి మీరు రాజకీయాలలో ఉంటే ఉండండి లేకపోతే సాలించుకోవాల్సిందని చాలా మంది మిత్రులు వచ్చి చెప్పారు. అంతేకాకుండా, మా కడప జిల్లా ప్రొద్దుటూరులో మా రాజకీయ గురువు, నేను

పనిచేసిన కళాశాల కరెస్పాండెంట్ మరియు కళాశాల ఛైర్మన్ అయిన వ్యక్తి ఒక రాజకీయపార్టీకి సంబంధించిన వ్యక్తి. ఆయనతో 30 సంవత్సరాల సంబంధం, అనుబంధం మాకుంది కాబట్టి ఆయన వెంబడి పోవాల్సిన ధర్మం నాకుంది. కేవలం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని చెప్పి మేము అక్కడకు వెళ్లలేదు. అంతకు ముందుగానే జడ్‌పిటిసి, ఎంపిటిసీ, మున్సిపాలిటీ ఎన్నికలు జరిగాయి. ఎం.పి ఎన్నికలు జరిగాయి. ఎం.ఎల్.ఏ ఎన్నికలు జరిగాయి. మేము ప్రతి ఎన్నికలోను మా బాధ్యతతో పని చేయడం జరిగింది. అది మా అవసరం. గ్రామంలో సర్పంచ్‌గా మా వాళ్లు ఉన్నారు. ఎంపిటీసీని మొన్న మేము గెలిపించుకున్నాము. మా వీధిలో మా వియ్యంకుని పెట్టి కౌన్సిలర్‌గా గెలిపించుకున్నాం. అది మాకు తప్పదు. కేవలం ఇప్పుడే కాదు ఆరోజున కూడా తెలుగుదేశం పార్టీకి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించడం జరిగిందని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఇప్పుడే కాదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన బిల్లుపై చర్చ జరిగినప్పుడు కూడా నేను ప్రస్తావించడం జరిగింది. అదేమంటే.. ఆ కాలంలో స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు ఒకే ఒక క్యాప్షన్‌తో, ఒకే ఒక్క మాటతో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి అధికారాన్ని చేపట్టడం జరిగింది. ఆ మాట ఏమంటే.. తెలుగువాడి యొక్క ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పెద్దల పాదాల క్రింద తాకట్టు పెడుతున్నారనే మాట చెప్పడంతోనే ఆరోజు ఎన్.టి. రామారావు గారికి అధికారం రావడం జరిగింది. మరి ఈనాడు కూడా అధికారం ఉందన్న అహంభావాన్ని దగ్గర పెట్టుకొని కేంద్రంలో ఉన్నటువంటి వారు రాష్ట్రాన్ని రెండు భాగాలుగా విభజించారు కాబట్టి ఈరోజు కూడా కాంగ్రెస్ చేతుల్లో నుండి తెలుగుదేశం చేతుల్లోకి అధికారం వచ్చింది. కాకపోతే తేడా ఏమిటంటే.. ఆరోజు మామగారికి అధికారాన్ని ఇచ్చారు. ఈరోజు అల్లుడి గారికి ఈ రాష్ట్ర ప్రజలు అధికారం ఇచ్చారని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా, గవర్నర్ గారి ప్రసంగంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. చాలా సంతోషం. కొంతమంది పెద్దలు మాట్లాడుతూ ఈ ప్రత్యేక హోదా ఇప్పుడు కాదు వచ్చింది. బిల్లులోనే ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పడం జరిగింది. చాలా సంతోషం. అయితే మొన్న ఈ మధ్య ప్రణాళికా సంఘం వారు ఒక కామెంట్ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడానికి అర్హతలంటూ ఏమీ లేవనే అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్లు మేము టీ.వీ ద్వారా విన్నాము. అయితే వెనువెంటనే రెండు రోజుల తరువాత మన కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు గారు వచ్చేసి లేదు, లేదు 10 సంవత్సరాలపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే ప్రక్రియ తప్పనిసరిగా జరుగుతుందని చెప్పడం జరిగింది. అదే విధంగా, గవర్నర్ గారి ప్రసంగంలో అభివృద్ధి అవసరాలకు రూ.8600కోట్ల గ్రాంటును తెస్తామని చెప్పడం జరిగింది. దీనికి చాలా సంతోషం.

మరొక ముఖ్య అంశమైన రైతుల రుణమాఫీ గురించి చెప్పడం జరిగింది. ఈ రైతుల రుణమాఫీ విషయాన్ని మనం ఒక్కసారి గమనించినట్లయితే.. గ్రామాలలో మనం ఈనాడు మన పనులను నిర్విఘ్నంగా నెరవేర్చుకొని పోగలుగుతున్నామంటే దానికి కారణం క్షేత్రస్థాయిలో గ్రామాలలో ఉన్న రైతు పనిచేస్తేనే మనకు కడుపు నిండుతోంది. రైతుకు అక్కడ రెక్కాడితే కాని మనకు ఇక్కడ డొక్క నిండదు. కాబట్టి రైతు బాగుండాలనే అభిప్రాయంతో రైతు రుణమాఫీ పథకాన్ని తీసుకురావడం జరిగింది. అయితే ఆర్థిక శాఖామంత్రి యనమల రామకృష్ణుడు గారు అనుభవం ఉన్న వ్యక్తి. ఆయన గారు మొన్న ఒక మాట చెప్పడం జరిగింది. ఏ పద్ధతిలో అయితే

మనం రైతు రుణమాఫీని తీసుకొనిపోతే ఎక్కువ మంది రైతులు లబ్ధి పొందుతారో ఆ పద్ధతులలో మేము పోతామని చెప్పడం జరిగింది. చాలా సంతోషించదగ్గ విషయం ఇది.

తరువాత ఉపాధి హామీ పథకం ప్రస్తావనను కూడా తీసుకువచ్చారు. ఉపాధి హామీ పథకం వచ్చేసి వ్యవసాయరంగంతో అనుసంధానం చేస్తామని చెప్పడం జరిగింది. దానిని వ్యవసాయంతో అనుసంధానం చేయడమనేది చాలా సంతోషించదగిన పరిణామం. ఎందుకంటే.. గ్రామాలలో ఉండేటటువంటి ఉపాధి లేబర్‌కు కూలీ పనులు చాలా సందర్భాలలో ఎండా కాలంలోనే చూపించడం జరుగుతుంది. ఎండాకాలంలో వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఆ కాలంలో చూపడం జరుగుతోంది. అటువంటి ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంతో లింకప్ చేస్తే ఆ గ్రామ స్థాయిలో క్షేత్ర స్థాయిలో ఉన్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు ఒక అభద్రతాభావం ఏర్పడబోతుంది. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేస్తే మాకు ఉద్యోగాలు ఉంటాయో, ఉండవో అనే అభిప్రాయం కలుగుతుంది. దయచేసి మీ ద్వారా ప్రభుత్వానికి సూచించేదేమిటంటే.. తప్పనిసరిగా ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు కూడా ఎటువంటి ఢోకా లేకుండా చూడమని నేను మీ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా, రైతుల శ్రేయస్సు కోసం ప్రతి జిల్లాలో కోల్డ్ స్టోరేజ్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పుతున్నారు. అదే విధంగా నాన్-కోల్డ్ స్టోరేజ్‌లను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. చాలా సంతోషం. అదే విధంగా, పోలవరం ఇష్యూలో మనం గమనించినట్లయితే.. ఖమ్మం జిల్లాలో ఉన్న 7 మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలపడం జరిగింది. కలిపిన తరువాత కొన్ని ఇబ్బందులు వస్తాయంటే తప్పనిసరిగా వాళ్ల ఇబ్బందులను సరి చేయాల్సిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

క్రొత్త పరిశ్రమలను తీసుకురావలసిన అవసరం. క్రొత్త పరిశ్రమలను తీసుకురావడానికి సహేతుకమైన వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని గవర్నరు గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. ఎక్కడైతే ఆ జిల్లాకు సంబంధించినటువంటి ఖనిజాలకు సంబంధించి కాని, ఆ జిల్లాలో ఏ పరిశ్రమలు పెడితే బాగుంటుందో ఒకసారి ఆలోచించి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంలో మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అదే విధంగా, రాయలసీమకు ప్రత్యేక హోదా వచ్చినట్లయితే ఆ ప్రాంతం బాగా అభివృద్ధి చెందడానికి అవకాశముంటుంది. పరిశ్రమలు పెట్టడానికి అవకాశముంది. ట్యాక్స్ ఫ్రీ చేయడం వల్ల చాలా మంది పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు రావడానికి అవకాశముంది. ఇంతకు ముందు పెద్దలు మాట్లాడుతూ రాయలసీమ బాగా వెనుకబడిన ప్రాంతమని చెప్పడం జరిగింది. దానిని కూడా మనసులో పెట్టుకొని, ఆ అభిప్రాయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని ఏ జిల్లాలో ఏ పరిశ్రమలను పెడితే బాగుంటుందో ఆలోచన చేసి అక్కడ ఆ ప్రాంత అభివృద్ధి కోసం కాని, అక్కడ ఉండే ప్రజానీకానికి ఎంప్లాయ్‌మెంట్ కోసం కాని పరిశ్రమలను నెలకొల్పాల్సిన అవసరం ఉందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. కడప జిల్లా జమ్ములమడుగు దగ్గర బ్రాహ్మణి స్టీల్స్ అనే పెద్ద స్టీల్ కర్మాగారాన్ని నెలకొల్పారు కాని దురదృష్టవశాత్తు అనేక రాజకీయ కారణాల వల్ల అది ఇప్పుడు ఏ స్థాయిలో ఉందంటే అక్కడున్నటువంటి సామాన్లన్నింటిని, మెషినరీనంతటిని ఎవరంటే వారు ఎత్తుకుపోయే పరిస్థితి కనపడుతోంది. కాబట్టి ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి మీ ద్వారా విజ్ఞప్తి చేసేదేమిటంటే.. తప్పనిసరిగా అక్కడ బ్రాహ్మణి స్టీల్స్‌ను ప్రభుత్వ పరంగా కాని, ప్రైవేటు రంగంలోకాని ఏర్పాటుచేసినట్లయితే దాదాపు 50, 60 వేల మందికి డైరెక్ట్‌గానో, ఇన్-డైరెక్ట్‌గానో

ఉపాధి లభించే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. అదే విధంగా, కడప జిల్లా, చెన్నూర్ దగ్గరున్న షుగర్ ఫ్యాక్టరీ సరైన స్థితిలో లేదు. అదే విధంగా, ప్రొద్దుటూరులో ఉన్న పిఎమ్ఎఫ్ మిల్క్ ఫుడ్స్ ఫ్యాక్టరీ పూర్తి స్థాయిలో రాలేదు. కాబట్టి వాటిపైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కడప జిల్లా పులివెందలలో తాళపత్రాల ప్రాజెక్టు వచ్చింది. పులివెందలలో రీసెర్చ్ సెంటర్ వచ్చి దాదాపు రూ.400కోట్లు ఖర్చు పెట్టి అక్కడ పెద్ద భవనాలకు నిర్మించడం జరిగింది. అయితే ఈనాడు అక్కడ ఫక్షనింగ్ ఏమీ లేదు. బిల్డింగు మాత్రమే ఉంది. ఆ బిల్డింగ్‌ను ఏదైనా ఒక ఉపయోగకరమైన దానికి మళ్లించినట్లయితే బాగుంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అనంతపురంలో ఐటి పార్కును అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగింది. దానికి చాలా సంతోషం. మూడు స్మార్ట్ మెగా సిటీల అభివృద్ధి చేస్తామని, అదే విధంగా, 12 ఇతర నగరాలు కూడా ఆ స్థాయికి వస్తాయని చెప్పడం జరిగింది. హైదరాబాద్ సైబర్‌సిటీకి సమకాలీన రూపాంతర సైబర్‌సిటీలను ఏర్పాటు చేస్తామని కూడా చెప్పడం జరిగింది. ఇవి చాలా ఆహ్వానించదగిన విషయాలు. ఇందుకు చాలా సంతోషం.

ఐటీ సర్వీసుల విషయానికి వస్తే.. అనంతపురంలో ఐటీ సర్వీసు ఒకటి, విడయవాడలో ఒకటి నెలకొల్పడం జరుగుతుందని చెప్పడం జరిగింది. కేవలం ఆ ప్రాంతాలే కాకుండా మిగతా ప్రాంతాలలో ఎక్కడైతే అనువుగా ఉంటాయో ఏఏ ప్రాంతాలలో నిరుద్యోగులు ఎక్కువగా ఉంటారో వాళ్ల కోసం ఏదైనా పరిశ్రమలను నెలకొల్పాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడున్న కరెంట్ పరిస్థితిని మనం గమనిస్తున్నాం. ఎప్పుడు కరెంట్ ఉంటుందో, ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితి ఉంది. హైదరాబాద్‌కు వచ్చి ఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌లో ఉంటే 24 గంటలు కరెంట్ ఉంటుంది కాబట్టి ఇబ్బంది ఏమీ లేదు. కాని సామాన్య ప్రజానీకం, గ్రామాలలో ఉన్న వారికి కరెంట్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. గవర్నర్ గారి ప్రసంగంలో రాబోయే కాలంలో గ్రామాలకు, పరిశ్రమలకు 24 గంటలు విద్యుత్తును సరఫరా చేస్తామని చెప్పడం చాలా ఆహ్వానించదగిన విషయం. తప్పనిసరిగా చేస్తారనే నమ్మకం ప్రజలలో ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : సిటీలో సప్లయ్ చాలా తక్కువగా ఉంది.

శ్రీ బచల పుల్లయ్య : అధ్యక్షా, రాబోయే కాలంలో సోలార్ సిస్టిమ్స్‌ను కాని, విండ్ ఎనర్జీని అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగింది.

అదే విధంగా, డ్వాక్రా రుణాల రద్దును కూడా ప్రస్తావించడం జరిగింది. ఈ డ్వాక్రా రుణాల వ్యవస్థను నాకు తెలిసి ప్రవేశపెట్టింది ఆ కాలంలో చంద్రబాబునాయుడు గారే. పి.వి. నరసింహారావు గారు ఇంటర్‌డ్యూస్ చేసినా కూడా అప్పుడు బలోపేతం కాలేదు. డ్వాక్రా రుణాల వ్యవస్థను ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరముంది. వారికి సంబంధించిన రుణాలను రద్దు చేస్తామని చెప్పడం చాలా మంచి పరిణామం.

మేము గ్రామాలకు వెళ్లినప్పుడు అక్కడుండే చాలామంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలు వచ్చి సాయంకాలమైతే తాగి తందనాలాడే వాళ్లు చాలామంది ఉన్నారు కాబట్టి

బెల్టు షాపులను తీసేయాలని మాకు చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం బెల్టు షాపులను తీసేయలేకపోయింది. ఈ విషయంలో ఏమి చేసినా ఓట్లు పోతాయేమో, ఏమి చేసినా ఇబ్బందులు వస్తాయనే అభిప్రాయం ఉన్నా బెల్టు షాపులను తీసి వేస్తామని ఈనాడు చంద్రబాబునాయుడు గారు చెప్పడమన్నది సంతోషంగా ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

సామాజిక బాధ్యతగా 20 లీటర్ల త్రాగునీటిని కేవలం రూ.2లకే ఇస్తామని చెప్పడం జరిగింది. మేము కాలేజీలో పిల్లలకు పాఠాలు చెప్పేటప్పుడు కాస్ట్ బెనిఫిట్ ఎనాలిసిస్ అని ఎకనామిక్స్‌లో ఒక సిద్ధాంతం చెప్పేవాళ్లు. ఆ సిద్ధాంతం యొక్క సారాంశం, అభిప్రాయం ఏమిటంటే.. డబ్బును ఏదైనా ప్రాజెక్టు మీద ఖర్చు పెట్టేటప్పుడు ఖర్చు పెట్టే డబ్బుకన్నా దాని ద్వారా వచ్చే ప్రయోజనం ఎక్కువగా ఉండాలనేటటువంటిది కాస్ట్ బెనిఫిట్ ఎనాల్సిస్ యొక్క సారాంశం. అయితే డబ్బు కన్నా ప్రయోజనం తక్కువగా ఉన్నా ఇక్కడ సామాజిక బాధ్యతగా ఈ త్రాగు నీటిని సప్లయ్ చేసే అవకాశం ఉంది. చాలా సంతోషం.

ఎడ్యుకేషన్ విషయానికి వస్తే.. అర్హులైన అందరికి ఐదవ తరగతి నుండి పీ.జి. వరకు ఉచిత విద్యను అందిస్తామనే అభిప్రాయాన్ని చెప్పడం జరిగింది. అయితే, మేము విద్యకు సంబంధించిన వాళ్లం కాబట్టి, ఉపాధ్యాయ ఎం.ఎల్.సీలం కాబట్టి దాని మీద ఎక్కువగా concentration చేయాల్సిన అవసరముంది. ఇంతకు ముందు బాలసుబ్రహ్మణ్యంగారు కూడా చెప్పారు. ఈనాడు విద్యా సంస్థలలో ఉన్న సౌకర్యాలను మనం గమనించినట్లయితే.. అసలు సౌకర్యాలే లేవనే చెప్పాలి. పాఠశాలలో కనీసం ఒక స్వీపర్ కాని, వాచ్‌మన్ కాని, రికార్డు అసిస్టెంట్ కాని లేరు. అదే విధంగా పిల్లలకు టాయ్‌లెట్ సౌకర్యం కూడా చాలా చోట్ల ఉండడం లేదు. ఇటువంటి వాటిని కూడా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం మీద ఉందని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అదే విధంగా, గత ప్రభుత్వం మోడల్ స్కూల్స్‌ను పెట్టడం జరిగింది. మోడల్ స్కూల్స్ అనేవి ఏ విధంగా ఉండాలంటే it should be a model. మోడల్ స్కూల్స్ మోడల్‌గా ఉండాలి కాని, మోడల్ స్కూల్స్‌లో కూడా అనేకమైన ఇబ్బందులున్న మాట వాస్తవం. నేను ఇటీవల ఒక మోడల్ స్కూలును సందర్శిస్తే అక్కడ పిల్లలు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. ఫర్నిచర్ కూడా బాగానే ఉంది కాని టీచర్ల కొరత ఎక్కువగా ఉంది. అన్ని బాగున్న తరువాత టీచర్లు లేకపోతే ఏమి లాభం? టీచర్లను కూడా నింపాల్సిన అవసరం ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా, మన విద్యా శాఖ మంత్రి గారికి మీ ద్వారా తెలియజేసేదేమిటంటే.. ఒక సంవత్సరం పాటు కౌన్సిలింగ్ పెట్టి ట్రాన్సఫర్ ఆర్డర్స్ ఇచ్చి ఇప్పటికి కూడా రిలీవ్ చేయని సందర్భం జరిగి ఒక సంవత్సరమైంది. వెంటనే అటువంటి వాళ్లను రిలీవ్‌చేసేటట్లు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇప్పుడు జూనియర్ కాలేజీలను ఓపెన్ చేశారు. జూనియర్ కాలేజీలలో పని చేసే కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్స్‌ను ఇప్పటికి కూడా రెన్యువల్ చేయలేదు కాబట్టి తప్పనిసరిగా రెన్యువల్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, మహాలక్ష్మి పథకం, ఎన్టీఆర్ ఆరోగ్య పథకం కాని, పండంటి బిడ్డ పథకం వంటి వాటన్నింటిని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచడం జరిగింది. మా యొక్క ఆశ, అభిలాష వచ్చేసి తెలుగుదేశంకు మేమైతే పూర్తిగా మద్దతు తెలిపే అవకాశం ఉందనీ, మంచో, చెడో, చావో,

బ్రతుకో మా గ్రామాలలో ఉన్న పరిస్థితులను బట్టి అయితే తెలుగుదేశానికి మద్దతునివ్వాల్సిన బాధ్యత మాపై ఉంది. జరిగిన ఎన్నికలలో కూడా రెండు పార్టీలు రంగంలో ఉన్నాయి. ఇద్దరు ముఖ్యమైన వ్యక్తులున్నారు. ఆయనా ముఖ్యమంత్రి, ఈయనా ముఖ్యమంత్రి అని చెప్పేసి చాలా చర్చలు జరిగాయి. ప్రజలు ముఖ్యంగా బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల వారు ఇటువంటి పరిస్థితులలో ఏ వ్యక్తి వస్తే రాష్ట్రం బాగుపడుతుంది, రాష్ట్ర రాజధాని మరల ఎవరి ద్వారా నిర్మించబడుతుందనే ఆలోచనతో ప్రజలంతా ఒక వ్యక్తిని ఎన్నుకోవడం జరిగింది. ఆ వ్యక్తే నారా చంద్రబాబునాయుడు గారు. నారా చంద్రబాబునాయుడు గార్రైతే తప్పనిసరిగా అభివృద్ధి చేస్తారని భావించి తెలుగుదేశానికి ఓటు వేశారు. మేము కూడా తప్పనిసరిగా తెలుగుదేశానికి మద్దతు తెలుపుతామని తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన మీకు, సభ్యులందరికీ మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు : అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

మొదటిది, గత 15 సంవత్సరాలుగా వ్యవసాయ రంగంలో దేశంనైతే కొన్ని లక్షల మంది, రాష్ట్రంలోనైతే కొన్ని వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ సందర్భంలో చంద్రబాబునాయుడు గారు రైతుల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇస్తే మేమందరము కూడా ఆహ్వానించాం. సంతోషించాం. ఆ రుణ మాఫీని ఎటువంటి పరిమితులు లేకుండా, ఎటువంటి ఆంక్షలు లేకుండా పూర్తిగా చేయాలని కోరుతున్నాము.

అయితే, ఇదే సందర్భంలో ముఖ్యంగా మన 13 జిల్లాలలో కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారు. తూర్పు, పశ్చిమ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలన్నింటిలో కూడా 65 శాతం మంది కౌలు రైతులున్నారు. కౌలు రైతుల కోసం గతంలో రక్షణ చట్టం చేశాం. వాస్తవంగా, గత సంవత్సరం బ్యాంకర్ల సమావేశంలో రాష్ట్రంలోని కౌలు రైతులకు రూ.2వేల కోట్ల రుణాలివ్వాలని నిర్ణయించారు కాని, వాస్తవానికి ఈ 13 జిల్లాలలోని కౌలు రైతులకు రూ.200 కోట్ల రుణాలను మాత్రమే ఇవ్వడం జరిగింది. రైతు రుణ మాఫీతోపాటు కౌలు రైతులకున్న రుణాలను కూడా సంపూర్ణంగా రద్దు చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

మ. 2.50

అధ్యక్షా, ఇక రెండవ విషయానికి సంబంధించి గవర్నరుగారు తమ ప్రసంగంలో రాజధాని గురించి ప్రస్తావించారు. ఈ రాష్ట్రంలో 11 జాతీయ స్థాయి విద్యాసంస్థలు పెడతామని ప్రస్తావన చేశారు. నేను కోరేదేమిటంటే, వీటిని piecemeal గా రోజూ పేపర్లో అక్కడొకటి, ఇక్కడొకటి పెడతామని కాకుండా, సమగ్రంగా ఆలోచించి, ప్రతిపక్షాలను, మేధావులను విశ్వాసంలోకి తీసుకుని మరియు దీనికోసమే ఏర్పాటు చేసిన శివరామకృష్ణన్ కమిటీని కూడా విశ్వాసంలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందువల్లంటే, శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ప్రమాణ స్వీకారం చేశారు. విశ్వవిద్యాలయం ప్రక్కనే కాజ అనే గ్రామం ఉంది. ఆ గ్రామంలో మే నెల 15వ తారీఖు దాకా ఎకరం పొలం సుమారు రూ.70 లక్షలు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారు ప్రమాణ స్వీకారం చేసే సమయానికి ఆ ప్రాంతంలో ఎకరం సుమారు రూ.4 కోట్లు అయింది. రాజధాని నిర్మాణమంటే ఏదో రియల్ ఎస్టేట్‌కు సంబంధించింది అనే ఆలోచన చేస్తున్నారు. అలా కాకుండా,

రాజధాని ఎక్కడ ఉండాలి, జాతీయ స్థాయి విద్యాసంస్థలైన ఐఐటి, ఎన్ఐటి, ఐఐఎం, ఇండియన్ బిజినెస్ స్కూల్, వ్యవసాయ విశ్వవిద్యాలయం మొదలైనవన్నీ ఎక్కడ పెట్టాలి అనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగాలి. ఈ సంస్థలన్నీ ఒకేచోట కాకుండా, అన్ని ప్రాంతాలకు న్యాయం జరిగే విధంగా వికేంద్రీకరణ దృక్పథంతో వాటిని ఏర్పాటు చేయాలని మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక మూడవ అంశం – పరిశ్రమలకు సంబంధించి మనందరికీ తెలిసింది ఏమిటంటే, శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకూ ఉన్న ఈ 13 జిల్లాలలో ఒక్క విశాఖపట్టణం నగరం మినహా మిగిలిన ఎక్కడా కూడా సుమారు 5,000 మంది కార్మికులు పనిచేసే ఒక్క పరిశ్రమ లేదు. ఇప్పుడు ప్రభుత్వం పరిశ్రమలను స్థాపిస్తామంటున్నారు. అయితే, నా విజ్ఞాపన ఏమిటంటే, ప్రధానమైనటువంటి కొన్ని పరిశ్రమలను గుర్తించి, వాటిని ప్రభుత్వ రంగంలో స్థాపించాలని కోరుతున్నాను. ఈ విషయం సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంగారు కూడా చెప్పారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఏర్పడితేనే, దానికి అనుబంధంగా అనేక ప్రైవేటు రంగ పరిశ్రమలు రావడానికి అవకాశం ఉంటుంది. ఈరోజు విశాఖపట్టణం స్టీల్ ప్లాంటులో సుమారు 40,000మంది పనిచేస్తున్నారు. దానికి అనుబంధంగా ఏర్పడిన పరిశ్రమలలో సుమారు మూడు లక్షల మంది పనిచేస్తున్నారు. అందువలనే విశాఖపట్టణం నగరం అంత అభివృద్ధి చెందింది. ఈ పరిశ్రమలను ఏర్పాటు చేసే క్రమంలో కృష్ణా, గోదావరి బేసిన్‌లో దొరికే సహజ వాయువు గురించి మనం మరచిపోకూడదు. ప్రభుత్వాలు ఎన్ని మారినా, గత పదియేళ్లుగా కృష్ణా, గోదావరి బేసిన్‌లో ఉన్న సహజవాయువు మీద రిలయన్స్ కంపెనీ యొక్క ఆధిపత్యం కొనసాగింది. ఇక్కడ సహజ వాయువు మనది. సుమారు 5 లక్షల కోట్ల విలువ చేసేటటువంటి సహజవాయువు అక్కడ ఉన్నదనేది ఒక అంచనా. కానీ, రిలయన్స్ కంపెనీ దానిపై పెత్తనం చేస్తున్నది. ఆ కంపెనీ వివిధ జిల్లాల నుంచి పైప్‌లైన్ వేసుకుని దానిని మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు తీసుకెడుతున్నటువంటి పరిస్థితి ఉంటోంది. ప్రభుత్వం రిలయన్స్ కంపెనీని ఛాలెంజ్ చేసి, ఆ కంపెనీ ఆధిపత్యాన్ని తొలగించి, ప్రభుత్వమే ఓఎన్‌జిసి ద్వారా కృష్ణా, గోదావరి బేసిన్ పై ఆధిపత్యం స్వీకరించాలి. అది కనుక మన చేతులలోకి వస్తే అనేక ఎరువుల ఫ్యాక్టరీలు, విద్యుత్ కర్మాగారాలు స్థాపించవచ్చు. సీమాంధ్రలో ఉన్న చాలా నగరాలలోని ఇళ్ళకే గ్యాసును మంచినీటి పైపులులాగా గ్యాసును కూడా సరఫరా చేయడానికి అవకాశం ఉంది. అలాగే, కృష్ణా, గోదావరి బేసిన్ మీద ఈ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టి రిలయన్స్ కంపెనీ ఆధిపత్యాన్ని తొలగించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి సీమాంధ్రలో సుమారు 19 శాతం దళితులు ఉన్నారు. ఆరు శాతం వరకు గిరిజనులు ఉన్నారు. వీరి అభ్యున్నతి కోసం గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఆమోదించడం జరిగింది. కానీ, ఆ చట్టం అమలుకు సంబంధించిన విధి విధానాలు కానీ, ఎలా అమలుచేయాలనే దానిపై మార్గదర్శక సూత్రాలు కానీ ఇంతవరకూ విడుదల కాలేదు. ఈ ప్రభుత్వం ఆ చట్టాన్ని కొనసాగిస్తుందని భావిస్తున్నాను. ఈ ప్రభుత్వం ఆ చట్టాన్ని గౌరవించి, వాటి విధివిధానాలను విడుదల చేసి, వెంటనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలుకు పూనుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

మరొక ముఖ్యమైన అంశం ఆరోగ్య రంగానికి సంబంధించింది. ఈరోజు ఆరోగ్యం చూస్తే కార్పొరేట్ ఆసుపత్రులన్నీ కూడా హైదరాబాదు, దాని చుట్టుప్రక్కలా వచ్చాయి, ఇది అందరికీ

తెలిసిందే. ఈ 13 జిల్లాలలో కూడా ప్రభుత్వరంగంలో కొద్దిపాటి ఆసుపత్రులు మాత్రమే ఉన్నాయి. విశాఖపట్టణంలో కింగ్‌జార్జ్ ఆసుపత్రి, గుంటూరులో గుంటూరు జనరల్ ఆసుపత్రి, అలాగే తిరుపతిలో కూడా ఉన్నాయి. ప్రభుత్వరంగంలో కనీసం రెండు జిల్లాలకు కలిపి ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రినైనా ఏర్పాటు చేయవలసినటువంటి అవసరం ఉంది. మంగళగిరి దగ్గర టి.బి. శానిటోరియంకు సంబంధించిన సుమారు 200 ఎకరాల భూమి ఉంది. గతంలో సభలో కూడా ఈ విషయంపై చర్చించాము. ఆ భూమిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పెట్టమని కోరాం. మంగళగిరి దగ్గర ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ గానీ, ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని గానీ ఏర్పాటు చేయాలని అన్నాము. మన కమిటీ కూడా ఒకసారి ఆ ప్రాంతాలను పరిశీలించింది. అలాగే ప్రధానంగా మనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి చూసినట్లయితే, గత 15 సంవత్సరాలుగా ప్రాథమిక కేంద్రాలన్నీ దెబ్బతిన్నాయి. ఈ 13 జిల్లాలలో సుమారు 1250 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. కానీ, అక్కడ డాక్టర్లు లేరు, సరైన మందులు లేనటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి, ఈ ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పటిష్ఠం చేస్తే, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పలు రకాల జబ్బులను అక్కడే నయం చేసుకునేటటువంటి అవకాశం ఉంది కనుక ఆ కృషి జరగాలని కోరుతున్నాను.

అలాగే విద్యారంగానికి సంబంధించి మనం ఐఐటిల గురించి ఇతర జాతీయ సంస్థల గురించి మాట్లాడుతున్నాం. కానీ, అక్షరాస్యతను గమనించినట్లయితే, 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో సగటు అక్షరాస్యత సుమారు 74 శాతం. కానీ, ఈ 13 జిల్లాలలో సగటు అక్షరాస్యత 67 శాతం మాత్రమే ఉంది. అంటే, దాదాపు 7, 8 శాతం జాతీయ సగటు కంటే, తక్కువగా ఉంది. ఒకటవ తరగతిలో వంద మంది పిల్లలు చేరితే, 10వ తరగతికి వచ్చేసరికి 69 నుంచి 70 మంది పిల్లలు మాత్రమే ఉంటున్న పరిస్థితి ఉంటోంది. వీటిని సరి చేస్తేనే పునాది స్థాయిలో ప్రాథమిక విద్య బాగుండడానికి అవకాశం ఉంది. అలాగే, విద్యారంగానికి సంబంధించి రెండు, మూడు అంశాలు ఈ ప్రభుత్వం పరిష్కరించవలసినవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా మన 13 జిల్లాలలో జాతీయోద్యమ కాలంలో క్రైస్తవ మిషనరీలు కొన్ని ఎయిడెడ్ కళాశాలలను స్థాపించాయి. అలాగే, బ్రహ్మాండమైన ఎయిడెడ్ పాఠశాలలను కూడా కొంతమంది దాతల సహకారంతో స్థాపించడం జరిగింది. ఈరోజున మనకు రాజకీయ నాయకులుగా ఉన్నటువంటి అనేక మంది ప్రముఖులు ఆ ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకున్న సంగతి మనందరికీ తెలిసిందే. శ్రీ నందమూరి తారక రామారావు గారు గుంటూరులో ఆంధ్రా క్రిస్టియన్ కళాశాలలో బి.ఏ. చదువుకున్నారు. డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాలలో ఇంటర్‌మీడియెట్ చదువుకున్నారు. కావలిలోని జవహర్ భారతి చాలా గొప్ప ఎయిడెడ్ కాలేజీ. విశాఖపట్టణంలో మిసెస్ ఏవియన్ కళాశాల 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి ఎయిడెడ్ కాలేజ్. కానీ, ఇటువంటి ఎయిడెడ్ కాలేజీలు, పాఠశాలల్లో గత 15 యేళ్లుగా ఉపాధ్యాయుల నియామకం జరగడం లేదు. ఈ రోజున ఆ ఎయిడెడ్ పాఠశాలల్లో సుమారు 9,000 ఖాళీలు ఉన్నాయి. ఎయిడెడ్ కళాశాలల్లో సుమారు 4,000 ఖాళీలు ఉన్నాయి. క్రొత్త ప్రభుత్వం చొరవ తీసుకుని, ఎయిడెడ్ వ్యవస్థను పరిరక్షించడానికి కృషి చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఈ పోస్టులు భర్తీ ద్వారా మాత్రమే ఎయిడెడ్ వ్యవస్థ కొనసాగడానికి అవకాశం ఉందని చెప్పి నేను భావిస్తున్నాను.

అలాగే ఇక విశ్వవిద్యాలయాలకి సంబంధించి చూసినట్లయితే, ఆంధ్ర, కృష్ణదేవరాయ, నాగార్జున, ఎస్వీ యూనివర్శిటీలు మనకున్నాయి. ఈ విశ్వవిద్యాలయాలలో సుమారు 10 సంవత్సరముల పాటు లెక్చరర్ల నియామకం జరగలేదు. ఈరోజు దాదాపు అన్ని విశ్వవిద్యాలయాలలో కలిపి సుమారు 700 లెక్చరర్, ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందువలన మేము ఈ ప్రభుత్వాన్ని ప్రతిపాదిస్తున్నది ఏమిటంటే, మా ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ తరఫున విశ్వవిద్యాలయాలలో లెక్చరర్ల నియామకం జరగాలి. దానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలి. వీటిని నియమించడానికి అవసరమైతే, రాష్ట్ర స్థాయిలో ఒక రిక్రూట్‌మెంట్ బోర్డుని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

అలాగే, ఈ రోజున రాష్ట్ర విభజన జరిగింది. పరిపాలనా వ్యవస్థ ఒక అనిశ్చిత పరిస్థితిలో ఉందని మేము భావిస్తున్నాం. మేము గత వారం రోజులుగా హైదరాబాదులో ఉండి, అనేక కార్యాలయాలకు, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, ఉన్నత విద్యా కమీషనరేట్ ఆఫీసుకు వెడితే, అక్కడ ఎటువంటి సౌకర్యాలు లేని పరిస్థితి ఉంది.

3.00 PM

కుర్చీలు కూడా వెతుక్కోవలసినటువంటి పరిస్థితి అక్కడ ఉంది. పాలనకు సంబంధించి, వివిధ శాఖాధిపతుల కార్యాలయాలకు సంబంధించి ఏ రకంగా సిబ్బందిని నియమించాలి, ఎటువంటి సౌకర్యాలు కల్పించాలనేది ప్రభుత్వం ఆలోచించాలి. ఉదాహరణకు, విద్యాశాఖ డైరక్టరుగారి కార్యాలయంలో 11 జాయింట్ డైరక్టరు పోస్టులుంటే, 9 పోస్టులు తెలంగాణ ప్రాంతానికి కేటాయించబడ్డాయి. కేవలం 2 జాయింట్ డైరక్టర్ పోస్టులు మాత్రమే ఆంధ్రప్రాంతానికి కేటాయించడం జరిగింది. దీనివల్ల పాఠశాల విద్యకు సంబంధించిన పాలన మొత్తం స్థంభించిపోయింది. ఇదొక ఉదాహరణ మాత్రమే. గౌరవ ముఖ్యమంత్రి లేదా మంత్రులు పరిపాలనా వ్యవస్థకు సంబంధించి, వివిధ శాఖాధిపతుల కార్యాలయాల పనితీరుకు సంబంధించి కనీస వసతులు కల్పించడమా లేదా కొన్ని కార్యాలయాలను ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలకు షిఫ్ట్ చేయడమా అనేది ఆలోచించాలని ఈ సందర్భంగా తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల్లో అనేక వెనుకబడిన ప్రాంతాలున్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాలు, మధ్యకోస్తా మరియు రాయలసీమ జిల్లాల్లో అనేక ప్రాంతాలు నేటికీ వెనుకబడి ఉన్నాయి. అంతేగాక, వివిధ జిల్లాల్లో అనేక వెనుకబడిన ప్రాంతాలున్నాయి. ఉదాహరణకు, గుంటూరు జిల్లాలో తెనాలితో పోల్చినట్లయితే పల్నాడు ప్రాంతం వెనుకబడి ఉంది. అభివృద్ధి చెందిన క్రిష్ణాజిల్లాలో కూడా సుమారు 10 మండలాలు వెనుకబడి ఉన్నాయి. అందువల్ల, జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం మండలస్థాయి నుంచి ఒక సమగ్రమైన దృక్పథంతో, మంచి ప్రణాళికతో ప్రభుత్వం కృషి చేయవలసిన అవసరం ఉంది.

క్రిష్ణా మరియు గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ శాసనపరిషత్ సభ్యునిగా నేను విద్యారంగానికి సంబంధించి ఒక అంశాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ మన రాష్ట్రంలో జరిగినట్లుగా విద్యారంగం కార్పోరేటీకరణ జరగలేదు. అది ఇంటర్మీడియట్ విద్య కావచ్చు లేదా పాఠశాల విద్య కావచ్చు. ప్రయివేటు యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ఫీజులను వసూలుచేస్తోన్న పరిస్థితి ఉంది. అందుచేత, ఫీజుల నియంత్రణపై

కూడా ఒక ప్రత్యేకమైన చట్టం చేసి విద్యారంగంలో కార్పోరేటీకరణను నియంత్రించవలసినటువంటి అవసరముందని మేము భావిస్తున్నాను. అవసరమైతే, విద్యావేత్తలు మరియు మేధావులతో విద్యారంగంపై ఒక రాష్ట్రస్థాయి కమీషన్‌ను నియమించి ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య మరియు ఉన్నత విద్యలో ఎటువంటి మార్పులు తీసుకురావాలనే విధంగా ఆలోచించవలసిన అవసరముందని తమరిద్వారా సంబంధిత విద్యాశాఖ మంత్రికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. దేశాభివృద్ధిలో నేడు విద్య ప్రముఖ పాత్ర వహిస్తుంది కాబట్టి విద్యారంగంలో పేద విద్యార్థులకు అనుగుణంగా అనేక మౌలికమైన మార్పులు తీసుకురావాలని కోరుకుంటూ తమరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

డా. ఎం. గేయానంద్: అధ్యక్షా, గౌరవ గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో భాగంగా మాట్లాడేందుకు నాకీ అవకాశం ఇచ్చిన తమరికి ముందుగా నా ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను. గవర్నర్‌గారి ప్రసంగమనేది ప్రభుత్వ విధానాలను, రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రతిబింబిస్తుందని నేను భావిస్తున్నాను. అయితే, ఇప్పుడున్న పరిస్థితిని, ఆ పరిస్థితి కల్పించిన అవకాశాలను, అవసరాలను అడ్రస్ చేసే పద్ధతిలో ఒక దీర్ఘకాలిక ప్రణాళికతో అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని సమగ్రంగా ప్రభుత్వం తన పాలసీను ఇందులో ప్రకటించిందా అంటే, “లేదు” అని నేను భావిస్తున్నాను. నేను రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చాను. రాయలసీమ ప్రాంతంలో నిత్యం ఉండే సమస్యలు మీకు తెలుసు. అభివృద్ధి ఎలా జరగాలనేది నిరంతరం ఒక సమస్యగా కనపడుతోంది. నిజానికి, వెనుకబడిన ప్రాంతాల్లో అక్కడ నివసిస్తున్న ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు ప్రభుత్వాలు చాలా జాగ్రత్తగా మంచి పథకాలను ప్రజలకోసం ప్రకటించాలి. ఈ మధ్యనే కేంద్రప్రభుత్వం ద్వారా 11 కేంద్ర విద్యా సంస్థలను మన రాష్ట్రంలో నెలకొల్పబోతున్నట్లు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ఈ 11 కేంద్ర విద్యా సంస్థలను కూడా ఇప్పటికే రాష్ట్రంలో అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో నెలకొల్పుతున్నట్లుగా ప్రకటించడం జరిగింది. నేను అనంతపురం, కడప, కర్నూలు ఈ మూడు జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాను. ఈ మూడు జిల్లాలకు ఒక్క విద్యా సంస్థను కూడా ప్రకటించలేదు. ఇది ఎటువంటి సంకేతాలను ఇస్తుంది? కాబట్టి ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించి అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రకటించాలి. అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రకటించే సమయంలో క్రింది అంశాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని నేను భావిస్తున్నాను. ఒకటి, వికేంద్రీకరణ జరిగే పద్ధతిలో అభివృద్ధి ఉండాలి. అదేవిధంగా, ప్రాంతాలమధ్య అసమానతలను తగ్గించే పద్ధతిలో ఉండాలి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఉపాధిని కల్పించే విధంగా ఉండాలి. మానవహక్కులను కాపాడే విధంగా ఉండాలి. ఆ ప్రాంతంలో ఉన్న అవకాశాలను కూడా దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి ఏ విధంగా చేయాలనేది ప్రభుత్వాలు ఆలోచించాలి. ఆ ప్రాంతంలో ఉన్న అవకాశాలంటే ఆ ప్రాంతం కోల్పోయిన అవకాశాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలి. కాబట్టి ఈ రకమైన సమగ్రమైన ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వచ్చి ఉంటే బాగుండేదని నేను భావిస్తున్నాను.

గవర్నర్‌గారి ప్రసంగంలోనే అనేక అంశాలను ప్రస్తావించడం జరిగింది. ఉదాహరణకు, విద్యాసంస్థలు, ఐ.టి.రంగ సంస్థలు, పారిశ్రామిక రంగ సంస్థలు, లాజిస్టిక్ హబ్స్ మొదలైనవన్నీ కూడా రాష్ట్రానికి ఇస్తామని చెప్పారు. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, మీరు ఏదైతే ప్రకటిస్తున్నారో వాటిని వికేంద్రీకరించండి. వాటిని అన్ని జిల్లాలకు సమానంగా ప్రకటించండి. ఆ విధంగా

చేయకపోయినట్లయితే ప్రజల్లో అనేక అనుమానాలకు దారితీస్తుంది కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రోత్ కారిడార్స్, హబ్స్ లేక ప్రత్యేక ప్రణాళికలు మొదలైనవన్నీ అన్ని జిల్లాలకు సరిసమానంగా అందేవిధంగా ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ఒక సమగ్రమైన ప్రణాళికను ప్రకటించవలసిన అవసరముందని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

భారతదేశంలోనే అత్యంత తక్కువ వర్షపాతం కలిగిన రెండవ ప్రాంతం అనంతపురం జిల్లా. ఈ జిల్లాలో వర్షాలు పడవు, భూగర్భజలాలు కూడా లేవు. ఈ విధంగానే రాయలసీమలోని ఇతర జిల్లాల్లో కూడా ఉంది. పెండింగ్ ప్రాజెక్టులపై శ్రద్ధ వహించి ఆ ప్రాజెక్టుల పరిస్థితి గురించి రెవ్యూ చేస్తామని ప్రభుత్వం గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. రాయలసీమకు సంబంధించిన 11 పెండింగ్ ప్రాజెక్టులున్నాయి. ఈ పెండింగ్ ప్రాజెక్టు పనులు తక్షణమే పూర్తయ్యే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా, రాయలసీమ ప్రాంతంలోని నాలుగు జిల్లాలకు సంబంధించిన హంద్రీనీవా ప్రాజెక్టుకు రూ. 1500 కోట్లు ప్రభుత్వం కేటాయిస్తే రాబోయే సంవత్సర కాలంలో ఫేజ్ –I మరియు ఫేజ్ – 2 పనులు కూడా పూర్తవుతాయి. కాబట్టి, హంద్రీనీవా ప్రాజెక్టు పనులను పూర్తిచేయడానికి తక్షణమే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. అదే విధంగా, గాలేరు నగరి ప్రాజెక్టు, అనంతపూర్‌లోనే ఒక parallel canal పనులను పూర్తిచేయాలని ఇంజనీర్లు చాలా సంవత్సరాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. వాటిని చేస్తామని రాజకీయపార్టీలు కూడా అనేక వాగ్దానాలు చేస్తూనే వచ్చాయి. తెలుగు గంగ ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు. హెచ్.ఎల్.సి. మరియు ఎల్.ఎల్.సి.కి సంబంధించిన సమస్యలున్నాయి. కాబట్టి, రాయలసీమ ప్రాంతంలో ఇరిగేషన్ అనేది ముఖ్యమైన అంశంగా ప్రభుత్వం గుర్తించి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడానికి అవసరమైన నిధులను సత్వరమే కేటాయించాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

అదేవిధంగా నదులకు సంబంధించిన బోర్డుల ప్రస్తావన కూడా గవర్నర్‌గారి ప్రసంగంలో ఉంది. కృష్ణాబోర్డు చాలా కీలకమైనది. కృష్ణానదికి సంబంధించి శ్రీశైలంలోనే ఆపరేషన్లన్నీ జరుగుతూ ఉంటాయి. కృష్ణాబోర్డును శ్రీశైలంలో పెట్టవలసిందిగా నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.3.10

అలాగే వ్యవసాయం గురించి చాలా అంశాలు చెప్పారు, కానీ వాస్తవంగా మన భారత దేశంలో మెట్ట ప్రాంత వ్యవసాయం గురించి ఆలోచించడం కీలమైనది. మెట్ట వ్యవసాయాన్ని ఏమి చేయాలి అనేది కీలకమైన సమస్యగా మన సమాజం ముందు, ప్రభుత్వాల ముందు ఉంది. గవర్నరు గారి ప్రసంగంలో మెట్ట ప్రాంత వ్యవసాయం గురించి ఒక్క మాటైనా ఉందా? ఎందుకుని లేదు సార్? ప్రసంగంలోకి వస్తూనే అంతా అయిపోతుందని కాదు, కానీ అందులో మా సమస్యల గురించి, మా జిల్లా గురించి ప్రస్తావన వస్తుందా లేదా అనేది ప్రజలు తప్పకుండా ఆలోచిస్తారు. కర్నూలులో ఒకప్పుడో రాజధాని ఉండింది అనే ఒక మాట తప్ప ఎందుకు కర్నూలు జిల్లా గురించి ప్రస్తావన లేదు? ఆ విధంగా లేకపోవడం వల్ల ప్రజల్లో సరైన సంకేతాలు రావు.

(శ్రీమతి పమిడి శమంతకమణి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మెట్ట ప్రాంత వ్యవసాయం చాలా కీలకమైనది కాబట్టి ప్రభుత్వం దానిపై దృష్టి సారించాలని కోరుతున్నాను. ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీల గురించి కూడా చెప్పారు, కానీ అందులో స్పష్టత లేదు. వైట్ పేపరు ప్రకటిస్తామని చెప్పిన ప్రభుత్వం, వెనుబడిన ప్రాంతాలగురించి వైట్ పేపరు ఎందుకు ప్రకటించకూడదని నేను అడుగుతున్నాను. పారిశ్రామికీకరణ గురించి కూడా సరిగా పట్టించుకోవడం లేదు. రాయలసీమ ప్రాంతంలో లభించే కొన్ని ఖనిజాలను గురించి ఆలోచిస్తే వాటిని ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని అనిపిస్తుంది. ఉదాహరణకి కడప జిల్లాలో బెరైటీస్ ఖనిజం లభిస్తుంది, బెరైటీస్‌ను అనేక రసాయన, పెట్రోకెమికల్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. ప్రపంచంలో లభిస్తున్న బెరైటీస్‌లో 30 శాతం, అదే విధంగా భారత దేశంలో లభిస్తున్న బెరైటీస్‌లో 98 శాతం ఒక్క కడప జిల్లాలో లభిస్తుంది. బెరైటీస్ ఆధారంగా సుమారు 25 రసాయన పరిశ్రమలు ఏర్పాటు చేయొచ్చు, అలాంటప్పుడు ఎందుకని ప్రభుత్వం బెరైటీస్ గురించి ఇలాంటి అవకాశాలను పరిశీలించడం లేదు? ఫుల్ల రిన్ అనే విలువైన లోహం కూడా కడప జిల్లాలోనే లభిస్తుంది, దాన్ని ప్రోత్సహించే విధంగా ఎందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని నేను అడుగుతున్నాను. అలాగే కర్నూలు జిల్లా ఒకప్పుడు రాజధాని మాత్రమే కాకుండా పారిశ్రామికంగా చాలా అభివృద్ధి చెందిన ప్రాంతం. కానీ ప్రస్తుతం పరిశ్రమలన్నీ అక్కడ నుండి తరళి వెళ్లాయి. అక్కడ ఉక్కు పరిశ్రమలు పెట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎందుకని ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించడం లేదని ప్రజలు కూడా అడుగుతున్నారు అధ్యక్షా.

వైద్యం గురించి తెలుగుదేశం ప్రభుత్వం తన ప్రణాళికలో కొన్ని అంశాలను చేస్తాని చెప్పింది. అవేమంటే, ఒకటి ప్రతి జిల్లాకు నిమ్స్ తరహాలో ఉండే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను నిర్మిస్తామని చెప్పింది. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ యొక్క అవసరం ప్రజలకు చాలా ఉంది, ఎందుకని గవర్నరు గారి ప్రసంగంలో వాటి ప్రస్తావన తీసుకురాలేదు? వాటిని ఏర్పాటు చేస్తారా, చేయరా అని నేను అడుగుతున్నాను. రెండవదిగా ప్రైమరీ హెల్త్ కేర్ గురించి, సెకండరీ హెల్త్ కేర్ గురించి శ్రద్ధ తీసుకుంటామన్నారు, కానీ అటువంటి ప్రస్తావన లేకపోగా ప్రభుత్వ వైద్యశాలల గురించిన ప్రస్తావనే గవర్నరు గారి ప్రసంగంలో లేదు. ఆరోగ్యశ్రీ, ఐయంఆర్, అంగన్ వాడీ మొదలైన విషయాల గురించి ప్రస్తావించారు కానీ, ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేస్తామని కానీ, ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను భర్తీ చేస్తామని కానీ, ఔషధాలు సంవృద్ధిగా ఉండేట్లు చూస్తాం, మౌలిక సదుపాయాలను పెంచుతాం, అక్కడ ఇంతవరకు ఉపయోగించని సి.టి స్కాన్, యంఆర్ ఐ మొదలైన సౌకర్యాలను కల్పిస్తామని, లేక పోతే బ్లడ్ బ్యాంకుల వంటి వాటిని ఏర్పాటు చేస్తామనే విషయమై ఒక్క ప్రస్తావన కూడా లేకపోవడం విచారకరం. నిజానికి మన రాష్ట్రానికి ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ మెడికల్ సైన్సెస్ లాంటి సంస్థలు రెండైనా రావలిసిన అవసరం ఉంది. అటువంటి వాటి విషయంలో కూడా ఏమి చేస్తారు అనే ప్రస్తావన లేకపోడం విచారకరం. అలాగే తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ప్రజలకు చేసిన వాగ్దానాలను ఇప్పుడే కాకపోయినా, మీరు ప్రకటించిన వంద రోజుల ప్రణాళికలో అయినా ఎలా నెరవేరుస్తారో చెప్పాల్సిన బాధ్యత ఒక ప్రభుత్వంగా మీపైన ఉంది. విద్య గురించి సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం గారు, శ్రీ కె.యస్. లక్ష్మణరావుగారు చెప్పారు.

( ఆ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు సభకు విచ్చేసి ప్రతి పక్ష సభ్యులందరితో కరచాలనం చేసి ఆత్మీయంగా పలకరించారు)

గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఉండగా కొన్ని అంశాలను ప్రస్తావన చేసే అవకాశం వచ్చినందు నేను చాలా సంతోషిస్తున్నాను. తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో ప్రతి జిల్లాకు నిమ్స్ తరహాలో ఉండే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను నిర్మిస్తామని చెప్పింది, ప్రైమరీ హెల్త్ గురించి, సెకండరీ హెల్త్ గురించి శ్రద్ధ తీసుకుంటామని చెప్పింది. మొత్తం వైద్య విధానాన్ని రెవ్యూ చేయడానికి ఒక సంస్థను ఏర్పాటు చేస్తామని చెప్పింది. సార్ నేను డాక్టరుని కాబట్టి వైద్యం గురించి కొన్ని అంశాలను ప్రస్తావిస్తున్నాను. ప్రభుత్వ వైద్యశాలలు నిధుల కొరతతో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. కనుక వాటిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను కూడా ప్రభుత్వ వైద్యశాలలకే అప్పగించాలి. అదే విధంగా డాక్టర్ పోస్టులను కూడా అన్ని వైద్యశాలలో ఒకే సమయంలో భర్తీ చేస్తే ఆ తరువాత వైద్యుల కొరత లేకుండా పోతుందని చెప్పారు, తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఈ అంశాలన్నిటినీ చెప్పింది కాబట్టి అవన్నీ కూడా గవర్నరు గారి ప్రసంగంలో చేర్చి ఉంటే బాగుండేదని నా అభిప్రాయం.

అలాగే విద్య గురించి అయితే, ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల్లో అమలులో ఉండే ఫీజల వల్ల విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఎన్ని ఇబ్బందులు అనుభవిస్తున్నారో మనం గమనిస్తున్నాం. ఈ విషయంలో మనకు చాలా అశాంతి కనిపిస్తుంది. కాబట్టి ప్రైవేటు పాఠశాలల్లో ఫీజల నియంత్రణ కోసం ఏదైనా యంత్రాగాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ప్రస్తుతం నెలకొంది.

మ. 3.20

అలాగే వికలాంగుల కోసం రు.1500 పింఛను అని చాలా మంచి స్కీము పెట్టారు. అయితే 80 శాతం వైకల్యమున్నవాళ్ళకి ఈ స్కీము వర్తిస్తుందనేసరికి చాలా సమస్యలు వస్తున్నాయి. నిజానికి వాళ్ళు వికలాంగులనే ధృవీకరణపత్రం తీసుకురావడంలోనే సమస్య ఉంటుంది. 80 శాతం ఉంటేనే ఇస్తామంటే వాళ్ళు చాలా నిరుత్సాహపడతారు. దీనిని కొంత మీరు పునః సమీక్ష చేయాల్సిందిగా కోరుతున్నాను. 50 శాతం కంటే ఎక్కువ వైకల్యమున్న వాళ్ళకి రు.1500 పింఛను ఇవ్వడమనేది సముచితంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. కనుక నిపుణులు దీనిపై కొంత పరిశీలించాల్సిన అవసరముందని కోరుతున్నాను.

అదే విధంగా మీరు యువజన విధానం ప్రకటిస్తామన్నారు. వంద రోజుల ప్రణాళికలోనే యువజన విధానాన్ని కూడా ప్రకటించాల్సిందిగా నేను కోరుతున్నాను. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. నిరుద్యోగ భృతికి సంబంధించి కూడా ఒక నిర్ధిష్టమైన కాల ప్రణాళికతో, ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాల్సిందిగా కోరుతున్నాను. విద్యావంతులై నలభై సంవత్సరాలు దాటిన నిరుద్యోగులకి ఉపాధి అయినా చూపించాలి, లేకపోతే నిరుద్యోగ భృతి ఇచ్చే బాధ్యతనైనా ప్రభుత్వం తీసుకోవాలి. కాబట్టి ఇటువంటి అంశాలతో నిరుద్యోగ భృతికి సంబంధించిన పాలసీని కూడా ప్రకటించాలని నేను కోరుతున్నాను. అదే విధంగా మీరు ఇంటికొక ఉద్యోగం ఇస్తామని చెప్పారు. నిజానికి ఈ విషయంలో నిరుద్యోగులు చాలా ఎదురుచూస్తున్నారు. ఈరోజు మీరు పదవీవిరమణ వయసును పెంచడం వల్ల నిరుద్యోగులలో ఎందుకిలా అవుతోందనే భావన ఒకటి ఉంది. కాబట్టి ఇప్పటికే ఉన్న ఉద్యోగాలు, రాబోయే అవకాశాలతో కలిపి మూడు నాలుగు లక్షల ఖాళీలు వచ్చే అవకాశముంది కనుక రాబోయే ఒకటి రెండు సంవత్సరాలలో వీటిని భర్తీ చేసే విధంగా ఒక కాలప్రణాళికతో కూడిన షెడ్యూల్‌ను ప్రకటించాలని కోరుతున్నాను.

అలాగే ఎస్.టి కమీషన్‌ను కూడా నియమిస్తామని చెప్పారు. ఎస్.సి కమీషన్‌కు సంబంధించి గతంలో మీరున్నప్పుడే పున్నయ్య కమీషన్‌ను వేశారు. కాబట్టి ఎస్.టి కమీషన్‌ను కూడా వేసి గిరిజనులకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను. అదే సందర్భంలో ఎస్.సి సబ్‌ప్లాన్ చట్టానికి, ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించిన మొరాలిటీస్‌ను ప్రకటించాల్సిందిగా నేను కోరుతున్నాను.

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు)

చివరిలో ఒకటి, రెండు అంశాలు చెప్పి నేను ముగిస్తాను. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో వారు చాలా ఆశగా మీవైపు చూస్తున్నారు. దశలవారీగా వారిని క్రమబద్ధీకరిస్తామని కొన్ని సందర్భాలలో మీరు కూడా చెప్పారు. కాబట్టి మీరు ఈ అంశంలో కూడా వారిపట్ల ఉదారంగా ఆలోచించి వారికి ఉద్యోగ భద్రత, భవిష్యత్తుమీద భద్రత కల్పించడం చేయాలని కోరుతున్నాను.

కృష్ణాబేసిన్‌లో మిగిలిన 45 టి.యం.సిల నీళ్ళలో కొంత నీటిని రాయలసీమ ప్రాంతాలకు కూడా కేటాయించాల్సిన అవసరముంది. అక్కడ ఏ విధమైన వర్షాభావ పరిస్థితులు, కరువు పరిస్థితులు, నీళ్ళు లేని పరిస్థితులు ఉన్నాయో మీకు తెలుసు. కాబట్టి పోలవరం నీళ్ళను రాయలసీమకు లేదా వెనుకబడిన ప్రాంతాలకు కూడా కేటాయించే పద్ధతిలో ఒక ప్రణాళికను ప్రకటించాల్సిందిగా నేను కోరుతున్నాను.

రాజధాని గురించి తీసుకుంటే, గతంలో కర్నూలు రాజధానిని, ఆ తరువాత హైదరాబాద్‌ను మనందరమూ కోల్పోయాము. అదేవిధంగా ఇప్పుడు ఏది ఉండాలనే చర్చ ఒకటి జరుగుతోంది. నిజమే అన్ని ప్రాంతాల వారు కూడా రాజధాని ఉండాలని కోరుకుంటారు తప్పులేదు. కానీ నేను చెప్పేది ఏమిటంటే ఈ రోజు మినీ రాజధాని అనే కాన్సెప్ట్ కూడా ఒకటి ముందుకొస్తోంది. ఒకే ప్రాంతంలో రాజధాని అని కాకుండా, ఒక్కో జిల్లాను ఒక్కో అంశానికి కేంద్రంగా మినీ రాజధానులుగా చేయడానికి గల అవకాశాలను పరిశీలించాల్సి ఉంది. అలాగే మీరు అనేక హబ్స్, గ్రోత్ కారిడార్స్, ఇతరత్రా అంశాలను ప్రకటించారు కాబట్టి ఈ మినీ రాజధానులను ఏ విధంగా అభివృద్ధి చేయాలనేది ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. ప్రోగ్రెసివ్ డెమొక్రటివ్ ఫ్రంట్‌లో మేము ఇండిపెండెంట్ సభ్యులుగా ఉంటున్నాము. మేము అకడమిక్ రంగం నుండి, మేధావి వర్గం నుండి వచ్చిన సభ్యులము. కనుక రాజధానికి సంబంధించి ఒక అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి రాజధానిని ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయాలపై చర్చ జరిగితే బాగుంటుందని ఆలోచించాల్సిందిగా నేను కోరుతున్నాను. అదేవిధంగా అసెంబ్లీలో కానీ, కౌన్సిల్‌లో కానీ రాజధానికి సంబంధించిన అంశాలపై సరైన సమయంలో, సరైన పద్ధతులలో చర్చ చేయడానికి కూడా మీరు చొరవ చూపాలని కోరుతున్నాను.

అన్ని అంశాలు గవర్నర్‌గారి ప్రసంగంలో రెఫ్లెక్ట్ అయి ఉండాలని నేను కోరుతున్నాను. భవిష్యత్తు మన ఆంధ్రప్రదేశ్‌దే. భవిష్యత్తులో ఒక వికేంద్రీకరణతో కూడి, అసమానతలు తక్కువగా ఉండి, పర్యావరణ ప్రయోజనాలు నెరవేర్చి, ఉపాధిని కల్పించి, మానవ హక్కులను కాపాడి, అనేక విధాలుగా అభివృద్ధి చెందే విధంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుదామని చెప్తూ, ముఖ్యమంత్రిగారికి, వారి మంత్రివర్గ సభ్యులకు మరొక్కసారి శుభాకాంక్షలు తెలియచేస్తూ విరమిస్తున్నాను సార్. థ్యాంక్యూ.

## 4. ప్రభుత్వ బిల్లు

## GOVERNMENT BILL

**L.A. BILL NO.3 OF 2014.**

**THE ANDHRA PRADESH PUBLIC EMPLOYMENT (REGULATION OF AGE OF (SUPERANNUATION) (AMENDMENT) BILL, 2014.**

MR. CHAIRMAN: Now, I request Sri Nara Chandrababu Naidu, to move the Bill.

SRI NARA CHANDRABABU NAIDU: Chairman Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2014".

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2014.

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

Now, salient features on the Bill.

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, ఈ బిల్లు గురించి ఎక్కువగా మాట్లాడే విషయాలేమీ లేవు. ఆయుః పరిమాణం పెరిగింది కాబట్టి పదవీవిరమణ వయసును 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచితే ఆ ఉద్యోగులకుండే విలువైన అనుభవాన్ని వాడుకునే అవకాశాన్ని పోగొట్టుకోకుండా చేయడం మంచిదే. I appreciate and congratulate the Government. Sir, I fully support this Bill.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, ఈ బిల్లును మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. దీనిలో రెండు, మూడు అంశాలను మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. యూనిఫాం సర్వీసెస్‌లో ఉన్నటువంటి వాళ్ళ ఫిజికల్ ఫిట్‌నెస్ గురించి, గ్రౌండ్‌లెవల్‌లో వారియొక్క సర్వీస్ రెగ్యులైజేషన్‌కి సంబంధించిన అంశాలమీద, 58 నుండి 60 సంవత్సరాలకు పదవీవిరమణ వయసు పెంచడం గురించి కొంత చర్చ జరుగుతున్నది. బహుశా ప్రభుత్వం వారు కూడా ఆలోచించి చేయాల్సిన అవసరమున్నది చెప్పి వారి దృష్టికి తీసుకువస్తున్నాను. 58 సంవత్సరాలకు పదవీవిరమణ చేసినందువల్ల పదోన్నతులకు సంబంధించి కింది కేడర్‌వారు అసంతృప్తికి గురికాకుండా తగిన జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకోవాల్సినటువంటి అవసరమున్నదని మనవి చేస్తున్నాను. అలాగే రాబోయే రెండు సంవత్సరాలలో పదవీవిరమణ చేసేవాళ్ళు ఎవరూ ఉండరు కాబట్టి నిరుద్యోగులయొక్క ఉపాధి అవకాశాలకు నష్టం జరుగుతుందనే భావనను దూరం చేయడానికి అవసరమైన తక్షణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలని సూచనలు చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

03.30 pm

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, రెండే అంశాలు చెబుతాను. ఒకటేమంటే ఆంధ్రా కేడర్‌కి సంబంధించిన ఉద్యోగులు, తెలంగాణాలో పని చేయాల్సిన పరిస్థితుల్లో ఆ కాలంలోనే వాళ్లు రిటైర్‌మెంట్ అయ్యే పరిస్థితులు వస్తే, వాళ్లకు కూడా ఈ అవకాశం ఉండేటట్లుగా జాగ్రత్తలు తీసుకోవాలనేది మొదటి ప్రతిపాదన. దాన్ని ఎలా చేస్తారన్నది కూడా చెప్పాలి.

రెండవదేమంటే, ఇది కూడా బిల్లుకు సంబంధించిన అంశమే. విశ్వ విద్యాలయాల్లో పని చేస్తున్న అధ్యాపకులకి ప్రస్తుతం పదవీ విరమణ వయస్సు 60 గా ఉంది. దాన్ని 62 ఏళ్లుగా చేస్తూ, భారతదేశంలోని చాలా విశ్వవిద్యాలయాలు అమలు చేశాయి. గతంలో కూడా దాని మీద చర్చలు జరిగాయి. చాలా కాలం నుండి అది వాయిదా పడుతూ వస్తోంది. కాబట్టి, మరొక సందర్భంలోనైనా దాన్ని కూడా మీరు గుర్తుంచుకోవాలని కోరుతూ, ఈ బిల్లును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు: అధ్యక్షా, ఈ బిల్లుని మేం ఆహ్వానిస్తున్నాం. అదే సందర్భంలో మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి రెండు సూచనలు చేయదల్చుకున్నాను. ఈ బిల్లులో 'ప్రభుత్వ ఉద్యోగి' అన్న పదం వాడారు. దీన్లో ప్రభుత్వం నుండి గ్రాంట్-ఇన్-ఎయిడ్ పొందే పాఠశాలలు, కాలేజీల్లోని ఉద్యోగులు, అలాగే విశ్వ విద్యాలయాల్లో పని చేసే నాన్ టీచింగ్ స్టాఫ్, సెమీ గవర్నమెంట్‌గా అనిపించే సంస్థలేవైతే ఉన్నాయో, వాటన్నింటికీ కూడా ఈ బిల్లులో పేర్కొన్న విధంగా వయోపరిమితి నిబంధన ఉంటుందని భావిస్తున్నాను. ఆవిధంగా ఉండాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

రెండవ అంశమేమిటంటే – ప్రభుత్వోద్యోగుల వయోపరిమితి పెంపు వల్ల నిరుద్యోగులు ఆందోళన చెందకుండా చూడాలి. నిన్న అసెంబ్లీలో ముఖ్యమంత్రి గారి ప్రసంగ పాఠాన్ని చూశాను. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా నా విజ్ఞప్తి ఏమిటంటే – ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ని పూర్తిగా సంస్కరించి, యూపీఎస్సీకి ఏవిధంగానైతే క్యాలెండర్ ఉంటుందో, అదే తరహాలో ఏపీపీఎస్సీకి కూడా ఒక క్యాలెండర్‌ని రూపొందించి, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

డా. బచల పుల్లయ్య : అధ్యక్షా, ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు ఎన్నికల మ్యానిఫెస్టోలో 58 నుండి 60 సంవత్సరాలు చేస్తామని చెప్పారు. అందుకు చాలా సంతోషం. మేం ఇంతకుముందు ముఖ్యమంత్రి గారిని కలిసినప్పుడు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. అయితే, ఇంత త్వరగా అమలు చేస్తారని, ఉద్యోగులు గానీ, ఉపాధ్యాయులు గానీ ఊహించనేలేదు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల తరఫున ముఖ్యమంత్రి గారికి, మంత్రివర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ బిల్లుకు పూర్తి మద్దతునిస్తున్నాను.

అదేవిధంగా మరొక చిన్న అంశమేమిటంటే – ఇక్కడ యూజీసీ వేతన స్కేళ్లు అందుకుంటున్న విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న ప్రొఫెసర్లు అనేకమంది ఉన్నారు. యూజీసీ నార్మ్స్ ప్రకారం, వాళ్లకి 60 ఏళ్ల పదవీ విరమణ వయో పరిమితి ఇప్పటికే ఉంది. కాబట్టి, 60 నుండి

65 ఏళ్లకు పెంచాలని ప్రత్యేకంగా గైడ్‌లైన్స్ కూడా ఇవ్వడం జరిగింది. అది కూడా ఒక్కసారి పరిశీలించమని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డిః అధ్యక్షా, ఈ 60 సంవత్సరాల వయోపరిమితి పెంపును గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అంగీకరించడం చాలా సంతోషం. ఇదే సందర్భంలో పోస్టులు శాంక్షన్ అయ్యి కూడా, గత పది సంవత్సరాలుగా లక్షలాది పోస్టులు భర్తీ కాకపోవడం వల్ల, నిరుద్యోగులందరూ చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వస్తే, తమకు జాబులొస్తాయని చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. కాబట్టి, వెంటనే వాటన్నింటినీ భర్తీ చేయడానికి తగు నోటిఫికేషన్‌లు జారీ చేసేలా చూడాలని సభాముఖంగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః అధ్యక్షా, మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ఐదవ అంశ క్రింద ప్రమాణ స్వీకారం నాడే, ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 నుండి 60 సంవత్సరాలకు పెంచే కార్యక్రమాన్ని చేపట్టి, అదే కమిట్‌మెంట్‌తో దానికి సంబంధించిన బిల్లును సభలో ప్రవేశపెట్టి మనందరి చేతా ఆమోదింపచేసి, ఈ జూన్ నెలాఖరు నాటికి రిటైరౌతున్న ఉద్యోగులకు రెండేళ్ల పాటు అదనంగా ఈ స్ట్రైకులు, ఉద్యమాల వల్ల ప్రమోషన్లలో నష్టపోకుండా కాపాడినందుకు ప్రభుత్వానికి, హృదయపూర్వకంగా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సందర్భంగా ఒకే ఒక్క సూచన చేయదల్చుకున్నాను. జనరల్‌గా టీచర్లకు సంబంధించి సర్వీసు రూల్స్ అంటూ లేవు. గవర్నమెంట్ టీచర్ అని, జిల్లా పరిషత్ టీచర్ అని, మున్సిపల్ టీచర్ అని, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్ అని రకరకాల కేడర్స్‌లో మేమున్నాము. అందువల్ల, ప్రభుత్వ ఉద్యోగి అన్న డెఫినేషన్‌లో మమ్మల్నందర్నీ చేర్చినట్లయితే ఈ బిల్లు మాకందరికీ వర్తిస్తుంది. అలాకాకుండా, ఒక్క గవర్నమెంట్ సెక్టార్‌లో ఉన్న వాళ్లకే ఇది వర్తిస్తే, మిగతా వాళ్లంతా రేప్పొద్దున ఇబ్బందిపడే పరిస్థితులున్నాయి. కాబట్టి, దాన్ని జ్ఞప్తిలో ఉంచుకుని అందరికీ ఉపయోగపడేటట్లుగా దీన్ని అమలు చేయాల్సిందిగా కోరుకుంటూ, ఈ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజుః అధ్యక్షా, ఈ రోజు ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్లులో ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 నుండి 60 ఏళ్లకు పెంచడం చాలా అభినందనీయం, హర్షనీయం కూడా. అదేవిధంగా నిరుద్యోగ యువత కూడా కొత్త ప్రభుత్వంలో ఉద్యోగావకాశాలు వస్తాయని ఆశలు పెట్టుకుని ఉన్నారు. మరి వారి ఆశలు అడి ఆశలు చేయకుండా, వారిక్కూడా సరైన రీతిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ కూడా ప్రభుత్వ స్థాయిలో భర్తీ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

మరీ ముఖ్యంగా విశ్వ విద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకులు చాలాకాలం నుండి వాళ్ల పదవీ విరమణ వయస్సును 60 నుండి 65 కి పెంచాలని అనేక సందర్భాలుగా రిప్రజెంట్ చేసిన పరిస్థితుల్లో, వారికున్నటువంటి అపారమైన జ్ఞాన సంపదను ఉపయోగించుకోవాల్సిన ఆవశ్యకత విశ్వ విద్యాలయాల్లో ఉన్నదనే భావనతో, వారి వయో పరిమితిని కూడా 60 నుండి 65 కు

పెంచుతారని మీ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావుః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఇతర మంత్రివర్యులకి, సభ్యులకు, ప్రెస్ మీడియా మిత్రులందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. ముఖ్యంగా ఉద్యోగుల వయోపరిమితిని 60 సంవత్సరాలకు పెంచినందుకు ముఖ్యమంత్రి గారికి, తెలుగుదేశం ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఇందులో పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయీస్ కూడా ఉన్నారు. వాళ్లకు వయోపరిమితి పెంపు వర్తిస్తుందో లేదోనని వాళ్లు ఆందోళన చెందుతున్నారు. మేము అందులోకి వస్తామా, రామా అనేటటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి, తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఎయిడెడ్, పబ్లిక్ సెక్టార్, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులందరూ ఈ బిల్లు పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని కోరుకుంటూ, మరొక అంశాన్ని ఇక్కడ ప్రస్తావించదలుచుకున్నాను.

గత సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఖాళీలు గానీ, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 పోస్టులు, విఆర్ఓ, విఏఓలు గానీ మొత్తం 63,518 పోస్టులు, 2013 మే నాటికి ఆర్థిక శాఖ వారి అనుమతి పొంది ఉన్నాయి. వాటిలో 6,000 విఆర్ఓ, విఏఓల ఖాళీలు నింపడం జరిగింది. ఈ సంవత్సరంలో చూసినట్లయితే, కనీసం లక్షకు పైగా ఖాళీలు ఉండే అవకాశం ఉంది. ఖచ్చితంగా ఉపాధ్యాయుల నియామకాలు, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 నియమకాలు, ఇతర ఖాళీలన్నింటినీ తక్షణమే నింపేందుకు గాను, గౌరవ ముఖ్యమంత్రి గారు, తెలుగుదేశం ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే నోటిఫికేషన్లు ఇవ్వడం ద్వారా, నిరుద్యోగ యువత ఆశల్ని చిగురింపచేయాలని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.CHAIRMAN: Now, reply by the Hon'ble Chief Minister to the discussion.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని సూచనలు చేశారు. అందరూ కూడా ఈ బిల్లుని ఏకగ్రీవంగా సపోర్టు చేస్తూ, కొన్ని సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ బిల్లు వల్ల గవర్నమెంట్‌కు అనుభవజ్ఞులైన అధికారుల సేవలు ఉపయోగపడతాయి. అది మాత్రమే కాకుండా, ప్రపంచం మొత్తం మీద లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీ బాగా పెరిగింది. ఈ నేపథ్యంలో మనం కూడా ప్రభుత్వోద్యోగుల సర్వీసుల్ని ఉపయోగించుకోవాలని భావించాము. కొన్ని దేశాలైతే, 65 నుండి 70 ఏళ్లకు కూడా పెంచారు. దాని వల్ల కూడా వాళ్లకు ఎకానమీ అనేదే కాకుండా, అందరికీ పని కల్పించడమే కాకుండా, వాళ్ల సర్వీసుల్ని ఉపయోగించుకోవడం జరుగుతోంది.

ఈ సందర్భంగా ఇక్కడ సభ్యులిచ్చిన సూచనలు కూడా కొన్ని ఉన్నాయి. ఒకటేమంటే, అందరూ ఈ బిల్లును స్వాగతిస్తూనే నిరుద్యోగులు ఎవరైతే ఉన్నారో, వాళ్లకి కూడా ఉద్యోగాలివ్వాలి. అన్నారు. ఒకటి గవర్నమెంట్, రెండవది ప్రైవేట్ రంగం. గవర్నమెంట్లోనే అందరికీ ఉద్యోగాలు రావు. ఎంత డెవలప్‌మెంట్ మనం ఇంప్రూవ్ చేస్తే అంత మంచిది. అది ప్రైవేట్ సెక్టార్‌లో గాని, ఇండస్ట్రియల్ సెక్టార్‌లో గానీ, అగ్రికల్చర్ లేదా ఆగ్రో ప్రాసెసింగ్‌లో గానీ ఇవన్నీ ఉన్నాయి. అందులో కూడా గవర్నమెంట్ ఎన్ని వీలైతే అన్ని పరిశ్రమలను తెస్తోంది. ప్రైవేట్‌లో కూడా పెద్ద ఎత్తున ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేయాలని ప్రయత్నం చేస్తోంది.

అదే మాదిరిగా, నిరుద్యోగులకు సంబంధించి ఉద్యోగం వచ్చే వరకు వెయ్యి రూపాయల నుండి రెండు వేల రూపాయల వరకు చదువును బట్టి, గ్రేడింగ్‌ని బట్టి నిరుద్యోగ భృతి ఇవ్వాలని నిర్ణయించాము. త్వరలోనే ఒక యాక్షన్ ప్లాన్ తీసుకుంటాము. ఈ రోజు మీరందరూ గమనిస్తే, రాష్ట్ర విభజన జరిగిపోయి నెలయ్యింది. ఇంకా మేం కూడా కుదుటపడలేదు. ఒకపక్క ప్రమాణ స్వీకారమౌతూనే, ఇంకా ఆలిండియా కేడర్ ఆఫీసర్లకు సంబంధించి కూడా పూర్తి స్థాయిలో ఎలొకేషన్ జరగలేదు. అది జరగనంత వరకు అనిశ్చిత పరిస్థితి ఉంటుంది. రెండవది, రాష్ట్రంలో సెక్రటేరియట్, డైరెక్టరేట్‌లలో పనిచేసే ఉద్యోగులకు సంబంధించి ప్రొవిజనల్ ఎలాట్‌మెంట్ ఇచ్చారు. ఫైనల్ ఎలాట్‌మెంట్ ఇస్తేనే తప్ప అడ్మినిస్ట్రేషన్ ఒక పద్ధతి ప్రకారం ముందుకు పోయే పరిస్థితి లేదు. అవి కూడా వర్కవుట్ చేస్తున్నాము. అక్కడ నుండి కొన్ని నిర్ణయాలు కూడా చేస్తూ, మనం ముందుకు పోయే సందర్భంలో ఫస్ట్ టైం మొన్న ఐదు సంతకాలు పెట్టినప్పుడు, ఉద్యోగస్తులు ఎవరైతే వున్నారో, వారు కూడా ప్రభుత్వంలో భాగస్వాములు కావాలి, వీరిని కూడా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలని ఈ రిటైర్‌మెంట్ ఏజ్‌ని మనం పెంచాము. దాన్ని మీరందరూ కూడా స్వాగతించారు. కాబట్టి, నిరుద్యోగ యువతకి సంబంధించి ఏమేం చేయాలో, అవి చేస్తామని హామీనిస్తున్నాను. అదేమాదిరిగా ఎయిడెడ్ స్కూల్సు, పబ్లిక్ సెక్టార్ ఇవన్నీ కూడా ఏవిధంగా చేస్తున్నారని కొంతమంది అడిగారు.

3.40pm

అన్ని ఇందులో వస్తాయి. ప్రభుత్వ, పబ్లిక్ సెక్టార్‌లో సెపరేట్ 'లా' వస్తుంది. తెలంగాణా ఉద్యోగులకు కూడా ప్రత్యేకంగా ఈ బిల్లులో పెట్టాము. ఆంధ్రాప్రాంతంలో పనిచేసిన వాళ్లకు కూడా ఇది వర్తిస్తుంది. తెలంగాణా రాష్ట్రంలో 60ఏళ్లవరకూ వయోపరిమితి పెట్టకపోతే ఆంధ్రాప్రాంతంలో పనిచేసేవాళ్లకు ఇది వర్తింపచేస్తాము. సర్వీసు కూడా డిస్‌కనెక్ట్ కాకుండా రెండేళ్లు కంటిన్యూటీ ఇస్తామని తెలియచేస్తున్నాను. మరోపక్క ఎయిడెడ్ టీచర్లకు కూడా మేము కన్సిడర్ చేస్తామని చెబుతున్నాను. యూనివర్శిటీల విషయమై కూడా కొంతమంది అడిగారు. ఇక్కడ ఉపాధ్యాయ ఎమ్.ఎల్.సిలు ఈ సభలో ఎక్కువమంది ఉన్నారు. కాబట్టి, వారినుండి పెద్దఎత్తున రిప్రెజెంటేషన్లు వస్తున్నాయి. కాబట్టి, వాటిని కూడా ఎంతవరకూ చేయాలో పరిశీలించి చేస్తాము. యువతను కూడా బ్యాలెన్స్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. ఉద్యోగులు సమైక్యాంధ్రాకోసం దాదాపు 200రోజులు ఆందోళనలు చేశారు. కొంతమందిపై కేసులు కూడా ఉన్నాయి. ఆందోళన చేసిన సమయాన్ని లీవు కింద పరిగణించి, వారిపై ఉన్న కేసులను మాఫీ చేసి, వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇస్తున్నాను. ఇవే కాకుండా ఉద్యోగుల డిమాండ్స్ మరి కొన్ని ఉన్నాయి. కంటిన్‌జెన్సీ, కాజువల్ ఉద్యోగులు ఉన్నారు. అందరినీ ఒకేసారి చేయలేము గానీ, దశలవారీగా వారిని ఏ విధంగా పర్మినెంట్ చేయాలో పరిశీలిస్తాము.

(సభ్యుల హర్షధ్వానాలు)

ఉద్యోగస్తులకు మళ్లీ ఇళ్లు ఇవ్వడం గానీ, హె ల్త్ ఇన్సూరెన్స్ వెంటనే తీసుకురావడం వంటివి పెండింగ్‌లో ఉన్నాయి వాటిని పునరుద్ధరిస్తామని తెలియచేస్తున్నాను. ఎప్పటికప్పుడు ప్రతిపక్షాల సలహాలను, సూచనలను కూడా తీసుకుంటాము. ఈ ప్రభుత్వం ఉద్యోగస్తులతో ఫ్రెండ్లీగా ఉంటుందని, వారి సమస్యలను పరిష్కారం చేస్తుందని అందరం కలిసి ప్రజా సమస్యలను

పరిష్కరించుకుని ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాను. ఈరోజు మనకు చాలా ఇబ్బందులు ఉన్నాయి. కొత్తరాష్ట్రం, ఆర్థిక సంక్షోభం, మరోపక్క రాజధాని ఎక్కడో తెలియదు. ఈ కౌన్సిల్ హాల్ చాలాబాగుంది. ఏ.సి. బాగా పనిచేస్తోంది. సీటింగ్ ఎరేంజ్‌మెంట్ బాగుంది. అక్కడ మాకు కేటాయించిన శాసనసభలో ఏ.సి. పనిచేయడం లేదు, సీట్లు బాగాలేవు. శాసనసభతో పోలిస్తే శాసనపరిషత్తులో నాకు కేటాయించిన రూము చాలా బాగుంది. ఇక్కడ చర్చలు కూడా బాగా జరుగుతాయి. ఇది పెద్దల సభ కాబట్టి పెద్దలు హుందాగా ఉంటాయి. మీరు కూల్‌గా ఉన్నారు, చర్చలు కూల్‌గా జరుగుతాయి. అందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. వీలైనంత ఎక్కువ సమయం ఇక్కడకు రావడానికే ప్రయత్నిస్తాను గానీ, ప్రస్తుతం కొన్ని ఇబ్బందులు ఉన్నాయి, ప్రతి నిముషం మనకు చాలా ముఖ్యమైనది. త్వరగా పనిచేస్తే తప్ప కేంద్రం నుండి కొన్ని పాలసీలను మనం తెచ్చుకోవడానికి వీలవదు. ఏదేమైనా మీరు చూపించిన చొరవకు, అభిమానానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. నేను ప్రతిపాదించిన అంశంపై గౌరవ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదిస్తారని కోరుతున్నాను.

**L.A.BILL NO.3 OF 2014**

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2014" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 and 3, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 and 3, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. “

(PAUSE)

The motion was carried and the Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI NARA CHANDRABABU NAIDU (HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I request that:

"That the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2014" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2014" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

Now, I request the Hon'ble Chief Minister to move the Government Resolutions.

## 5. ప్రభుత్వ తీర్మానాలు

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, కేంద్ర జలసంఘం, కేంద్రప్రభుత్వం ఇదివరకే ఆమోదించిన డిజైన్ ప్రకారం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా నిర్మించి, పూర్తిచేసేలా చూడాలని మరియు ఖమ్మం జిల్లాలోని ముంపు మండలాలన్నింటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ చేయడానికి ఒక చట్టం కూడా చేయాలని కేంద్రప్రభుత్వానికి కోరుతూ తీర్మానం చేయాలని ప్రతిపాదిస్తున్నాను. 2014, జూన్, 24వ తేదీన తీర్మానాన్ని ప్రవేశపెట్టడమవుతుంది. అధ్యక్షా,

### తీర్మానం

"ఈ రోజు ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య అంతర్‌రాష్ట్ర ఒప్పందాలలోని నిబంధనల ప్రకారం, అంతేగాకుండా, 1980 GWDT Award నిబంధనల ప్రకారం పోలవరం ప్రాజెక్టును నిర్మించాలని ప్రతిపాదితమయింది. ఆయకట్టు నిర్వహణ, 80 టిఎంసిల గోదావరి నీటిని కృష్ణానదికి మళ్ళించడం, విశాఖపట్టణం, దాని చుట్టుప్రక్కల పరిశ్రమలు, పారిశ్రామిక అవసరాల కోసం 23.44 టిఎంసిల నీటిని సరఫరా చేయడం, సుమారు 960 ఎండబ్ల్యు హైడ్రో ఎలక్ట్రికల్ విద్యుదుత్పత్తి కోసం 150 అడుగుల వద్ద పూర్తి రిజర్వాయర్ మట్టాన్ని నిర్వహించడం అత్యంతవసరం. అంతేగాక సహ నదీపరీవాహక రాష్ట్రాల మధ్య క్షుణ్ణమైన చర్చల తరువాత ప్రతిపాదిత ఎఫ్‌ఆర్‌ఎల్‌లో నిర్ధారించడమైంది. అన్ని చట్టబద్ధ సంస్థలు ప్రాజెక్టును పరిశీలించిన తరువాతే దానిని ఆమోదించడమైనది. ప్రాజెక్టు కారణంగా ముంపు అంశాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ అధ్యయనం చేసింది. డిజైన్ మార్చినప్పటికీ కూడా ముంపు ప్రాంతాలలో గణనీయమైన తగ్గింపునకు వీలులేదని, పైగా ప్రాజెక్టు ప్రయోజనాలు విపరీతంగా తగ్గిపోతాయని అభిప్రాయపడింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లోని కొన్ని గ్రామాలైన కూనవరం, వర రామచంద్రాపురం, చింతూరు, భద్రాచలం మండలాలు, పాల్వంచ రెవెన్యూ డివిజన్‌లో వేలేరుపాడు, కుక్కునూరు, బూర్గంపాడు మండలాలు ముంపుకు గురవుతున్నాయి. రీ-సెటిల్‌మెంట్, పునరావాస పథకాన్ని అమలుచేసే క్రమంలో ప్రాజెక్టు ముంపుకు గురయిన మండలాలన్నింటినీ, ప్రాజెక్టును అమలుపరుస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేర్చడం తప్పనిసరి. ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలన్నింటికీ వాస్తవ స్ఫూర్తి, మానవీయ కోణంలో ఆర్ అండ్ ఆర్ పథకం ద్వారా సహాయక చర్యలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉద్దేశిస్తున్నది. వాస్తవంగా ఆంధ్ర రాష్ట్రంలో భాగమైనటువంటి భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లోగల 571 రెవెన్యూ గ్రామాలకు గాను, 280 రెవెన్యూ గ్రామాలను మాత్రమే, 2014, మే 29వ తేదీన ఒక ఆర్డినెన్సు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేయడమైనది. మునుపటి ఆంధ్రాలోని ఈ 291 రెవెన్యూ గ్రామాలను తెలంగాణాకు వదిలివేయడమైనది. అంతేగాకుండా, ఆంధ్ర రాష్ట్రంలో భాగంగా ఉన్నటువంటి నల్గొండ జిల్లాలోని మునగాల, నడిగూడ మరియు కోదాడ మండలాలకు చెందిన మునగాల పరగణాలో గల 23 గ్రామాలను తెలంగాణా రాష్ట్రంలో చేర్చడమైనదని తెలియజేయడమైనది.

అందువలన ఇదివరకే ఆమోదించిన డిజైన్లకు అనుగుణంగా పోలవరం ప్రాజెక్టును ఒక జాతీయ ప్రాజెక్టుగా మూడు సంవత్సరాలలో నిర్మించేలా కేంద్ర ప్రభుత్వం చూడాలని, అంతేగాక సత్వరమే పార్లమెంటులో పోలవరం ప్రాజెక్టు క్రింద ముంపు మండలాలన్నింటిని ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేస్తూ ఒక చట్టాన్ని చేయాలని ఈ సభ తీర్మానిస్తున్నది."

3.50 PM

ఇప్పుడు చెప్పబోయే విషయంపై ఇప్పటికే సభ్యులందరికీ స్పష్టత ఉండి ఉంటుంది. ఎన్నికలకంటే ముందుగానే యు.పి.ఏ. ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్‌ని తయారు చేసి క్యాబినెట్‌లో ఆమోదించడం, ఆమోదించిన తరువాత దానిని గౌరవ భారత రాష్ట్రపతికి పంపడం, భారత రాష్ట్రపతి గారికి పంపిన సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ రావడం, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన సందర్భంలో వారు చేయడం బాగుండదనే ఉద్దేశ్యంతో రాష్ట్రపతి గారు ఆ ఆర్డినెన్స్‌ను తిరిగి పంపించడం జరిగింది. కొత్త ప్రభుత్వం వస్తూనే శ్రీ మోడీ గారు మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఈ సమస్యను ఏవిధంగా పరిష్కరించాలనేది ఆలోచించి, ఇది చాలా ముఖ్యమైన అంశమని, రాబోయే రోజుల్లో పార్లమెంట్ సమావేశాలున్నాయని మంత్రివర్యులు కూడా రాష్ట్రపతి గారిని కలవడం జరిగింది. ఎన్నికల ముందు రాష్ట్ర విభజన విషయంలో దీనిపై హామీ ఇచ్చారు. దీనిని కూడా ఎటువంటి లిటిగేషన్ లేకుండా ఫుల్‌ఫిల్ చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రపతి గారు చెప్పిన తరువాత ఒక ఆర్డినెన్స్‌ను రాష్ట్రపతి గారికి పంపించడం జరిగింది. ఆ ఆర్డినెన్స్‌ను కూడా యాక్సెప్ట్ చేశారు. అయితే దీనిని చట్టంగా చేయాలి. ఇటీవల కాలంలో మనం చూస్తున్నాం, దీనిని కూడా కాంట్రవర్సీ చేస్తున్నారు. దీనిని కాంట్రవర్సీ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, వాస్తవంగా ఆలోచిస్తే సుమారు 291 గ్రామాలు ఈరోజు తెలంగాణాలో ఉన్నాయి. ఇవి కాకుండా మరో 23 గ్రామాలు తెలంగాణాలోని నల్గొండ జిల్లాలో ఉన్నాయి. దానికి అదనంగా అక్కడ ముంపుకు గురయ్యే కొన్ని గ్రామాలు మాత్రం పోలవరం ప్రాజెక్టు క్రింద వస్తున్నాయి. కాబట్టి ఇటీవల కాలంలో తెలంగాణ ప్రభుత్వం వారు కూడా దీనిని ఒక సమస్యగా చేస్తున్నారు. నేను వారిని కూడా కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం వారు కూడా ముందుకు వస్తున్నారు. అక్కడ ఉండే గిరిజనులకు కూడా పూర్తిగా పునరావాస ప్యాకేజిని ఇచ్చి వారిని కూడా ఆదుకునే పరిస్థితి ఉంది. రిహాబిలిటేషన్ ప్యాకేజి లిబరల్‌గా ఉంటుంది. దానికోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుంది. అక్కడున్న గిరిజనులంతా కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తారు కాబట్టి గిరిజనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అన్ని విధాల పునరావాస ప్యాకేజి కల్పించాల్సిన అవసరం ఉంది. అందుకనే నేను ఒక మాట చెప్పాను. ఈరోజు క్రొత్తగా మనం అడిగేది కాదు. ఈప్రాంతమంతా తెలంగాణ క్రిందకు వచ్చినప్పుడు దీనిని మేము ఎప్పుడూ సమస్య చేయలేదు. కానీ ఈరోజు ఆ ప్రాజెక్టు సజావుగా జరగాలంటె ముంపుకు గురయ్యే గ్రామాలు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో ఉంటే తప్పా, ఈ ప్రాజెక్టు పూర్తి కాదు. రెండోది, అక్కడుండే గిరిజనులకు కూడా కొంత పునరావాసం కావాలంటే వాళ్లకు కూడా అక్కడ భూమి ఉండాలి, అక్కడ వారికి పునరావాసం కల్పించవలసిన అవసరం ఉంది. ఇప్పటికీ కూడా చాలా గ్రామాలు తెలంగాణ ప్రాంతంలోనే ఉన్నాయి. కాబట్టి దీనిని ఒక సమస్యగా చేయవద్దని నేను తెలంగాణ ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. విభజన జరిగిపోయింది, మనమంతా సోదరులం, తెలుగు మాట్లాడేవారం, మన అనుబంధం తెలుగు, ఒక రాష్ట్రంలోనే మనమంతా ఉన్నాము. కానీ, విభజన జరిగిన తరువాత దీనిని లాభ-నష్టాలు కూడా బేరీజు వేసుకోవడం సరైంది కాదు. అయితే విద్వేషాలు రెచ్చగొట్టుకోకుండా ఇంకా మనం ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ఉండవలసిన అవసరం ఉంది. దానికి తెలంగాణ ప్రభుత్వం కూడా సహకరించాలి. కేంద్రం ఇచ్చిన హామీ ప్రకారం ఈ ప్రాజెక్టును మూడు సంవత్సరాల్లో ఒక జాతీయ ప్రాజెక్టుగా పూర్తి చేయగలిగితే కొంత లాభం ఉంటుంది. కొంతమంది మిత్రులు మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు వస్తుంది. అయితే, రాయలసీమ ప్రాంతంలో చాలా నీటి సమస్య ఉంది. ఆ ప్రాంతాన్ని కూడా ఆదుకోవాలని ఇంతకుముందు మిత్రులు కొంతమంది మాట్లాడడం జరిగింది. దాని గురించి కూడా మనం ఆలోచించాలి. ఎందుకంటే ఈరోజు మనం చూస్తే, పోలవరం

ప్రాజెక్టువల్ల ఏదైతే గోదావరి ఆయకట్టు ఉందో, అది stabilize అవుతుంది. కృష్ణా ఆయకట్టుకు కూడా stabilization వస్తుంది. అక్కడ పులిచింతల ప్రాజెక్టు పూర్తయి కృష్ణా నీరు వచ్చి, గోదావరి నీరు వస్తే కొంతవరకు మనకు flexibility వచ్చే అవకాశం ఉంది. అయితే ఈరోజు కృష్ణా, గోదావరి రెండు నదులకు సంబంధించి కూడా ఒక అపెక్స్ కౌన్సిల్‌ను నియమించారు. ఏ నిర్ణయం తీసుకోవాలన్నా కేంద్రం కూడా ఇన్‌వాల్వ్ కావాలి. రెండవది, బోర్డులను నియమించారు. ఏ పని కావాలన్నా ఆ బోర్డుల అనుమతి కావాలి. కృష్ణానది శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి త్రాగునీటి కోసం 10 టిఎంసీల నీటిని వదిలి పెట్టాలని చట్టంలో చాలా స్పష్టంగా చెప్పారు. నిన్నా, ఈరోజు చూస్తే దానికి కూడా కొద్దిగా అడ్డం పెట్టే పరిస్థితికి వచ్చారు. కాని మనకు అధికారం ఉంది. అవి త్రాగునీటికి అవసరం. ఆ నీటిని త్వరగా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. సి.డబ్ల్యూ.సి. ఛైర్మన్ గారు కూడా ఈరోజు రాష్ట్రానికి రావడం జరిగింది. తప్పకుండా దానిని కన్సిడర్ చేస్తారనే నమ్మకం మాకుంది. వీలైనంత త్వరగా ఈరోజో, రేపో ఆ నీటిని విడుదల చేస్తారు. అల్టిమేట్‌గా రెండు రాష్ట్రాలు కలసి, విద్వేషాలకు పోకుండా మనిద్దరం కలసి పని చేసి తెలుగు జాతి కోసం, రెండు ప్రాంతాల ప్రజల కోసం సమన్వయంతో పని చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ స్ఫూర్తితోనే ఈ తీర్మానాన్ని మనం ఏకగ్రీవంగా ఆమోదించడమే కాకుండా తెలంగాణ ప్రభుత్వం కూడా పూర్తిగా సహకరించి ఈ ప్రాజెక్టును అనుకున్న సమయంలో పూర్తి చేయడానికి అందరూ కూడా సహకరించాలని మరొక్కసారి కోరుతూ దీనిని ఏకగ్రీవంగా అందరూ బలపరచవలసిందిగా సభ్యులందరినీ నేను తమరిద్వారా కోరుతున్నాను.

(సభలో హర్షధ్వానాలు)

శ్రీ సి. రామచంద్రయ్య: అధ్యక్షా, కొద్దిగా మా అభిప్రాయాలను కూడా తీసుకోండి. We are not opposing, we are supporting it.

MR. CHAIRMAN: Yes.

శ్రీ సి. రామచంద్రయ్య: అధ్యక్షా, మనం చాలా అదృష్టవంతులం. ఇంతటి పెద్ద ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి, కేంద్ర ప్రభుత్వమే దీనిని అమలు చేసేటటువంటి బాధ్యతను తీసుకొని, రాష్ట్రాలమధ్య ఉన్న నీటి వివాదాలను పరిష్కరించి, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పడంతో మనమంతా చాలా అదృష్టవంతులుగా నేను భావిస్తున్నాను. దానిపై ఆర్డినెన్స్ తెచ్చిన దానికి కూడా నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. ఇది చాలా అవసరం. ఎందుకంటే, కడప జిల్లాలో సోమశిల ప్రాజెక్టును నిర్మించే సమయంలో మేము వ్యక్తిగతంగా అనుభవించాము. సోమశిల స్లూయిస్ ఉండేదంతా కడప జిల్లాలో మరియు క్రింది ఆయకట్టంతా నెల్లూరు జిల్లాలో ఉంది. ఆనాడు మా జిల్లాలో చాలా తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. ముంపుప్రాంతం కడపలో, ఆయకట్టు నెల్లూరు జిల్లాలో ఉండేది. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వమే అధికారంలో ఉంది, కాంపెన్సేషన్ కూడా కట్టడం జరిగింది. అయినా కూడా వారిని ఖాళీ చేయించడానికి చాలా కష్టపడవలసి వచ్చింది. చివరికి ఎనిమిది రోజులపాటు వర్షంనీరు వచ్చి ఆ ప్రాంతమంతా ముంపుకు గురైతే అప్పటికప్పుడు లారీలను పెట్టి రాత్రికి, రాత్రి మనుషులందరినీ వేరే చోటకు తరలించే పరిస్థితి ఆనాడు వచ్చింది. ఈ విధంగా ముంపు ప్రాంతాలు ఆంధ్రాలో లేకుండా ఉంటే, తెలంగాణ ప్రభుత్వం దీనికి సహకరిస్తుందని ఏమాత్రం నాకు విశ్వాసం లేదు. ఎందుకంటే, అక్కడ నివసిస్తున్న గిరిజనులకు ఆ ప్రాంతం మీద ఎమోషనల్ అటాచ్‌మెంట్స్ ఆ

విధంగా ఉన్నాయి. వాళ్లు సహకరించకపోతే వారిని ఇంకా రెచ్చగొట్టే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి వారిని అక్కడ నుంచి తరలించకపోతే అక్కడ ప్రాజెక్టు పనులు చేయలేము. అక్కడ నివసించేవారికి కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. అందువల్ల, ఆ అనుమానాలను కూడా తీర్చేటటువంటి ప్రయత్నం మనం చేయాలి. This is the first project for linkage of rivers in this country. గోదావరి మరియు కృష్ణా నదుల యొక్క అనుసంధానంతో చేపట్టిన మొదటి ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టే అవుతుంది. 80 టి.ఎం.సీ.ల నీరు డైవర్షన్ ఉంటుంది, అందులో 40 టి.ఎం.సీ.ల నీరు మనకు వాటా వస్తుంది. నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని ఈ సందర్భంగా కోరేది ఏమంటే, రాయలసీమ ప్రాంతంలో అలకేషన్ చేయని, వరదనీటిపై ఆధారపడే ప్రాజెక్టులు కొన్ని ఉన్నాయి. దయచేసి వీలైనంతవరకూ వాటిని కన్సిడర్ చేసి, వాటికి కేటాయింపులు చేయాలని తమరి ద్వారా నేను కోరుతున్నాను. We fully support this resolution.

మిస్టర్ ఛైర్మన్ : మీరందరూ గవర్నర్ గారి ప్రసంగం గురించి మాట్లాడుతూ, అందరూ పోలవరం ప్రాజెక్టు కావాలని అన్నారు. As such, I have taken for granted that everybody is agreed for this Resolution.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టుని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా నిర్మిస్తే, సంతోషంగా, హృదయపూర్వకంగా, మనస్ఫూర్తిగా దీనిని ఆహ్వానిస్తాము. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తరువాత ఈ పోలవరం ప్రాజెక్టును ఒక వివాదస్పద అంశంగా తయారు చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో, ఈ ఏడు మండలాలు ఏవైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలుస్తున్నాయో, ఆ ఏడు మండలాల్లో నివసిస్తున్న గిరిజనులు 50 శాతం కంటే తక్కువగా ఉన్నారు, గిరిజనేతరులు 50 శాతం కంటె ఎక్కువగా ఉన్నారు. వారిరువురినీ కూడా అక్కడ ఉండేటువంటి పరిస్థితుల్లో అనేక రకాలైన అంశాల మీద పోలవరానికి వ్యతిరేకంగా తయారు చేసేటటువంటి పరిస్థితులు అక్కడ కొనసాగుతున్నటువంటి అంశం బహుశా ప్రభుత్వం దృష్టికి వచ్చే ఉంటుంది. వారికున్నటువంటి లేదా ఇతరులకు ఉన్నటువంటి సందేహాలు, సమాధానాల విషయంలో ఓర్పుతోటి, నేర్పుతోటి వ్యవహ రించి మనం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరముందని నేను తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ప్రస్తుతం అక్కడ ఉండేవారికి, పాఠశాల విద్యార్థులకు బస్‌పాసులను జారీచేయడం లేదు.

సా. 4.00

ఏడు మండలాల్లోని గిరిజన, గిరిజనేతరులకు ఉన్నటువంటి సమస్యల్ని సందేహాలని ఓర్పుతోటి, నేర్పుతోటి, మనం అర్థం చేసుకొని ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. నేను ఓర్పుతోటి, నేర్పుతోటి, అనే విషయాన్ని అండర్‌లైన్ చేస్తున్నాను. ప్రస్తుతం అక్కడ ఉన్న పాఠశాల విద్యార్థులకు బస్సు పాసులు ఇవ్వడం లేదు, వీళ్లు ఎలాగూ ఆంధ్రాకు పోయే వారనో లేక పోకూడదనే ఒత్తిడి తీసుకొచ్చే ఉద్దేశ్యంతోనో అక్కడి వాతావరణం పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకంగా ప్రయత్నాలు జోరుగా జరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఈ విషయాన్ని గమనించాలి. ముఖ్యమంత్రి గారు, నీటిపారుదల శాఖామాత్యులు కూడా సభలో ఉన్నారు అదృష్టం. గనుక మీరు శాస్త్రీయంగానో, అశాస్త్రీయంగానో చేపట్టవలసిన చర్యలను తప్పనిసరిగా చేయకపోతే మూడు సంవత్సరాల్లో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనే మన కోరికను తీర్మానం ద్వారా

ప్రవేశపెట్టిన దాన్ని ఆచరణలో తీసుకురావడం కష్టం అవుతుందని మనవి చేస్తున్నాను. పర్యావరణానికి సంబంధించి, గిరిజనులకు సంబంధించిన ప్రశ్నలకు మన వైపు నుంచి చాలా వినయంతో, నమ్రతతో కూడిన వివరణతో ప్రజల్ని, మేధావుల్ని ఒప్పింప చేసేదిగా ఉండాలని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, ఈ తీర్మానాన్ని నూటి నూరు పాళ్లు ఆమోదిస్తున్నాం. అయితే ఇది కొంచెం సున్నితమైన వ్యవహారం కూడా. ఇప్పటికే ఈ ఏడు మండలాలు మన రాష్ట్రంలోకి వస్తున్నందు వలన ప్రస్తుతం అక్కడ మన రాష్ట్రానికి సంబంధించిన ఒక ఎమ్మెల్యే కూడా ఉండరు. ఎన్నికైన ఎమ్మెల్యే తెలంగాణాకు సంబంధించిన వ్యక్తి. మేము కూడా గతంలో ఒక సందర్భంలో అక్కడ పర్యటించి చూశాం. ఆ ప్రాంత వాసులని, గిరిజనులను ఒప్పించుకోవటం, మెప్పించుకోవటం మీద ఈ సమస్య పరిష్కారం ఆధారపడి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లోకి వస్తే మనం మరింత భద్రంగా ఉంటాం, మనకు మరిన్ని సౌకర్యాలు వస్తాయి అని వారిని ఆలోచింపజేసి అంగీకరింప చేసే దానిపై దృష్టి సారించాలి. ఆ పని ప్రభుత్వమే చేయలేకపోయినా, కొంతమంది మేధావులని, సామాజిక కార్యకర్తలని, ఇతర సంస్థలేమైనా ఉంటే వాటినీ ఉపయోగించుకునే పద్ధతిలో ప్రయత్నం చేయాలి. రేపు ముంపు జరిగితే, ముంపు జరిగిన తరువాత వారు మాకు తెలంగాణాలో పునరావాసం కల్పించండి అని వారు కోరుకోకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత మనపైన ఉంది. ఎందుకంటే సాంస్కృతికంగా, భౌగోళికంగా వారి సంబంధాలన్నీ తెలంగాణా వారితోనే ఉన్నాయి. ఇప్పుడు వేరే చోట పునరావాసం కల్పించాలంటే, ఆ వర్గం నుండి, ప్రాంతం నుంచి చాలా దూరంగా తీసుకురావాల్సిన పరిస్థితి వస్తుంది. దేశ దేశాల్లో ఉన్నటువంటి సామాజిక వేత్తలు, పర్యావరణ వేత్తలు అందరూ కలిసి దీన్ని పెద్ద విషయం క్రింద మార్చే పరిస్థితులు తెప్పిస్తారు, దానికి తగ్గట్టుగానే తప్పకుండా ఆ ప్రాంతంలో ఉన్న ప్రభత్వం వారికి సహకరించే పరిస్థితి ఉంది, కనుక దీనిపై చాలా సున్నితంగా వ్యవహరించడం ద్వారా గిరిజనుల మనసు చూరగొనే విధంగా చర్యలు తీసుకోవాలని మేము కోరుకుంటున్నాం, అదే విధంగా ఈ బిల్లును నూటికి నూరు శాతం మేము బలపరుస్తున్నాం.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః సభ్యులు చెప్పిన ప్రకారం అక్కడ నివసించే గిరిజనులు విశ్వాసం పొందుతాం. పోలవరం జాతీయ ప్రాజెక్టు కాబట్టి పునరావాస నిధులు కూడా లిబరల్‌గా వస్తాయి, మంచి ప్యాకేజిలుంటాయి. వాస్తవంగా రూ.2000 కోట్లుగా ఉన్న పునరావాస ప్యాకేజి ప్రస్తుతం దాదాపు రూ.3,200 కోట్లకు పెరిగే అవకాశం ఉంది. అవసరం అయితే మనందరం వారితో మాట్లాడి ఏ విధంగా వారికి విశ్వాసం కలిగించాలి, ఏ విధంగా పునరావాసం కల్పించాలి, అక్కడే ఉండటం కంటే బయటికి వస్తే వారికి ఏ విధంగా మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలి, ఇళ్లు కానీ, వారికిచ్చే నష్టపరిహారం కానీ, ప్యాకేజీ మొదలైన విషయాలను వర్కవుట్ చేద్దాం. ఇంకా ఏమైనా చేయాలంటే, వాటన్నిటిని చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. మీరు కూడా మీ గుడ్ ఆఫీసెస్‌ను ఉపయోగించి ఎవరికైనా పరిచయాలుంటే, మీరు కూడా వర్కవుట్ చేసి ఎప్పటికప్పుడు మాకు సూచనలు ఇవ్వండి. ఇది జాతీయ ప్రయోజనాలు, విభజన తరువాత వచ్చిన ఇబ్బందులు అధిగమించడానికి కేంద్రప్రభుత్వం పెట్టిన ప్రాజెక్టు ఇది. దీని అన్ని విధాలుగా పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది, కాబట్టి మీరు కూడా అన్ని విధాలుగా సహకరించండి.

తెలంగాణా ప్రభుత్వానికైతే ఈ విషయంలో ఇబ్బంది లేదు. ఒక్కసారి ఇక్కడ నుండి గిరిజనులు అన్ని విడిచిపెట్టి మన దగ్గరికి వచ్చిన తరువాత వాళ్లకు అన్ని విధాలుగా పునరావాసం

కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంది. వాళ్లను తృప్తి పరచే విధంగా పునరావాసం ఖచ్చితంగా అమలు చేద్దాం, వారిని ఆనందంగా ఉంచే విధంగా ఏమి చేయాలో అవన్నీ చేద్దాం, దానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మామూలుగానే కాకుండా ఔట్ ఆఫ్ లిమిట్స్ వెళ్లి ఆలోచించమంటే ఆ విధంగా ఆలోచించి కేంద్ర ప్రభుత్వానికి కూడా చెప్పడానికి, చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. మీరు కూడా మీ గుడ్ ఆఫీసెస్‌ను ఉపయోగించి వర్కవుట్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. తీర్మానం పాస్ చేయడమే కాదు, ఈ ప్రాజెక్టు పూర్తిచేయడానికి అక్కడి ప్రజలను ముఖ్యంగా గిరిజనులను, గిరిజనేతరుల విశ్వాసం పొందడానికి ఏమేమి చేయాలో సూచనలను ఇవ్వండి, నేను కూడా ఆలోచన చేస్తాను. మీ సహకారం తీసుకుంటాం, అవసరమైతే తెలంగాణా ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నాం. ఈ ఒక్క విషయమే కాదు, ఇంకా చాలా అంశాలుంటాయి కనుక అందరు కలిసి పని చేసుకుంటే తప్ప పూర్తి చేయలేము. రామచంద్రయ్య గారు అన్నట్టు ఒక ప్రాంతంలో ప్రాజెక్టు వచ్చినా మరొక ప్రాంతంలో సమస్య ఉంటుంది. ప్రస్తుతం నీరు అనేది చాలా సున్నిమైన సమస్య, ఇవాళ గోదావరిలోని నీరంతా సముద్రంలోకి వెళుతోంది. కనుక ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలకు కూడా ఉపయోగపడే పరిస్థితులున్నాయి. అలాంటి అత్యంత ప్రాముఖ్యం ఉన్న ప్రాజెక్టు కాబట్టి ఈ ప్రాజెక్టును మనం పూర్తి చేసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేస్తుంది, అందరితో మాట్లాడి వారి మెప్పించి, ఒప్పించే ప్రయత్నాలు చేస్తామని హామీ ఇస్తూ, దీనికి మీరందరు సహకరిస్తారని ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: This resolution has been adopted unanimously.

MR. CHAIRMAN: Now, I request Sri Nara Chandrababu Naidu, to move the resolution on Kumari Malavat Purna and Mr. S. Anand Kumar congratulating them for climbing of Everest Himalayan Mountain.

SRI NARA CHANDRABABU NAIDU: Chairman Sir, with your permission, I beg to move:

“That this House resolves to move resolution on Kumari Malavat Purna and Mr. S. Anand Kumar, congratulating them for climbing of Everest Himalayan Mountain.”

MR. CHAIRMAN: Motion moved.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా ఇటీవల ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సంఘం చేపట్టిన సాహస యాత్రలో గురుకుల సంస్థ తెలుగు విద్యార్థులైన కుమారి మాలావత్ పూర్ణ, సాధనపల్లి ఆనంద్ కుమార్ ఇద్దరూ పర్వతారోహణా శిక్షకుడైన శ్రీ బి. శేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రపంచంలోనే అతి ఎత్తైన మరియూ ఎంతో దుస్సాధ్యమైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడం మన భారతీయులందరికీ, ముఖ్యంగా మన తెలుగు జాతి అంతటికీ ఎంతో గర్వ కారణం. ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్ ఈ ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులిద్దరినీ ముక్త కంఠంతో అభినందిస్తోంది. అధ్యక్షా, ఇక్కడ చూసిన విద్యార్థుల్లో కుమారి మాలావత్ పూర్ణ, 13 సంవత్సరాలు, గిరిజన బాలిక, తొమిదవ తరగతి చదువుచున్నది, సాదనపల్లి ఆనంద్ కుమార్, 17 సంవత్సరాలు ఎస్సీ బాలుడు, ఇంటర్మీడియట్ చదువుచున్నాడు. ఈ చిన్న వయసలో వారు చాలా సాహసం చేశారు. మే నెల 25వ తేది, 2014 లో తెల్లవారు ఝామున ఎవరెస్టు శిఖరాన్ని చేరుకున్నారు. ఇలాంటి వారిని అభినందిస్తే ఆ స్ఫూర్తి మిగిలిన వారిలో కూడా వస్తుందనే

ఉద్దేశ్యంతో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టాం. వారిద్దరూ తెలంగాణా వారైనా తెలుగు జాతికి సంబంధించిన పిల్లలు. అందుకే వారిని అభినందించడంలో మనం ముందుండాలి, అందుకే ఈ తీర్మానాన్ని ముందుకు తీసుకొచ్చాం, వారిద్దరిని అభినందిస్తూ మీరందరూ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

SRI C. RAMACHANDRAIAH: Climbing of Everest Himalayan Mountain by Kumari Malavat Purna and Mr. S. Anand Kumar was their strong determination and convention and we will also definitely support for the resolution.

MR. CHAIRMAN: This resolution has been adopted unanimously.

MR. CHAIRMAN: Now, I request Sri Nara Chandra Babu Naidu, to move the resolution on Black money.

SRI NARA CHANDRABABU NAIDU: Chairman Sir, with your permission I beg to move:

"That this House resolves to move resolution on Black money."

MR. CHAIRMAN: Motion moved.

SRI NARA CHANDRABABU NAIDU: This House expresses its strong appreciation and unstinted support to the measures initiated by the Government of India to control the Black money in the Country. The Black money and the corruption are the twin cancers affecting every sector of the Society and it also adversely affecting every Citizen of the Country. The corruption and the Black money will directly weaken the efficiency of the market economy and also undermine the efficiently of the Government in promoting the equity. The House expresses its deep concern that the size of the India's Black money is estimated to be 23 to 26% of the total economy. This menace goes down the economic growth significantly and its impact will be negative. There is an urgent need for comprehensive reforms and it should include the Political system, Electrol process, Administrative Machinery, Judicial Establishment, and the Governments procedures and systems. This requires creation of effective technology based Governments system and close coordination between the Centre and State Governments. There should be collaboration in Private Sector, Civil Society and the Media. Moreover, we may increasingly globalize the environment and it would need strong initiative part from the Government of India to develop and strengthen mutual co-operation in the world. This House resolves to request the Government of India to take all possible measures to create corruption free India and eradicate the menace of Black money. The Andhra Pradesh Government will take all necessary measures to create corruption fee Andhra Pradesh and provide full support to the efforts of the Government of India to eradicate Black money.

4.10 & 4.20pm

కాబట్టి ఇటీవల దీనికి సంబంధించి మీరు టీ.విలలో చూశారు. చాలాసార్లు మాట్లాడుకున్నాము. ఇది చిరకాల వాంఛ. ప్రజలందరూ కోరుకుంటున్నారు. ప్రపంచంలో కొన్ని చిన్న చిన్న దేశాలు ఈ బ్లాక్‌మనీకి, కరెప్టడ్ మనీకి, క్రిమినల్ మనీకి ఒక పెద్ద స్థావరాలుగా తయారయ్యాయి. చాలా ఈజీగా హవాలా మార్గంలో కొన్ని వందలు, వేలకోట్ల రూపాయలు ఆ దేశాలకు పంపించి అక్కడ దాచిపెట్టుకునే పరిస్థితి వచ్చింది. వీటిని నిరోధించడానికి చట్టాలు రావాలి. ఒక్క బ్లాక్‌మనీ తీసుకురావడమే కాదు ఎఫెక్టివ్ చట్టాలేవైతే ఉన్నాయో అవసరమైతే ఎలక్టోరల్ రిఫార్మ్స్ రావాలి.

మొన్న ఎన్నికల సమయంలో మీరంతా కౌన్సిల్‌లో ఉన్నారు కాబట్టి అదృష్టవంతులు. ఎం.ఎల్.ఏలు, ఎం.పీలుగా పోటీచేసినవాళ్ళు ఒక్కొక్కళ్ళు ఎంత డబ్బులు ఖర్చుపెట్టారో చూస్తే, ఇంత డబ్బులు ఎక్కడ్నుంచి వచ్చాయోనని గుండె ఆగిపోతుంది మనకు. అంతగా డబ్బులు ఖర్చు

పెడుతున్నారు. ఇంకొకపక్క ప్రజాస్వామ్యంలో ఎన్ని విధాల భ్రష్టుపట్టించాలో అన్ని విధాల భ్రష్టు పట్టిస్తున్నారు. రాబోయే రోజులలో ఎన్నికలలో నిలబడాలంటే డబ్బులుంటే తప్ప నిలబడలేని పరిస్థితి వస్తోంది. ఎన్నికలంటే డబ్బులుంటే చాలనే అభిప్రాయం రావడం మంచి పరిణామం కాదు.

1991 సంవత్సరంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. అప్పుడున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పి.వి.నరసింహారావు గారు ఆర్థిక సంస్కరణలను అమలుచేశారు. దానివల్ల ప్రపంచం మొత్తంలోనే భారతదేశానికి గుర్తింపు వచ్చింది. ఈ రోజు భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే సామర్థ్యాన్ని కలిగి ఉందంటే ఆనాటి ఆర్థిక సంస్కరణలు కూడా ఒక కారణం. మన దేశానికి మానవ వనరులున్నాయి, సహజ వనరులున్నాయి. అయితే సరియైన నాయకత్వం ఉండి ఈ బ్లాక్‌మనీ, కరెప్టెడ్ మనీ విషయంలో సిస్టమ్స్‌ను స్ట్రీమ్‌లైన్ చేయగలిగితే అమెరికా, చైనాతో పోటీ పడడం పెద్ద కష్టమేం కాదు. అది నా దృఢ సంకల్పం, విశ్వాసం కూడా. ప్రస్తుతం అవినీతి అనేది పెద్ద ఎత్తున, ఒక్క మాటలో చెప్పాలంటే ఎక్కడికక్కడ భయంకరంగా తయారయ్యే పరిస్థితి వచ్చింది. ఎక్కడో ఒకచోట దీనికి అడ్డుకట్ట వేయాలి. ఈరోజు రు.500, రు.1000 నోట్లు వచ్చాయి. ఒకప్పుడు ఎక్కడైనా పంచాలంటే రు.100, రు.50 నోట్లను ఒక సూటుకేసు ద్వారా తీసుకెళ్ళాల్సి వచ్చేది. ఇప్పుడు వెయ్యి రూపాయల నోట్లు ఒక వంద జేబులో పెట్టుకుంటే కొన్ని నిముషాలలోనే ఒక ఊరిలోని అందరికీ ఇచ్చేయవచ్చు. అలాంటి పరిస్థితి వచ్చింది.

మిస్టర్ ఛైర్మన్ ః 1970-80 మధ్య కాలంలో ఎన్నికలంటే అభ్యర్థి ఒక రు.5000 వరకు ఖర్చు పెట్టేవారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు ః ఇప్పుడు ఒక్క అసెంబ్లీ సెగ్మెంట్‌లోనే సుమారు రు.80 కోట్లు ఖర్చు పెట్టారంటే ఎక్కడికి పోతున్నారో అర్థమవుతోంది. అసలు ఈ డబ్బులు ఎక్కడ్నుంచి వచ్చాయో తెలుస్తోంది. కష్టపడితే వచ్చే డబ్బును పెట్టరు. సులభంగా వచ్చే డబ్బు కాబట్టే ఎవరంటే వాళ్ళు ఖర్చుపెట్టే పరిస్థితి వస్తోంది.

ఒక పద్ధతిగా అన్నీ బ్యాంక్ అకౌంట్స్ ద్వారానే జరగాలి. 53 శాతం అందరికీ బ్యాంక్ అకౌంట్స్ వచ్చాయి. మిగిలిన ఈ 47 శాతంకు కూడా బ్యాంక్ అకౌంట్స్ ఎస్టాబ్లిష్ చేయగలిగితే ట్రేసింగ్ కానీ, ట్రాపింగ్ కానీ ఈజీ అవుతుంది. ఒకటి బ్యాంక్ అకౌంట్స్ ఓపెన్ చేయడం, రెండు హవాలాని కూడా పూర్తిగా కంట్రోల్ చేయడం. అలాగే హై డినామినేషన్ ఉన్న నోట్లన్నీ కూడా అబాలిష్ చేయడం, అదే విధంగా మనమనుకున్నట్లుగా ఎలక్టోరల్, పొలిటికల్, ఫిస్కల్, లీగల్, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ లాంటివి తీసుకు వస్తే అభివృద్ధికి ప్రయోజనం కలుగుతుంది. కొన్ని దేశాలలో జీరో కరప్షన్ ఉంది. ఆ దేశాలు జీరో కరప్షన్‌ను సాధించగా లేనిది మనమెందుకు చేయలేమో ఆలోచించాల్సిన అవసరముంది. ఇప్పుడు అమెరికాలో కూడా లాబీయింగ్ లాంటి సమస్యలున్నాయి తప్ప కరప్షన్ అనేది పెద్దగా లేదు. అక్కడ చట్టమనేది అందరికీ ఒకటిగానే ఉంటుంది. మన దగ్గర మాత్రం చట్టం కొందరికి చుట్టంగా తయారయ్యే పరిస్థితి వచ్చింది. దానివల్లనే ఈ సమస్యలన్నీ వచ్చాయి. ఏది ఏమైనా ఇది ప్రారంభం. దీనిని మనం ముందుకు తీసుకుపోవాల్సిన అవసరముంది.

మిస్టర్ ఛైర్మన్ : ఎన్నో దేశాల ధనం స్విస్ బ్యాంకులో ఉంది. బ్లాక్‌మనీ అనేది అన్నిచోట్లా ఉంది. కనుక కన్‌వర్షన్‌ను ఈజీ చేయాలి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అక్కడి డబ్బులు ఇండియాకు రాకుండా చేసే పరిస్థితి ఉంటే ఆటోమేటిక్‌గా ఆ డబ్బులపైన వ్యామోహం పోతుంది. డబ్బులున్న ఒక దేశంలో అయిదారు మల్టీ లేయర్స్ ఎస్టాబ్లిష్ చేస్తున్నారు. ఒక దేశంలో ఒక పేరుతో ఒక కంపెనీని, మన దేశంలో ఇంకొక కంపెనీ పెడతారు. ఆ కంపెనీ నుంచి డబ్బును మళ్ళీ ఇక్కడి కంపెనీకి తీసుకొస్తారు. తిరిగి మరో దేశంలో ఇంకొక కంపెనీ పెట్టి ఇక్కడ్నుంచి అక్కడికి, అక్కడి నుంచి ఇంకొక కంపెనీకి ఇలా డబ్బును తరలిస్తారు. ఫలానా మాంత్రికుడి ప్రాణాలు ఎక్కడో సప్త సముద్రాల అవతల ఉన్నట్లు అన్న విధంగా తయారైపోయింది. వీళ్ళందర్నీ పట్టుకోవాలన్నా కష్టమే. ఇందులో చాలా సమస్యలున్నాయి. అయితే సంకల్పముంటే మాత్రం ఇది చేయడం సాధ్యమే. ఇది మంచి ప్రారంభం. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని మనం కూడా అభినందించాలి.

అన్నా హజారేకు మంచి అవకాశమొచ్చింది. ఆయన రోడ్డుమీదకి వస్తే భారతదేశం మొత్తం స్పందించారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఎవరూ పిలవకపోయినా రోడ్డు మీద కొచ్చారు. నాలాంటివాడు కూడా ఆయన చేసిన ఉద్యమానికి సహకరిస్తూ ఒక ర్యాలీ కూడా చేసి పాదయాత్ర చేశాను. చాలా మంచి ఉద్యమం చేశారు. కానీ ఆయన అనుకున్న ఫలితాన్ని సాధించలేకపోయారు. ఆయన అజెండాని కానీ కరెక్టుగా అమలుచేసి ఉంటే భారతదేశానికి చాలా పెద్ద ఎత్తున లాభం జరిగేది. కనీసం ఇప్పుడొచ్చిన ప్రభుత్వమైనా ఆ చొరవ తీసుకుంటోంది. దీనికి మనస్ఫూర్తిగా అభినందిస్తూ మనమేం చేయాలనేది మనం అప్పుడప్పుడు చర్చించుకోవడమే కాకుండా పబ్లిక్ ఒపీనియన్ కూడా తీసుకుందాం. ఈ రోజు కాకపోయినా కొన్ని రోజులకైనా భారతదేశం కూడా కరెప్ట్ ఫ్రీ ఇండియా అవుతుందని నాకు నమ్మకం, ఆశ ఉంది. దానికి అందరూ కూడా సహకరించాలని మరొక్కసారి కోరుకుంటూ దీనిని పూర్తిగా ఆమోదించాల్సిందిగా ప్రార్థిస్తున్నాను.

(గౌరవ సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, అవినీతిని నిరోధిస్తారంటే ప్రతి ఒక్కరూ సపోర్టు చేస్తారు. అయితే అందులో కన్‌విక్షన్ అనేది ఉంటే కనుక తప్పకుండా సాధిస్తారు. అయిదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగారు అధికారంలో ఉంటారు. ఆయనకు నేను కొన్ని సజెషన్స్ ఇస్తున్నాను. Effective machinery బిల్డప్ చేయండి. పూర్వం ఎన్.టి.రామారావుగారు చట్టాలయొక్క ఉపయోగం ఎంత ఉంది? దీనివలన ఎంత ఎఫెక్టివ్‌నెస్ ఉందనేది రివ్యూ చేశారు. అటువంటిది ఒక కమిటీ వేయండి. గవర్నమెంట్ ఆఫీసులో సిస్టమ్స్ రివ్యూ చేయించండి. డిలే ఉంటే జవాబుదారీతనాన్ని ఫిక్స్ చేయించండి. ఇవన్నీ చేస్తే మా పూర్తి సహకారం మీకుంటుంది. మీకు కూడా మంచి పేరు వస్తుంది.

శ్రీ సింగం బసవపున్నయ్య : అధ్యక్షా, కోటి రూపాయలు ఎట్లా ఉంటాయో చూడలేదు ఇంతవరకు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : మీరు చూస్తే ఆ కోవలోకి కలిసిపోతారేమో. మీరు ఇంతవరకూ పవిత్రంగా ఉన్నారు. మీలాంటివాళ్ళ వల్లే దేశం కొంతవరకు బాగుంది. మీరు కూడా ఆ కోవలోకి కలిసిపోతే దేశానికి చాలా ప్రమాదం వస్తుంది.

## 6. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ముఖ్యమంత్రిగారి సమాధానం

MR CHAIRMAN : The House adopted the resolution unanimously. Now, I request Sri Nara Chandrababu Naidu, to reply on the Motion of Thanks on Governor's Address.

SRI NARA CHANDRABABU NAIDU: Chairman Sir, I beg to move:

"The Motion of Thanks on Governor's Address."

MR. CHAIRMAN: Motion moved.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, గవర్నర్ ప్రసంగం మీద నిన్న, ఈ రోజు చర్చ జరిగింది. సుమారు పదహారుమంది దీనిలో భాగస్వాములై అనేక సూచనలు కూడా ఇచ్చారు. మీరిచ్చినటువంటి సూచనలు నేను కూడా తెప్పించుకుంటాను. మావాళ్ళు కూడా మినిట్స్ రాశారు. ప్రభుత్వం ఇంకా బాగా పనిచేయడానికి, ఇంకా మంచి పాలసీ తేవడానికి మీ సూచనలు ఉపయోగించుకుంటామని మీకు హామీ ఇస్తున్నాను.

తెలుగుదేశం ప్రభుత్వం మొన్నే ఎంపికైంది. ఇక్కడ మీరు మాత్రం ఎం.ఎల్.సిలుగా ముందునుండీ ఉన్నారు. అయితే ఈరోజు ప్రజలు ఒక నమ్మకంతో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశారు. ఒక ప్రత్యేకమైన పరిస్థితిలో ఈరోజు ఎన్నికలు జరిగాయి. ఒక పక్కన చూస్తే 2014 ఎన్నికలు దేశంలో ఒక నూతన ఆలోచనను రేకెత్తించాయి. 1991 సంవత్సరంలో పి.వి.నరసింహారావుగారి ప్రభుత్వం వచ్చింది. అది ఒక మైనారిటీ గవర్నమెంట్. ఆయన చాకచక్యం, తెలివితేటలతో అందర్నీ కలుపుకొని అర్థిక సంస్కరణలకు కూడా నాంది పలికారు. ఒక మైనారిటీ గవర్నమెంట్ అలాంటి క్లిష్టమైన ఆర్థిక సంస్కరణలకు కూడా ఆరంభించి వాటిని జయప్రదం చేయడమనేది చాలా అరుదైన విషయం. దానివల్ల భారతదేశానికి ప్రపంచం వ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. ఈరోజు దానివల్లనే ప్రీ ఎకనామిక్ రిఫార్మ్స్, పోస్ట్ ఎకనామిక్ రిఫార్మ్స్ చూస్తే చాలా తేడా వచ్చే పరిస్థితి ఉంది. సుమారు 22 సంవత్సరాల తరువాత ఒక సుస్థిరమైన ప్రభుత్వం కావాలి అని ఆలోచనతో ఈ ఎన్నికలలో ప్రజలు ఓట్లు వేసే పరిస్థితి వచ్చింది. నేను ఇక్కడ రాజకీయంగా పోవడంలేదు కానీ ఈరోజు ఒక న్యూ హోప్ ఈ ప్రభుత్వం పైన వచ్చిందనేది మాత్రం వాస్తవం. అదేమాదిరిగానే ఇంకొకపక్కన చూస్తే కేంద్రంలో కానీ, రాష్ట్రంలో కానీ ఇటీవల కొన్ని అవినీతి ఆరోపణలు రావడం, సమస్యలు కూడా పరిష్కారం కాలేదని ప్రజలలో ఒక వ్యతిరేక భావన రావడం, దానివల్ల ప్రజలందరూ ఒక ఛేంజ్ ఆఫ్ గవర్నమెంట్ రావాలని ఆశించారు.

మన రాష్ట్రం విషయానికి వస్తే రాష్ట్ర విభజన. నా దగ్గర చాలా డేటా కూడా ఉంది. కానీ అవన్నీ ఇప్పుడు చెప్పడంలేదు. ఆర్థిక సంస్కరణలు వచ్చిన తరువాత 1995 సంవత్సరంలో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు ఒక విజన్ డాక్యుమెంట్ తయారుచేయించాను. అప్పటివరకూ చూస్తే మన రాష్ట్రం అన్ని పారామీటర్స్‌లో వెనుకబడి ఉన్నాము. 1960-71, 1971-81, 1981-91 మొత్తం ఏ ఫిగర్స్ చూసినా కూడా మనం ఆల్ ఇండియాకంటే బిలో యావరేజ్‌లో

ఉన్నాము. అదేగాకుండా ఆరోజు మనది వ్యవసాయ రాష్ట్రంగా ఉంది. దీనిని ఒక నాలెడ్జ్ స్టేట్‌గా తయారుచేయాలి. కాలేజీలు ఎక్కువగా పెట్టాలి. ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. మౌలిక వసతులతో ముందుకుపోవాలనే ఉద్దేశ్యంతో ఎన్నో నిర్ణయాలు చేశాము. విజన్ 2020 అనే విజన్ డాక్యుమెంట్ కూడా ఒకదానిని తయారుచేశాము. రాబోయే ఇరవై సంవత్సరాలను ముందుగానే ఊహించుకొని ప్రపంచంలో ఏం జరిగాయో ఆ అనుభవాలన్నీ తీసుకుని మనం ఏ విధంగా అమలు చేయగలుగుతామో ఒక ప్రణాళిక తయారుచేశాము. దానివల్ల 2001 సంవత్సరానికి వచ్చేసరికి చాలావరకు మొత్తం భారతదేశాన్ని మనం క్రాస్ అయ్యాము. మీరు జి.యస్.డి.పి తీసుకున్నా, పర్ కాపిటా ఇన్‌కం తీసుకున్నా, లిట్రసీ రేటు తీసుకున్నా లేకపోతే పాప్యులేషన్ కంట్రోల్ తీసుకున్నా దేన్ని తీసుకున్నా కూడా మనం భారతదేశాన్ని క్రాస్ అయ్యే పరిస్థితి వచ్చింది. 2004 నుంచి చూస్తే ప్రపంచ మొత్తం మీద బూమ్ వచ్చింది. మన దగ్గరకూడా వచ్చింది. ఆ సమయంలో సరియైన నిర్ణయాలు తీసుకోకపోవడంవల్ల అనేక ఇబ్బందులు వచ్చాయి. ఎకానమీ క్రైసిస్‌లో పడ్డది. ఇంకొకపక్క ప్రజలకు ఇబ్బందులు వచ్చాయి. అనేక సమస్యలతో సుడిగుండంలో చిక్కుకుపోయే పరిస్థితి వచ్చింది. ఇలాంటి సమయంలో మనం ఇబ్బందుల్లో మునిగి ఉన్నప్పుడు రాష్ట్ర విభజనని మీరు తీసుకువచ్చారు. ఈ విభజన కూడా మీరు సరిగా చేసి ఉంటే సమస్య వచ్చేది కాదు. నేను ఆ రోజు ఈ రోజు కూడా ఒకటే తప్పు పడుతున్నాను. తెలుగుదేశంపార్టీ రెండు ప్రాంతాల్లో ఉంది. తెలుగుదేశం పార్టీ పెట్టిందే తెలుగువారి కోసం. మన మా నాయకుడు ఎన్.టి.రామారావుగారు ఆరోజు ఆలోచించి తెలుగువారికి గుర్తింపు ఉండాలి, అన్ని విధాల అభివృద్ధి జరగాలి, తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడాలి, ఇప్పటికే తెలుగుజాతి ఉనికిని కోల్పోయి అవమానాలకు గురవుతోందన్న ఉద్దేశ్యంతోనే తెలుగుజాతిని ఒకే వాయిస్ కిందకు తీసుకువచ్చి తెలుగుదేశం పార్టీని స్థాపించారు.

అయితే విభజన జరిగినప్పుడు కూడా అనేక సందర్భాలలో నేను చాలా స్పష్టంగా చెప్పాను. 2004 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా సమైక్యాంధ్రప్రదేశ్‌లోనే ఉండాలని పెట్టి నేను ఓడిపోయాను. 2008 సంవత్సరంలో ఇక్కడ ఎక్కడికిపోయినా కూడా ప్రజలలో ఈ సమస్య పరిష్కారం కావాలనే ఆవేదన, ఆలోచన ప్రగాఢంగా ఉంది కాబట్టి మేము కూడా ఆ సమస్యను పరిష్కారం చేయమని చెప్పాము. నేను మొదటినుండి కూడా ఒకటే పోరాడుతున్నాను. వాస్తవాలన్నీ ప్రజలముందర పెట్టండి. తెలంగాణ ఇవ్వాలంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉండే వాళ్ళందరినీ కన్విన్స్ చేయండి. అలాగే సమైక్యంగా ఉంచాలంటే తెలంగాణ ప్రజల్ని కన్విన్స్ చేయండి. డిబేట్స్ పెట్టండి. డిస్కస్ చేయండి. అప్పుడు మనకు కరెక్టుగా వాస్తవ పరిస్థితులు వస్తాయని నేను చాలాసార్లు చెప్పాను. కానీ అలా జరగలేదు. అది జరగకుండా చిట్ట చివరిగా ఎన్నికల ముందు ఈ విభజన జరిగింది. దీనిలో హేతుబద్ధతలేదు. చాలా సమస్యలున్నాయి. మీకు కానీ, నాలాంటి వాళ్ళకి కానీ తెలియకుండా ఢిల్లీలో కొంతమంది పెద్దమనుష్యులు కూర్చుని చేయడం జరిగింది.

విభజన అంశంలో కొన్ని కొన్ని అంశాలు చూస్తే చాలా బాధాకరం. మొత్తం పర్ కాపిటా ప్రకారం అప్పు విభజన చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 58.4, తెలంగాణాలో 41.6 శాతం ప్రజలున్నారు. ఆ నిష్పత్తిలో అప్పు మాత్రం ఇచ్చారు. ఆస్తుల పంపకంలో ఎక్కడైతే టెరిటోరియల్ జూరిస్‌డిక్షన్ ఉందో అక్కడికే కేటాయించారు. ఆదాయం విషయంలో మాత్రం ఎక్కడ టెరిటోరియల్ ఉందో, జాగ్రఫీ ఉందో వాళ్ళకే వస్తుందని పెట్టారు. ఈరోజు హైదరాబాద్‌ను నేనే

అభివృద్ధి చేశాను. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ కూడా దానిని కంటిన్యూ చేసింది. ఆదాయం పెరిగింది. ఈరోజు ఆదాయం పెరిగిన తరువాత, కనీసం రాజధాని కట్టాలంటే ఏం చేయాలి? ఎంత ఖర్చవుతుంది? ఆలోచించలేదు. ఆ సమయంలో ఒక మూడురోజుల తరువాత నేను ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాను. హైదరాబాద్‌లాంటి సిటీ అక్కడ రావాలంటే నాలుగు నుంచి అయిదు లక్షల కోట్ల రూపాయలవుతుంది, రాత్రికి రాత్రే జరగదు. కనీసం ఒక పదిహేను, ఇరవై సంవత్సరాలు మినిమం అవుతుందని స్టేట్‌మెంట్ ఇచ్చాను.

ఈరోజు గుజరాత్‌ను తీసుకుంటే గాంధీనగర్‌ను రాజధానిగా పెట్టారు. 55, 60 సంవత్సరాల క్రితం చేశారు. గాంధీనగర్‌లో సెక్రటేరియట్, కమీషనరేట్స్, అసెంబ్లీ, ముఖ్యమంత్రి కార్యాలయం వంటివన్నీ పెట్టారు. కానీ నాలభై కిలోమీటర్ల దూరంలో ఉంది. నలభై కిలోమీటర్ల దూరంలో ఉండడంవల్ల గుజరాత్‌లో గాంధీనగర్ అభివృద్ధి కాలేదు. అహ్మదాబాద్ అనే ప్రాంతం ఉంది. అందరూ అక్కడికేవెళ్ళి పనిచేసుకుని సాయంత్రం కాగానే తిరిగివచ్చే పరిస్థితి. నరేంద్రమోడీగారు వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి కార్యక్రమాల వల అక్కడ కొంత లైఫ్ వచ్చింది. ఒక సిటీ అంటే లైఫ్ ఉండాలి. ఎకనామిక్ యాక్టివిటీ ఉండాలి. ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ ఉండాలి.

అదేమాదిరిగా ఈరోజు హైదరాబాద్‌లో తీసుకుంటే అంతర్జాతీయ విమానాశ్రయాన్ని సెక్రటేరియట్‌లో పనిచేసే వాళ్ళు ఉపయోగించుకోరు. సిటీ అంతా ఉపయోగించుకుంటారు. ఇక అవుటర్ రింగ్‌రోడ్, ఆసుపత్రులు, విద్యా సంస్థలు ఉన్నాయి. దీనివల్ల ఎకనామిక్ యాక్టివిటీ డైనమిక్‌గా తయారై అభివృద్ధి చెందడానికి కారణమైంది. ఈ బిల్లులో కూడా గవర్నర్ అడ్రస్‌లో పెట్టారు. ఈ 55 సంవత్సరాల కాలంలో సుమారు పధ్నాలుగు నుండి పదిహేను లక్షల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ, ప్రైవేటు సెక్టార్‌లు కానీ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టారు.

హైదరాబాద్‌లో ఉన్న ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అనే మంచి విద్యా సంస్థను ఆరోజు నేనే తీసుకువచ్చాను. ఫార్చ్యూన్ 500 కంపెనీవారు ఇండియాలోని ముంబై, చెన్నై, బెంగళూరులో బిజినెస్ స్కూల్ పెట్టాలని ఒక ప్రతిపాదన తీసుకువచ్చారు. నాకు ఆ సమాచారం తెలిసింది. మా సెక్రటరీగారు చెప్పగానే నేను వెంటనే మెకన్‌జీ చీఫ్ గుప్తా గారికి, అనిల్ అంబానీగారికి, గోద్రెజ్ వారికీ ఫోను చేస్తే, బిజినెస్ స్కూల్ విషయంలో మీ హైదరాబాద్ మా అజెండాలో లేదు మేము రావడంలేదని వాళ్ళు అన్నారు. నేను వెంటనే అలా కాదు, మీరు రండి. వచ్చిన తరువాత చూడండి. మీకు ఇష్టముంటే పెట్టండి లేకపోతే ఒక డిన్నర్ తీసుకుని వెళ్ళమని చెప్తే వాళ్ళు వచ్చారు. నేను అన్నీ ఎక్స్‌ప్లెయిన్ చేశాను. అన్నీ విన్న తరువాత వాళ్ళు చూస్తామని చెప్పి వెళ్ళారే కానీ కమిట్ కాలేదు. వాళ్ళు మిగిలిన రాష్ట్రాల ప్రభుత్వాల దగ్గరకు వెళ్ళి మాట్లాడారు. వాళ్ళు చెప్పింది విన్నారు. నన్ను మీరేం చేస్తారని అడిగారు. నేను ఒకటే మాట చెప్పాను. ఆ ప్రభుత్వాలు ఏం చేస్తాయంటాయో చూసుకుని ప్లస్ వన్ మీరు మార్క్‌చేసి మీకేం కావాలో అడగండి, మీరు ఛారిటీతో చేస్తున్నారు, ఇది కమర్షియల్ వెంచర్ కాదు నేను పూర్తిగా సహకరిస్తానని వాళ్ళకి హామీ ఇచ్చాను. దాని ఫలితంగా వన్ ఆఫ్ ది బెస్ట్ ఇన్‌స్టిట్యూట్స్ బిజినెస్ స్కూల్ హైదరాబాద్‌కు వచ్చింది. నల్సార్, ఐఐఐటి, ఉర్దూ యూనివర్సిటీ ఇలా ఏ యూనివర్సిటీ వచ్చినా అన్నీ ఇదే మాదిరిగా వచ్చాయి. హైదరాబాద్‌లోని అవుటర్ రింగ్ రోడ్డు 15 సంవత్సరాలముందే నేను కన్సీవ్ చేశాను. 160 కిలోమీటర్లు, 6 నుంచి 8 వరుసల రోడ్డు ఆ రోజే

కన్సీవ్ చేశాను. అదేమాదిరిగా మెట్రో 12 సంవత్సరాల కింద కన్సీవ్ చేశాను. ఇలాంటివన్నీ కూడా వచ్చాయి కాబట్టి కొంత ఇంపాక్ట్ వచ్చింది. అలాంటివి ఏవీ డిస్కస్ చేయలేదు బిల్లులో.

ఇక సివిల్ సర్వీసెస్ అధికారుల విషయానికి వస్తే 13:10, ఆంధ్రప్రదేశ్‌లో 13 జిల్లాలున్నాయి, తెలంగాణాలో 10 జిల్లాలున్నాయి. జనాభా ప్రకారంగా ఐ.ఏ.యస్, ఐ.పి.యస్, ఐ.ఎఫ్.యస్ అధికారులని నిర్ణయించారు. ఉద్యోగస్తులను జనాభా ప్రాతిపదికన విభజించారు. ఇంకొకపక్క విద్యుచ్ఛక్తి విభజన తీసుకుంటే మాత్రం వినియోగాన్ని బట్టి చేశారు. అంటే ఒక హేతుబద్ధత లేకుండా చేశారు. నేను ఆరోజు నుండి ఈ రోజు వరకు దీనిని ఏ విధంగా చేస్తారో మీరు చెప్పండి అని అడిగినా చెప్పలేదు. తెలంగాణాలో ఫెసిలిటీస్ అనౌన్స్‌మెంట్ చేసి, ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చిన తరువాత మళ్ళీ వాటిని విత్‌డ్రా చేస్తే ఆ రాష్ట్ర ప్రజలకు ఇబ్బంది అవుతుంది అలా చేయడం కరెక్టు కూడా కాదు దానికి మేము కూడా ఒప్పుకోమని చెప్పాము. ఆ బిల్లులో అన్నీ పెట్టిన తరువాత చాలా ప్రయత్నం చేశాను. వారంరోజులు నిరంతరాయంగా ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి చెప్పాను. నేను ఢిల్లీకి వెళ్ళి protest చేశాను. అన్ని రాష్ట్రాలకు వెళ్ళి లీడర్స్ అందర్నీ కలిసి మాకు న్యాయం చేయమన్నాను. ఆరోజున ఒకటే కోరాను. సమన్యాయం చేయండి. ఇద్దరికీ ఈక్వల్ జస్టిస్ చేయండి. డిస్కస్ చేయండి. ఎవరికీ అన్యాయం చేయవద్దన్నాను.

4.30 pm

అధ్యక్షా, చాలాసార్లు ప్రయత్నం చేసినా వీలు కాలేదు. ఏ కారణాల చేతనో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్లిపోయింది. ముందుకు వెళ్లిపోయిన ఆ కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ఇబ్బంది పడిందో మీరు కూడా చూస్తున్నారు.

ఇప్పుడు చూస్తే, టీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం. వాళ్లు మాట్లాడిన ఒక విషయం నాకు చాలా బాధను కలిగించాయి. ఆరోజు కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ఒక వార్ రూం పెట్టి తప్పు చేశారు. దానితో ప్రజలలో కూడా అసహనం, ఆవేదన కలిగింది. మొన్న ఇక్కడ కూడా వార్ రూం పెడితే ఎందుకు వార్ రూం పెడతారని అడిగాను. ఎవరి మీద యుద్ధం చేస్తారు? మనం ప్రశాంతంగా కూర్చొని మాట్లాడుకోవాలి. ఇప్పుడు కావలసింది పీస్ రూం. నెగోషియేషన్ రూం. జరిగిన డ్యామేజ్ కాని, ప్రజలలో ఉన్న అపోహలను కాని తొలగించేందుకు మనం ఒక ప్రయత్నం చేయాలని చాలా స్పష్టంగా చెప్పాను. దానితో కొంత తగ్గారు. మరల ఏమీ మాట్లాడలేదు.

తరువాత పోలవరం విషయంలో, పోలవరం మీద ఆరోజు కేంద్ర ప్రభుత్వం సమావేశం పెట్టినప్పుడు ఇదే టీఆర్ఎస్ పార్టీ సోనియా గాంధీ గారి దగ్గర యాక్సెప్ట్ చేసి వచ్చారు. అప్పుడు ఏమీ మాట్లాడలేదు. ఇప్పుడు మాట్లాడే పరిస్థితి వచ్చింది. ఇది కూడా కరెక్ట్ కాదని నేను రెక్వెస్ట్ చేయడం జరిగింది. నిన్న, మొన్న జరిగిన కొన్ని డెవలప్‌మెంట్స్‌ను మీరు చూశారు. చట్టంలో 10 టిఎంసీల కృష్ణా వాటర్‌ను త్రాగునీటికి ఇవ్వాలని ఉన్నా మేము ఇవ్వం అని మాట్లాడే పరిస్థితికి వచ్చారు. మరల ఈ రోజు ఆ నీటిని విడుదల చేసే పరిస్థితి వచ్చింది.

పవర్ విషయానికి వస్తే.. పవర్ గురించి నేను మొత్తం ఎగ్జామిన్ చేస్తే దీనిలో రెండు కేటగిరీలున్నాయని అర్థమయింది. కొన్ని పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు చేసుకున్నారు. ఆరోజు నేనే కంబైన్డ్‌గా ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చాను. పవర్ సెక్టార్ రిఫార్మ్స్‌ను తీసుకువచ్చాను. పవర్

రిఫార్మ్స్‌ను తీసుకురాకపోతే ఈ సమస్య ఉండేది కాదేమో. ఎందుకంటున్నానంటే.. ఆరోజు పవర్ సెక్టార్ రిఫార్మ్స్‌ను తీసుకువచ్చి జనరేషన్ కంపెనీ, ట్రాన్స్‌మిషన్ కంపెనీ, నాలుగు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను పెట్టాం. అనంతపూర్ మరియు కర్నూలు హైదరాబాద్ డివిజన్‌కు సర్కిల్స్‌గా ఉన్నాయి. ఆ రెండింటిని తీసి ఆ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు ఇచ్చారు. అదే మాదిరిగా, ఆరోజు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు చేసుకున్నారు. గవర్నమెంట్ ఒక్కటే కాబట్టి అందరికి చెప్పి యూనిఫామ్‌గా చేసుకోండి, కొద్దిగా అటో, ఇటో చేసుకోండని చెప్పితే దాని ప్రకారం పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు చేసుకున్నారు. కాని Electricity Regulatory Commission ఆ ఒప్పందాలను యాక్సెప్ట్ చేయాలి. రెగ్యులేటరీ కమీషన్ యాక్సెప్ట్ చేస్తేనే ఆ అగ్రిమెంట్లు valid అవుతాయి. లేకపోతే అది null and void అవుతుంది. దానికి వాలిడిటీ ఉండదు. ERC ఆమోదించిన పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లన్నింటిని మేము ఈరోజు ఆమోదించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు ఏవైతే ERC యాక్సెప్ట్ చేయలేదో వాటిని మాత్రం మేము వాడుకుంటామని చెప్పడం జరిగింది. మాకు సర్‌ప్లస్ కరెంట్ రాగానే మళ్లీ ఇక్కడ ఇస్తాం. అదే మాదిరిగా కేంద్ర ప్రభుత్వానికి కూడా చెప్పి మీకు ఇబ్బంది ఉంటే వాళ్ల దగ్గర కూడా ఇప్పిద్దామని చెప్పాం. పవర్ చాలా క్రైసిస్‌లో ఉందని నేను వారిని రెక్వెస్ట్ చేశాను. ఇది కూడా ఈరోజు ఒక ఇష్యూలాగా తయారైన విషయాన్ని ఇటీవల కాలంలో పత్రికలలో అందరూ చూస్తున్నారు. అందరం కలిసి పనిచేద్దామని తెలంగాణ ప్రభుత్వాన్ని చాలాసార్లు రెక్వెస్ట్ చేస్తున్నాను. పరస్పర సహకారం తీసుకుందాం. సమస్యలు పరిష్కారం చేద్దాం. మాకు ఎక్కడ వెసులుబాటు ఉంటే అక్కడ తెలంగాణకు సపోర్ట్ చేస్తాం. తెలంగాణకు ఎక్కడ వెసులుబాటు ఉంటే వాళ్లు మనకు సహకారం చేస్తూ ముందుకు పోవలసిన అవసరం ఉంది కాబట్టి ఆ ఉద్దేశ్యంతోనే ఆ విషయాన్ని వారికి చెప్పడం జరిగింది. ఈ సభ ద్వారా కూడా వారికి ఈ విషయాన్ని మరొకసారి అప్పీల్ చేస్తున్నాను.

ఇదే కాకుండా, మనకు చాలా సమస్యలున్నాయి. ఇప్పుడే కొంతమంది సభ్యులు రాజధాని ఎక్కడ వస్తుందని అడిగారు. రాజధాని గురించి మనందరము కూడా ఆలోచించాలి. రాజధాని కోసం భూమిని కొనుగోలు చేయాలి. ఒక కార్నర్‌లో పెట్టుకుంటే ప్రాబ్లమ్ ఉంటుంది. మొన్న ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌కు సంబంధించి 11 యూనివర్శిటీలు వస్తే కూడా అన్ని జిల్లాలకు ప్రాధాన్యతనిచ్చాం. విశాఖపట్టణం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, కర్నూలు, అనంతపూర్ అన్ని జిల్లాలకు ప్రాధాన్యతను ఇచ్చి కొన్ని, కొన్ని ఇనిస్టిట్యూషన్లను కొన్ని చోట్ల పెట్టాలని నిర్ణయించాం. నేను ఈ మెస్సేజ్‌ను ప్రజలకు ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే హైదరాబాద్‌లో మేము మహానాడు కార్యక్రమం పెట్టుకున్న తరువాత తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రాంగణంలో లెజిస్లేచర్ పార్టీ మీటింగ్ పెట్టాం. ఆ తరువాత నాగార్జున యూనివర్శిటీకి ఎదురుగా ఉన్న స్థలంలో మంత్రివర్గ ప్రమాణ స్వీకారం చేశాం. ఇది అయిన తరువాత విశాఖపట్టణంలో మొదటి మంత్రివర్గ సమావేశాన్ని పెట్టాం. రేపు ఆగస్టు, 15 వ తేదీన స్వాతంత్ర దినోత్సవాన్ని కర్నూలులో సెలబ్రేట్ చేయాలనుకుంటున్నాం. ఈ యొక్క మెసేజ్ కూడా అందరికి వెళ్లాలి. ఒక ప్రాంతం, ఒక్క జిల్లానే కాకుండా అన్ని ప్రాంతాలను సమానంగా చూస్తాం, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామనే మెసేజ్ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ఇంతకు ముందు రామచంద్రయ్య గారు కూడా కొన్ని విషయాలను చెప్పారు. రాయలసీమలో చాలా సమస్యలున్నాయి. నీటి ఎద్దడి భయంకరంగా ఉంది. ఈరోజు మామూలుగా అయితే ఇక్కడ చెప్పేవాడిని కాని, మరల బోర్డు, అపెక్స్ కౌన్సిల్ ఇవ్వన్నీ ఉన్నాయి. అవసరమైతే ప్రతి నీటి బొట్టును అక్కడ ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది. మిగిలిన ప్రాంతాలలో మనం కొంత

సేవ్ చేసి అయినా సరే ఈ ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాల్సిన అవసరముంది. ఈ సంవత్సరం నీటి ఎద్దడి చాలా భయంకరంగా ఉంది. త్రాగేందుకు కూడా నీళ్లు లేవు. చాలా గ్రామాలు త్రాగు నీటి సమస్యను ఫేస్ చేస్తున్నాయి. ఈరోజు కొన్ని, కొన్ని రాష్ట్రాలలో గుడ్ మోడల్స్ తయారైనాయి. గుజరాత్‌లో వాళ్లు మోడల్ తయారు చేశారు. వాటర్ కన్సర్వేషన్ అని బెస్ట్ మోడల్ తయారు చేశారు. వాటర్ కన్సర్వేషనే కాకుండా వాటర్ మేనేజ్‌మెంట్‌ను కూడా వాళ్లు బాగా చేస్తున్నారు. డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్ మొదలైనవి పెట్టి వాటర్ మేనేజ్‌మెంట్‌ను బాగా చేస్తున్నారు. దానికి కూడా మనం నాంది పలకాల్సిన అవసరముంది. అలాంటిది రాయలసీమలో ప్రతి ఒక్క డ్రాప్ ఆఫ్ వాటర్ కన్సర్వ్ చేయడం, వచ్చే వాటర్‌ను కూడా మనం గరిష్టంగా తీసుకోవడం, ఆ ప్రాంతాన్ని మాగ్జిమమ్ డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్ ఇరిగేషన్‌తో మాగ్జిమమ్ భూమినంతటిని ఇరిగేట్ చేయవలసిన అవసరం ఉంది. దాని కోసం ప్రణాళికను కూడా తయారు చేసి త్వరలో మీ ముందుకు వస్తాం. అదే మాదిరిగా మిగిలిన విషయాలలో కూడా.. అంటే ఎడ్యుకేషన్ మొదలైన వాటి మీద ఎలా concentrate చేయాలని ఆలోచిస్తున్నాం.

ఒక ప్రక్కన మనకు రాష్ట్ర విభజన జరిగిన తరువాత కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. మామూలు ఇబ్బందులు కాదు చాలా ఇబ్బందులున్నాయి. ఎన్నికల ముందు ఎన్నికల ప్రచారానికి మోడీ గారు వచ్చినప్పుడు కూడా చెప్పాను. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాన మంత్రి గారికి కూడా చెప్పాను. తెలంగాణకు ఇచ్చిన incentivesను మీరు ఏ మాత్రం withdraw చేయడానికి వీలు లేదు. Withdraw చేస్తే మా మధ్య విభేదాలు తలెత్తుతాయి తప్ప ప్రయోజనం ఏమీ ఉండదు. మా కమిట్‌మెంట్ కూడా తెలంగాణపైన ఉంది. వాటిని విత్‌డ్రా చేయడానికి వీలులేదని చెప్పడం జరిగింది.

రెండవది, లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్ : లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఉండాలంటే కేంద్ర ప్రభుత్వమే ఈ విభజన నిర్ణయాన్ని తీసుకుంది కాబట్టి ఈరోజు లిబరల్‌గా ముందుకు వచ్చి Financial Assistance ఇవ్వాలి. పాలసీలకు సపోర్ట్ ఇవ్వాలి.

ఈ బిల్లులో పెట్టింది ఒకటి పోలవరం. రెండవది, ఇండస్ట్రియల్ ఇన్సెంటివిస్ ఏవైతే ఉన్నాయో వాటిని రెండు ప్రాంతాలకు ఇచ్చారు. మూడవది, స్పెషల్ ప్యాకేజీ స్టేటస్‌ను 13 జిల్లాలకు ఇచ్చారు. దీని వల్ల కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు కాని, వాళ్లు ఇచ్చే డబ్బులు కాని , External Aided Projects (EAP) అన్నింటిలో 90 శాతం గ్రాంట్, 10 శాతం అప్పు ఉంటుంది. ఇంతకు ముందు 70 : 30 నిష్పత్తిలో ఉండేది. అంటే 70 శాతం అప్పు, 30 శాతం గ్రాంట్ ఉండేది. ఈరోజు అది 90:10 నిష్పత్తిలో ఉంచే విధంగా చేశారు కాబట్టి దానిని ఇంక్లూడ్ చేశారు. దానిని ఐదు సంవత్సరాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు అన్నారు. బిజెపి 10 సంవత్సరాలని చెప్పింది. 15 సంవత్సరాలు ఇవ్వమని మనం అడుగుతున్నాం.

నాల్గవది, స్పెషల్ ప్యాకేజ్. బుందేల్‌ఖండ్ మాదిరిగా రాయలసీమ నాలుగు జిల్లాలకు, ఉత్తరాంధ్ర మూడు జిల్లాలకు ఇస్తామని ఒప్పుకున్నారు. అవి వస్తే ఒక స్పెషల్ ఫోకస్ పెట్టి డ్రౌట్‌ను ఏ విధంగా ఎదుర్కోవాలి, అభివృద్ధిని ఏ విధంగా చేయాలి, దానికి వారు ఇచ్చే డబ్బును ఏ విధంగా ఖర్చు పెట్టుకోవాలో ఆ విధంగా వాటికి ఖర్చు పెడతాం.

ఎవరికీ లేని వనరులు మనకు కొన్ని ఉన్నాయి. ఈరోజు 1000 కి.మీ కోస్ట్ మనకుంది. అది మనకు పెద్ద గిఫ్ట్. అయితే అదే సమయంలో, భారతదేశంలో ఏ రాష్ట్రానికి లేనటువంటి తుఫాను బాధలు మనకే ఉన్నాయి. ఆ విషయాన్ని కూడా మనం గుర్తు పెట్టుకోవాలి. గతంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరికేన్ తుఫాన్ వస్తే స్టడీ చేశాను. ఈ విషయంపై ఇంటర్నేషనల్‌గా చాలామందితో నేను మాట్లాడాను. మాట్లాడినప్పుడు చాలా చేశాం. కాని, ఎప్పుడు ఏ తుఫాను వచ్చినా మనకు హిట్ అవుతుంది. లేకపోతే నేరుగా అది బంగ్లాదేశ్‌కు వెళ్లే పరిస్థితి ఉంటుంది. ఆ ఇబ్బంది ఉంది. అయితే ఇండియాలోకెల్లా ఈస్ట్-కోస్ట్‌లో మనం సెంటర్‌లో ఉన్నాం. Sun rise State. ఒక ప్రక్కన చూస్తే ఒరిస్సా, వెస్ట్ బెంగాల్. క్రిందికి వస్తే తమిళనాడు మరియు కేరళ. మనకు ఇప్పటికే నాలుగైదు పోర్టులున్నాయి. పోర్టులు ఇంకా ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. ఈరోజు ప్రపంచంలోని కొన్ని అభివృద్ధి చెందిన దేశాలను చూస్తే.. ఉదాహరణకు హాంకాంగ్‌ను చూస్తే ఒక పోర్టు, ఒక ఎయిర్‌పోర్ట్, సింగపూర్‌ను చూస్తే ఒక పోర్టు, ఒక ఎయిర్‌పోర్ట్, దుబాయ్‌లో కూడా ఒక పోర్టు, ఒక ఎయిర్‌పోర్ట్ ఆ దేశాల యొక్క ఆర్థిక పరిస్థితిని మార్చేశాయి. ఇండియాలో ఇటీవల కాలంలో ఎకనామిక్ రిఫార్మ్స్ ఒపెన్ అప్ అయిన తరువాత tremendous advantages ఉన్నాయి. ఈరోజు కృష్ణపట్టణం నుండి చెన్నై వరకు ఒక ఇండస్ట్రియల్ కారిడార్ తయారవుతోంది. మనకు గంగవరం, కాకినాడ పోర్టులున్నాయి. ఈ రెండు పోర్టులలో రెండు ఎల్ఎన్‌జీలు వచ్చే అవకాశముంది. ఈ రెండు ఎల్ఎన్‌జీలు వస్తే అక్కడ పరిశ్రమలు బ్రహ్మాండంగా వస్తాయి. మచిలీపట్టణం పోర్టు కావాలని ఎప్పటి నుంచో మన చిరకాల వాంఛ. ఆ పోర్ట్ కనుక వస్తే తెలంగాణ నుండి ఏది రావాలన్నా ఆ పోర్టుకే వచ్చే అవకాశం ఉంది. ఈరోజు ఇంటర్‌ల్యాండ్ కనుక చూస్తే మన రాష్ట్రమే కాకుండా తెలంగాణ, కర్నాటక, ఛత్తీడ్‌గఢ్ లేకపోతే ఒరిస్సా ఇవ్వన్నీ కూడా ఢిల్లీకి లెఫ్టన ఉండే అన్ని రాష్ట్రాల నుండి, అన్ని ఏరియాల నుండి కూడా మన పోర్టుకు వచ్చే అవకాశం ఉంది.

సా. 4.40

పశ్చిమ బెంగాల్‌లో ఉండే పోర్టులన్నింటికి siltation సమస్య ఉంది. కాబట్టి అక్కడ వయబుల్ కాదు. ఒరిస్సాలో కూడా కొన్ని సమస్యలు ఉన్నాయి. క్రిందనున్న తమిళనాడులో కూడా చాలా సమస్యలున్నాయి. కానీ, మన పోర్టులు మాత్రం చాలా మంచివి. గంగవరం చాలా డీప్ పోర్టు. అదే మాదిరిగా విశాఖపట్నం నాచురల్ పోర్టు. కృష్ణపట్నం పోర్టు కూడా బాగా పని చేసే పరిస్థితికి వచ్చింది. అయితే దీనిలో ఒక సమస్య కూడా ఉంది. అందరూ ఆంధ్రప్రదేశ్‌ని పవర్ జనరేషన్ స్టేషన్‌గా చూస్తున్నారు. ప్రతి ఒక్కరూ బొగ్గునంతా దిగుమతి చేసుకొని అక్కడనే ఒక పవర్ ప్రాజెక్ట్ పెట్టుకోవాలని చూస్తున్నారు. దానివల్ల మనకు కొంత నష్టం ఉంది. నష్టం ఏమంటే, మనకు పొల్యూషన్ ఎక్కువవుతుంది. కానీ వారికి లాభం. లాభం ఏమంటే, వారు పవర్ ప్రాజెక్ట్ పెట్టుకుంటే ట్రాన్స్‌పోర్టేషన్‌కి అధనంగా యూనిట్‌కి 0.80 నుండి 0.90పైసల వరకు ఖర్చు అవుతుంది. అదే wheelingకి అయితే సుమారు అయితే 0.30 నుండి 0.40పైసలు అవుతుంది. దాంతో చాలామంది పోటీగా ముందుకు వస్తున్నారు. రెండవది, పోర్టులు గాని కరెక్ట్‌గా సద్వినియోగం చేసుకోగలిగితే ప్రతి ఒక్క పోర్టును ఒక ఇండస్ట్రీయల్ కారిడార్‌గా తయారు చేసుకోవచ్చు.

ఇంకోప్రక్క అన్ని జిల్లాల్లో ఎయిర్‌పోర్టులున్నాయి. అనంతపూర్, తిరుపతి, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నంలో ఉన్నాయి. కడప, తాడేపల్లి గూడెంలో రాబోతున్నాయి.

అలాగే, మనకు దేవాలయాలు కూడా ఎక్కడా లేనటువంటి దేవాలయాలున్నాయి. కల్చరల్‌గా చాలా రిచ్ హెరిటేజ్ ఉంది. ఆరోజు పెద్దలిచ్చినటువంటి సింహాచలం ఆస్తులు చూస్తే, దగ్గర, దగ్గరగా ఇరవై నుండి ఇరవై ఐదు వేల కోట్ల రూపాయల వరకు మార్కెట్ విలువ ఉన్నటువంటి ఆస్తులున్నాయి. అంతేకాకుండా చుట్టుపక్కల మంచి భూములున్నాయి, మంచి రైతులున్నారు. ఇంకోప్రక్క తెలివిలో చూస్తే తెలుగువారు ఎందులోనూ తీసిపోరు. ఈమధ్యనే వచ్చినటువంటి ఐఐటి, జెఈఈ ఫలితాలలో మొదటి పది మందిలో ఆరు మంది మన తెలుగువారే ఉన్నారు. మొదటి వంద మందిలో నలభై నాలుగు మంది తెలుగువారు వచ్చారు. ఎనిమిదివేల మందిలో రెండువేల ఐదువందల మంది తెలుగువారు వచ్చారు. నాలెడ్జ్‌లోనూ, ఎంటర్‌ప్రెన్యూర్‌లో కూడా మనమే నెంబర్ వన్‌గా ఉన్నాం. గుజరాత్‌లో ట్రెడిషనల్‌గా కార్పొరేట్ సెక్టార్ ఉన్నది. ఈ మధ్యకాలంలో వచ్చిన ఎంటర్‌ప్రెన్యూర్స్ అంతా మన రాష్ట్రంవారే ఉన్నారు. ఇటువంటి అనుకూలమైన వాతావరణం మనకు ఉన్నది.

ఇటీవల మెగా ఫుడ్ పార్కులు కొన్ని అనౌన్స్ చేశాం. ఇవన్నీ కూడా మనం ఎక్సర్‌సైజ్ చేస్తున్నాం. మొదటగా కొంత ఇబ్బందులున్నాయి. కానీ, ప్రాథమికంగా వచ్చే ఇబ్బందులను అధిగమించగలిగితే మాత్రం బ్రహ్మాండమైన భవిష్యత్తు ఉంటుంది. ప్రస్తుతం క్రైసిస్‌లో ఉన్నాం. ఈ క్రైసిస్‌ని గనుక మనం ఒక opportunityగా తీసుకొంటే శాశ్వతంగా ఆ ప్రాంతం చాలా అభివృద్ధి అయ్యే పరిస్థితి ఉంటుంది. అందుకనే గవర్నరు గారి అడ్రస్‌లో కూడా వీటన్నింటిపై ఒక ఇండికేషన్ ఇవ్వడం జరిగింది. ఇటీవల ప్రధానమంత్రి గారు భూటాన్‌కు వెళ్లారు. అక్కడ టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక వారు వ్రాసిన ఒక ఆర్టికల్‌లో "అమెరికా మరియు ఇంకా ఇతర అభివృద్ధి చెందినటువంటి దేశాలన్నింటిలో కంటే భూటాన్‌కు చెందిన ప్రజలు చాలా ఆనందంగా ఉంటారని" వ్రాశారు. మనందరం ఇప్పుడు Economic, Social, Political, Health indicators గురించి మాట్లాడుతున్నాం. కానీ వారు అల్టిమేట్‌గా హ్యాపీనెస్‌ని ఇండికేటర్‌గా తీసుకున్నారు. కొంతమందిని మనం గమనిస్తే వాళ్లకు ఎంత అధికారం ఉన్నా ఏదో ఒక లోటు కనిపిస్తుంది. ఎంత సంపద ఉన్నా ఇంకా కావాలన్న ఏదో బాధ. అంటే వాళ్లకుండే బాధలు చూస్తే వాళ్లకంటే డబ్బులు లేని సామాన్యుడు ఆనందంగా ఉంటాడు. చిన్న ఉదాహరణ మీకు చెబుతాను. ఒకసారి జపాన్ అంబాసిడర్ చెన్నై నుండి హైదరాబాద్‌కు రోడ్డు మార్గంలో వచ్చారు. ఆయన నన్ను కలసి సార్, మీ రాష్ట్రంలో నేను వస్తున్న దారిలో ఎక్కువగా పేదరికం కనపడింది. గ్రామాలలో గుడిసెలు ఎక్కువగా ఉన్నాయి, వాళ్ల ఇంట్లో కనీస వస్తువులు లేవు, తిండి కూడా సరిగా లేదు, వారి ఫిజిక్ కూడా చాలా వీక్‌గా ఉంది, మరుగుదొడ్లు లేవు. కానీ, ఏ పేదవాడిని చూసినా వాళ్లల్లో ఆనందం కనిపిస్తుంది అని అన్నారు. జపాన్‌లో మాకు అన్నీ ఉంటాయి, కానీ, ఏ ముఖంలో కూడా ఆనందం కనిపించదని ఆయన చెప్పారు. అక్కడంతా Tension, Stressతో పని చేస్తూ, Materialistic ఆనందానికి వెళ్లారు తప్ప, కొంతైనా సంతోషం లేకుండా చేసుకునే పరిస్థితికి వచ్చారు. భారతదేశంలో మనకు మంచి సంస్కృతి, సంప్రదాయం, యుగధర్మం ఉంది. అదేమాదిరిగా కుటుంబంలో మంచి వాతావరణం ఉంది. రోజంతా మనం ఇక్కడ కొట్టుకుంటాం, సాయంత్రం ఇంటికి వెళ్లి భార్యా, భర్త, పిల్లలు అంతా కలసి కాసేపు జోక్స్ వేసుకొని ఆనందంగా భోజనం చేసి పడుకుంటాం. కానీ, అమెరికాలో అది లేదు. కావాలంటే పిల్లలు 18 సంవత్సరాల వరకు తల్లిదండ్రుల దగ్గర ఉంటారు. 18 సంవత్సరాలు దాటితే బయటకు వెళ్లిపోతారు. భార్యా, భర్తలు విడిపోవచ్చు. Your children, my children and our children అనే రీతిలో ముందుకుపోయే పరిస్థితి ఉన్నది. అరవై సంవత్సరాల తరువాత అక్కడ old age homes, social security benefits, lonely life

ఉంటుంది. అక్కడ  ఫర్నీచర్, డబ్బులు ఉండవచ్చు కానీ ఆనందం మాత్రం లేదు.  కాని, భారతదేశంలో సాయంత్రం వరకు పొలంలో పనిచేసినా, కూలీ పని చేసుకున్నా, ఉద్యోగం చేసుకున్నా, ఇంటికి వస్తే, పిల్లలుంటారు, ఆడుకుంటాం, కాసేపు మాట్లాడుకుంటాం. అయితే, ఇటీవల మన దగ్గర కూడా కొన్ని మార్పులు వస్తున్నాయి.  పిల్లలందరూ చాలా ఫాస్ట్ అయిపోయి ఒక అబ్బాయి ఉన్నా ప్రత్యేకమైన గది పెడుతున్నారు.  ఇటువంటి న్యూ ట్రెండ్స్ అభివృద్ధి చెందుతున్నాయి.  మన సంస్కృతిని కాపాడుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌ని హ్యాపీ ప్రదేశ్‌గా చేయడానికి ఏం చేయాలో ఆ ఇండికేటర్స్ తీసుకోబోతున్నాను.  మాములుగా ఎకనామిక్ ఇండికేటర్స్, సోషల్ ఇండికేటర్స్, హెల్త్ ఇండికేటర్స్ తీసుకునే విధంగానే, అల్టిమేట్‌గా హ్యాపీ ఇండికేటర్స్ తీసుకుని, హ్యాపీ ఆంధ్రప్రదేశ్‌గా చేయడానికి ఏమేమి చేయాలో, దానికి సంబంధించిన గైడ్‌లైన్స్ కూడా తయారుచేస్తాము.  దానికి మీరందరూ సహకరించండి.  ఇబ్బందులు ఉన్నాయి కానీ, వాటిని అధిగమిస్తామనే ధైర్యం ఉంది.  అందుకే ఇవన్నీ తాత్కాలికంగా ఉంటాయి.  శాశ్వతంగా మాత్రం ఆ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే ఆస్కారం ఉంది, వనరులు కూడా ఉన్నాయి.  మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత మనమీదనే ఉన్నది.

శ్రీ సింగం బసవపున్నయ్య ః మీరు అనుమతిస్తే, మేము కూడా ఒకసారి భూటాన్ వెళ్లివస్తాము. అక్కడ ఎలా ఉందో చూసి ప్రభుత్వానికి చెబుతాము.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః నాకు పంపించడానికి ఏమీ అభ్యంతరం లేదు కానీ, ఈ విషయంలో నాకు ఒక అనుభవం ఉంది. గతంలో శాసన పరిషత్తు  లేనప్పుడు  ఆర్థిక సంస్కరణలపై ప్రభుత్వం చేసేది కరక్టా కాదా  అనేది చెప్పడానికి అప్పట్లో అసెంబ్లీలో ఉన్న శ్రీ సి. రామచంద్రయ్య ఇతర ఎంఎల్ఏలు  బ్యాచ్‌ల వారీగా  సింగపూర్, మలేషియా, థాయ్‌లాండ్, సౌత్ కొరియా,  చైనా దేశాలకు పంపించాను.  వారందరూ వ్యక్తిగతంగా నా దగ్గరకు వచ్చి అన్ని దేశాలకన్నా మీరు చేసింది కరెక్ట్, ఇక్కడ బ్రహ్మాండంగా జరుగుతోంది అని చెప్పారు.  తరువాత, వారందరూ సభలోకి వచ్చి ఈయన చేసేదంతా బోగస్, అన్నీ తప్పులు అని నన్ను విమర్శించడానికి ఉపయోగించుకున్నారు. ఇప్పుడు కూడా మిమ్మల్ని పంపిస్తే, ఇలాగే ఉంటుంది పరిస్థితి.   ఇప్పుడు అందరూ నన్ను తిట్టే పరిస్థితిలో ఉన్నారు.  కాబట్టి, నేను పంపించకుండా ఉంటే, ఆ డబ్బులన్నా మిగిలితే కనీసం ఐదుమందికైనా పింఛన్లు ఇవ్వవచ్చని అనుకుంటున్నాను.  ఏది ఏమైనా ఆయా దేశాలను పరిశీలించవలసిన ఉంది, చూద్దాం.  మీరు వెడతామంటే ప్రక్కనే ఉన్న భూటాన్‌కు పంపిస్తే, మీకు చాలా అనుభవాలు వస్తాయి.  ఇటువంటివి ఇంకా నాలుగైదు దేశాలు ఉన్నాయి, వాటిని చూసి మనం నేర్చుకోవలసినవసరం ఉంది.   ఏదేమైనా, ఒక ట్రాన్స్‌పరెంట్ అడ్మినిస్ట్రేషన్ ఇవ్వాలని, మన రాష్ట్రానికి సుపరిపాలన ఇవ్వాలనేది మా అభిమతం. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఒక ప్రక్క ఎడ్యుకేషన్, మరొక ప్రక్క వాటర్ మేనేజ్‌మెంట్, వాటర్ కన్జర్వేషన్ పై సరైన విధానంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉన్నది.  ఇంకొక ప్రక్క విద్యుత్తు కొరత  కూడా తీవ్రంగా ఉంది.  రాబోయే రోజులలో సుమారు 9 గంటలపాటు వ్యవసాయానికి విద్యుత్తు ఇవ్వాలని, అదేవిధంగా, 24 గంటలు పరిశ్రమలకు, గృహఅవసరాలకు  కరంటు ఇవ్వాలని, అవసరమైతే అగ్రికల్చరల్ ఫీడర్స్‌ని, డొమెస్టిక్ ఫీడర్స్‌ని సెపరేట్ చేయడానికి తగిన ప్రణాళిక తయారుచేసుకుంటున్నాం.  డెఫినెట్‌గా ఇస్తామనే నమ్మకం నాకు ఉంది.

4.50 PM

అదే మాదిరిగా, రైతులకు రుణమాఫీ వంటి కొన్ని హామీలను కూడా నేను ఇవ్వడం జరిగింది. రైతులకు రుణమాఫీ విషయంలో చాలా ఇబ్బందులున్నాయి. ఈ విషయంలో ఒక బృందాన్ని కూడా రిజర్వ్ బ్యాంకు గవర్నర్‌గారి వద్దకు పంపించడం జరిగింది. నేడు రైతులు అనేక ఇబ్బందుల్లో ఉన్నారు. విభజన తర్వాత మనకు కూడా కొన్ని ఇబ్బందులు వచ్చాయి. ఏ విధంగా చేయాలనే విషయంలో కొన్ని మోడాలిటీస్‌ను వర్కవుట్ చేసి ఎట్టి పరిస్థితుల్లోనైనా దీనిని అమలు చేయడానికి ఆ బృందాన్ని పంపించడం జరిగింది. ఆ బృందం రేపు లేదా ఎల్లుండి న్యూఢిల్లీ వెళుతుంది. ఆ మోడాలిటీస్ తప్ప ఎట్టి పరిస్థితుల్లోనైనా నూటికి నూరు శాతం రైతులకు ప్రయోజనం చేకూర్చవలసిన అవసరముంది. దానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది.

(సభలో హర్షధ్వానాలు)

డ్వాక్రా సంఘాలకు కూడా కొన్ని ఇబ్బందులున్నాయి. వాటిని కూడా టేకప్ చేయడం జరిగింది. ఎన్ని ఇబ్బందులున్నా పేదవారు, వృద్ధులకు రూ. 1000 లు పెన్షన్ రూపంలో అక్టోబర్ 2 వ తారీఖునుంచి ఇవ్వడం జరుగుతుంది. మిత్రులు సభలో వికలాంగుల గురించి మాట్లాడారు. రూ. 1000 లు ఒక కేటగిరీ మరియు రూ. 1500 లు మరొక కేటగిరీగా ఇవ్వాలని అనుకుంటున్నాము. వాటిని కూడా ఏ విధంగా చేయాలో వర్కవుట్ చేస్తాము. ఒకవేళ మనకు భవిష్యత్తులో వెసులుబాటు కలిగితే ఇంకా ఎక్కువ మొత్తాన్ని వారికి చెల్లించడానికి మేము వెనుకాడే పరిస్థితి లేదు. నేను ఇటీవలే రాష్ట్రంలో పాదయాత్ర చేశాను. ఆ సమయంలో ఎంతోమంది పేదవారిని, వృద్ధులను చూశాను. వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కష్టాలు ఇపుడు కూడా నా కళ్లముందు కనిపిస్తున్నాయి. వారందరినీ ఆదుకోవాలని నేను ఎంతో కృతనిశ్చయంతో ఉన్నాను. వారికి ఏ విధంగా సహాయం చేయాలో తప్పకుండా చేద్దాం. ఈరోజు మనరాష్ట్రం ఒకప్రక్క ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడడం, అక్కడ నుంచి రాష్ట్రం ఆర్థికంగా బలపడే మార్గాలను చూసుకోవడం, అల్టిమేట్‌గా తెలుగుదేశం పార్టీ ఇంక్లూజివ్ గ్రోత్ రేట్‌ను సాధించడానికి కృతనిశ్చయంతో ఉంది.

కోటీశ్వరులు మరింత కోటీశ్వరులు కావడం కాదు, ఆర్థిక అసమానతలు తగ్గే విధానం చూడాలి. అదే మాదిరిగా, పేదవాడికి మెరుగైన జీవనప్రమాణాలిచ్చే విధానాన్ని ఆలోచిస్తున్నాము. సభ్యులంతా మీ ఆలోచనలు, అనుభవాలతో పాటు ఏదైనా స్టడీ చేస్తే ఆ సమాచారాన్ని కూడా మాకు ఇవ్వండి. వాటన్నింటినీ కూడా మేము తప్పకుండా అమలు చేస్తాము. ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు మరియు మహిళలకు కూడా ఏమి చేయాలో గవర్నర్‌గారి ప్రసంగంలో మేము చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. మిగిలిన వివరాలన్నీ రాబోయే బడ్జెట్ సమావేశాల్లో మీ ముందుకు తీసుకువస్తాను. నేను ఓపెన్ మైండ్‌తో ఉన్నాను. ఎవరు మంచి ఆలోచన ఇచ్చినా, దానిని అడాప్ట్ చేసుకోవడానికి, వారి పేరు చెప్పడానికి నాకు ఏమాత్రం భేషజం లేదు. వాటన్నింటినీ తప్పకుండా అడాప్ట్ చేద్దాం. వీలున్నంతవరకూ పేదప్రజలకు న్యాయం జరగడానికి నేను అన్ని విధాలా ప్రయత్నం చేస్తాను. సభ్యులంతా కూడా పూర్తిగా సహకరించాలని ప్రతి ఒక్కరినీ కోరుకుంటున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: సర్, కౌలు రైతుల గురించి చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: కౌలు రైతులను ఏ విధంగా డిస్క్రిమినేషన్ చేయాలో దాని గురించి కూడా నేను ఆలోచిస్తున్నాను. కౌలురైతులకు రుణాల విషయంలో మాత్రం వారికి వడ్డీలేని రుణాలను ఇస్తాము. వారికోసం కూడా ఏ విధంగా చేయాలో మోడాలిటీస్‌ను వర్కవుట్ చేస్తున్నాము. ఏ రైతు అయినా కౌలురైతు అని పేరు పెట్టుకోవాలంటే భయపడుతున్నాడు. దానికోసం చట్టంలో ఒక మార్పును తీసుకువచ్చి, కౌలురైతులను రికగ్నైజ్ చేసుకుని, ఆ హక్కు ఇతనికి రాకుండా, ప్రధానంగా ఇతని భయం ఏమిటంటే, నేను గానీ కౌలురైతు అని యాక్సెప్ట్ చేస్తే నా భూమి అతనికి వెళ్లిపోతుందనే భావనలో ఆయన ఉన్నాడు. ఆ భయం లేకుండా చేయాలి, కౌలు రైతులను కూడా ఆదుకోవాలి. ఒక సాంప్రదాయం కూడా చూస్తే, భూములన్నీ ఒకప్పుడు జమీందారులకు చెందినవి. ఆ తర్వాత అవన్నీ కూడా బ్రాహ్మణులకు వచ్చాయి. మా ఊరిలో కూడా నేను చూశాను. మా పురోహితుడికి కూడా ఒక ఏరియా అంతా ఆయన పేరున ఉండేది. మేము ఆ భూమిని కౌలుకు తీసుకుని చేసేవాళ్లం. తర్వాత మేము ఆ భూములను కొన్నాము. ఆ తర్వాత ఆ భూములన్నీ ఉన్నత కులాలకు చెందిన వారికి వచ్చాయి. ఇటీవల కాలంలో ఆ భూములన్నీ ఉన్నత కులాల నుంచి ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు వెళ్లిపోయాయి. ఆ తర్వాత అగ్రహారాలుగా ఉండేవి. ఇప్పుడు అవన్నీ వెళ్లిపోయాయి. మన జనరేషన్‌లో అవన్నీ కూడా అగ్రవర్ణాలకు వచ్చాయి. ఇప్పుడు ఈ జనరేషన్‌లో అన్నీ కూడా ఎవరైతే నిజంగా కల్టివేషన్ చేయగలుగుతారో వారికి వెళ్లిపోయాయి. వాళ్లే ఇప్పుడు టెనెంట్స్‌గా ఉన్నారు. నష్టం వచ్చేది వారికి వస్తుంది. కరువు వచ్చినా, వరద వచ్చినా రైతు నష్టపోవడం జరుగుతోంది. ఎవరైతే యజమాని ఉన్నారో, వారు ఇస్తే ఇస్తున్నారు, లేకపోతే ఇవ్వడం లేదు. ఇలాంటి సమస్యలున్నాయి. ఇంకొక విధంగా చూస్తే, టెనెంట్స్ అంతా కూడా కొంత ఎంటర్‌ప్రైజింగ్‌గా తయారయ్యారు. పేదవాడికి కూలి పని చేస్తే వంద లేక రెండు వందల రూపాయలు వస్తాయి. ఐదెకరాలు తీసుకొని ఒక పంట వేస్తే ఇరవై లేదా ముప్పై వేలు మిగులుతుందని అప్పు చేసి పెడుతున్నాడు. ఒకోసారి కరువు లేదా వరదల వల్ల ఆ రైతు దివాలా తీసే పరిస్థితి వస్తుంది. ఇది genuine సమస్య, దీనికి పరిష్కార మార్గం చూడాలి. మళ్లీ రైతు అఫెండ్ అయిపోయి, ఆయనకు సహకారం అందకపోతేఇబ్బంది వస్తుందని నేను ఆలోచిస్తున్నాను. కాని రేపు ఇచ్చే బెనిఫిట్స్ అన్నీ కౌలుదారు పేరుతో ఇస్తే నష్టం లేదు. అది కూడా ఆలోచించి, త్వరలోనే ఏవిధంగా చేయాలనేది ఫైనలైజ్ చేస్తాం.

శ్రీ కె.యస్. లక్ష్మణరావు: సర్, రుణ మాఫీ కౌలు రైతులకు కూడా చేయండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అంటే కౌలు రైతులు ఎవరున్నారనేది మన దగ్గర రికార్డు లేదు. వాస్తవంగా అయితే కౌలు రైతుకు కూడా ఇవ్వాలి. దానిని ఎలా చేయాలనేది మీదగ్గర కూడా ఏమైనా ఆలోచనలుంటే చెప్పండి. నేను ఓపెన్ మైండ్‌తో అన్నీ ఆలోచిస్తాను.

శ్రీ సి. రామచంద్రయ్య : సర్, ఖరీఫ్ పంట వేయడానికి సమయం దగ్గరపడుతోంది. మీకుండే difficulties మీకున్నాయి. రిజర్వు బ్యాంకు గైడ్‌లైన్లు, కేంద్రప్రభుత్వ గైడ్‌లైన్లపై క్లారిఫికేషన్ తెచ్చుకోవడానికి మీకు కొంత సమయం పడుతుంది. ఈలోగా రైతులు చాలా ఇబ్బందిపడతారు. కాబట్టి, బ్యాంకర్లతో మీరు మాట్లాడి వారికి సానుకూలమైన సూచనలు ఇచ్చి, మళ్లీ వారికి క్రెడిట్ వచ్చేటట్లు చేస్తే రైతులు ఇబ్బంది పడకుండా ఉంటారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : నేను ఇక్కడ రెండు, మూడు విషయాలకు స్పష్టత ఇచ్చాను. నేను వీలున్నంతవరకూ రైతులకు సహకరించాలి, రైతులకు రుణం ఇప్పించాలనేది నా ఆలోచన. అందులో మూడు, నాలుగు క్యాటగిరీలు. ఒకటి చిన్న, మధ్యతరగతి మరియు పెద్ద రైతులున్నారు. చిన్న మరియు మధ్యతరగతి రైతులకు ఎంత బెనిఫిట్ వస్తుందో దానిని యూనిఫామ్‌గా పెద్ద రైతుకు కూడా ఇవ్వాలి. రెండవది, బంగారం తాకట్టు పెట్టి అప్పు తెచ్చారు. ఆడవారి పేరుతో బంగారం పెట్టారు, మగవారి పేరుతో కూడా బంగారం పెట్టారు. దానిని కూడా కన్సిడర్ చేయాలి. కొంతమంది defaulters ఉన్నారు, కొంతమంది రెగ్యులర్‌గా బ్యాంకులకు తిరిగి చెల్లించే వారున్నరు. అందులో defaulters గనుక మనం రుణమాఫీ పథకం అమలుచేస్తే, రెగ్యులర్‌గా రుణాన్ని తిరిగి చెల్లించేవాడు ఎప్పుడూ బాధపడుతూనే ఉన్నాడు. ఈమధ్యనే నేను నా నియోజక వర్గానికి వెళ్లాను. అందరితో మాట్లాడుతూ వెళ్తుంటే, ఒక మహిళ పరిగెడుతూ నావద్దకు వచ్చింది. పరిగెడుతూ వచ్చి సార్, సార్ మీకో మాట చెప్పాలి, రెండు నిమిషాలు ఉండమని అడిగింది. ఏంటమ్మా చెప్పండీ అని అడిగాను. "రుణ మాఫీ అనేది బ్యాంకులో రుణాలు తీసుకున్న వారికి ఇస్తామని చెబుతున్నారు, బ్యాంకు రుణం కట్టలేకపోయానని అవమానం పొందుతానేమోననే భయంతో నేను నా వద్ద ఉన్న వేరే వస్తువులను అమ్మి బ్యాంకులో రుణం మొత్తాన్ని తిరిగి చెల్లించాను. నాకిప్పుడు రుణమాఫీ మొత్తం రాదా సార్, నన్ను ఇప్పుడు ఏమి చేయమంటారని" ఆమె నన్ను అడగడం జరిగింది. అంటే నిజాయితీగా ఉండే వారు ఏ విధంగా ఫీల్ అవుతారనేది ఇదొక ఉదాహరణ. కాబట్టి, మార్చినెల వరకూ ఎవరైతే అకౌంటు కలిగి ఉన్నారో వారందరినీ నేను పరిగణనలోకి తీసుకుంటున్నాను. వాటిని తీసుకుని ఏవిధంగా ఇవ్వాలో మోడాలిటీస్‌ను వర్క్‌వుట్ చేస్తున్నాము.

శ్రీ సి.రామచంద్రయ్య: సర్, రుణాలను క్లియర్ చేసిన వారికి కూడా ఇస్తారా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అవును, క్లియర్ చేసిన వారికి కూడా ఇస్తాం. అప్పుడు ఏమౌతుందంటే, రెగ్యులర్‌గా కట్టుకునే వారు కట్టేసుకుంటారు. రెన్యువల్ అవుతుంది, వారికి ఇబ్బంది ఉండదు. లేకపోతే, కేవలం defaultersకే రుణమాఫీ ఇస్తే, ఎక్కువ defaulters ని పెంచి, బ్యాంకింగ్ సిస్టమ్‌ని దెబ్బతీసిన వారమవుతాం. రుణమాఫీ ప్రయోజనాన్ని అందరికీ వర్తింపజేస్తాము. మీరు చెప్పినట్లు, మెడాలిటీస్‌ను మరో ఐదారు రోజుల్లో వర్కవుట్ చేస్తాం. రీ-షెడ్యూల్డ్ చేయడమా లేక బాండ్స్ ఏమైనా బ్యాంకర్లకు ఇచ్చి, ఆరు లేక ఏడు సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం కొంత మొత్తాన్ని మేము చెల్లించే విధంగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒప్పుకోవడమా లేక మరో మూడు, నాలుగు ప్రత్యామ్నాయాలను కూడా వర్కవుట్ చేస్తున్నాము. వీలైనంత త్వరగా ఒక పరిష్కారాన్ని కనుగొంటాం. ఎట్టి పరిస్థితుల్లోనూ, ఖరీఫ్ పంటకోసం రైతులకి రుణాలు వచ్చే విధంగా అన్ని ఏర్పాట్లనూ మేము చేస్తాము.

MR. CHAIRMAN: (Addressing Sri M.V.S. Sarma) Sarma garu, you have given 5 Amendments.

SRI M.V.S. SARMA: Sir, I request the Hon'ble Chairman kindly permit me to move certain amendments to be incorporated in the Motion of Thanks to the Address delivered by the Hon'ble Governor of Andhra Pradesh. These amendments are in tune with the spirit of the Governor's Address. They are not against the line of the Governor's Address. కాంక్రీట్‌గా వాటి గురించి అందులో ప్రస్తావన

లేదు కాబట్టి, వాటిని నేను సవరణల రూపంలో ప్రతిపాదించాను. వాటి మీద వారు స్పందిస్తే, that will go on record.

MR.CHAIRMAN: Okay, Mr. M.V.S. Sarma, you can put forth your amendments.

**AMENDMENTS**

SRI M.V.S. SARMA: Chairman Sir, with your permission, I beg to move the following amendments:

1. "This House expresses serious concern at the phenomenal increase in the role of money and liquor in the recent elections, which is a blot on democracy."

2. "This House unanimously urges the Government to ensure minimum living wage to all un-organised workers in the State, and to ensure job security to all contract/out-sourcing employees under State Government, Corporations, Universities and Local Bodies."

3. "This House urges the Government to ensure that all basic amenities like drinking water, electricity, furniture, teaching and non-teaching staff in all educational institutions of the Government."

4. "This House urges that the Government shall ensure and implement a Sub-plan for minorities along with lines of S.C.S.P./T.S.P."

5. "This House urges upon the Government to equip all Governments right from PHC right upto General Hospitals with medicines, equipment, para-medical staff and Doctors. This House also urges the Government to upgrade all Hospitals attached to Medical Colleges to the level of Super Specialty Hospitals."

MR.CHAIRMAN: Motion moved.

సా. 5.00

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : నేను నా ప్రసంగంలో ఇప్పుడే చెప్పాను, వాటిని చాలా వరకు కవర్ చేశాను. ఉదాహరణకు చూస్తే, రోల్ ఆఫ్ మనీ, లిక్కరు గురించి ఇంతకు ముందే చెప్పాను. వీటి విషయంలో సంస్కరణలు రాజకీయంగా తీసుకురాగలగాలి. లిక్కరు విషయంలో కూడా సంస్కరణలు తేవాలి. ప్రతీది లెక్కలోకి వస్తే వాటిని చాలా వరకు కంట్రోల్ చేయొచ్చు. దీనికి నా వంతు కృషి నేను చేస్తాను, దానికి మీరు కూడా ప్రజల అభిప్రాయాలను సేకరించండి. నాకు నమ్మకం ఉంది. ప్రతిరోజు ప్రజలపై భారం పెరుగుతోంది, కనుక ప్రభుత్వాలు కూడా మార్పును తీసుకొచ్చే ప్రయత్నం కూడా జరుగుతుంది. రెండవదిగా, సభ్యులు పి.జె. చంద్రశేఖర రావు గారు అసంఘటిత రంగాలపై మాట్లాడారు. వారు చెప్పిన విధంగా అసంఘటిత రంగాల్లో పని చేసే వారు రాష్ట్రంలో ఉన్నారు. వారికి సంబంధించిన జాబ్ సెక్యూరిటీ, కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ వాటి గురించి కూడా చెప్పారు. అసంఘటిత రంగం గురించి మేము గవర్నరు ప్రసంగంలో కూడా చెప్పాము. ఇంతేకాకుండా, గవర్నరుగారి అడ్రస్‌లో కూడా అసంఘటిత రంగంలో ఎంత శాతం మేరకు ఉన్నారు, ఆ సెక్టారుని ఏ విధంగా అభివృద్ధి చేయాలని కూడా చెప్పడం జరిగింది. కానీ, ఈ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి ఒక నిర్ణిత కాలంలో, ఒక పద్ధతి ప్రకారం ఏ విధంగా పర్మనెంట్ చేయాలనే దానిపైన కూడా హామీ ఇచ్చాం, దానిపై మేము వర్కవుట్ చేస్తాం.

అదేవిధంగా త్రాగునీరు, విద్యుచ్ఛక్తి, విద్యాసంస్థలకు సంబంధించి గౌరవసభ్యులు సభలో ఏదైతే చెప్పారో, అవే కాకుండా, ఇంకా నాకు కొన్ని ఆలోచనలు కూడా ఉన్నాయి. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కూడా కొన్ని మంచి స్టాండర్డ్స్ వస్తున్నాయి. ఇంకా, మనం అటువంటివాటిని ఏమైనా ఇంప్రూవ్ చేయగలుగుతామా అనే వాటికి సంబంధించి కూడా ఆలోచిస్తున్నాను. ఇంకా విద్యకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి. ప్రాథమిక పాఠశాలల్లో కూడా నాణ్యత గల విద్యను తీసుకురావాలి. అలాగే, సౌకర్యాలకు కూడా ప్రాధాన్యతనివ్వాలి. తప్పనిసరిగా నేను ఈ అంశాలపై శ్రద్ధ పెడతాను. మధ్యాహ్న భోజన పథకాలకు సంబంధించి అక్కడ సరైన పరిస్థితులు లేక అనేక సమస్యలు ఎదురవుతున్నాయి కాబట్టి, వాటినన్నింటిని పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

మరొక ప్రక్క ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక కూడా అమలయ్యేవిధంగా చర్యలు తీసుకుంటాం. అంతేగాకుండా మైనారిటీల గురించి కూడా అడిగారు. వారికి సంబంధించి ఏ విధంగా చర్యలు తీసుకోవాలని దానిపై నేను ప్రత్యేకించి ఈ అంశాన్ని బడ్జెట్‌లో కూడా పెడతామని అన్నాను. బి.సి.లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, కాపులను వెనుకబడిన వర్గం క్రింద చేర్చడానికి ఒక కమీషన్‌ను వేసి, వారిని కూడా వెనుకబడిన వర్గాలలో చేర్చడానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది. త్వరలో దీనికి సంబంధించి ఒక కమీషన్‌ను వేస్తాం. ఆ కమీషన్ కూడా ఎగ్జామిన్ చేసిన అంశాలను వీలైనంత తొందరలో అమలు చేసే ప్రయత్నం చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మరొక ప్రక్క అగ్రకులాలో చాలామంది పేదవారున్నారు. అగ్ర వర్ణాలలో కూడా పేదవారున్నారు. ముఖ్యంగా చాలా గ్రామాలను పరిశీలించినప్పుడు బ్రాహ్మణులల్లో కూడా చాలా పేదవారున్నారు, వారికి అనేక సమస్యలున్నాయి. వారికి కూడా ఒక గ్రాంటు పెట్టి, కంబైన్డ్ స్టేట్‌లో సుమారు రూ.500కోట్లు అన్నాం, దీనిని కూడా మన రాష్ట్రంలో అమలుచేసే ప్రయత్నం చేస్తాం. మిగిలిన అగ్రవర్ణాలల్లో మధ్యతరగతిలో కానీ, దిగువ మధ్య తరగతిలో కానీ చాలామంది పేదవారున్నారు. వారందరికీ సంబంధించి తగిన చర్యలు తీసుకుంటాం. అలాగే, నీటికి సంబంధించి ఒక సబ్ కమిటీని కూడా వేశాం. త్రాగునీటి సమస్య చాలా భయంకరంగా ఉంది. దీనికి సంబంధించి తగిన చర్యలు తీసుకుంటున్నాం. ఈ రోజుల్లో మున్సిపాలిటీలలో, గ్రామాలలో వాటర్ స్కీం వాళ్ళే చూసుకుంటున్నారు. అలా కాకుండా, ఇరిగేషన్ సోర్సు నుంచి నీటిని తీసుకువచ్చే బాధ్యతను ఒక బోర్డును ఏర్పాటు చేసి, దానికి అప్పచెపుతాము. ఉదాహరణకు శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా కర్నూలు జిల్లా అంతటికి నీటి సరఫరా చేస్తుంది. అలాగే దగ్గరిలో ఉన్న నీటి వనరుల ఆధారంగా ఎన్ని గ్రామాలకు నీటికి సరఫరా చేయగలుగుతారో దానికి సంబంధించి మెయిన్ లైన్స్, ట్రాన్స్‌మిషన్ అంతా వారే తెచ్చుకుంటారు. డైరెక్షన్, మెయింటినెన్సు అంతా వాళ్ళే చూస్తారు. పంచాయతీరాజ్‌కి వస్తే ఆ డిస్ట్రిబ్యూషన్ పంచాయతీకి ఇవ్వడం, అలాగే మున్సిపాలిటీకి సంబంధించి వస్తే, ఆ డిస్ట్రిబ్యూషన్‌ను మున్సిపాలిటీకే ఇవ్వడం జరుగుతుంది. ఇందులోనే, మినరల్ వాటర్‌ను కూడా పెట్టాలని అనుకుంటున్నాం. మినరల్ వాటర్‌లో కార్పొరేట్ సెక్టార్లకు ఇన్‌వాల్వ్ చేసి, రూ.2లకే 20 లీటర్లు ఇచ్చేట్లుగా నో లాస్, నో ప్రాఫిట్ క్రింద వారే కొంత డబ్బు ఖర్చు పెట్టుకొని చేసుకునే విధంగా, వారికి పవర్‌లో కొంత మినహాయింపు మొదలైనవి చేసి, మినరల్ వాటర్‌ను రాష్ట్రం మొత్తం అందించే ప్రయత్నం చేస్తున్నాం. ఎందుకంటే, ఇంటి అవసరాలకు, పశువులకు నాణ్యమైన నీటిని అందించాలనుకుంటున్నాం. ఈ మినరల్ వాటర్ అందరికీ ఉపయోగపడుతుందని అనుకుంటున్నాం.

అలాగే, నాకున్నటువంటి ఆలోచనల ప్రకారం ఆసుపత్రులనన్నింటినీ కూడా ప్రక్షాళన చేసి పేదవారికి ఆరోగ్యం అందించాలి. ఎందుకంటే, రాను రాను ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమవడమే కాకుండా ఖరీదైపోతోంది. దీనిని ఏ విధంగా చేయాలో చేస్తాము. అలాగే, ఎన్.టి.ఆర్. హెల్త్ కార్డులను కూడా జారీ చేస్తామన్నాం, దానిని కూడా వర్కవుట్ చేస్తున్నాం. అవన్నీ పూర్తి చేసి ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండేలా తగిన చర్యలు తీసుకుంటాం. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మెజారిటీ అంశాలను పరిశీలిస్తూ, తప్పకుండా ఆ దిశగా ముందుకు వెళ్ళే ప్రయత్నం చేస్తాం. As I have already covered the issues raised by Sri M.V.S. Sarma in the form of amendments to the Governor's Address, I, therefore, request him to withdraw the amendments moved by him.

MR. CHAIRMAN: Now, the question is:

1. " That this House expresses serious concern at the phenomenal increase in the role of money and liquor in the recent elections, which is a blot on democracy."

2. "That this House unanimously urges the Government to ensure minimum living wage to all un-organised workers in the State, and to ensure job security to all contract/out-sourcing employees under State Government, Corporations, Universities and Local Bodies."

3. "That this House urges the Government to ensure that all basic amenities like drinking water, electricity, furniture, teaching and non-teaching staff in all educational institutions of the Government."

4. "That this House urges that the Government shall ensure and implement a Sub-plan for minorities along with lines of S.C.S.P./T.S.P."

5. "That this House urges upon the Government to equip all Governments right from PHC right upto General Hospitals with medicines, equipment, para-medical staff and Doctors. This House also urges the Government to upgrade all Hospitals attached to Medical Colleges to the level of Super Specialty Hospitals."

MR. CHAIRMAN: Motion moved.

( PAUSE)

Motion was negatived and the amendments were lost.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా ఒక క్లారిఫికేషన్ అడగదలచుకున్నాను. ఎన్.టి.ఆర్. సుజల స్రవంతి అనే కొత్త పథకాన్ని ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసిన రోజునే ప్రకటించారు. ఇది చాలా మంచి పథకం, ఇది ఖచ్చితంగా భవిష్యత్తులో ఆరోగ్యాన్ని పెంపొందించడానికి, అనారోగ్య సమస్యలు దూరపరచడానికి దోహదపడుతుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. దీన్ని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ పెట్టుకుని, పారిశ్రామిక వేత్తల లాభాలలో వచ్చే రెండు శాతాన్ని దీనికి ఉపయోగిస్తారా? లేక మీరు కూడా ప్రభుత్వం తరఫున దానికి కొంత జత చేసి చేస్తారా అనేది మా ప్రశ్న. అలాగే, మరొక విషయం ఏమిటంటే, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో వచ్చే రెండు శాంతం నగదును దీనికే ఖర్చుపెట్టాలనే నిబంధనేమైనా ఉందా? లేకపోతే, వారు వ్యతిరేకిస్తే అందుకు సంబంధించి మీరు తీసుకునే చర్యలు ఏమిటి అనే ప్రశ్నలపై దయ ఉంచి వీటికి సంబంధించి వివరణ ఇస్తారని తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అలాగే, వాటర్ సోర్సెస్‌కు సంబంధించిన నియంత్రణ ప్రభుత్వం దగ్గర ఉంటుందా? లేక కార్పొరేట్ వారికే అప్పగిస్తారా?

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ప్రభుత్వం వద్దే ఉంటుంది.

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, అంతకు ముందు నాకు తెలిసిన శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడుగారు వేరు, ఇప్పుడు చంద్రబాబునాయుడు గారు వేరు. Now, I am seeing a new Chief Minister. It is a holistic mind. మీకు అన్ని అంశాలపైన సమగ్రమైన ఆలోచనలున్నట్లు కనబడుతన్నాయి. నాది ఒక విజ్ఞప్తి ఏమిటంటే, పదవ తరగతిలోపు లక్షలాదిమంది పిల్లలు కాన్వెంట్లలో చదువుకుంటున్నారు. ఆ కార్పొరేట్ స్కూళ్ళల్లో ఫీజులు సుమారు లక్షా, ఏనభైవేల రూపాయలవరకూ ఉంటున్నాయి. దీని వలన పేద పిల్లలు పీజులు చెల్లించలేక పోతున్నారు, వారికి చాలా నష్టం జరుగుతోంది. ఈ విద్యావిధానం మీద ఐరన్ హ్యాండ్‌తో మీరు ఏమైనా చర్యలు తీసుకోకపోతే, ఈ పాలసీ వల్ల ఉపయోగం ఉండదు, కనుక పేద విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకొని అందరికీ సమాన విద్యను అందించే ప్రయత్నం చేయాలని తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అధ్యక్షా, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే, ఎర్ర చందనం విషయంలో మంత్రి గారు చొరవ తీసుకోవడం వల్ల ఇప్పటి వరకు 15 శాతం వరకు అరెస్ట్ చేయగలిగారు. నాకు తెలిసి ఇప్పటి వరకు అన్ని ప్రాంతాలలో సుమారు రూ. 25000 కోట్ల సీజ్డ్ మెటీరియల్ ఓపెన్ గోడౌన్స్‌లో ఉంది. ఈ మధ్య కాలంలో బ్యాంకు రీజినల్ మేనేజరుతో మాట్లాడినప్పుడు లాక్ అండ్ కీ పద్ధతి క్రింద మాకు అప్పగిస్తే మేము వాటికి లాకర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. వాటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఇక రెండవ అంశం అరెస్టుకు సంబంధించి టాస్క్‌ఫోర్సుకు ఎటువంటి అధికారాలు లేవు. టాస్క్‌ఫోర్సు అరెస్టు చేస్తే ఫారెస్ట్ డిపార్టుమెంటుకు అప్పగించాలి. ఫారెస్ట్ డిపార్టుమెంటుకు అరెస్ట్ చేసే వ్యవస్థ లేదు, కనుక దగ్గర ఒకవేళ ఎవరినైనా అరెస్టు చేస్తే ఆ కేసు రిజిస్ట్రేషన్ ఎక్కడ చేయాలి? వీటికి సంబంధించి టాస్క్‌ఫోర్సుకు కేసు రిజిస్ట్రేషన్ చేసే విధంగా కొన్ని సవరణలు తీసుకురావలసినటువంటి అవసరం ఎంతైనా ఉంది. తమిళనాడు రాష్ట్రంలో ఏ విధంగా ఫారెస్ట్ యాక్ట్‌ను తీసుకువచ్చారో, అదే విధంగా మన దగ్గర కూడా తీసుకువచ్చే ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. అలాగే, స్మగ్లర్సు మాఫియాకు సంబంధించి కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కర్ణాటక తమిళనాడు, మహారాష్ట్ర, బీహారు, గుజరాత్‌లలో వీటికి సంబంధించి ఎక్కువమంది కాన్‌సన్‌ట్రేషన్ చేస్తున్నారు. వీరందరికీ రాయలసీమ నుంచే మెటీరియల్ వెడుతోందని నా నమ్మకం. కొంతమంది స్మగ్లర్లు బీహారులో, బరంపూర్‌లో పట్టుబడ్డారు. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలి. ఎర్రచందనం ద్వారా ఆదాయం సంపాదించుకునే వనరులు మనకు చాలా ఉన్నాయి. ఆ ఆదాయాన్ని తెచ్చి, మన రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించవలసిందిగా నేను మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, కేజి నుంచి పీజీ వరకు ఉచిత విద్యను ఇద్దామనే మంచి ఆలోచన చేశారు, చాలా సంతోషం. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌లో కూడా పిల్లలకు

14 సంవత్సరముల వరకు ఉచిత విద్యను ఇవ్వాలని ఉంది. ఆ ప్రకారంగా కనీసం 14 సంవత్సరముల వయస్సు గల పిల్లలకు కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే కాకుండా, కార్పొరేట్ పాఠశాలల్లో కూడా బాధ్యతగా తీసుకొని పిల్లలకు ఉచిత విద్యను అందించే ఏర్పాటు చేసి, ఫీజు నియంత్రణ చేసి, ద్వారా కల్పించడం వలన విద్యార్థులు బాగా చదువుకోవడానికి అవకాశం ఉంటుంది. అలాగే విద్యావ్యవస్థలో నాణ్యతగల విద్యను అందించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. కనీసం 8వ తరగతి వరకూ పిల్లలకు సంబంధించి నాణ్యతగల విద్యను అందించే ప్రయత్నం చేయాలని తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మేము గత 7 సంవత్సరముల నుంచి ఈ కౌన్సిల్‌లో ఉన్నాం. ఇన్ని సంవత్సరముల నుంచి కూడా ఈ కౌన్సిల్‌లో విద్యకు సంబంధించి సమగ్రమైన చర్చ జరగాలని, అవసరమైతే ఒక నిపుణుల కమిటీని వేయాలని, ముఖ్యంగా స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఒక కాంప్రెహెన్సివ్ ప్లాన్‌ను చేయాలని కోరుతున్నాము. వీటికి సంబంధించి ఎంత డబ్బు ఖర్చు పెడుతున్నాము, దాని ఫలితాలు ఏ విధంగా వస్తున్నాయో చూస్తే చాలా బాధగా ఉంది. మీరు కుప్పం నియోజక వర్గానికి సంబంధించినటువంటి వారు. ఆ నియోజక వర్గంలోని ప్రాథమిక పాఠశాలల్లో సుమారు 1069 అధ్యాపక పోస్టులు ఉంటే, అందులో సుమారు 542 పోస్టుల వరకూ ఖాళీగా ఉన్నాయి. అసలు ఈ పోస్టులు ఖాళీగా ఎందుకు ఉండవలసి వచ్చింది?

05.10 & 05.20 pm

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: కొట్లాడి, కొట్లాడితే కూడా..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: నన్నెందుకు అడుగుతారు. ముందున్న వాళ్లని అడగండి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అప్పుడు కూడా మీరు ఎమ్మెల్యేనే కదా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అవునండీ. ఎమ్మెల్యేగా పోరాడి, పోరాడి అలసిపోయాము. మీరడిగిన వాటికి సమాధానం చెబుతాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: చాలా ఉన్నాయి సార్. గతంలో మేము ఒక ప్లాన్ తయారు చేశాం. ఎడ్యుకేషన్‌కు సంబంధించినంత వరకు ఈ విధంగా ఉండాలని ఆలోచన చేసి, మేం దేశవ్యాప్తంగా చూసిన దాని మీద, we have proposed a comprehensive plan. చాలా సార్లు చెప్పినా కూడా ఎవ్వరూ మమ్మల్ని పట్టించుకోలేదు. దయచేసి, ఇప్పుడు మీరున్నారు కాబట్టి, నాక్కొంచెం ఆశ కలిగి మీతో మాట్లాడుతున్నాను. కాబట్టి, ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఏదైనా ఒక కమిటీ వేయండి. బీహార్ ప్రభుత్వం ముచుకుంద్ దూబే కమిటీ ఒకటి వేసింది. అక్కడ చాలా అద్భుతమైన రిపోర్టు వచ్చింది. ప్రైమరీ ఎడ్యుకేషన్ అనేది ఒక మోడల్ క్రింద తయారైంది. You please go through that Report. లేదంటే, ఉన్నత విద్యామండలి తరహాలో పాఠశాల విద్యకు సంబంధించి పాఠశాల విద్యా మండలి కూడా ఉండాలని మేం అభిప్రాయపడుతున్నాం. ఇదెట్లా ఉందంటే – అధికారులు వారికిష్టమొచ్చినప్పుడు మంచి చేస్తే ఏదో జరగడం, రోజువారీ వ్యవహారంలాగా నడిచిపోతుంటే చూస్తూ ఉండటమే తప్ప, ఏం చేయలేకపోతున్నారు. మొత్తం

మీద ఆంధ్రప్రదేశ్‌లో స్కూల్ ఎడ్యుకేషన్ ఎలాగుందనే దాని మీద దయచేసి మీరు మనసు పెట్టండి. మా వరకు మేం దానికి కావాల్సిన ఇన్‌పుట్స్ నూటికి నూరు పాళ్లు మీకు అందివ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, స్కూళ్లకు సంబంధించిన విషయంపై మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. గత ఐదేళ్ల నుండి కూడా అడుగుతున్నాము. చాలా స్కూళ్లలో బాత్రూములు గానీ, టాయ్‌లెట్లు గానీ లేవు. దాని మూలంగా ఆడపిల్లలు టాయ్‌లెట్లకు వెళ్లాలంటే ఇబ్బందిపడుతున్నారు. మగ పిల్లలైతే ఏ చెట్ల క్రిందకో వెళతారు. ఆడపిల్లలు మాత్రం ఇబ్బందయ్యి, యూరినరీ ప్రాబ్లమ్స్ వచ్చి, ఇన్ఫెక్షన్లు వచ్చి, చాలా మంది అనారోగ్యం పాలయ్యి ఇంట్లో ఉండటం జరుగుతోంది. మరి కొంతమంది ఆడపిల్లల్ని తల్లిదండ్రులు చదువు కూడా మాన్పించడం జరిగింది. ఎన్నోసార్లు మేం స్కూళ్లకు వెళ్లినప్పుడు, చాలా చోట్ల టీచర్లు, ఆడపిల్లలు మొత్తుకుంటున్నారు. కాబట్టి, ప్రతి స్కూల్‌కు తప్పనిసరిగా ఆడపిల్లలకు, మగపిల్లలకు బాత్రూములు, టాయ్‌లెట్లు ఉండాలి. అలాగే, మంచినీటి సదుపాయం కూడా ఉండాలి. మట్టికుండల్లో నీళ్లు పెట్టడం, ఒక్కోసారి నీళ్లు లేకపోవడం, పాడైపోయిన బోర్ల దగ్గరకు వెళ్లి పిల్లలు నీళ్లు తాగడం జరుగుతోంది. కాబట్టి, టాయ్‌లెట్లు, త్రాగునీరు అంశాన్ని ముందు ముఖ్యంగా చూడాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

డా.ఎం. గేయానంద్ః అధ్యక్షా, గవర్నమెంట్ హాస్పిటళ్లను స్ట్రెంగ్తెన్ చేయడం గురించి కూడా మీ ఎన్నికల ప్రణాళికలో ఉంది. కాబట్టి, దాని గురించి కూడా కొంచెం క్లారిఫై చేస్తే బాగుంటుంది.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః సార్, బెల్టు షాపులను బంద్ చేయిస్తామని మీరు చాలా రోజుల క్రితం ప్రకటించారు. నాకున్న సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క బెల్టుషాపు కూడా బంద్ కాలేదు. దానికి సంబంధించి కార్యచరణ ప్రణాళికను మీరు ఆలోచించి, వీలైనంత త్వరగా ప్రకటిస్తే సంతోషంగా ఉంటుంది. రెండవది, మీరు ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 నుండి 60 సంవత్సరాలకి పెంచిన నేపథ్యంలో, ఆ బిల్లుపై మాట్లాడేటప్పుడు ఒక విషయం ప్రస్తావించడం మర్చిపోయాను. ఇక్కడే మన కార్మిక శాఖామంత్రి గారు కూడా ఉన్నారు కాబట్టి, లేబర్ ఎంప్లాయ్‌మెంట్ స్టాండింగ్ ఆర్డర్స్ మార్చకుండా, ఉత్పత్తి రంగంలో, పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది ఇండస్ట్రియల్ వర్కర్లకి, ఎంప్లాయీస్‌కి ఈ వయోపరిమితి పెంపును వర్తింపచేయడం కష్టమౌతుంది కాబట్టి, లేబర్ ఎంప్లాయ్‌మెంట్ స్టాండింగ్ ఆర్డర్స్‌ని ఆంధ్రప్రదేశ్ రూల్స్ రూపంలో మార్పు చేయకపోతే, ప్రభుత్వం తలపెట్టిన ప్రయోజనం వారికి అందేలా లేదు. కాబట్టి, వీటిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పీరుకట్ల విశ్వప్రసాదరావుః అధ్యక్షా, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు ఉన్న పాఠశాలల్లో ఎన్‌క్రోచ్‌మెంట్లు జరుగుతున్నాయి. పూర్వం పెద్దలిచ్చిన స్థలాలు గ్రామాల్లో కబ్జాకు గురౌతున్నాయి. కాబట్టి, తప్పనిసరిగా ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు ఉన్న పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్ ఏర్పాటు చేయాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇప్పుడు.. సిఎస్ఆర్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) గురించి అడిగారు. సిఎస్ఆర్ కాన్సెప్ట్ గత రెండేళ్ల నుండి వచ్చింది. 2 పర్సంట్ ఈ లాభాలలో కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద ఖర్చుపెట్టాలి. అందుకోసమే దీన్ని కూడా ఇంటిగ్రేట్ చేసి, పవర్ కన్‌సెషన్ ఇవ్వడం, కొన్ని ఇన్సెంటివ్‌లు ఇవ్వడం ద్వారా, ఆయా సంస్థలు ముందుకు వస్తే, ప్రాపర్‌గా డెలివరీ ఉంటుంది, వాళ్లకు కూడా సంతృప్తి ఉంటుందనే ఉద్దేశంతోనే ఈ కాన్సెప్ట్ పెట్టాము. నేను మ్యాండేటరీగా చెప్పడం లేదు గానీ, అందర్నీ ఇందులో ఇన్‌వాల్వ్ చేస్తున్నాను.

మొన్ననే విశాఖపట్నం నుండి స్టీల్ ప్లాంటు వాళ్లు వచ్చారు. దాదాపు రూ.400 కోట్లు వాళ్లకు లాభాలు వస్తున్నాయి. అందులో 2 శాతమంటే, సుమారు రూ.8 కోట్లు వస్తుంది. సిఎస్ఆర్ క్రింద నేను వాళ్లని మూడు స్కీమ్స్ గురించి అడిగాను. అందులో ఒకటి వాటర్. రెండవది స్కిల్ అప్‌గ్రేడేషన్. మూడవది ఎడ్యుకేషన్. ఈ మూడింటి మీద కాన్‌సెన్‌ట్రేట్ చేయండని అడిగాను. వాళ్లు దాదాపు రూ.20 కోట్ల వరకు హెల్త్‌కి సంబంధించిన రీఇంబర్స్‌మెంట్ కోసం ఖర్చుపెడుతున్నారు. అలాంటప్పుడు, why can't you have a Medical college అని అడిగాను. అలాగే, డ్రింకింగ్ వాటర్ అంశాన్ని కూడా సిఎస్ఆర్ క్రింద లింక్ చేస్తాము. వాళ్లు వేరే ఏదన్నా చేయాలన్నా కూడా ఒక పద్ధతి ప్రకారం చేసేలా చూస్తాము.

మూడవది ఎడ్యుకేషన్. ఇప్పుడు అమెరికాలో వచ్చిన ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అన్నీ సిఎస్ఆర్ క్రిందనే వచ్చాయి. చారిటీ క్రిందనే ప్రమోట్ చేశారు. స్టాన్‌ఫోర్డ్, హార్వర్డ్ యూనివర్సిటీలు.. ఇలా ఏ యూనివర్సిటీ తీసుకున్నా వాటికి కొన్ని వందల, వేల కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ ఉంది. చాలా బాగా పని చేస్తున్నారు. మనం కూడా దాన్ని ప్రోత్సహించాల్సిన అవసరముంది. ఒకవేళ అలా వాళ్లు ముందుకు రాని పక్షంలో, గవర్నమెంట్ తరఫున ఏం చేయాలో ఆలోచిస్తాం. ఇంకొంచెం బెటర్ ఇన్సెంటివ్స్ ఇచ్చేలా చేయడమా, లేక మనమే చేయడమా అనేది వర్కవుట్ చేసి, ఇంకొంతమంది ఎన్‌జిఓలను కూడా ప్రోత్సహిస్తాం.

రెండవది, మిత్రుడు పాలడుగు వెంకట్రావు గారు కాన్వెంట్ స్కూళ్ల విషయం చెప్పారు. నాకు చాలా రోజుల నుండి వారితో పరిచయముంది. ఇద్దరం ఒకేసారి ఎమ్మెల్యేలమయ్యాం. 1978 నుండి ఎమ్మెల్యేలుగా ఉన్నాం. ఇద్దరం కలిసి కూడా తిరిగేవాళ్లం. కాన్వెంట్ స్కూల్లో ఫీజుల గురించి ఆయన రెయిజ్ చేశారు. ఇంకా ఒకరిద్దరు కూడా ఆ ఇష్యూ రెయిజ్ చేశారు. వాస్తవంగా ఇక్కడ ఆలోచిస్తే, ప్రైవేటు స్కూళ్లలో ఎక్కువ ఫీజులున్నాయి. మరోపక్క మనం వాళ్లతో సమానంగా కంపీట్ చేయలేక కొంతవరకు ఇబ్బందులు పడుతున్నాం. ఈ రోజు క్వాలిటీ ఎడ్యుకేషన్ కావాలి. ఎడ్యుకేషన్‌కు సంబంధించి మనం గుర్తుపెట్టుకోవాల్సిందేమంటే – ఏ పేదవాడైనా, ఒక్కడు బాగా చదువుకుని, అతనికి ఉద్యోగం వచ్చి ఒక ఇంజనీరో, డాక్టరో అయితే, ఆ తరువాత జనరేషన్ అంతా బాగుపడతారు.

ఈ రోజు నాదెళ్ల సత్య. యుగంధర్ అని ఒక ఐఏఎస్ ఆఫీసర్ ఉన్నాడు. మీకందరికీ తెలిసే ఉంటుంది. నా దగ్గర పని చేశాడు. రూరల్ డెవలప్‌మెంట్ క్రింద, పావర్టీ ఎరాడికేషన్ క్రింద వెలుగు ప్రాజెక్టులో ఆయన్ను అడ్వైజర్‌గా పెట్టుకున్నాము. స్ట్రిక్ట్ ఆఫీసర్. పిఎంఓ ఆఫీసులో కూడా పనిచేశాడు. దేవెగౌడ, ఇంకొకరి దగ్గర పనిచేశాడు. వాళ్లబ్బాయే ఈ నాదెళ్ల సత్య. అతను ఈ రోజు

వరల్డ్ బెస్ట్ కంపెనీ మైక్రోసాఫ్ట్‌కు సిఇఓ అయ్యాడు. ఈ విషయం తెలిసి, నేను మొన్న ఆయనకు ఫోన్ చేసి, కంగ్రాట్యులేషన్స్ చెబుతూ అడిగాను. అప్పుడు ఆయన అన్నదేమంటే – మా అబ్బాయి బాగా చదువుకున్నాడు. ఇప్పుడు సిఇఓ అయ్యాడు. మా అబ్బాయి ఎప్పుడూ అంటాడు. ఈ రోజు చంద్రబాబు నాయుడు గారు వచ్చి ఐ.టి.ని ప్రమోట్ చేశారు. లేకపోతే నేను కూడా సివిల్ సర్వీసులకు పోయేవాడిని. ఎప్పుడైతే ఆయన ఐటి గురించి మాట్లాడేడో, నేనెందుకు చదువుకోకూడదని ఐ.టి.ని చదువుకున్నాను. ఈ రోజు నాకు ఇంతటి స్థాయిలో ఎలివేషన్ వచ్చిందంటే అందుకు కారణం, ఆ రోజున ఆయన నాకు చూపించిన స్ఫూర్తి వల్లనే నేను పైకొచ్చాను అని చెప్పే పరిస్థితికి వచ్చారు. It is a very good trend. మన వాళ్లు ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. అన్ని దేశాల్లోనూ ఉన్నారు. ఐ.టి. అంటే ఇండియా. ఇండియా అంటే ఆంధ్రప్రదేశ్. ఆ సినారియో మనం తీసుకురాగలిగాం.

అయితే, ఇక్కడ పేదవారికి కొన్ని ఇబ్బందులున్నాయని చెప్పారు. విద్యకు సంబంధించి కొన్ని ప్రయోగాలు కూడా చేశాము. కొత్త కాన్సెప్ట్ తీసుకువచ్చి, చాలా రెసిడెన్షియల్ స్కూళ్లు పెట్టాము. ఇప్పుడు దీన్ని ఎట్లా రెగ్యులేట్ చేయాలి, క్వాలిటీ ఎట్లా పెంచాలనేది చూడాలి. ఇప్పుడు కొంతమంది మిత్రులు క్వాలిటీ ఎడ్యుకేషన్ గురించి చెప్పారు. బీహార్లో కమిటీ వేయడం గురించి చెప్పారు. వీటి విషయంలో నేను ఓపెన్ మైండ్‌తో ఉన్నాను. అమెరికాలో ఒక సిస్టం కూడా ఉంది. అక్కడ స్కూల్ డిస్ట్రిక్ట్ అనే ఒక కాన్సెప్ట్ పెట్టి, అందరూ కూడా ఎలిమెంటరీ స్కూల్ నుండి ఒక లెవల్ వరకు అక్కడికే వెళ్లి చదువుకునే పరిస్థితి ఉంది. క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇస్తున్నారు. ఇలాంటి కొన్ని కాన్సెప్ట్‌లు ఉన్నాయి. ఇవన్నీ ఆలోచిస్తే మొన్న వూరికే అనిపించింది గానీ.. ఒక ఐదారు కిలోమీటర్లలో ఒక మంచి స్కూలు పెడతాం. గవర్నమెంట్ తరఫున స్కూలు బస్సులు పెడతాం. పిల్లలు నేరుగా వచ్చి మంచి వాతావరణంలో చదువుకుని ఇంటికి పోయేలాగ గానీ, కొంతమంది పేద వాళ్లకి రెసిడెన్షియల్ విధానం పెడితే ఎలా ఉంటుంది, ఇది ఎంత వరకు చేయగలుగుతామన్నది కూడా నేను ఆలోచిస్తున్నాను. ఇలాంటి వినూత్నమైన ఆలోచనలు మీ దగ్గర ఉంటే, అవి కూడా మాకివ్వండి. ఇవన్నీ కూడా మనం చేయగలిగితే బాగుంటుంది. తద్వారా టాలెంట్స్ అన్నీ పూల్ చేస్తాం. ఇప్పుడు టెక్నాలజీ ఉంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చాలా ఫాస్ట్‌గా జరుగుతోంది. మొన్ననే బిఎస్ఎన్ఎల్, రిలయన్స్ వాళ్లతో నేను మాట్లాడాను. They want to cover 4G services in each and every village within a period of one year. 4G సర్వీసులు గాని ఊర్లకు పోయి, ఎడ్యుకేషన్‌లో మనమనుకున్న కంటెంట్‌ని డైరెక్టుగా నెట్‌వర్క్ చేయగలిగితే, గవర్నమెంట్‌కు ఏ ఇన్ఫర్మేషన్ కావాలో దాన్ని ఇవ్వగలిగితే, పిల్లలకు బ్రహ్మాండంగా నాలెడ్జ్ వస్తుంది. కాబట్టి, ఈ విషయంలో నాకు కొన్ని ఆలోచనలున్నాయి. అవన్నీ ఏవిధంగా చేయాలనే విషయంలో, in due course of time నేను మీతో మాట్లాడతాను.

అదే మాదిరిగా మిత్రులు చెంగల్రాయుడు గారు మాట్లాడుతూ – రెడ్ శాండల్స్ – శాండల్ ఉడ్– శేషాచలం అడవి అన్నారు. ఆ విషయంలో ఆయనా పోరాడాడు. నేను కూడా చాలాసార్లు పోరాడాను. కానీ, ఫలితాలు రాలేదు. ఈ స్మగ్లర్లు ఏ పరిస్థితికి వచ్చారంటే – మా ఊర్లో కూడా ప్రజలెవరూ రాత్రుళ్లు బయటకు రాకూడదు. మీ ఊర్లో కూడా బయటకు రావడానికి లేదని చెప్పారు. ఉండొచ్చు. అలాగే, మా ఊళ్లో కూడా ఎవరూ రాత్రుళ్లు బయటకు రాకూడదు. ఎందుకంటే, ఈ సమయంలోనే స్మగ్లర్లు చెట్లను కొట్టి నాలుగైదుసార్లు ఎక్స్ఛేంజ్ చేస్తారు. ఒకడు చెట్లను కొట్టి రోడ్డు మీదకు తెస్తాడు. మరొకడు వెహికల్ తెచ్చి, ఇంకొక చోటకు ట్రాన్స్‌పోర్టు

చేస్తాడు. పొలాల్లో హైడింగ్ ప్లేసెస్ కొన్ని ఉంటాయి. అక్కడ వాటిని దాచిపెట్టి, ఎప్పుడు కావాలంటే అప్పుడు ట్రాన్స్‌పోర్టు చేస్తారు. దీన్నిబట్టి పగలు కొంతమంది పొలిటికల్ యాక్టివిటీ, రాత్రికి స్మగ్లింగ్ యాక్టివిటీ చేస్తున్నారు. కంఫర్టబుల్ బిజినెస్. మా ఊరికి పోతే కొంతమంది నాతో చెప్పారు. మేం ఊర్లో నుండి రాత్రుళ్లు బయటకు రాలేకపోతున్నాం. మమ్మల్ని కొడుతున్నారు. ఏం చేయమంటారని అడిగే పరిస్థితికి వచ్చారు. ఆ మాటలు వినగానే నాకు చాలా భాధనిపించింది. ఆఫీసర్లకి చెప్పాను గానీ ఎవ్వరూ యాక్షన్ తీసుకోలేదు. దీని మీద నాకు అవగాహన ఉంది. నాకు తెలిసి శేషాచలం కొండల్లో ప్రపంచంలోనే one of the best soil conditions ఉన్నాయి. రెడ్ శాండల్ విషయం మొన్న నాకు చెప్పారు. అది కూడా ఎగ్జామిన్ చేస్తున్నాను. ప్రపంచంలోనే మంచి క్వాలిటీ నాణ్యత కలిగిన రెడ్ శాండల్ వెరైటీ ఇక్కడ తప్ప మరెక్కడా రాదు. దీనికి ప్రపంచంలో చాలా దేశాల్లో మంచి డిమాండు ఉన్నది. కొన్ని దేశాల్లో దీన్ని కాస్మొటిక్స్‌లో ఉపయోగిస్తారని, మరికొన్ని దేశాల్లో సెంటిమెంటు క్రింద దీన్ని ఉపయోగించుకుని ఇళ్లలో పెట్టుకుంటారని ఇన్ఫర్మేషన్ వచ్చింది. ఇప్పుడైతే కొంతమంది ఇరవై వేలన్నారు. చెంగల్రాయుడు గారు 20,000 కోట్లు అన్నారు, రాజు గారైతే 2,000 కోట్లు అంటున్నారు. నిన్నా, మొన్నా ఎక్సైజ్ వాళ్లు చాలా శాండల్ ఉడ్‌ని పోర్ట్స్‌లో సీజ్ చేశారు. అది కూడా ఉంది. దాన్ని వాళ్లు ఇప్పుడు అమ్ముకుంటామంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్: సీజ్ చేసిన సరుకును డిస్పోజ్ చేయాలి కదా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: మన దగ్గర ఉన్నది మనం డిస్పోజ్ చేయాలి. వాళ్ల దగ్గర ఉన్నది వాళ్లు అమ్ముకుంటామంటున్నారు. సరుకు మనది. ఎక్సైజ్ వాళ్లు మేం అమ్ముకుంటామంటున్నారు. ఇలా ఎవరికి దొరికితే వాళ్లు అమ్ముకుంటామంటున్నారు. ఇవన్నీ పూల్ చేసుకుని, అమ్మగలిగితే బాగుంటుంది. టాస్క్‌ఫోర్స్ విషయానికి వస్తే, ఎన్నికలొచ్చి ముఖ్యమంత్రిగా ఎన్నిక కాకమునుపే నేను మా ఆఫీసర్లకు చాలా స్పష్టంగా చెప్పాను. మీరు ఏం చేస్తారో నాకు తెలియదు. అతి త్వరలో ఆ శాండల్ ఉడ్ స్మగ్లింగ్ ఎరాడికేట్ చేయాలని చాలా స్పష్టంగా చెప్పాను.

నాకు తిరుమలతో ఒక అటాచ్‌మెంట్ కూడా ఉంది. తిరుమల తిరుపతి దేవస్థానానికి ఎప్పుడన్నా వెళితే, వేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని అక్కడ ఏ మీటింగ్ కూడా రెవ్యూ చేసేవాడిని కాదు. ఆ టెంపుల్‌ది మాత్రం రెవ్యూ చేస్తూ, ఫారెస్ట్‌లో చెట్లు ఏం పెట్టాలి, ఎలా పెట్టాలి, శాండల్ ఉడ్ ఎందుకు పెట్టాలి అనేది చెప్పేవాడిని. శాండల్ ఉడ్ వాసన పీలిస్తే ఆరోగ్యం పెరుగుతుందనే ఉద్దేశంతో ఆ విషయంలో నేను చాలా ఎక్సర్‌సైజ్ చేశాను. ఇప్పుడు మన కళ్ల ముందే పెద్ద మాఫీయాలు ఆ వెంకటేశ్వర స్వామి చుట్టూతా చేరిపోయారు. ఆయనది (సభ్యులు శ్రీ చెంగల్రాయుడు) కోడూరు. రాజంపేట, రాయచోటి, వాయల్పాడు, చంద్రగిరి, పూతలపట్టు, నగరి, రేణిగుంట, శ్రీ కాళహస్తి, వెంకటగిరి, రాపూరు ఇలా ఈ కారిడార్ మొత్తం చెన్నై వరకు వెళ్లింది. ఇప్పుడది వేరే రాష్ట్రాలకు కూడా పాకిపోయింది. ఆ కారిడార్‌లో అప్పట్లో వీరప్పన్ ఉండేవాడు. ఆ మాదిరిగా ఇక్కడా తయారయ్యారు. ఊర్లో పది మంది కుర్రాళ్లని పెట్టుకోవడం, వాళ్లకేదో ఒకటి ఇవ్వడం, ఎవరైనా ఆఫీసరు తనిఖీకి వెళితే వాళ్ల మీద తిరగబడటం... ఇదొక పెద్ద యాక్టివిటీగా తయారయ్యింది. డెఫినెట్‌గా ఎరాడికేట్ చేస్తాం. టాస్క్‌ఫోర్స్ పెడతాం. ఆ విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదు.

శ్రీ సి.రామచంద్రయ్యః దీని కోసం వేరే చట్టం కూడా తీసుకురావాల్సిన అవసరముంది సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః తప్పకుండా చట్టం కూడా తీసుకువస్తాం. ఎఫెక్టివ్‌గా చట్టం తీసుకువద్దాం. నేను అన్నీ ఎగ్జామిన్ చేసిన తరువాత, మీరు కూడా మీ అభిప్రాయాలు చెప్పండి. పకడ్బందీగా మనం చట్టం తీసుకువద్దాం. దాన్ని అమలుచేద్దాం. పకడ్బందీగా అమలు చేస్తామని హామీ ఇస్తున్నాం. అదే విధంగా అధ్యక్షా, విద్యకు సంబంధించి కె.జి. నుండి పీజీ వరకు ఇప్పుడే చెప్పాను. దాని విషయంలో నాకు కొన్ని ఆలోచనలున్నాయి. వాటిని ఎలా చేయాలనేది మీతో షేర్ చేసుకుంటాము. ఇంకోపక్క ఎక్స్‌పర్ట్స్ కమిటీని వేసే విషయంలో, బీహార్లో వేసిన కమిటీలన్నీ కూడా చూద్దాం.

అధ్యక్షా, ఇంకొకటేమంటే నేను అధికారంలో ఉన్నప్పుడు విద్యకు ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చి, 'చదువుకుందాం – చదువుల పండుగ – మళ్లీ బడికి పోదాం' అనే కాన్సెప్ట్‌తో స్కూళ్లు తెరిచే సమయానికి అక్కడ పండుగ వాతావరణం తీసుకొచ్చాము. టీచర్ ఎమ్మెల్సీలు ఇక్కడ చాలా మంది ఉన్నారు. అదేమాదిరిగా, నేను ఎక్కడికన్నా పోతే, తల్లిదండ్రులతో డిస్కషన్స్ పెట్టే వాడిని. విద్య వల్ల లాభమేమిటి, చదువుకుంటే పిల్లలు పైకొస్తారని, మీరు వెయ్యి ఎకరాల భూములిచ్చినా ప్రయోజనం లేదని, మీ పిల్లలను బాగా చదివిస్తే, వాళ్లు ఏ విధంగా ప్రయోజకులౌతారనేది చెప్పి ఎడ్యుకేట్ చేసేవాడిని. Sir, I am proud to say that ఈ రోజు మనం నాలెడ్జ్‌లో నెంబర్ వన్. దానికి తగినట్టు, వాళ్ల వాళ్ల పిల్లల్ని ప్రైవేటు స్కూళ్లకు పంపించుకున్నారు. ఇక్కడున్న మనలో చాలా మంది గవర్నమెంట్ స్కూళ్లలో చదువుకున్నాము. కామన్‌సెన్స్‌తో ఈ స్థాయికి వచ్చాము. కాబట్టి ఇదీ వచ్చింది, కొంతమంది అటు కూడా పోయారు. ఆ రోజున 1991–2001 దశాబ్ద కాలంలో లిటరసీ రేటు 16.5 శాతానికి ఇన్‌క్రీజ్ చేశాం. 2001–2011 దశాబ్ద కాలంలో ఆ లిటరసీ రేటు 6.5 శాతానికి పడిపోయింది. కనీసం రాబోయే రోజుల్లోనైనా వీలైనంత త్వరలో వంద శాతం లిటరసీ రేటు సాధించడంతోబాటు, ఆంధ్రప్రదేశ్‌ని ఒక నాలెడ్జ్ హబ్‌గా తయారు చేయాలన్నది నా కోరిక. దాన్ని ఏవిధంగా చేయాలన్నది ఆలోచన చేస్తామని వారికి హామీనిస్తున్నాను.

ఇకపోతే హాస్పిటల్స్ అధ్యక్షా. అవి చాలా బ్యాడ్‌గా ఉన్నాయి. చాలా వరకు మందులు లేకుండా చాలా రకాల ఇబ్బందులున్నాయి. ఇవన్నీ కూడా స్ట్రీమ్‌లైన్ చేస్తాము. త్వరలోనే ఒక యాక్షన్ ప్లాన్ మీక్కూడా ఇన్‌ఫార్మ్ చేస్తాను. బెల్టు షాపుల గురించి ఇప్పుడే మిత్రులు చెప్పారు. చాలా స్పష్టమైన ఆదేశాలిచ్చాను. మా వాళ్లు కొన్ని చోట్ల అరెస్టులు కూడా చేస్తున్నారు. మరీ నేను ఉధృతంగా పొమ్మంటే ప్రిపరేటరీ వర్క్ లేకుండా ఇబ్బందౌతుందనే ఉద్దేశంతో గమ్మునున్నాను. ఎట్టి పరిస్థితుల్లో బెల్టు షాపులు పూర్తిగా మూసివేసే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుంది. అందులో అనుమానం ఏమీ లేదు. మీరెక్కడన్నా బెల్టుషాపులుంటే మాకు సమాచారమివ్వండి. ఎట్టి పరిస్థితుల్లో దీన్ని క్లోజ్ చేస్తామని మీకు తెలియజేస్తున్నాను.

మరో పక్క లేబర్ విషయం కూడా సభ్యులు చెప్పారు. ఆ విషయంలో నేను ఆలోచించి, మంత్రి గారితో మాట్లాడి ఎలా చేయాలో ఆ విధంగా చేస్తాం. తరువాత, స్కూళ్లకు సంబంధించిన భూములు కబ్జాకు గురౌతున్నాయి. మేము ఒకప్పుడు జన్మభూమి లాంటి కార్యక్రమాలు పెట్టి, అన్ని స్కూళ్లలో చెట్లు పెట్టాము. ఆ చెట్లు చూసినప్పుడు చాలా ఆనందంగా ఉండేది. ఇటీవల మీరు అన్నట్లు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. గతంలో కాంపౌండ్ వాల్స్ కొన్ని స్కూళ్లకు కట్టాము.

ఇబ్బందులున్నచోట్ల మళ్లా కాంపౌండ్ వాల్స్ కట్టి, ప్లాంటేషన్ చేసి మంచి వాతావరణం అక్కడ తీసుకురావాల్సిన అవసరముంది.

ఇప్పుడే నన్నపనేని రాజకుమారి గారు చెప్పినట్టు లెట్రిన్స్ కూడా ఒక పెద్ద సమస్య. స్కూళ్లలో డ్రింకింగ్ వాటర్ ఎంత ముఖ్యమో, లెట్రిన్స్ కూడా అంతే ముఖ్యం. నేను అందుకనే 5 సంవత్సరాల పాటు టార్గెట్ పెట్టుకున్నాను. 100 per cent sanitation for every family. As on today, మరుగుదొడ్ల నిర్మాణం కోసం పది వేల రూపాయలిస్తున్నారు. ఆ మొత్తం కూడా చాలే పరిస్థితి లేదు. ఈ మొత్తాన్ని కూడా పెంచాలి. నేను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నాను. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే డబ్బులు ఖర్చుపెట్టి, ప్రతి ఒక్క ఇంటికి మరుగుదొడ్డి కట్టివ్వడం, స్కూళ్లలో, పబ్లిక్ ప్రదేశాల్లో లెట్రిన్లు ఎట్లా ఉండాలి అనేది పరిశీలిస్తాం. ఈ రోజు సులభ్ కాంప్లెక్స్‌లు వచ్చాయి. అవి కొంతవరకు సక్సెస్ అయ్యాయి. మన ఎన్‌జిఓలు పెడితే అవి కొన్ని చోట్ల సక్సెస్ కాలేదు. ప్రస్తుతం నేను ఒక ఐడియా మాత్రమే మీకిస్తున్నాను. ఒక ఇరవై పైసలో, యాభై పైసలో ప్రతి ఒక్కరు యూజర్ చార్జ్ క్రింద పే చేసే పరిస్థితి వస్తే, ఆ టాయ్‌లెట్లకు డిమాండు వస్తుంది. అలాగే, దాని కోసం ఎంతైనా గవర్నమెంట్ సబ్సిడీ ఇస్తేనే, అది సస్టెయిన్ అవుతుంది. లేకపోతే మనం మరుగుదొడ్లు కడుతున్నాం గానీ, నాలుగు రోజుల్లో అవి డిఫంక్ట్ అయ్యి, మూతపడుతున్నాయి. ఈ విషయంలో మీరు కూడా ఏమైనా ఆలోచనలుంటే మాకు తెలపండి. పర్‌ఫెక్ట్‌గా గుడ్ శానిటేషన్‌తో మరుగుదొడ్లు మెయిన్‌టెయిన్ చేసే పరిస్థితి రావాలి. ఎయిర్‌పోర్టులో గానీ, వేరే చోట్ల గానీ మనం టాయ్‌లెట్స్ చూస్తున్నాము. పబ్లిక్ టాయ్‌లెట్స్ అయితే, one of the best models తో హైజీనిక్‌గా పెట్టే పరిస్థితులున్నాయి. దాంట్లో మీకేమన్నా విభిన్నమైన ఆలోచనలుంటే నాకు చెప్పండి. నా ఆలోచనైతే ఈ రెండు, మూడు అంశాల్లో ముఖ్యంగా మంచినీళ్లు ఇవ్వగలిగి, మంచి టాయ్‌లెట్లు అందరూ వాడే పరిస్థితులొచ్చి, హైజీనిక్‌గా కొంచెం న్యూట్రిషన్ ఫుడ్ బ్యాలెన్స్‌డ్‌గా తినగలిగితే 50 శాతం వరకు కమ్యూనికబుల్ డిసీజెస్, రెగ్యులర్ డిసీజెస్ కంట్రోల్ చేసే పరిస్థితి వస్తుంది. దీనిపై ప్రజల్లో కొంచెం అవేర్‌నెస్ తీసుకురావాలి. అది కూడా నేను ఆలోచిస్తున్నాను. అలాంటి ఆలోచనలు మీరిస్తే, వాటిని కూడా ఉపయోగించుకుంటామని తెలియజేస్తూ, మరొక్కసారి కాంక్రీట్ సజెషన్స్ ఇచ్చారు. దీనికి మనస్ఫూర్తిగా మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. థాంక్యూ.

MR. CHAIRMAN: The question is that the following motion is moved by Sri S.V. Satish Kumar Reddy, is before this House. As per the rules, Sri S.V. Satish Kumar Reddy, has presented an Address to the Hon'ble Governor.

"That the Members of Andhra Pradesh Legislative Council assembled in this Twentieth Session are deeply grateful to the Governor for the Address, which he has been pleased to deliver to the Members of the Legislative Council on 21-6-2014."

The motion was carried and adopted unanimously.

**STATISTICS FOR THE TWENTIETH SESSION i.e. 23-06-2014 & 24-06-2014.**

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Council sat. | ::: | 2 |
| 2. | No. of Hours for which the Council worked. | ::: | 10 Hours |
| 3. | No. of Speeches made by the Members | | 18 |
| 4. | No. of Bills Passed. | | 1 |
| 5. | No. of Resolutions Adopted | | 3 |

**PARTY POSITION IN THE COUNCIL AS ON 24-06-2014.**

| | | | |
|---|---|---|---|
| 1. | Indian National Congress | ::: | 13 |
| 2. | Telugu Desam Party | ::: | 07 |
| 3. | Communist Party of India | ::: | 01 |
| 4. | Yuvajana Sramika Rythu Congress Party | ::: | 01 |
| 5. | Progressive Democratic Front | ::: | 05 |
| 6. | Progressive Recognized Teachers Union | ::: | 02 |
| 7. | Independents | ::: | 05 |
| 8. | Nominated | ::: | 06 |

Now, with the consent of the House, I adjourn the House *sine die*.

(The House then adjourned *sine die* at 5-30 P.M.)

* * *